: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

1-11-2025
శనివారం
సంపుటి: 31
సంచిక: 270
పేజీలు: 16
వెల: 6.50



శుక్రవారం సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా గుజరాత్ కేవడియాలోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న ప్రధాని మోడీ

## శత్రువుల ఇళ్లలోకి చొరబడి కొడతాం

### పాక్‌కు ప్రధాని మోడీ హెచ్చరిక

2లో

# పొలాల నుంచి వరద తోడండి

### శాటిలైట్ చిత్రాలతో గుర్తించి 24గంటల్లో పూర్తి కార్యాచరణ


### ఆస్తి నష్టంపై కేంద్రానికి ప్రాథమిక నివేదిక

### తుఫాన్ విధుల్లో ప్రతిభ చూపిన 100 మందికి సన్మానం

### టెలికాన్ఫరెన్స్‌లో అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం



**విజయవాడ, అక్టోబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుఫాన్‌తో రైతులు నష్టపోకుండా రాష్ట్రంలో నీట మునిగిన పంట పొలాలను యుద్ధప్రాతిపదికన కాపాడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తుఫాన్ తదనంతర చర్యలపై శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా ఎక్కడెక్కడ పొలాలు నీట మునిగాయో గుర్తించి శనివారం కల్లా మొత్తం నీటిని మళ్లించాలని సీఎం స్పష్టం చేశారు. నియోజకవర్గం వారీగా శాటిలైట్ చిత్రాలను విడుదల చేసి ఎక్కడైతే నీళ్లు నిలిచిపోయాయో అక్కడకి స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, అధికారులు వెళ్లి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర చాలన్నారు. అందరూ కలిసి సమన్వయంతో పని చేయడం ద్వారా క్షేత్ర స్థాయిలో ఫలితాలు రాబట్టాలని సీఎం సూచించారు. శాస్త్రవేత్తల సూచనలు తీసుకుని పంటలు నీట మునగడం వల్ల దిగుబడి తగ్గకుండా తగు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా ఎక్కువగా 60 శాతం మేర బాపట్ల జిల్లాలోని వ్యవసాయ క్షేత్రాల్లో నీరు నిలిచిపోయిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బాపట్ల జిల్లాలో మాత్రం ఆదివారం నాటికి నీటి నిల్వలు లేకుండా చేస్తామని విన్నవించారు. ఇక తుఫాన్ సమర్ధవంతంగా ఎదుర్కొన్న అంశాన్ని సీఎం చంద్రబాబు కీలకంగా ప్రస్తావిస్తూ తుఫాన్ విషయంలో అవేర్2.0 వ్యవస్థకు స్టేట్ డేటాలేక్ ద్వారా అన్ని విభాగాలను అనుసంధానం చేశామన్నారు. దీని ద్వారా రియల్ టైములో నిర్ణయాలు తీసుకోవడానికి వీలు ఉంటుంది. వర్షపాతం, గాలి, పిడుగుల వంటి వాటిపై హెచ్చరికలు చేసేలా అవేర్2.0 వ్యవస్థ పని చేస్తుంది. ఈ వ్యవస్థ ద్వారా విపత్తు నిర్వహణను సమర్థవంతంగా చేపట్టవచ్చు. అలాగే రిజర్వాయర్ స్థాయిలు, ఇన్‌ఫ్లోలు, భూగర్భ జలాలు చెరువులకు సంబంధించిన రియల్ టైమ్ డేటా అందుబాటులో ఉంటుంది. దీంతో శాటిలైట్ ద్వారా వివిధ ప్రమాదాలకు సంబంధించిన హెచ్చరికలు జారీ చేసే అవకాశముంది. అవేర్2.0 వ్యవస్థ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరించుకుని ఏఐ ద్వారా విశ్లేషించి మొంథా తుఫాన్ కదలికలను కచ్చితంగా తెలుసుకోగలిగింది రాష్ట్రప్రభుత్వం. తద్వారా సహాయక చర్యలనూ వేగంగా చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న వ్యవస్థ ద్వారా 72 గంటల ముందే తుఫాన్ కదలికల్లో వచ్చిన మార్పులను గుర్తించగలిగారు. దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోగలిగారు. అలాగే ఆయా ప్రాంతాల్లోని ప్రజలనూ అలెర్ట్ చేయగలి గారు.గాలుల వేగాన్ని అంచనా విషయంలో >>2



చింటూ | వెంకటాచలపతి | జయప్రకాష్ రెడ్డి | మంజునాథ్ తోటి | వెంకటేష్

### చిత్తూరు మేయర్ దంపతుల హత్య కేసు

## దోషులకు ఉరిశిక్ష

### దశాబ్ద కాలం తర్వాత చిత్తూరు కోర్టు సంచలన తీర్పు

### రూ.70 లక్షలు పరిహారం చెల్లించాలని ఆదేశం

**చిత్తూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త:** చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌లను నగరపాలకసంస్థ కార్యాలయంలోనే 2015 హత్య కేసులో ఐదుగురు హంతకులకు ఉరిశిక్ష విధిస్తూ చిత్తూరుజిల్లా కోర్టు న్యాయమూర్తి సంచలనం తీర్పువెలువడించారు. ఈ హత్య కేసులో ఇప్పటికే మిగిలిన 18 మంది నిందితుల పాత్ర లేదని కోర్టు భావించి వారిని విడుదల చేసింది. దశాబ్ధకాలంపాటు కోర్టులో విచారణ సాగిన హత్యకేసులో శుక్రవారం ఉదయం చిత్తూరు 9వ అదనపు జిల్లా కోర్టు తుదితీర్పు వెలువడించడంతో సంచలనంగా మారింది. చిత్తూరు నగరపాలక మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌లను హత్య చేసిన కేసులో ఐదు మంది నిందితులకు ఒకేసారి ఉరిశిక్ష విధిస్తూ జడ్జి శ్రీనివాసరావు తీర్పు ఇచ్చారు. 2015లోనే ఈ కేసులో చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు మొత్తం 23 మంది నిందితులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో ఛార్జ్‌షీటు దాఖలు చేసింది. పదేళ్ళపాటు జరిగిన ఈ విచారణలో ఈ నెల 24వ తేదీన మేయర్ దంపతుల హత్య కేసులో మొదటి ఐదు మంది నిందితులు మాత్రమే ఈ హత్యలు చేశారని మిగిలిన 18 మంది నిందితుల పాత్ర ఈ హత్యల్లో లేదని కోర్టు భావించి వారిని విడుదల చేసింది. ఆపై శిక్ష ఖరారుకు ఈ కేసును మూడు సార్లు వాయిదా వేసినప్పటికీ శుక్రవారం మేయర్ దంపతుల హత్య కేసు శిక్షను జడ్జి శ్రీనివాసరావు ఖరారు చేసి ఈ కేసులో మొదటి ఐదు మంది నిందితులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ మేరకు మేయర్ దంపతులహత్య కేసులో ప్రధాన నిందితుడిగా వున్న శ్రీరామ్ చంద్రశేఖర్ అలియాస్ చింటూతో పాటు వెంకటాచలపతి అలియాస్ ముల్బాగల్ వెంకటేష్, జయప్రకాష్‌రెడ్డి అలియాస్ రెడ్డి, తోటి మంజునాథ్, వెంకటేష్‌లకు ఉరిశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. అలాగే >>2

## వచ్చే మూడేళ్లలో అమరావతి తొలిదశ పూర్తి

3లో

### సతీమణితో కలిసి రేపు లండన్‌కు సిఎం పయనం

**అమరావతి, అక్టోబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యక్తిగత పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సతీమణి భువనేశ్వరితో కలిసి శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి లండన్ కు బయల్దేరి వెళ్లనున్నారు. నవంబరు 4 తేదీన ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ నారా భువనేశ్వరికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ లండన్ లో డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డు అందించనుంది. అలాగే, హెరిటేజ్ ఫుడ్స్‌కు ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో లభించిన గోల్డెన్ పీకాక్ అవార్డును భువనేశ్వరి అదే వేదికపై అందుకోనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరు అవుతారు.

**హెరిటేజ్ ఫుడ్స్‌కు గోల్డెన్ పీకాక్ అవార్డు**

ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సులో హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ హోదాలోనూ భువనేశ్వరి గోల్డెన్ పీకాక్ అవార్డు అందుకోనున్నారు. ఎఫ్ఎంసీజీ విభాగంలో హెరిటేజ్ ఫుడ్స్‌కు జాతీయ స్థాయిలో ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డుకు ఐఓడీ ఎంపిక చేసింది.

**పారిశ్రామిక వేత్తలతో సీఎం భేటీలు:** లండన్‌లో వ్యక్తిగత పర్యటన అనంతరం పలు కార్యక్ర మాల్లో ముఖ్యమంత్రి చంద్ర >>2

## గీత దాటితే వేటు తథ్యం

### ఎంతటి వారైనా సహించేదిలేదు..

### తిరువూరు విభేదాలపై సిఎం చంద్రబాబు ఆగ్రహం

### పార్టీ కార్యకర్తలు, నాయకులతో భేటీ

**విజయవాడ,అక్టోబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ ప్రజాప్రతినిధులపైనే టీడీపీ కార్యకర్తలు వర్గాలుగా విడివిడిపోయి ఆరోపణలు చేస్తూ రోడ్డుకు ఎక్కడవంటి చర్యలను ఎంత మాత్రం సహించేది లేదని తెలుగుదేశం పార్టీ జాతీయ నేత,ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరించారు.ఈ వర్గాలను ప్రజాప్రతినిధులు ప్రోత్సహించడనాన్ని ఉపేక్షించేది లేదన్నారు.టీడీపీ నేతలకి సంబంధించిన తిరువూరు విభేదాల పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ లైన్ ఎవరూ దాటినా సహించేది లేదని హెచ్చరించారు. టీడీపీ తిరువూరు విభేదాలకి కారణమైన ఇరువురు నేతలు ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావులతో తాను కూడా మాట్లాడుతానని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. ఆ తర్వాత కూడా పరిస్థితి చక్కబడకపోతే చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఈ విషయాన్ని ఇరువురు నేతలకి చెప్పాలని సూచించారు. శుక్రవారం టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పార్టీకి సంబంధించిన పలు కీలక అంశాలపై అధినేత చర్చించారు. అనంతరం పార్టీ నేతలతో తిరువూరు విభేదాల గురించి మాట్లాడారు. ఈ నేపథ్యంలో తిరువూరు వివాదాన్ని పార్టీ క్రమశిక్షణ కమిటీకి అప్పగించారు,ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావులని పిలిపించి మాట్లాడాలని ఆదేశాలు జారీ చేశారు. ఇరువురు అభిప్రాయాలను ఓ లేఖ రూపంలో తనకు ఇవ్వాలని ఆదేశించారు. తాను లండన్ పర్యటన నుంచి వచ్చిన తర్వాత ఇరువురిని పిలిపించి మాట్లాడుతానని అధినేత స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వైసీపీ నెగెటివ్, ఫేక్ ప్రచారం చేస్తోందని చంద్రబాబు దృష్టికి పార్టీ నేతలు తీసుకువచ్చారు. ఈ విషయంపై నిజాలు ఏమిటో ప్రజలకు టీడీపీ శ్రేణులు వివరించాలని చెప్పారు. అవసరమైతే సోషల్ మీడియాలో ఈ విషయంలో అవగాహన ఉన్నవారిని తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. అయితే, వచ్చే వారం తర్వాత నుంచి వారంలో ఒకరోజు మొత్తం టీడీపీ కేంద్ర కార్యాలయంలోనే ఉండాలని నిర్ణయం తీసుకున్నారు కొంతమంది టీడీపీ ఎమ్మెల్యేలు సీఎంఆర్ఎఫ్ లేఖలు ఇవ్వడం లేదని సీఎంకు పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బంది చెప్పారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరో తనకు వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు సీఎం. అంత సమయం లేకుండా ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆ ఎమ్మెల్యేల జాబితా తయారు చేసి తనకు టెలికాన్ఫరెన్స్‌లో అందరిని కలపాలని ఆజ్ఞాపించారు. తన లండన్ పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే టీడీపీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీలను నియమిస్తామని చెప్పుకొచ్చారు. జాబితాలు సిద్ధంగా ఉన్నాయని, వాటిని తీసుకొని రావాలని టీడీపీ ఏపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంపై తాను ఒక గంట సమయం కేటాయిస్తే చాలని చెప్పుకొచ్చారు. మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలకు ఎమ్మెల్యేలు నవంబరు 2వ తేదీన మళ్లీ వెళ్లాలని సీఎం ఆదేశాలు జారీచేశారు. పంటల నష్టం అంచనా సరిగా జరిగిందా?లేదా? అనే అంశంపై టీడీపీ నేతలు అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. పార్టీ కేడర్, ఎమ్మెల్యేలు క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉంది.పార్టీ కేడర్‌కు క్షేత్రస్థాయిలో వాస్తవాలు బాగా తెలుస్తాయి. పార్టీ సిద్ధాంతాలుపై అవగాహనలేని వారికి టిక్కెట్లు ఇవ్వడం పొరపాటు.ప్రస్తుతం జరుగుతున్న గొడవలకు ఇదే ప్రధాన కారణమేమోననిఅనిపిస్తుంది. పార్టీ టికె ట్‌పై గెలిచినవాళ్లు పార్టీలైన్ >>2

### ప్రైవేట్ ఆస్పత్రులతో

## చర్చలు సఫలం

### బకాయిల మంజూరుకు ప్రభుత్వం అంగీకారం

### ఇక ఎన్టీఆర్ వైద్యసేవల పునరుద్ధరణ



శుక్రవారం ప్రైవేట్ ఆస్పత్రుల సంఘంతో చర్చిస్తున్న మంత్రి సత్యకుమార్

**విజయవాడ,అక్టోబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్‌తో కూటమి ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఆందోళన విరమించిన యాజమాన్యాలు రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్య సేవల పునరుద్ధరణకు అంగీకరించాయి. వెంటనే మరో రూ. 250కోట్ల బకాయిల >>2

### బాధితులందరికి

## పూర్తి న్యాయం



### ఆస్తినష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించాలి

### అధికారులతో డి.సిఎం పవన్

**అమరావతి, అక్టోబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి:** మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ స్వాంతన కలిగించి, న్యాయం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ జిల్లా అధికారులను ఆదేశించారు.పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ప్రకటించిన సాయం నష్టపోయిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. సముద్రానికి ఆనుకుని ఉన్న మత్స్యకార గ్రామాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ఆదేశించారు. శుక్రవారం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ, డిఆర్ఓ, ఆర్డీవోలు, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ, విద్యుత్ శాఖలతోపాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తుపాను అనంతర పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో జరిగిన నష్టం వివరాలపై ఆరా తీశారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తుపాను అనంతరం తీసుకుంటున్న ఉపశమన చర్యలు, ఆస్తి, పంట నష్టం అంచనాలపై దిశా నిర్దేశం చేశారు. కాకినాడ జిల్లా పరిధిలో మొత్తం 21 మండలాలు, ఏడు మున్సిపాలిటీలు ప్రభావితం అయినట్టు కలెక్టర్ షాన్‌మోహన్ వివరించారు. మొత్తం 61 ఇళ్లు దెబ్బ తినగా, 41,932 కుటుంబాలపై మొంథా ప్రభావంచూపినట్టు తెలిపారు. అందులో 27,624 మత్స్యకార, 313 చేనేత కుటుంబాలు ఉన్నట్టు చెప్పారు. 21,711 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లిందని, 668 ఎకరాల్లో అరటి, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. మొత్తం 33,596 మంది రైతులు తుపాను కారణంగా నష్టపోయినట్టు తెలిపారు. విద్యుత్ పరికరాలు, రోడ్లు కూడా పెద్ద ఎత్తున దెబ్బతిన్నట్టు వివరించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే వరి, ఉద్యాన పంటలు కలిపి 2,500 మంది రైతులు వరకు పంటలు నష్టపోయినట్టు చెప్పారు. ముఖ్యంగా పంట నష్టం అంచనాలు రూపొందించే సమయంలో రైతులపక్షాన నిలచి పక్కాగా నివేదికలు రూపొందించాలి. దీంతోపాటు ఆస్తి నష్టం వివరాలు కూడా రూపొందించాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు.

## మొంథా నష్టం ఇదీ..

### వెంటనే రూ.5,244 కోట్లు సాయం చేయాలని కేంద్రాన్ని కోరిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,అక్టోబరు 31, ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుఫాన్ నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రాథమిక నివేదిక సమర్పించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కేంద్ర హోం శాఖ కార్యదర్శికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రాథమిక నివేదికను పంపారు. ఇప్పటి వరకు ఉన్న అంచనాల ప్రకారం 17శాఖలు, రంగాలకు సంబంధించి మొత్తం రూ.5,244 కోట్లు నష్టం వాటిల్లినట్టు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకువెళ్లింది. ప్రస్తుతం ప్రాథమిక అంచనాల ప్రకారమే నివేదిక సమర్పించామని, పూర్తి స్థాయిలో వివరాలు వస్తే నష్టం మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్రానికి తక్షణ ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని కోరింది. ప్రాథమిక నివేదికలో అంశాలవారీగా ఏయే శాఖలు, ఏయే రంగాల వారీగా ఎంతమేర నష్టం వాటిల్లిందన్న సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పొందుపర్చింది. అలాగే, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సహాయక చర్యలను పేర్కొంది. ఆర్టీజీఎస్ నుంచి తుఫాన్ ప్రభావాన్ని గమనిస్తూ ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు ప్రభుత్వం ఏ విధంగా తీసుకుందో వివరించింది. 19జిల్లాలకు ప్రత్యేక అధికారులను కూడా నియమించినట్టు తెలిపింది. ప్రకాశం, నెల్లూరు, బాపట్ల, నంద్యాల జిల్లాల్లో తుఫాన్ ప్రభావం ఎక్కువుగా ఉందని నివేదికలో వెల్లడించింది. రాష్ట్రంలోని 249 మండలాల పరిధిలోని 1,434 గ్రామాలు, 48 పట్టణాలపై తుఫాన్ ప్రభావం పడింది. 161 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైందని స్పష్టం చేసింది. తుఫాన్ వల్ల సంభవించిన నష్టాన్ని >>2

### లిక్కర్ స్కాం కేసు

## నిందితుల ఆస్తుల జప్తుకు అనుమతి

**విజయవాడ,అక్టోబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.ఈ కేసులో నిందితులుగా ఉన్న వారి ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ఏసీబీ కోర్టు అనుమతిని ఇచ్చింది. నిందితుల ఆస్తుల అటాచ్‌మెంట్‌కు అనుమతిస్తూ ఏపీ ప్రభుత్వం ఇప్పటికే 111, 126 జీవోలు జారీచేసింది. ఏసీబీ కోర్టు అనుమతి ఇవ్వడంతో ఆస్తుల అటాచ్‌మెంట్ కోసం 11 మంది నిందితులకు వారెంట్లు జారీ చేయనున్నట్లు సమాచారం.

## పరకామణి కేసులో రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు!

**తిరుమల,అక్టోబరు 31ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వెంకన్న పరకామణిలో 2023లో అమెరికన్ డాలర్లు చోరీ కేసులో నిందితుడుగా ఉన్న సివి రవికుమార్ ఆస్తులపై విచారణ చేయడానికి రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో అక్రమాలు అవకతవకలు జరిగాయనేది స్పష్టమైందని, సమగ్ర దర్యాప్తు జాప్యం జరిగిందని, త్వరగా విచారణ చేపట్టి డిసెంబర్ 2కి పూర్తిచేయాలని ఐదురోజుల క్రిందట హైకోర్టు న్యాయమూర్తి ఆదేశాలిచ్చారు. ఈ ఆదేశాల్లో రవికుమార్‌కు అతని కుటుంబసభ్యులకు సంబంధించి ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయి?ఏ మేరకు ఆస్తులు సంపాదించారు అనే కోణంలో విచారణ చేయాలని హైకోర్టు ఆదేశించిన విషయం విదితమే. తాజాగా శుక్రవారం ఉదయం ఏసిబి డిజి అతుల్‌సింగ్ తిరుమలకు రావడంతో ఈ కేసులో దర్యాప్తు మొదలైందని టిటిడి వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా ఈ కేసులో శుక్రవారం కీలకపరిణామం చోటుచేసుకుంది.పరకామణి చోరీకేసులో కౌంటర్‌దాఖలుచేయాలని దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి, టిటిడి ఇఒకు హైకోర్టు నోటీసులిచ్చింది. లోక్‌అదాలత్ఇచ్చిన ఉత్తర్వులను చట్టబద్ధత తేల్చే వ్యవహారాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రఘునందనరావు,జస్టిస్ సుభేందులకు అప్పగించారు. తదుపరి రానున్న నెలలో 17వతేదీకి వాయిదా పడింది. 140కోట్ల రూపాయలకుపైగా విలువైన ఆస్తులు నిందితుడు పేరున, అతని కుటుంబసభ్యుల పేరున ఉన్నాయనే ఆరోపణలు పిటిషనర్‌పేర్కొన్నారు. అందులో నిందితుడి నుండి అప్పటి టిటిడి పెద్దలు కేవలం 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను దేవుడికి విరాళంగా ఇప్పించేయడం వెనుక కుట్ర ఉందనే అంశంపై ఏసిబి ఆరా తీయనుంది. అయితే 2023 ఏప్రిల్‌లో పరకామణినుండి అతను చేసిన చోరీ కేవలం 72వేల రూపాయలు విలువమాత్రమేనని అప్పటి టిటిడి బోర్డు పెద్దలు తేల్చి కేసును లోక్‌అదాలత్‌ద్వారా రాజీచేయడం పెద్ద సంచలనం రేకెత్తించింది.ఈ కేసులో శ్రీనివాసులు హైకోర్టును ఆశ్రయించి, పిటిషన్ వేయడంతో విచారణ చేపట్టిన న్యాయమూర్తి ఐదురోజుల క్రిందట నిందితుడు ఆస్తులు ఎంత >>2



### కౌంటర్‌దాఖలుకు దేవాదాయశాఖ, టిటిడి ఇఒకు హైకోర్టు నోటీసులు

### ఎసిబి డిజి రాకతో వేడెక్కిన వాతావరణం

1-11pg2exHMNWJQE.qxd:1-11pg2exHMNWJQE.qxd 1/1/02 7:06 AM Page 1





శుక్రవారం ఇందిరాగాంధీ వర్థంతి సందర్భంగా న్యూఢిల్లీలోని శక్తిస్థల్ వద్ద నివాళి అర్పిస్తున్న సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఖర్గే తదితరులు

# శక్తిస్థల్ వద్ద ఇందిరా గాంధీకి ఘన నివాళులు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు దివంగతప్రధాని సమాధి వద్ద ఘన నివాళులర్పించారు. న్యూఢిల్లీలోని శక్తిస్థల్‌వద్ద ఉన్న ఇందిర సమాధి వద్ద కాంగ్రెస్ నేత సోనియా, ఎంపిలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా తదితర అగ్రనేతలందరూ నివాళి అర్పించి ఇందిరాగాంధీ సేవలను స్మరించుకున్నారు. అలాగే సఫ్దర్‌జంగ్ రోడ్డులో ఉన్న దివంగత ప్రధాని స్మారకం వద్దకూడా అగ్రనేతలువెళ్లి నివాళి అర్పించారు. భారత్ ఆత్మగౌరవంతో నిలిచేవిధంగా స్వర్గీయ ఇందిర కృషిచేసారని, తనకు ఆత్మనిర్భర్‌కంటే ఏదీ ముఖ్యంకాదని ఇందిర చాటిచెప్పారని కాంగ్రెస్‌నేతలు ఈసందర్భంగా గుర్తుచేసుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడుమల్లిఖార్జున్‌ఖర్గే సైతం సమాధివద్ద ఘననివాళులర్పించి ఆమెతో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తుచేసుకున్నారు. భారత మొట్టమొదటి మహిళా ప్రధాని మనందరికీ రోల్‌మోడల్ అని ఆమె వర్థంతిరోజున దేశ అభివృద్ధి, సర్వతోముఖాభివృద్ధికి స్వర్గీయ ఇందిరచేసిన సేవలు ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవాలని సూచించారు. సమైక్యత, సమగ్రతలతోనే భారత్ మరింతగా రాణిస్తుందని స్వర్గీయ ప్రధాని విశ్వసించేవారని, ఆమెచూపించిన అడుగుజాడలే నేటి తరానికి మార్గదర్శకమని ఖర్గే ఆకాంక్షించారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ ధైర్యసాహసాలకు ప్రతీక స్వర్గీయ ఇందిర అని కొనియాడారు. 1977లో ఆమె బీహార్ పర్యటనలో ముందు కారు, తర్వాత జీపు, ఆపై ట్రాక్టర్ ఆ తర్వాత బెల్చి ప్రాంతానికి ఒక ఏనుగుపైనా ప్రయాణంచేసారని, ప్రజలకు చేరువ కావాలన్న ఆమె ఆకాంక్షకు ఈ సంఘటన నిదర్శనమని పేర్కొన్నారు.

## రేపు లండన్‌కు సీఎం పయనం

>> బాబు పాల్గొననున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో జరుగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకు అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించనున్నారు. దీనికి సంబంధించి లండన్‌లోని పారిశ్రామికవేత్తలు, పలువురు ప్రవాసాంధ్రులతోనూ సీఎం భేటీ కానున్నారు. నవంబరు 6 తేదీన సీఎం తిరిగి రానున్నారు.

## గీత దాటితే వేటు తథ్యం

>> తీసుకోవాలి. వ్యక్తిగత ఇమేజ్ కోసం కొందరు పాకులాడుతున్నారు. అందరూ వ్యక్తిగత ఇమేజ్ కోసం ప్రయత్నం చేస్తే వాళ్ల వెళ్లి వ్యక్తిగతంగా పోటీ చేస్తే బాగుంటుంది. ఎవరూ రిలీజియస్ సెంటిమెంట్లను టచ్ చేయొద్దు. ఒక ఎమ్మెల్యేగా ఒక మాట మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. పార్టీ కేడర్ ఎంపవర్‌మెంట్‌పై పూర్తి స్థాయి చర్చ ఉంది. వాళ్లకు ఎటువంటి శిక్షణ ఇవ్వాలనే అంశంపై చర్చించాం. రాజకీయం డబ్బులు సంపాదించడం కోసం అనే భావన నుంచి నేతలు బయటకు రావాల్సి అని సూచిం చారు. సంపాదనకు వేరే మార్గాలు చూసుకోవాలి. కొంతమంది లిక్కర్ వ్యాపారం చేస్తున్నారు. ఆ వ్యాపారం ద్వారా వచ్చే డబ్బు ఎప్పుడూ నిలబడదు. ఎన్నికల ముందు రూ.4వేల పెన్షన్ ఇస్తామని చెప్పాను. అందుకనే నేను పార్టీ వాళ్లను సచివాలయ సిబ్బందితో వెళ్లి పక్కన నుంచొని ఉండమని చెప్పాను. పార్టీ ఓనర్ షిప్ తీసుకోవాలి. పార్టీ ఇక ఎప్పుడూ ప్రతిపక్షంలో ఉండదు. ఎప్పుడు అధికారంలో ఉంటుంది అని ధీమా వ్యక్తం చేశారు.



శుక్రవారం సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న సిఎం చంద్రబాబు

# జాతీయ ఐక్యతకు పునాది వేసిన సర్దార్ పటేల్: సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 31,పభాతవార్త ప్రతినిధి:** సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులర్పించారు. తన కార్యాలయంలోని సర్దార్ వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. భారత రాజ్యాంగంతో పౌరులకు ప్రాథమిక హక్కులు మాత్రమే కాదు. వాటిని కాపాడే భాధ్యత కూడ ప్రతి పౌరుడిదని భోధించిన దార్శనికుడు ఆయనని కొనియాడారు. ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకత్రాటిపైకి తీసుకువచ్చి జాతీయ ఐక్యతకు పునాది వేసిన సుస్థిర జాతి శిల్పి అని అన్నారు. దేశ సమగ్రతకు మార్గదర్శకమైన ఆ మహనీయుని ఆత్మసూర్తికి నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

**పటేల్ వ్యక్తిత్వం నేటి తరానికి స్ఫూర్తి: డీసీఎం పవన్**

సర్ధార్ వల్లభాయిపటేల్‌కు భారత దివంగత మాజీ ఉప ప్రధానికి ఆయన 150వ జయంతి సందర్భంగా డీ సీఎం పవన్ కల్యాణ్ ఘన నివాళిని అర్పించారు. సర్ధార్ వల్లభాయిపటేల్ వ్యక్తిత్వం నేటి తరానికి స్ఫూర్తిదాయమని పవన్ 'ఎక్స్'వేదికగా పేర్కొన్నారు. పటేల్ దేశ సమగ్రత, సమైక్యతకు చేసిన కృషి మరువలేనిదన్నారు.

**ధృఢ సంకల్పం పటేల్ సొంతం:లోకేష్**

సర్ధార్ వల్లభాయిపటేల్‌కు ఏపీ మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. దేశ ఐక్యతకు కృషి చేసిన వ్యక్తి సర్ధార్ వల్లభాయిపటేల్ అని కొనియాడారు.

దేశ తొలి హోంమంత్రిగా, ఉప ప్రధానిగా విశేష సేవలు అందించారన్నారు. ధృఢమైన సంకల్పం, అచంచల నాయకత్వం ఆయన స్వంతమని చెప్పారు. జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశానికి సర్ధార్ వల్లభాయి పటేల్ అందించిన సేవలను స్మరించుకుందామని పిలుపునిచ్చారు.

## పరకామణి కేసులో రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు!

>>మేరకు విలు వచేస్తాయనే అంశంపై విచారణ చేయాలని ఏసిబి డిజికి ఆదేశాలతో ఇప్పుడు రంగంలోకి దిగుతున్నారు. శుక్రవారం తిరుమలకు వచ్చిన అతుల్‌సింగ్ శ్రీవారి దర్శనానంతరం తిరుపతికి ఏసిబి కార్యాలయం చేరుకున్నారు. అక్కడ ఏసిబి అధికారులతో టిటిడిలో పరకామణిలో వ్యవహారంపై ఆరాతీసినట్లు సమాచారం. అక్కడ రోజువారీగా జరిగే కరెన్సీ నోట్లు, చిల్లరనాణేలు లెక్కింపు ప్రక్రియపై పరిశీలించి తదుపరి 2023ఏప్రిల్‌లో ఏం జరిగింది,ఎలా దొంగతనం చేశాడనే కోణంలో ఎంతకాలంగా అతను పరకామణిలో పనిచేశాడనే విషయాలపై తొలినుండి విచారణ చేపట్టి ఆస్తులు కూడబెట్టిన అంశంపై ఏసిబి రంగంలోకి దిగనుంది. ఇంకా అతని బ్యాంకు ఖాతాల లావాదేవీలుపై కూడా సమాచారం సేకరించే అవకాశం లేకపోలేదననేది తెలుస్తోంది. 2023 ఏప్రిల్ నెలలో 920 అమెరికన్ డాలర్లు చోరీచేస్తూ పటుబడిన రవికుమార్ పై తిరుమల వన్‌టౌన్ పోలీసులు 24/2023లోనే కేసు కూడా నమోదు చేశారు. ఆ తరువాత సమగ్ర విచారణ చేయాల్సిన పోలీసులను టిటిడి పెద్దలు ఎవరు నీరుగార్చేలా ప్రోద్భలం చేశారనేది పూర్తిస్థాయి విచారణ తరువాత డిసెంబర్ 2వతేదీకి సిఐడి డిజి, ఏసిబి డిజి అందించే సీల్డ్‌కవర్ నివేదికల్లో వెల్లడికానుంది. ఇదిలా ఉండగా ఇప్పటికే పరకామణి కేసుకు సంబంధించి గతంలోనే హైకోర్టు న్యాయమూర్తి ఆదేశాలతో సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ రెండువారాల క్రిందట తిరుమలకు చేరుకుని తిరుమల పోలీసుల నుండి పరకామణి చోరీ కేసుకు సంబంధించి రికార్డులను, సిడిలను, ఫైళ్ళను ,సిసికెమెరా పుటేజీలను స్వాధీనం చేసుకుని న్యాయమూర్తి ముందుంచిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి ఆ తరువాత చోటుచేసుకున్న పరాణామాలపై, లోక్‌అదాలత్‌లో రాజీ చేసుకోవడం వరకు అన్ని కోణాల్లోనూ చివరకు లోక్‌అదాలత్ న్యాయమూర్తి అంశంపై కూడా పూర్తిస్థాయిలో విచారణ జరగనుండటంతో ఎక్కడకు దారితీస్తుందనేది హాట్‌టాఫిక్‌గా మారింది.

# చర్చలు సఫలం

>> చెల్లింపునకు ప్రభుత్వం అంగీకరించింది. వచ్చేనెల బకాయిలు మొత్తం ఒకే విడతలో చెల్లిస్తామని ఏపీ ప్రైవేటు ఆస్పత్రుల అసోషియేషన్(ఆశ) ప్రతినిధులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. బకాయిల చెల్లింపుపై మంత్రి స్పష్టమైన హామీ ఇవ్వడంతో వైద్యసేవల పునరుద్ధరణకు యాజమాన్యాలు అంగీకరించాయి. రాష్ట్ర సచివాలయంలోని మంత్రి సత్యకుమార్ ఛాంబరులో మంత్రి, అసోసియేషన్ ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. ప్రభుత్వ బకాంయిలను వన్ టైం కింద చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఆశా ప్రతినిధులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమస్యల పరిష్కారం గురించి ఎప్పటికప్పుడు చర్చించాను. వన్ టైం చెల్లింపు విధానంలో సమస్య శాశ్వత పరిష్కారానికి సిఎం సిద్ధంగా ఉన్నారు. వన్ టైం చెల్లింపు విధానం అమల్లోకొచ్చేలోగా మరో రూ.250 కోట్లు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటా. యూనివర్శల్ హెల్త్ పాలసీ కింద తీసుకునే నిర్ణయాల్లో సంఘం ప్రతినిధులను భాగస్వాములను చేస్తా. పెండింగులో ఉన్న ఆసుపత్రుల బిల్లుల పరిశీలనలకు యుద్ధప్రతిపాదికన సుమారు 50 మంది వైద్యులను నియమిస్తున్నాం. డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందున రోగుల ఆరోగ్య సంరక్షణను దృష్టిలో ఉంచుకుని వెంటనే వైద్య సేవలను కొనసాగించాలి "అని తెలిపారు. రెండువిడతల్లో ఇప్పటికే రూ.488 కోట్లు చెల్లింపు..బకాయిలను వెంటనే వెల్లించాలని కోరుతూ అక్టోబరు 10 నుంచి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలు సేవలు నిలిపివేశాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు మంత్రి సత్యకుమార్ చొరవతో ప్రభుత్వం రెండు విడతల్లో కలిపి రూ.488 కోట్లు విడుదలచేసింది. మరో విడత కింద రూ.250 కోట్లు చెల్లించేందుకు చర్యలు మొదలయ్యాయి మిగిలిన బకాయిలను నెట్వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం బ్యాంకుల నుండి పొందిన రుణాల ద్వారా వన్ టైం విధానంలో చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది..కూటమి ప్రభుత్వం చెల్లించిన మొత్తం రూ. 4,143 కోట్లు. ఇందులో గత వైకాపా ప్రభుత్వ బకాయిలు రూ.2,403.92 కోట్లున్నాయి. అలాగే కూటమి ప్రభుత్వం హయంలో ట్రస్టు ద్వారా జరిగిన వైద్య సేవలకైన మొత్తంలో రూ. 1739.28 కోట్లు చెల్లించింది. ప్రస్తుతానికి చెల్లించాల్సిన బకాయిల విలువ రూ.2,500 కోట్ల వరకు ఉంది. మంత్రితో ఆశా ప్రతినిధులు జరిపిన చర్చల్లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు సిఇఓ దినేష్ కుమార్‌పాల్గొన్నారు. నవంబర్ 15లోపు 250 కోట్ల రూపాయలు విడుదల చేసేందుకు ప్రభుత్వంఅంగీకరించిందని అసోషియేషన్ వెల్లడించింది. ఈమేరకు ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ ప్రకటనను విడుదల చేసింది.

## వారం - వర్జ్యం

01-11-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
దశమి ఉ.9.09
శతభిషం సా.6.14, స్వాతి కార్తె
వర్జ్యం : రా.9.17-10.02
దు.ఉ.6.06-7.40
శుభసమయం:ఉ.8.15-8.45
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** అనుకున్న పనులు పూర్తి అవుతాయి. నూతన ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఆర్థికపరిస్థితి బాగుంటుంది.

**వృషభం :** మొండి పట్టుదల మాట తీరు వల్ల మీ సహాయసహకారాలకు రావలసిన పేరు రాదు. వస్త్రలాభం

**మిథునం:** తల్లిదండ్రులు, వృద్ధుల పట్ల సేవా తత్పరత కలిగి వుంటారు. క్రయ విక్రయాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం:** వృత్తి వ్యాపారాలలో నూతన పద్ధతుల వల్ల లాభపడతారు. ధనలాభం కల్గుతుంది. శుభకార్యాలలో పాల్గొంటారు.

**సింహం:** కుటుంబంలో ఏర్పడిన కొద్ది పాటి విభేదాలు తొలగుతాయి. ఓర్పు, నేర్పు, నైపుణ్యం అవసరమవుతాయి.

**కన్య :** చేపట్టిన కార్యక్రమాలలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. అంతర్గత రాజకీయాలు కొంత బాధిస్తాయి.

**తుల :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. శుభ వార్తలు అందుకుంటారు. వస్త్రలాభం.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. వ్యాపారాలలో లాభాలు గడిస్తారు. ప్రయాణాలు అనుకూలం.

**మకరం:** అవకాశాలు అంచులవరకూ వచ్చి చేజారిపోకుండా జాగ్రత్తలు పాటించండి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కుంభం:** భూ, స్థలాలకు సంబంధించిన కోర్టు కేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. బంధువులు కలుస్తారు.

**మీనం:** ఆర్థిక లావాదేవీలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. ఇంటా బయటా ప్రోత్సాహం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పొలాల నుంచి వరద తోడండి

>> ఖచ్చితమైన సమాచారం రావడంతో ఆయా ప్రాంతాల్లో ముందస్తుగానే చర్యలు తీసుకోవడానికి ఆస్కారం లభించింది. దీని ద్వారా ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని తగ్గించగలిగించడంలో ప్రభుత్వం సఫలమైంది. ఇక వివిధ వ్యవస్థల ద్వారా రియల్ టైములో సేకరించిన సమాచారాన్ని విశ్లేషించడం... ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో పాటు ప్రజలకు కచ్చితమైన సమాచారాన్ని ఇవ్వాలి. విపత్తులకు సంబంధించిన సమాచారం ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి. ఈ విషయంలో ప్రభుత్వం టెక్నాలజీని పూర్తిగా వినియోగించుకుంది. వాస్తవాలను ప్రజలకు నేరుగా చేరవేయగలిగింది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అధికారులకు 1.1 కోట్లకు పైగా సందేశాలను ప్రభుత్వం పంపింది. ఫిర్యాదులు స్వీకరించడం.. ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి కూడా ప్రత్యేక వ్యవస్థలు పని చేశాయి. మనమిత్ర సుమారు 12,000కు పైగా ఫిర్యాదులు అందాయి. వీటిని క్షేత్రస్థాయిలో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం పరిష్కరించింది.

సర్వేలు, మీడియా, సోషల్‌మీడియా మానిటరింగ్ ద్వారా అధికారులు ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఇదే సమయంలో తప్పుడు సమాచారం వ్యాప్తిని నివారించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఏరియల్ సర్వేలు, వరద మ్యాపింగ్, రియల్ టైమ్ డేటా సేకరణ కోసం 602 డ్రోన్‌లను అందుబాటులో ఉంచారు. 14,770 సీసీటీవీ కెమెరాలను ఆర్టీజీ నెట్‌వర్క్‌కు అనుసంధానించారు. 24 గంటల పాటు క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులను అంచనా వేయగలిగారు. అలాగే ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే.. వాటిని త్వరగా గుర్తించగలిగారు. ఇక మెషినరీ ట్రాకింగ్ యాప్ ద్వారా క్రేన్‌లను లైవ్ ట్రాక్ చేయడానికి వీలు కలిగింది. అలాగే రోడ్‌బ్లాక్‌లు, వరద ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలు ఉన్న చోట జేసీబీలు, క్రేన్లను తరలించేలా చర్యలు తీసుకోగలిగారు. ఇక అన్ని విభాగాల నుంచి వచ్చిన లైవ్ డేటాను అనుసంధానిస్తూ. సైక్లోన్ మానిటరింగ్ డాష్‌బోర్డ్ ఏర్పాటు చేశారు. ఇంటిగ్రేటెడ్ మ్యాపింగ్ ద్వారా రోడ్లు, ఆసుపత్రులు, సహాయక కేంద్రాలు కీలకమైన మౌలిక సదుపాయాలు ఎక్కడున్నాయనే సమాచారాన్ని సేకరించగలిగారు. 5,803 గ్రామ, వార్డు స్థాయిలో కూడా కమాండ్ సెంటర్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసుకోగలిగింది. క్షేత్ర స్థాయి సిబ్బంది ద్వారా 2 కోట్లకు పైగా ప్రజలకు సేవలందించే ఏర్పాట్లను ముందుగానే చేసుకోగలిగింది. ఈ క్షేత్ర స్థాయి వ్యవస్థ ద్వారా బ్యాకప్ పవర్, సహాయక సామాగ్రిని ఆయా కేంద్రాల్లో ముందుగానే ఉంచారు. ముఖ్యంగా 1,742మంది గర్భిణిలను సురక్షితంగా ఆసుపత్రులకు తరలించడంలో గ్రౌండ్ లెవల్ నెట్ వర్క్ బాగా ఉపయోగపడింది. తుఫాను అంతటా అంతర్‌ఏజెన్సీ సమన్వయాన్ని బలోపేతం చేస్తూ, ఒక బలమైన కమ్యూనికేషన్ నెట్‌వర్క్ కొనసాగింది. 2,973 పోర్టబుల్ వైర్‌లెస్ సెట్‌లు, డీబీ సెట్‌లు మౌంటెడ్ రేడియోలతో ఆర్టీజీ సెంటర్ నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఉంది.

**కేంద్రాన్ని తక్షణ సాయం కోరండి:** మొంథా తుఫాన్‌తో రాష్ట్రానికి జరిగిన నష్టంపై కేంద్రానికివెనువెంటనే ప్రాథమిక నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందాన్ని ఆహ్వానించాలన్నారు. తుది నివేదిక సమర్పించేలోగా తక్షణ సాయం అందించేలా కేంద్రాన్ని కోరాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయమై తాను ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడతానని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే కృష్ణా నదిలో ప్రస్తుతం కొనసాగుతున్న నీటి నిల్వల వివరాల గురించి ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయితే కృష్ణాలో వరదఉధృతి తగ్గిందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. అలాగే మొంథా తుఫాన్ రక్షణ చర్యల్లో అత్యుత్తమంగా పనిచేసిన వారిని సన్మానించాలనిముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. శనివారం ఉదయం 10 గంటలకు సుమారు 100 మందిని గౌరవించుకునేలా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు.

# మొంథా నష్టం ఇదీ..

>> శాస్త్రీయంగా మదింపు చేసినట్టు పేర్కొంది. ఈ మేరకు తుఫాన్ తీవ్రతను అద్దం పట్టేలా ఫోటోలను లేఖతో జతపరిచి తుఫాన్ నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రాష్ట్రానికి కేంద్ర బృందాలను పంపాల్సిందిగా కోరింది.

**దెబ్బతిన్న 4,794 కి.మీ. ఆర్ అండ్ బీ రహదారులు:** అధికారులు రూపొందించిన ప్రాథమిక నివేదిక ప్రకారం అత్యధికంగా రహదారులు, వ్యవసాయం అనుబంధ రంగాల్లో నష్టం సంభవించినట్టు పేర్కొన్నారు. తుఫాన్ వల్ల ముగ్గురు మరణించినట్టు వెల్లడించారు. 4,794 కి.మీ. మేర ఆర్ అండ్ బీ రహదారులు, 311 కల్వర్టులు/బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని స్పష్టం చేశారు. ఈ నష్టం రూ.2,774 కోట్ల మేర ఉందని వివరించారు. 18 జిల్లాల్లోని 862 కి.మీ.మేర పంచాయతీ రాజ్ రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు కూడా దెబ్బతిన్నాయి. దీంతో ఈ శాఖకు రూ.454 కోట్ల నష్టం జరిగింది. 48 పట్టణ ప్రాంతాల్లోని రోడ్లు,భవనాలు, ఇతర మౌలిక వసతులు విధ్వంసమయ్యాయి. వీటి పునరుద్ధరణకు రూ.109 కోట్లు వ్యయం కానుందని నివేదికలో చెప్పారు.

**1.38 లక్షల హెక్టార్లలో పంట నష్టం:** వ్యవసాయ రంగానికి సంబంధించి 1.38 లక్షల హెక్టార్లలోని 2.96 లక్షల మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తులు దెబ్బతిన్నాయని... దీంతో రూ.829 కోట్ల వరకు రైతులు నష్టపోయినట్టు నివేదిక చెబుతోంది. మొత్తం 1.74లక్షల మంది రైతులపై తుఫాన్ ప్రభావం చూపించింది. 12,215 హెక్టార్లలోని రూ.40 కోట్ల విలువైన ఉద్యానపంటలు దెబ్బతినగా 23,979 మంది ఉద్యాన రైతులకు నష్టం జరిగింది. ఆక్వారంగంలో 32 వేల ఎకరాల్లోని రూ.514 కోట్ల విలువైన పంటను రైతులు కోల్పోయారు. మరోవైపు 2,261 పశు సంపదను నష్టపోయారు.

**విరిగిపడ్డ 2,817 విద్యుత్ స్తంభాలు:** రాష్ట్రంలోని 2,817 విద్యుత్ స్తంభాలు నేలకొరగ్గా, 26,575 డీటీఆర్‌లు ధ్వంసమయ్యాయి. 429 కి.మీ. మేర విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. దీని వల్ల విద్యుత్ శాఖకు రూ.19 కోట్ల వరకు నష్టం జరిగింది. ఇక, రూ.234 కోట్ల మేర నష్టం నీటిపారుదల శాఖకు కలిగింది. అలాగే, 23 జిల్లాల పరిధిలోని 3,045 ఇళ్లు ధ్వంసమైనట్టు ప్రాథమిక నివేదికలో గుర్తించారు. అంగన్వాడీలు, పాఠశాలలు, సీహెచ్‌సీలు, పీహెచ్‌సీలు, చేనేత మగ్గాలు అన్నీ కలిపి రూ.122 కోట్ల నష్టం వాటిల్లింది. మరోవైపు, 1,464 చోట్ల రిలీఫ్ క్యాంపులు ఏర్పాటు చేయగా 1,36,907 మందికి పునరావాసం కల్పించారు. సహాయక చర్యల కోసం ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం సుమారుగా రూ.32 కోట్లు ఖర్చు పెట్టినట్టు అధికారులు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు.

# దోషులకు ఉరిశిక్ష

>>ఉరిశిక్ష పడ్డ నిందితులు నష్టపరిహారంగా రూ.70 లక్షలు చెల్లించాలని ఇందులో రూ.50 లక్షలు హత్యకు గురైన మేయర్ కఠారి అనురాధ కుటుంబసభ్యులకు, ఈ కేసు ఫిర్యాదుదారుడైన సతీష్‌కుమార్ నాయుడుకు రూ.20 లక్షలు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. అలాగే ఈ కేసు నేర విచారణ సమయంలో కేసును తప్పు ద్రోవ పట్టించడానికి అబద్దపు సాక్ష్యాలు చెప్పిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా వున్నాయి. 2015 నవంబర్ 17వ తేదీ చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో అప్పటి మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌లు దారుణ హత్యకు గురయ్యారు. మున్సిపల్ కార్యాలయంలోనే మేయర్ దారుణ హత్యకు గురికావడంతో ఈ హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కల్గించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మేయర్ కఠారి అనురాధకు సమీప బంధువు అయిన శ్రీరామ్ చంద్రశేఖర్ అలియాస్ చింటూ ప్రధాన నిందితుడు అని, అలాగే వెంకటాచలపతి అలియాస్ ముల్బాగల్ వెంకటేష్, జయప్రకాష్‌రెడ్డి అలియాస్ రెడ్డి, తోటి మంజునాథ్, వెంకటేష్‌లతో పాటు మురుగన్, వెంకటయోగానందం, పరంధామలతో పాటు మొత్తం 23 మంది నిందితులని చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి కోర్టుకు ఛార్జీషీటు దాఖలు చేశారు. మేయర్ దంపతుల హత్య జరిగిన రోజు ఉదయం ప్రధాన నిందితుడు చంద్రశేఖర్ అలియాస్ చింటూ కార్యాలయంలో ఈ కేసులో నిందితులుగా వున్న మొదటి 8 మంది సమావేశమై మేయర్ దంపతుల హత్యకు స్కెచ్ వేశారు. ఈ మేరకు అప్పటికే మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం చేరుకున్న మురుగన్ కార్యాలయంలో మేయర్ కఠారి అనురాధ ఆమె భర్త కఠారి మోహన్‌లు వున్నారని చంద్రశేఖర్ అలియాస్ చింటూకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతిలో తమ కదలికలను ఎవ్వరు గుర్తుపట్టకూడదని భావించి ముస్లీం మహిళలు ధరించి నల్లటి బురుఖాలు ధరించారు. చంద్రశేఖర్ ఒక లేడీస్ హ్యాండ్‌బ్యాగ్, వెంకటాచలపతి కూరగాయలు, కరివేపాకు వున్నట్లు ఒక స్టిక్ హ్యాండిల్ బ్యాగ్‌లు పట్టుకుని కార్యాలయంకి వచ్చి ప్రజలతో కలిసిపోయారు. మిగిలిన ముగ్గురు నిందితులు వీరికి కొంత దూరంగా వుండి వీరిని అనుసరించారు. మురుగా మాత్రం కార్యాలయం బయట కారులో వుండి ఎదైనా అత్యవసర పరిస్థితి వస్తే అక్కడి నుండి నిందితులను అక్కడి నుండి తీసుకెళ్ళడానికి సిద్ధంగా వున్నాడు. మేయర్ ఛాంబర్ వద్దకు వెళ్ళిన వెంకటాచలపతి తన బ్యాగులో వున్న మూడు వేట కొడవళ్ళు తీసి జయప్రకాష్‌రెడ్డి అలియాస్ రెడ్డి, తోటి మంజునాథ్, వెంకటేష్‌లకు అందజేశాడు. ఆపై చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతిలు మేయర్ గది వైపు అడుగులు వేశారు. నేరుగా మేయర్ కఠారి అనురాధ దగ్గరకు వెళ్ళిన చంద్రశేఖర్ పిస్టల్‌ను మేయర్ తలకు గురిపెట్టి కాల్పులు జరుపడంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. ఆపై చంద్రశేఖర్, వెంకటాచలపతిలో కఠారి మోహన్‌పై దాడికి ప్రయత్నించగా అక్కడే వున్న సతీష్‌కుమార్ నాయుడు కఠారి మోహన్‌ను రక్షించడానికి ప్రయత్నించగా నిందితులు అతని వెనుకవైపు వీపు భాగంను నరికి గాయపరిచారు. అదే సమయంలో వెంకటాచలపతి కఠారి మోహన్‌పై తన ఎయిర్ పిస్టల్‌తో కాల్పులు జరుపడంతో కఠారి మోహన్ ప్రాణభయంతో పరిగెత్తగా చంద్రశేఖర్, వెంకటాచలపతి, జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్, వెంకటేష్‌లు ఆయను వెంబడించి వేటకొడవళ్ళతో దాడి చేశారు. హత్యలు చేసిన నిందితులు అక్కడి నుండి తప్పుకున్నారు. కుప్పకూలిన మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌లను చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మేయర్ కఠారి అనురాధ మృతి చెందడంతో కఠారి మోహన్ పరిస్థితి ఆందోళనకరంగా వుండటంతో మెరుగైన చికిత్స కోసం వేలూరు సిఎంసి ఆసుపత్రికి తరలించగా ఆయన అక్కడ మృతి చెందారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో అప్పటి ఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు చిత్తూరు డిఎస్పీ లక్ష్మీ నాయుడు ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో కోర్టు 59మంది సాక్షులను విచారించింది.

## బాలికపై పలుమార్లు అఘాయిత్యం

**కోనసీమ బ్యూరో, అక్టోబరు 31 ప్రభాత వార్త:** మైనర్ బాలికపై తునిలో జరిగిన ఘటన మరువకముందే అంబేద్కర్ కోనసీమజిల్లాలో అలాంటి ఘటనే ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఐ.పోలవరం మండలంలోని బాణాపురమునకు చెందిన 10ఏళ్ళ (ఆరవ తరగతి చదువుతున్న) బాలికపై బాబిఅనే వ్యక్తి పలుమార్లు అఘాయిత్యంకి పాల్పడినట్లు తెలియ వచ్చింది. స్కూలుకు సమీపంలో ఉన్న ఒక భవనం లోకి తీసుకువెళ్లి బాలిక బట్టలు విప్పి వికృతి చేష్టలు చేశాడని బాలిక తల్లి పేర్కొన్నారు. బిల్డింగ్ లోంచి బయటికి రావడం చూసి బాలిక తల్లి నిలదీయడంతో బయటకు ఈ విషయం వెల్లడైంది. దీనిపై జిల్లా ఎస్పీకి బాలిక తల్లి బంధువులు ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఆదేశాలతో బాలిక తల్లి నుండి పిర్యాదు తీసుకుని 6ఎ ఫోక్సో, సెక్షన్ 725 కేసు పోలీసులు నమోదు చేశారు.

# శత్రువుల ఇళ్లలోకి చొరబడి కొడతాం

## కాంగ్రెస్ వల్లే కాశ్మీర్‌లో సమస్యలు

## సర్దార్ పటేల్‌ను పట్టించుకోలేదని విమర్శలు

## ప్రత్యేక నాణెం, పోస్టల్ స్టాంపు విడుదల

**అహ్మదాబాద్, అక్టోబరు 31:** శత్రువులకు భారత్ ఇచ్చే సమాధానం ఇప్పుడు చాలా స్పష్టంగా, బలంగా ప్రపంచానికి కనిపించేలా ఉంది... ఎవరైనా భారత్ వైపు కన్నెత్తి చూసే సాహసం చేస్తే, భారత్ వారి ఇంట్లోకి చొరబడి మరీ దెబ్బకొడతాం అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పరోక్షంగా పాకిస్తాన్‌ను హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ శక్తి ఏమిటో ప్రపంచమంతా చూసింది. నేడు పాకిస్తాన్‌కు, ఉగ్రవాద నిర్వాహకులకు భారత్ అసలైన శక్తి ఏంటో బాగా తెలుసు అని పేర్కొన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గుజరాత్‌లోని "స్టాట్యూ ఆఫ్ యూనిటీ" వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "ఆపరేషన్ సిందూర్" ద్వారా శత్రు భూభాగంలోకి ప్రవేశించి మరీ దాడులు చేయగలమని భారత్ నిరూపించిందని ఆయన స్పష్టం చేశారు. దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వ దృఢవైఖరి, సర్దార్ పటేల్ ఆశయాలకు అనుగుణంగానే ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్‌పై ప్రధాని తీవ్ర విమర్శలుచేశారు.

**కశ్మీర్‌పై పటేల్ ఆకాంక్షలు**

కశ్మీర్ పూర్తిగా భారత్‌లో కలవాలని పటేల్ కోరుకున్నారని, అయితే ఆ సమయంలో నెహ్రూ ఆ అభిప్రాయాన్ని గౌరవించలేదని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పటేల్ ఆశయాలను పూర్తిగా మరిచిపోయిందని ఆరోపించారు. పటేల్ దూరదృష్టిని కాంగ్రెస్ మరచిపోయిందన్న ప్రధాని, ఆయన అభిప్రాయాలను నెహ్రూ గౌరవించలేదని చెప్పారు. కాంగ్రెస్ తప్పు వల్ల కశ్మీర్‌లో కొంతభాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించిందని వివరించారు. ఇప్పుడు చొరబాటుదారులతో కలిసి విపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. "గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుల కోసం దేశ భద్రతను పణంగా పెట్టాయి. దేశం బలహీనపడినా చొరబాటుదారుల కోసం పోరాడేవారు పట్టించుకోరు. కానీ దేశ భద్రత, గుర్తింపు ప్రమాదంలో పడితే ప్రతి పౌరుడూ ప్రమాదంలో పడినట్లే. అందుకే, చట్టవిరుద్ధంగా నివసిస్తున్న ప్రతి చొరబాటుదారుడిని దేశం నుంచి తొలగించాలని మనం సంకల్పించుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు. కేవలం బాహ్యశత్రువులకే కాకుండా నక్సలిజం, చొరబాట్లు వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కోవడంలో కూడా తమ ప్రభుత్వానికి పటేల్ ఆదర్శాలే మార్గనిర్దేశం చేస్తున్నాయని తెలిపారు. చొరబాట్లు దేశ ఐక్యతకు పెను ముప్పుగా పరిణమించాయని ప్రధాని హెచ్చరించారు. దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పుగా పరిణమించిందని, దాన్ని అంతం చేస్తున్నామని వివరించారు. దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండాలని, విభజన శక్తుల కుట్రలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. పటేల్ జయంతి సందర్భంగా ఆయన స్మారకార్థం ప్రత్యేక నాణెం, పోస్టల్ స్టాంపును విడుదల చేసినట్టు మోడీ వెల్లడించారు. ఈ వేడుకల్లో సైనిక దళాల కవాతు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



# వచ్చే మూడేళ్లలో అమరావతి తొలి దశ పూర్తి

**- నిర్దేశిత సమయానికి పనులు పూర్తవ్వాలి - పెండింగ్‌లోని రిటర్నబుల్ ప్లాట్లను త్వరగా రిజిస్ట్రేషన్ చేయాలి - సిఆర్‌డిఎ సమీక్షలో సిఎం చంద్రబాబు**

**విజయవాడ అక్టోబర్ 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా జరగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యానికి నిర్మాణాలు పూర్తి కావాలని చెప్పారు. రాజధాని నిర్మాణ పనుల పురోగతి, బ్యూటిఫికేషన్, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఏయే నిర్మాణాలను ఎంత వరకు పూర్తి చేశారు..? వర్క్ ఫోర్స్ ఏ మేరకు ఉంది..? నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్, మెషినరీని ఆయా సంస్థలు ఏ మేరకు సమకూర్చుకున్నాయనేదానిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏయే భవనాలను ఎప్పటిలోగా పూర్తి చేయాలో నిర్దిష్ట సమయాన్ని నిర్దేశించు కున్నామని... ఆ మేరకు పనులను పూర్తి చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణాల్లో వేగంతో పాటు.. నాణ్యత ప్రమాణాలను పక్కాగా పాటించాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ప్రతి 15 రోజులకోసారి సమీక్షిస్తానని చెప్పారు. ప్రస్తుతం వర్షాల కారణంగా నిర్మాణ పనుల్లో కొంత మేర జాప్యం జరిగినా.. రానున్న రోజుల్లో దాన్ని భర్తీ చేసేలా నిర్మాణాల్లో వేగం పెంచాలని చంద్రబాబు సూచించారు. ఇంకా కొన్ని నిర్మాణ సంస్థలు వర్క్ ఫోర్స్, మెషినరీని పూర్తి స్థాయిలో కేటాయించలేదని... ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక రాజధాని భవనాల నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ మేరకు గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతవరకు పూర్తైందని సీఎం ఆరా తీశారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల విషయంలో రైతులకు ఏ మాత్రం ఇబ్బందులు రానివ్వొద్దని మంత్రి నారాయణ, అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వివరాలు అధికారులు అందించారు. ఇంకా 2,471 మంది రైతులకు రిటర్నబుల్ ప్లాట్లను రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉందని.. ఇవి కూడా చిన్నపాటి సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల కారణంగా పెండింగులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. తాను కూడా త్వరలోనే రాజధాని రైతులతో సమావేశమవుతానని ముఖ్యమంత్రి తెలిపారు. రాజధానిలో నిర్మాణాలకు ఎంతటి ప్రాధాన్యమిస్తున్నామో..గ్రీనరీ, సుందరీకరణ, పరిశుభ్రతకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానుల గార్డెనింగ్, బ్యూటిఫికేషన్ వంటి వాటిల్లో ఎలాంటి రాజీపడొద్దని సూచించారు. ఇక ప్రైవేట్ సంస్థలు చేపట్టే నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్లో ఉండేలా చూడాలని ఆయా సంస్థల ప్రతినిధులను కోరాలని అధికారులకు సూచించారు. అమరావతికి వరల్డ్ క్లాస్ సిటీ లుక్ రావాలంటే హైరెయిజ్ బిల్డింగులు ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## రైతుల కష్టాలు తీర్చడంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలం: సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,అక్టోబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుఫానున వల్ల తీవ్ర పటం నష్టం జరిగింది అని సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ అన్నారు. గిట్టుబాటు ధరలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న రైతులకు తుఫాను శాపం...రైతుల కష్టాలు తీర్చడంలో చంద్రబాబు సర్కార్ విఫలం...బుడమేరు వరద సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు బుట్ట దాఖలయ్యాయి. చంద్రబాబు ప్రభుత్వం రైతులకు భరోసా ఇవ్వలేదన్నారు. సత్యసాయి జయంతి ఉత్సవాలకు మంత్రుల కమిటీ ఏర్పాటు హాస్యాస్పదంగా ఉందన్నారు. బాబా జయంతి వేడుకల కోసం సత్యసాయి ట్రస్ట్ ఏర్పాట్లు చేస్తోంది...మంత్రులకు పనీపాటా లేనట్లు ఉందని సిపిఐ రామకృష్ణ అన్నారు. అయితే,చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే తుఫాను భాధితులను ఆదుకోండి అని సిపిఐ రామకృష్ణ సవాల్ చేశారు. టీడీపీ ఎంఎల్ఏలు కబ్జా కోరులుగా మారిపోయారు...ఎంఎల్ఏల కబ్జాలపై ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు తీసుకోలేదు అని డిమాండ్ చేశారు. చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చి పట్టిందని ఆయన విమర్శలు గుప్పించారు. నారా లోకేష్ రెడ్‌బుక్‌లో టీడీపీ నేతల దాష్టీకాలు కనబడవా?...రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టడంలో పవన్‌కళ్యాణ్ విఫలం అయ్యారు. సీజ్ ది షిప్ అన్నారు...కనీసం ఒక్క ఆటో కూడా సీజ్ చేయలేకపోయారని రామకృష్ణ మండిపడ్డారు.

# కల్తీనెయ్యి కేసు అక్రమాలు వైవి చుట్టూనే!

**- కదులుతున్న టిటిడి గత పెద్దల గుట్టు - ఎసిబి కోర్టులో అప్పన్న కస్టడి పిటిషన్**



**తిరుమల,అక్టోబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరాచేసిన పాపంలో సూత్రధారులైన గత టిటిడి పెద్దల అవినీతిగుట్టు రట్టయ్యే సమయం ఆసన్నమైంది. ఇందులో ముఖ్యంగా 2022లో అప్పటి టిటిడి బోర్డు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అక్రమాలు భారీగానే ఉన్నాయని సిబిఐ సిట్ అధికారులు ఆధారాలు సేకరించారు. ఈ కీలకమైన సంచలన కేసులో వైవి సుబ్బారెడ్డి అంతరంగికుడు వ్యక్తిగత సహాయకుడుగా (పిఎ)గా వ్యవహరించిన కె.చిన్నఅప్పన్నను సిట్ అధికారులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కల్తీనెయ్యి గుట్టులో కీలకంగా సిట్ సుబ్బారెడ్డిని భావిస్తోంది. ఇంకా మరింత కీలక సమాచారం సేకరించడానికి అప్పన్నను కస్టడీకి తీసుకునేందుకు సిఐబి సిట్ అధికారులు నెల్లూరు ఏసిబి కోర్టులో శుక్రవారం కస్టడీ పిటిషన్ దాఖలు చేశారనేది తెలుస్తోంది.న్యాయమూర్తి నేడు విచారణ చేసి కస్టడీకి ఇచ్చే అవకాశం ఉందని సిట్ అధికారులు భావిస్తున్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో 2022లోనే అప్పన్న సుబ్బారెడ్డి వద్ద పనిచేస్తూ భారీగా కుట్రలకు తెరలేపారని, బోలేబాబాడెయిరీతో బాటు ఏఆర్ డెయిరీ,వైష్ణవి డెయిరీ, ప్రీమియర్ అగ్రిఫుడ్స్‌తో ఒప్పందంతో భారీగా కమీషన్లు 50లక్షల వరకు రాబట్టారనేది సిట్ విచారణలో వెలుగుచూసిన అంశాలు.అంతేగాక అప్పన్న బ్యాంకు లావాదేవీలోల్ల 4.50కోట్ల రూపాయలు నిల్వ ఉండటం, ఆయనపేరున కొన్ని చోట్ల 14వరకు స్థలాలు, ప్లాట్లు ఉన్నాయని సిట్ సేకరించిన సమాచారం.

ఈ సమాచారంతో మరింత కీలకంగా ఆధారాలు రాబట్టేందుకు మాజీ ఛైర్మన్, రాజ్యసభసభ్యుడు వైవి సుబ్బారెడ్డికి నోటీసులు జారీచేసి విచారణ చేయాలని సిట్ నిర్ణయించింది. అప్పన్నను కస్టడీకి తీసుకునే ముందు వైవి కి నోటీసులు జారీకానున్నాయి. కల్తీనెయ్యి బాగోతంలో ఇప్పటికే కొనుగోళ్ళ జిఎంను పూర్తిగా విచారణ చేసిన సిట్ ఆ సమాచారంతో సుబ్బారెడ్డిని విచారణ చేయాలని ఏసిబి న్యాయమూర్తికి వివరించినట్లు తెలుస్తోంది. 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అప్పటి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాబాయి వైవి సుబ్బారెడ్డిని టిటిడి బోర్డు ఛైర్మన్‌గా నియమించింది, 2022లోనూ ఆయనకు మళ్ళీ ఛైర్మన్ పదవిని కట్టబెట్టారు. ఆ సమయంలో ఆయన తన అనుచరులకు పెత్తనం ఇచ్చారనేది సిబిఐ సేకరించిన సమాచారం. 2020నుండే నెయ్యిసరఫరా టెండర్లు దక్కించుకుని చివరకు కల్తీనెయ్యి పంపిన కేసు విచారణలో కీలక పరిణామాలు ఇప్పుడు చోటుచేసుకుంటున్నాయి.

కల్తీనెయ్యి పాపంలో అసలు సూత్రధారులు ఎవరున్నారనే విషయం ఇప్పుడు తేల్చేపనిలో నిమగ్నమైంది. ఇప్పటికే కల్తీనెయ్యి పాపంలో పాత్రధారులైన ఏఆర్ డైరీ ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబా డైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒ అపూర్వవినయ్‌కాంత్‌చావ్దాలను అరెస్టుచేసింది. తాజాగా అప్పన్న అరెస్ట్‌తో కల్తీనెయ్యి గుట్టులో విస్తుబోయే విషయాలు వెల్లడయ్యాయి.

# పెహల్గాం సైనికులు, సిఆర్‌పిఎఫ్ సిబ్బందికి కేంద్రం అవార్డులు

**తెలుగు రాష్ట్రాల నుంచి ఏడుగురి ఎంపిక**

**మొత్తం 1,463 మందికి ఏక్తా అవార్డులు**

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** ఈ యేడాది ఏప్రిల్‌లో పెహల్గాంలో పర్యాటకులపై పాక్ ప్రేరేపిత ఉగ్ర వాదులు జరిపిన దాడి తరువాత ఉగ్రవాద ఆపరేషన్‌లో పాల్గొన్న 40 మంది సైనికులతో పాటు పారా మిలటరీ అధికారులకు కేంద్రం ప్రత్యేక అవార్డులను ప్రకటించింది. వీరిలో కాశ్మీర్ రేంజి ఐజి వికె బిర్డి, శ్రీనగర్ ఎస్‌పి సందీప్ చక్రవర్తి, జమ్మూ కాశ్మీర్ పోలీసు విభాగంలోని 19 మంది పోలీసులతో పాటు సిఆర్‌పిఎఫ్‌కు చెందిన 21 మంది అధికారులు, సిబ్బంది కూడా ఉన్నారు. దివంగత కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జన్మదినం సందర్భంగా అక్టోబరు 31న ప్రతీయేటా నిర్వహించే ఏక్తాదివస్ రోజున ఈ అవార్డులను కేంద్ర హోంశాఖ ప్రకటించింది. దీంతోపాటు దేశవ్యాప్తంగా నక్సలిజంతో పాటు ఉగ్రవాదం విషయంలో ఆయా రాష్ట్రాల పోలీసులతో కలిసి పోరాడుతున్న పారా మిలటరీ బలగాలు, ఆయా రాష్ట్రాల పోలీసులు మరో 1463 మందికి ప్రత్యేక ఆపరేషన్ అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఇందులో తెలంగాణ నుంచి హెడ్ కానిస్టేబుల్ ఎ. లక్ష్మణ్ రావు వున్నారు. దీంతోపాటు దేశవ్యాప్తంగా కీలక కేసుల విచారణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఆయా రాష్ట్రాల అధికారులు మరో 93 మందికి కూడా కేంద్రం అవార్డులను ప్రకటించింది. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి ఒక ఎస్‌పి, మరో అదనపు ఎస్‌పిసహా ఏడుగురు అధికారులున్నారు. ఎపి నుంచి ఐపిఎస్ అధికారి అద్నాం నయీం హాష్మి, అదనపుఎస్‌పి భీమారావు, డిఎస్‌పి జయసూర్య, ఎస్‌ఐ నసీరుల్లా వున్నారు. తెలంగాణ నుంచి ఇన్‌స్పెక్టర్లు నగరి చంద్రబాబు, ఉపేంద్రరావు, తిరుపతి ఉన్నారు. వీరితోపాటు ఫోరెన్సిక్ లాబ్ విభాగంలో విచారణాధికారులకు కీలక ఆధారాలు అందించడంలో విశేష ప్రతిభ కనబర చిన మరో తొమ్మిది మంది అధికారులకు కేంద్రం అవార్డులు ప్రకటించింది. వీరిలో ఎపి నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ ఫణిభూషణ్ ఉన్నారు. వీరంతా కేంద్ర హోంశాఖ మంత్రి దక్షతా పథక్ అవార్డులను అందుకోనున్నారు.

## 'లై డిటెక్టర్ టెస్టుకు, సిబిఐ విచారణకు, చివరికి నార్కో టెస్టుకైనా సిద్ధం

**- మాజీ మంత్రి జోగి రమేష్**

**విజయవాడ,అక్టోబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పై వైసీపీ నేత జోగి రమేశ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసారు.తాను నారా వారి సారా వ్యవహారాన్ని బయటపెట్టినందుకే తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, తనను ఓ కేసులో ఇరికించి పార్టీని దెబ్బతీయాలని చూస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. జోగి రమేశ్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో నారా వారి సారా దందాను ఇబ్రహీంపట్నం కేంద్రానికి వెళ్లి మరీ ప్రజల ముందు ఉంచాను. అప్పటి నుంచే నాపై కుట్రలు మొదలుపెట్టారు. ఈ అంశాన్ని రాజకీయంగా పక్కదారి పట్టించేందుకే నన్ను లక్ష్యంగా చేసుకున్నారు. చంద్రబాబు, లోకేశ్ నన్ను బద్నాం చేసి, వైసీపీని డ్యామేజ్ చేయాలని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు" అని విమర్శించారు. ఈ క్రమంలో తాను ఏ విచారణకైనా సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. "లై డిటెక్టర్ టెస్టుకు, సీబీఐ విచారణకు, చివరికి నార్కో టెస్టుకైనా నేను సిద్ధం. తిరుమల వెంకన్న సన్నిధిలో ప్రమాణం చేస్తానని చెప్పాను. విజయవాడ దుర్గమ్మ వద్ద నా కుటుంబంతో సహా ప్రమాణం చేశాను. అయినా ఎవరూ స్పందించడం లేదు" అని జోగి రమేశ్ తెలిపారు. చంద్రబాబు తన హృదయాన్ని, వ్యక్తిత్వాన్ని



సంఘటిత ర్యాలీ దృశ్యం

## సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా విజయవాడలో సంఘటిత యాత్ర

**విజయవాడ, అక్టోబర్ 31,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలంతా సంఘటితంగా ఉంటే దేశం,రాష్ట్రం అభ్యున్నతిని సాధిస్తాయని పలువురు వక్తలు అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా విజయవాడలో సంఘటిత యాత్ర(ర్యాలీ )నిర్వహించారు. శుక్రవారంఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు ర్యాలీ సాగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ , ఎంపీ కేశినేని శివనాథ్ ఇతర నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ... దేశాన్ని ఒక్కటిగా చేసిన మహనీయుడు సర్దార్ పటేల్ అని కొనియాడారు. ఆయన కలలు సాకారం చేసేలా ఆయన జయంతి రోజు సమైక్యత పరుగు నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత దేశ తొలి హోమ్ మినిస్టర్‌గా పనిచేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కారణంగా భారతదేశమంతా సమైక్యంగా ఉందన్నారు. స్వేచ్ఛతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. ఆయన 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పటేల్‌ను స్మరిస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. దేశంలో ఉన్న 560 సంస్థానాలను కలిపి భారతదేశం అంతా ఒకటిగా చేసిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని పేర్కొన్నారు. స్వాతంత్రం తర్వాత కూడా ఆయన నిరంతర కృషితో ప్రజల కోసం, దేశం కోసం పనిచేశారన్నారు. నిజాంలు స్వయం ప్రతిపత్తి కోరితే దేశమంత సమైక్యంగా ఉండాలని దేశంలో అందరూ భాగస్వామ్యం కావాలని వారికి గట్టిగా చెప్పిన వ్యక్తి పటేల్ అని చెప్పుకొచ్చారు. ఆయన నేతృత్వంలో జమ్మూకాశ్మీర్ సమస్యను పరిష్కరించేందుకు కూడా కృషి చేశారని తెలిపారు. ఆనాడు నెహ్రూ తొందర పాటు నిర్ణయం వల్ల నాటి నుంచి 2019 వరకు ఆ సమస్య అలాగే ఉందన్నారు. ప్రధాని మోడీ రెండోసారి అధికారంలోకి రాగానే 370 అధికరణ కింద జమ్ము కాశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేశారన్నారు. భారతదేశ ప్రజలందరూ స్వదేశీ వస్తువుల్ని కొనుగోలు చేయాలని కోరారు. లోకల్ ఫర్ వోకల్ నినాదాన్ని అందుకొని మనవారిని మనమే ప్రోత్సహించుకోవాలని సూచించారు.

## వివేకా హత్యపై సిబిఐ కోర్టులో సునీతారెడ్డి పిటిషన్

**నాలుగో తేదీకి విచారణ వాయిదా**

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** మాజీమంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసుపై విచారణను కొనసాగించాలని నాంపల్లి సిబిఐ కోర్టులో ఆయన తనయ సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ నవంబరు నాలుగవ తేదీకి వాయిదా పడింది. సునీతా రెడ్డి పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిగింది. నిందితులుగా వున్న అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శంకర్‌రెడ్డిపాటు ఇతర నిందితులు కౌంటర్ దాఖలు చేయగా ఏ2గా వున్న సునీల్‌యాదవ్ ఇందుకు సమయం కోరారు. దీనిని పరిగణలోకి తీసు కున్న సిబిఐ కోర్టు తదుపరి విచారణను వాయిదా వేసింది.

# మాగాణి రైతులను ఆదుకుంటాం

**- పంట నష్టాన్ని తగ్గించేందుకు రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలి : మంత్రి అచ్చెన్నాయుడు**

**విజయవాడ అక్టోబర్ 31,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వరి పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో, పంట రక్షణ చర్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జాయింట్ డైరెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతుల కష్టానికి ప్రతిఫలం లభించేలా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి అచ్చెన్న తెలిపారు. పంట నష్టం తగ్గించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ, హార్టికల్చర్, గ్రౌండ్ వాటర్ మరియు మెట్రోలాజికల్ అధికారులతో సమన్వయం కలిగి పనిచేయాలని సూచించారు. ప్రతి మండల వ్యవసాయాధికారి స్థాయిలో పంట నష్టం అంచనాలు ఖచ్చితంగా సేకరించి, రైతులకు తక్షణ ఉపశమనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో శాస్త్రవేత్తల సహాయంతో పంట రక్షణ పద్ధతులు అమలు చేయాలని సూచించారు. రైతుల సమస్యలు, నష్టాలపై అధికారుల నుంచి సమగ్ర నివేదిక అందించాలని, వాటిని త్వరగా ప్రభుత్వానికి సమర్పించి సాయం అందించే దిశగా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతు భవిష్యత్తు మనకు ప్రాధాన్యం. ప్రతి ధాన్యపు గింజ విలువైనది. రైతుకు నష్టం రాకుండా ప్రతి అధికారి నిబద్ధతతో వ్యవహరించాలి అని పేర్కొన్నారు. కృష్ణా జిల్లాలో పంట ముంపు ప్రాంతాలు పర్యటించినప్పుడు రైతులు తమ పంట నష్టం క్రింద నమోదు చేసుకుంటే ఆ భూమిపై పండిన వరి అమ్ముకోడానికి అవ్వదు.

# విధి నిర్వహణలో మహిళా ఉద్యోగుల పాత్ర కీలకం

**- సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్.స్వర్ణలత**

**విజయవాడ,అక్టోబరు 31,ప్రభాత వార్తప్రతినిధి:** ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే మహిళా ఉద్యోగులు అధికారులు విధి నిర్వహణలో అందించే సేవలు ఎంతో కీలకం అని ప్రజలకు ప్రభుత్వానికి వారధి అయిన సమాచార పౌర సంబంధాల శాఖలో అత్యంత సమర్ధవంతంగా సేవ లందించిన సూపరింటెండెంట్ ఎం.రూ పవాణి, విజయవాడ రాష్ట్ర సమాచార కేంద్రం, లైబ్రేరియన్ గా పనిచేస్తున్న జాస్తి వెంకటలక్ష్మి ల పనితీరు అభినందనీయమని సమాచారశాఖ అదనపు సం చాలకులు ఎల్.స్వర్ణలత అన్నారు.ఆమె శుక్రవారం పదవి విరమణ చేయనున్న రూపవాణి, వెంకటలక్ష్మి లకు రాష్ట్ర సమాచార , పౌర సంబంధాల కమిషనర్ కార్యాలయంలో కార్యక్రమం.

# తిరుమల సమాచారం



## దేవుని కృపకు పాత్రులవ్వాలనే మెట్లోత్సవం

**- దాససాహిత్యకళాకారులతో భక్తితో పాదయాత్ర**

**తిరుమల,అక్టోబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** ఎందరో మహనీయులు భగవంతునిపై భక్తిప్రపత్తులతో తిరుమలకొండలను అధిరోహించి, స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేశారని టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి తెలిపారు. మహనీయుల అడుగుజాడల్లో నడిచి ఆ దేవదేవుని కృపకు అందరూ పాత్రులు కావాలనే తలంపుతో టిటిడి ఏటా మెట్లోత్సవం నిర్వహిస్తుందన్నారు. త్రైమాసిక మెట్లోత్సవం శుక్రవారం వేకువజామున అలిపిరి పాదాలమండపం వద్దనుండి మొదలైంది. ఇలాంటి మెట్లోత్సవంలో పాల్గొనడం పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నామన్నారు. దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు ,పలురాష్ట్రాల నుండి వచ్చిన దాససాహిత్యప్రాజెక్టు భజనమండళ్ళ కళాకారులు భక్తితో గోవిందనామస్మరణలు, భజనలు చేసుకుంటూ అలిపిరి మెట్లదారిలో తిరుమలకు వచ్చారు. అందరూ కలసి ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

## త్వరలో శ్రీవారి వైద్యసేవ

**- దేశవ్యాప్తంగా టిటిడి ఆలయాల్లో శ్రీవారిసేవ - ఇఒ సింఘాల్,అదనపు ఇఒ చౌదరి**



**తిరుమల,అక్టోబర్ 31ప్రభాత వార్తప్రతి నిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆస్పత్రుల్లో రోగులకు ఇతోధిక సేవలందించేందుకు శ్రీవారివైద్యసేవ త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. తిరుపతి-తిరుమలలోని అశ్వినీ ఆస్పత్రి, ఆయుర్వేద ఆస్పత్రి, స్విమ్స్,బర్డ్ ఆస్పత్రులతోబాటు చిన్న పిల్లల ఆస్పత్రుల్లో రోగులకు సేవచేయనున్నారని చెప్పారు. ఇందుకు సంబంధించి శ్రీవారివైద్యసేవసెల్‌ను ప్రత్యేకంగా ఏర్పాటుచేయాలని సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవికి ఆదేశించారు. శ్రీవారిసేవకులకు డిసెంబర్‌నెలలో ట్రైనర్లకు శిక్షణాకార్యక్రమంతో మరింత చక్కటి సేవలందిస్తారని అభిప్రాయం వెలిబుచ్చారు. శ్రీవారిసేవపై శుక్రవారం సాయంత్రం టిటిడిపరిపాలన భవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,జెఇఒ వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఐటి జిఎం ఫణికుమార్‌నాయుడు, బర్డ్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ జగదీశ్, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వికుమార్, పద్మావతిచిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, ముఖ్యవైద్యాధికారి డాక్టర్ నర్మద,ఆయుర్వేదకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుదీక్షిత్, ఐఐఎం ప్రతినిధులతో కలసి ఇఒ సింఘాల్ సుదీర్ఘసమీక్ష నిర్వహించారు. దేశంలోని టిటిడి ఆలయాల్లో శ్రీవారిసేవకులతో భక్తులకు సేవలందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చెన్నై, హైదరాబాద్,విశాఖపట్నం, కన్యాకుమారి, బెంగుళూరు వంటి నగరాల్లోని శ్రీవారి ఆలయాల్లో మొదటి విడతగా శ్రీవారిసేవ ప్రారంభించాలన్నారు..మిగిలిన ఆలయాల్లో మలివిడతగా ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్వీ గోసంరక్షణశాలలోకూడా శ్రీవారిసేవకులతో గోసేవను చేయడానికి వీలుగా కార్యాచరణ రూపొందించాలన్నారు. శ్రీవారిసేవకుల ట్రైనర్లకు శ్రీవేంకటేశ్వర వైభవం, తిరుమల సమాచారం. మన సనాతనధర్మం,విలువలు, మేనేజ్‌మెంట్, లీడర్‌షిప్ ,సేవా తత్పరత తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని ఇఒ సింఘాల్ తెలిపారు.

## శ్రీవారి సేవలో ఎసిబి డిజి అతుల్‌సింగ్



**తిరుమల,అక్టోబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ఏసిబి డిజి అతుల్‌సింగ్ దంపతులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంవద్దకు వచ్చిన ఆయనకు తిరుమల పోలీసు అధికారులు స్వాగతం పలికారు. ఆలయం లోపలకు చేరుకున్న అతుల్‌సింగ్ దంపతులు శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అదికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో మీడియాకు దూరంగా ఉన్నారు.

## రూ.2,300కోట్ల నిధులతో దేశవ్యాప్తంగా ఆలయాల్లో అన్నదానం

**- ఆయుధపూజలో టిటిడి ఇఒ సింఘాల్**



**తిరుమల,అక్టోబర్31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా నాణ్యతతో అన్నప్రసాదం అందిస్తున్న టిటిడి అన్నదానం విభాగం సేవలు శ్లాఘనీయ మని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. 1985లో నిత్యాన్నదానం పథకం ప్రారం భించగా, 1994లో శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్‌గా మార్పుజరిగిందన్నారు. ప్రస్తుతం ఈ ట్రస్ట్‌లో 2,300 కోట్లరూపాయలు నిధులు ఉన్నాయని, గత ఆరునెలల్లో 180కోట్లు రూపాయలు విరాళాలు దాతలు అందించారని తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమలలో వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో ఆయుధపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ సింఘాల్ మాట్లాడుతూ తిరుమలకు విచ్చేస్తున్న భక్తులందరికీ నాణ్యమైన అన్నప్రసాదాలను అందిస్తున్నామన్నారు. ఇందుకు కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి ఆలయాల్లో అన్నదానం చేయాలని బోర్డు తీర్మానించిందన్నారు. ఇందుకు అవసరమైన సిబ్బందిని నియమించేందుకు ఆమోదం తెలిపిందన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఐదువేల ఆలయాల నిర్మాణాన్ని, అవసరమైన చోట్ల ఆయా ప్రాంతాలనుబట్టి మూడురకాలుగా నిధులు కేటాయించాలని నిర్ణయించామన్నారు. 10లక్షలురూపాయలు, 15లక్షలు, 20లక్షలు రూపాయలు కేటాయించేందుకు మొత్తం 750 కోట్లరపాయలు కేటాయించేందుకు బోర్డు ఆమోదం తెలిపిందన్నారు.దాతల సహకారంతో అన్నప్రసాదాలను మరింతగా భక్తులకు విస్తరించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒ రాజేంద్ర, సోమన్నారాయణ, ఇఇ సుబ్రమణ్యం, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి జిఎల్ఎన్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. అన్నప్రసాద సిబ్బందిని సన్మానించారు.


**విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ**

VMRDA

**పత్రికా ప్రకటన**

**Online No. 1167/0077/LP/VMRDA/2021, తేది.31-10-2025**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, M/s Sai Lakshya Developers rep by its Managing Partner Sri Sattaru Prasadu ములకుద్దు గ్రామం, భీమునిపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా నందలి సర్వే సంఖ్యలు LPM No. 648/p (సర్వే సంఖ్య Sy.No. 16/1p) లలో ఎకరములు 3.4423 సెంట్లు గల భూమిని లేఅవుట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్‌లైన్ నెం. 1167/0077/LP/VMRDA/2021 నందు పరిశీలన నిమిత్తమైయున్నది. కావున పైన తెలిపిన లేఅవుట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమిషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

1 -11 pg4.qxd:1 -11 pg4.qxd 1/1/02 5:52 AM Page 1




వార్త

హంస ఏ విధంగా నీటిని వదిలి పాలను మాత్రమే గ్రహిస్తుందో, సాధకుడు అదే విధంగా శాస్త్రాలలోని సారాన్ని గ్రహించి, మిగిలింది విడిచిపెడతాడు.

-ఖలీల్ బిల్లింగ్

# నిరర్థక ప్రయోగాలేల!

వరుణిడి కటాక్ష వీక్షణాల కోసం రాజధాని నగరం ఎదురుచూస్తున్నా ఒక చుక్కనీరు కూడా కురవలేదు. కాలుష్యం తగ్గాలంటే వర్షం కురిస్తే సరిపోతుందని ఎవరు సెలవిచ్చారో కానీఢిల్లీ పాలక వర్గం 'క్లౌడ్ సీడింగ్' ప్రక్రియను చేపట్టింది. ఎంతో ఖర్చు చేసింది.అయినా ఢిల్లీ కాలుష్యం ఇప్పటికీ ఏక్యూఐ 375 వద్దనే ఉంది. అంటే అనుకున్నది సాధించడంలో వారి పథకాలు అంచనాలు ఫలవంతమైనట్లే కదా! చరిత్ర లో ఎన్నడూ ఏ ప్రాంతంలోనూ 'క్లౌడ్ సీడింగ్' ప్రక్రియ ఫలవంతమైన రికార్డులేవీ నమోదు కాలేదు. బుధవారం వరకు మూడుసార్లు మేఘాల సీడింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. శుక్రవారం నాటికి కూడా ఎలాంటి వర్షపాతమూ ఢిల్లీ ఛాయల్లో నమోదు కాలేదు. ఈ ప్రాజెక్టును కాన్పూరు ఐటిఐ నిపుణుల అంచనాల ప్రకారం మేఘాల తేమను బట్టి 24 గంటల్లో ఎప్పుడైనా వర్షాలు పడవచ్చునని విశ్వాసంతో ఎంతో వ్యయపరచి 'క్లౌడ్ సీడింగ్' ప్రయోగాలు చేశారు. అయితే ఢిల్లీ నోయిడా బోర్డర్‌లో 0.1 నుంచి 0.2 మి.మీ తేలిక పాటి వర్షపాతం నమోదైందని ఈ ప్రయోగాన్ని నిర్వహించిన సంస్థ చెబుతోంది. తొలి సీడింగ్ న్యూఢిల్లీలోనూ, రెండోది మీరట్‌లోనూ ఆ సంస్థ విమానం నుంచి క్లౌడ్ సీడింగ్ జరిపినట్లు సమాచారం. నగరంలోని ఖేక్రా, బురా, విహార్,సడక్‌పూర్, భుజ్‌పూర్, నార్త్ కరోల్‌బాగ్, మయూర్‌లలోను, బురారి, మయూర్ విహార్, ఖేక్రా, పాలిస్ కుక్‌పూర్, నోయిడా, భోజ్‌పూర్, మోడినగర్‌లలో జరుగగా తమ ప్రయోగాలు పరిపక్వదశ కు వచ్చినట్లు ప్రయోగసంస్థ ప్రకటించింది. 25పాయింట్ల వాయుకాలుష్యాన్ని తగ్గించే ప్రక్రియలో భాగంగా జరిగినా ఎలాంటి ప్రయోజనం కనపడలేదు. వర్షపు బిందువు కూడా ఎవరికీ కనపడలేదు. కాలుష్యరహిత రాజధానిగా చేయడానికి ఢిల్లీ ప్రభుత్వాలు చేపట్టని ఆలోచన లేదు. చేయని ప్రయోగమూ లేదు. ఎన్నో విధాలుగా వాహనా లను క్రమబద్ధీకరించినా, ఎంత కట్టడిచేసినా ఇసుమంతైనా కాలుష్య తీవ్రత తగ్గలేదు. జూన్ 2025లో సీడింగ్ ప్రణాళికను చేపట్టారు. కృత్రిమ వర్షంగా పిలువబడే 'క్లౌడ్ సీడింగ్' సాంకేతికత ఎందుకు విఫలమైందో శాస్త్రజ్ఞులు ఎవరూ చెప్పలేకపోతున్నారు. అలాంటి ప్రయోగాలకు వరుణుడు కరుణిస్తాడని ఆ మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వానలు రాని తరుణంలో పంటలు ఎండిపోకూడదని, సామాన్యుని ఆహార భద్రతకు ఎలాంటి లోటు రాకుండా చేయాలనే ఉద్దేశ్యంతో చేపట్టారు. ఫలితం శూన్యం. ఆ తర్వాత కూడా ఇదే లక్ష్యంతో కృత్రిమ వర్షం కురిపించాలన్నా సాధ్యం కాలేదు. పాలకులకు అదొక విఫల మనోరథంగా మిగిలిపోయింది. రాష్ట్ర ఖజానాకు చేతి చమురు మాత్రం వదిలింది అని సరిపెట్టుకోవాల్సి వచ్చింది. తాజాగా ఢిల్లీ ప్రభుత్వం వేరొక లక్ష్యంతో కృత్రిమ వర్షం కురిపించే ప్రయత్నం చేసింది. కానీ ఫలితం లేదనే చెప్పాలి. ఇక్కడి ఢిల్లీ క్లౌడ్‌సీడింగ్ ప్రయోగం విషయమై కాన్పూరు ఐటిఐ శాస్త్రజ్ఞులు చెబుతున్న విషయాలను పరిశీలిస్తే ప్రతి నీటి చుక్క పరిమాణం సుమారు 0.05 మిల్లీ లీటర్లు ఉంటుంది. కనుక వారిలెక్కలో కొన్ని చుక్కలు నీరు కురిసినట్లే.కేవలం ఈ అంచనాలు కారణంగా మేఘనాథుడు వర్షించినట్లు భావించడం హాస్యాస్పదం అవుతుంది.అదీగాక కాలుష్య తీవ్రత ఏమాత్రం తగ్గలేదు. కనుక ఈ ప్రయోగం ఫలవంతమైనట్లు కాదు. కేవలం కరువుల సమయంలో వర్షాన్ని ప్రేరేపించడానికి ప్రయోగించే పాత సాంకేతిక మార్గం 'కృత్రిమ వర్షం'. 1950లో తొలిసారిగా ప్రభుత్వం 'క్లౌడ్ ఏరోసావ్ ఇంటరాక్షన్ అండ్ ప్రిసిపిటేషన్ ఎన్‌హాన్స్‌మెంట్ ఎక్స్‌పెరిమెంట్' ద్వారా పశ్చిమ కనుమలలో పరిశోధించింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాఫికల్ మెటీయోరాలజీ ఆధ్వర్యంలో జరిగింది. ఇలాంటి ప్రయోగాలకు థాయ్‌లాండ్‌లో ప్రత్యేకించి రాయల్ రెయిన్ మేకింగ్ అండ్ అగ్రికల్చరల్ ఏవియేషన్ విభాగం ఉంది. ఎన్నో దేశాలు 'కృత్రిమ వర్షం' కురిపించే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. కానీ అవన్నీ వర్షాకాలంలో చినుకుపడని ప్రాంతాల కోసమే నిర్దేశించుకున్నారు. కాగా కాలుష్యాన్ని తీవ్రతను తేలిక చేయడానికి క్లౌడ్ సీడింగ్' కొత్తప్రయత్నమే. లాహోర్, చైనా కౌలాలంపూర్, థాయ్‌లాండ్ వంటి దేశాలు విఫలయత్నం జరిగి ఈ ప్రయోగాన్ని వదిలిపెట్టాయి. వాయుకాలుష్య నాణ్యతను మెరుగుపరిచే ఇలాంటి ప్రయోగాలు గతంలో ఎన్నడూ వర్షపాతాన్ని నమోదు చేయలేదన్న అనుభవాలను ఢిల్లీ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. ఏదో ప్రయత్నం చేయాలన్న తపనతోనే ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టినట్లయింది. వర్షాభావ పరిస్థితులలో వర్షపాతం పెంచేందుకు 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 'క్లౌడ్ సీటింగ్' చేపట్టినా ఫలితం దక్కలేదు.శాస్త్రీయ ధృవీకరణ లేని ప్రయోగాలకు ప్రభుత్వాలు ఎందుకు పూనుకుంటాయో ఎవరికీ అర్థంకాదు. లక్ష్యం మంచిదే అయినా వ్యర్థ ప్రయోగాలుగా నిరూపితమైనప్పుడు ఖజానాకు భారం తెచ్చే ఇలాంటి ప్రయోగాలు మంచివి కావేమో! 2024లో ఈవిధమైన ప్రయోగాలు శాస్త్రీయంగా ఫలవంతం కాదని, అదీ ఢిల్లీలో కాలుష్యనాణ్యతను క్రమబద్ధీకరించడానికి అసలు ఉపయోగపడదని, సాధ్యం కాదని పార్లమెంట్‌కు నివేదిక కూడా సమర్పించింది.అయినా ఈ విఫల ప్రయత్నం ఎందుకు జరిగిందో ఢిల్లీ పాలకులే చెప్పాలి. ఢిల్లీలో కాలుష్యం తగ్గాల్సిన అవశ్యకత ఉన్నది నిజమే.దీని విషయంలో వేర్వేరుప్రయత్నాలు కనుగొనడమే శరణ్యం. కీలరిగి వాత పెట్టాల్సిన అంశాల్లో రాజకీయ నిర్ణయాలు నిరర్థకమే అవుతాయి. నిరర్థక ప్రయోగాలకు నిర్ణయించడం కాలుష్య నివారణకు ఏదో ఒకటి చేస్తున్నదనే భావన ఢిల్లీ ప్రజల్లో కలిగించడానికేనా అనే భావన కలుగుతుంది.



విలువలు పతనమవడం కన్నా, విలువల పట్ల విశ్వాసం క్షీణించడం మరింత ప్రమాదకరం.

రాబర్ట్ లూయి స్టీవెన్ సన్



అవమానించేవాడు ఇసుకపై రాతలాగా వెంటనే దాన్ని విస్మరిస్తాడు. అవమానానికి గురైన వాడు ఇతడిపై చెక్కిన రాత లాగా ఎన్నటికీ మరిచిపోడు.

ఆస్కార్‌వైల్డ్

# ప్రమాదాల పాపం తలా పిడికెడు!

**ఎవరో చేసిన తప్పు ఏకంగా పంతొమ్మిది మంది సజీవ దహనానికి కారణమైంది. నిద్రలో ఉన్నవారిని అటు నుంచి అటే శాశ్వత నిద్రలోకి పంపింది. కొన్ని కుటుంబాలను చిధిమేసి శాశ్వత చీకట్లు నింపింది. నిమిషాల వ్యవధిలో కొన్ని కుటుంబాలు, మరికొన్ని కుటుంబాల పెద్దదిక్కులు భవిష్యత్తు ఆశలు అగ్నికీలలకు ఆహుతయ్యాయి. ఇంతటి ఘోరవిషాదానికి కారణాలు ఏమిటి, కారకులు ఎవరో తదితర అంశాలపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి. ఇందులో తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు పాలకపెద్దలతోపాటు, అధికారగణంతోసహా అందరూ భాగస్వాములు అనే విమర్శలు వెల్లువుకుతున్నాయి. 'నీ చేతన్ నా చేతన్ వరమడిగిన కుంతి చేతన్, వాసవి చేతన్, ధరచేత,శల్యుచేత అరయంగా కర్ణుడీల్గె ఆరుగురిచేతన్.. అన్నట్లు ఈ విషాద సంఘటనకు ఎవరు కారకులో? కారణాలు ఏమిటి? ఎవరి పాత్ర ఎంత? ఎవరెవరిని నిర్లక్ష్యంపాలెంత? తదితర అంశాలు పెద్దగా పరిశోధించాల్సిన అవసరం లేదు**

దామెర్ల సాయిబాబ

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం. వీటిలో ఎక్కడ లోపం ఉన్నా అనుకున్న లక్ష్యాన్ని సాధించలేం. దేశంలో అంతకంతకు పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలకు కారణాలు ఏమిటో తెలుసు, కారకులు ఎవరో తెలుసు. ఎందుకు ఈ ప్రమాదాలు జరుగుతున్నాయో, ఎలా వాటిని నివారించవచ్చో కూడా తెలియనిది కాదు. అమాయకుల ప్రాణాలు తీస్తున్న ఈ ప్రమాదాలకు అడ్డుకట్టవేసేందుకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నట్లు పాలకులు చెప్పుకోవడమే కాదు, అందుకోసం ఎన్నో చట్టాలు తెచ్చారు, తెస్తున్నారు. కాలానుగుణంగా సవరణలో మార్పులు చేస్తున్నారు. భారీ ఎత్తున జరిమానాలు విధిస్తున్నారు. కోట్లాది రూపాయలు జరిమానాల రూపేణ ఆదాయం వస్తున్నది. అయినా రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఇందుకు సామర్థ్యంతోపాటు అమల్లో త్రికరణశుద్ధి లేకపోవడమే. ఈ పార్టీ ఆ పార్టీ అని కాదు అధికారంలో ఎవరుఉన్నా ఈ ఘోరాలు ఆగడంలేదు. గత శుక్రవారం తెల్లవారుజామున కర్నూలు జిల్లాలో చోటు చేసుకున్న మహావిషాదం గుండెలను పిండేసింది. ఎవరో చేసిన తప్పు ఏకంగా పంతొమ్మిది మంది సజీవ దహనానికి కారణమైంది.నిద్రలో ఉన్నవారిని అటు నుంచి అటే శాశ్వత నిద్రలోకి పంపింది. కొన్ని కుటుంబాలను చిదిమేసి శాశ్వత చీకట్లు నింపింది. నిమిషాల వ్యవధిలో కొన్ని కుటుంబాలు, మరికొన్ని కుటుంబాల పెద్దదిక్కులు భవిష్యత్తు ఆశలు అగ్నికీలలకు ఆహుతయ్యాయి. ఇంతటి ఘోరవిషాదానికి కారణాలు ఏమిటి, కారకులు ఎవరో తదితర అంశాలపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి. ఇందులో తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు పాలకపెద్దలతోపాటు, అధికారగణంతో సహా అందరూ భాగస్వాములు అనే విమర్శలు వెల్లువుకుతున్నాయి. 'నీ చేతన్ నా చేతన్ వరమడిగిన కుంతి చేతన్, వాసవి చేతన్, ధరచేత,శల్యుచేత అరయంగా కర్ణుడీల్గె ఆరుగురిచేతన్.. అన్నట్లు ఈ విషాద సంఘటనకు ఎవరు కారకులో? కారణాలు ఏమిటి? ఎవరి పాత్ర ఎంత? ఎవరెవరి నిర్లక్ష్యం పాలెంత? తదితర అంశాలు పెద్దగా పరిశోధించాల్సిన అవసరం లేదు.రహదారుల పక్కన మద్యాన్ని అందుబాటులో ఉంచిన పెద్దలది మొదటి తప్పు, సీట్లను పడకలుగా మార్చడంతోపాటు ఎన్నో నిబంధనలు అతిక్రమించి యథేచ్ఛగా అక్రమంగా వాహనాలను నడుపుతున్న బస్సు యాజమాన్యాలది. రోడ్లపై పడ్డ గుంతలను మరమ్మత్తు చేయకుండా నిర్లక్ష్యం వహించిన రోడ్లుభవనాల శాఖ, వీటిన్నింటిని మించి వేలాది వాహనాలు ఇన్ని అవకతవకలతో నిబంధలకు విరుద్ధంగా రోడ్లపై వీరవిహారం చేస్తూ మారణహోమం సృష్టిస్తున్న మా చిన్ని పొట్టకు శ్రీరామ రక్ష అన్నట్లు అవినీతి కూపంలో మునిగి తేలుతున్న రోడ్డు రవాణా శాఖ, ఇక పోలీసు శాఖ గూర్చిఎంత తక్కువ చర్చిస్తే అంత మంచిదేమో. నిత్యం రోడ్లపై చెకింగ్ చేస్తుంటారు. సామాన్యులు ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా స్పీడ్ పరిమితి దాటితే వేలాది రూపాయల జరిమానాను ముక్కుపిండి వసూల్ చేసే పోలీసులు నిత్యం కొన్ని ట్రావెల్స్ బస్సులు గంటకు120నుండి 140కిలోమీటర్లుకు పైగా వేగంతో నడిచే బస్సులను ఎందుకు పట్టించుకోరు. వారి తనిఖీలో సీటకు అనుమతి లేకుండా పడకలుగా మార్చిన అతిక్రమణలతో పాటు మరెన్నింటినో ఎందుకు పట్టించుకోలేదు.కొన్ని సందర్భాల్లో చలాన్లు వేసినా నెలల తరబడి అవి చెల్లించకపోయినా చర్య లు తీసుకోవడానికి చేతులు రావు. ప్రస్తుతం 19 మంది అమాయకులను పొట్టన పెట్టుకొన్న బస్సుపై కూడా తెలుగు రాష్ట్రాల్లో వేలాది రూపాయలు చెల్లించాల్సిన

**ఒక్క మాట**

చలాన్లు నెలలతరబడి పెండింగ్‌లో ఉన్నాయి.అవినీతి కంటే వీటిలో రాజకీయజోక్యం ఉండడంతో సమర్థులు అంతో ఇంతా నిజాయితీ అధికారులు మౌనంగా ఉండిపోతున్నారు. ఫలితంగా దేశంలో నిత్యం రహదారులు రక్తసిక్తం అవుతున్నాయి. దేశ వ్యాప్తంగా పరిశీలిస్తే 2001 నుంచి 2020 వరకు రెండు దశాబ్దాల్లో తొంభైఆరు లక్షల అరవై వేల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటే ఇరవైమూడు లక్షల ఇరవైఐదువేల మంది మృత్యువాతపడినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రులైనవారి సంఖ్య కోట్లల్లో ఉండొచ్చు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత నాలుగేళ్లలో ఇరవై తొమ్మిది వేల ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అంతేకాదు ప్రమాదాలకు గురై ప్రాణాపాయస్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతో పోరాడి నిస్సహాయంగా రోడ్ల పైనే ప్రాణాలు వదిలినవారు వేల సంఖ్యలోఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైన ప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్ లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోరవిషాదానికి మద్యమే కారణమనే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కర్నూలు జిల్లాకు చెందిన శివశంకర్ అనే యువకుడు అతని మిత్రుడితో కలిసి అర్ధరాత్రి వరకు మద్యం సేవించిన తర్వాత ఆ మైకంలోనే బయలుదేరారు.మధ్యలో పెట్రోలు పంపువద్ద ఆగి పెట్రోలు పోయించుకొని వెళ్లే క్రమంలో వాహనం నడిపిన తీరు సిసికెమెరా పరిశీలిస్తే ఎంతటి మత్తులో ఉన్నాడో బోధపడుతుంది. ఆ మత్తులోనే కొంతదూరం వెళ్లి డివైడర్‌కు ఢీకొట్టి పడిపోయి అక్కడికక్కడే చనిపోయాడు. వెనుక కూర్చొని ఉన్న అతని మిత్రుడు ఎర్రి స్వామి రోడ్డుపైనున్న మోటారు సైకిలును పక్కకు లాగేందుకు విఫల ప్రయత్నం చేశాడు. రెండు బస్సులు అదే రోడ్డుపై మోటార్‌సైకిల్ పక్కనుండే వెళ్లిపోయాయి. అదే సమయంలో ఇప్పుడు ప్రమాదానికి గురైన బస్సు ఆ మోటార్ సైకిల్‌ను ఈడ్చుకొంటూ మూడువందల మీటర్ల వరకు పోయింది. మోటార్ సైకిల్ రాపిడికి నిప్పురవ్వలు వచ్చి బస్సు అంటుకున్నది. ఏం జరుగుతుందో తెలియని గాఢ నిద్రలో ఉన్న వారికి ఒక్క సారిగా పొగ చుట్టుముట్టింది. దీనికితోడు ఆ బస్సులో ఉన్న హైదరాబాద్ నుంచి బెంగళూర్‌కు పంపుతున్న పర్సల్లో నాలుగువందల సెల్‌ఫోన్లకు మంటలు అంటుకోవడంతో అవి భారీశబ్దాలతో పేలుళ్లు మొదలయ్యాయి. కొందరు అతికష్టంగా బయటపడి ప్రాణాలు కాపాడుకోగలిగారు. పంతొమ్మిది మంది సజీవదహనం అయ్యారు. మృతదేహాలు నల్లని ముద్దలుగా మారిపోయాయి. ఒక్కొక్క కుటుంబానిది ఒక్కో విషాదగాథ. ఇలా ప్రమాదాల్లో పెద్ద ఎత్తున చనిపోయినప్పుడు అధికారగణం చేస్తున్న హడావుడి అంతా ఇంతా కాదు. తనిఖీలు, జరిమానాలు, వాహనాలు సీజ్ చేయడం లాంటివి ఎన్నో చేస్తారు. పాలక పెద్దలుకూడా అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండాకఠిన చర్యలు తీసుకుంటామని, పొరపాట్లు, తప్పులు చేసినవారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ప్రకటనలు ఇస్తుంటారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన కార్యదర్శి రాఘవేంద్రరావు విజయవాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన స్కూటర్‌పై వెళ్తుండగా స్థానిక లోకల్ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. దీనిపై ఆగ్రహించిన ఎన్టీఆర్ హుటాహుటిన విజయవాడకు తరలివెళ్లారు.మొత్తం యంత్రాంగమే అక్కడికి చేరుకున్నది.సమీక్షలు చేశారు. ఇటువంటివి మళ్లీ మళ్లీ జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులకు అప్పగించారు. అప్పటి నుంచి ఎన్నో చట్టాలు తెచ్చారు, సవరణలు చేశారు. రోడ్డు భద్రతా సంస్థను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కొన్ని మార్పులు, చేర్పులతో మరింత పటిష్టంగా పర్యవేక్షించేందుకు పోలీసు డైరెక్టర్ జనరల్ హోదా కలిగిన అధికారిని ఆ విభాగానికి అధిపతిగా నియమించారు. వ్యక్తుల మీద కోపంతో వ్యవస్థను కూలదోశారనేందుకు ఇదొక ప్రత్యక్ష ఉదాహరణ.ఇక కొన్ని రాష్ట్రాల్లో డ్రైవింగ్ లైసెన్సు జారీ ఒక పెద్ద ప్రహసనంగా మారిందని, కనీసం సంతకం చేయలేనివారు లైసెన్సులు పొందుతున్న విషయం కూడా బయటపడింది. ప్రస్తుతం కర్నూలు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదానికి బస్సు డ్రైవర్‌కు పదోతరగతి ఫేక్ సర్టిఫికెట్‌తో లైసెన్సులు పొందినట్లు పోలీసులే చెబుతున్నారు.అన్నిటికంటే మించి మద్యం వాడకం రోడ్డు ప్రమాదాలను పెంచుతున్నదనేది కాదనలేని వాస్తవం. రహదార్ల వెంట ఉన్న మద్యం షాపులు వాహన డ్రైవర్లను మత్తులో ముంచుతున్నాయి. మద్యం ద్వారా జరుగుతున్న ఈ అనర్థాలను పాలకులు గుర్తించడం లేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈప్రాణాలను లెక్కలోకి తీసుకోవడం లేదు. ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. కోట్ల సంఖ్యలో అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవంలా బతుకులు ఈడుస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి.

# కేన్సర్‌కు దారి తీస్తున్న టాటూ కల్చర్

బుగ్గన మధుసూదనరెడ్డి

ఈ మధ్యకాలంలో టాటూ కల్చర్ విపరీతంగా పెరిగిపోవడమే కాదు నేటి యువత దానిని వెలం వెర్రిలా ఆరాధించడం మరీ శృతిమించిపోయింది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఒకప్పుడు కేవలం సూదితో పొడిచే పచ్చబొట్టు చాలా ప్రత్యేకంగా ఉండేది. అయితే అది ఆరోగ్యాని కంటే సంప్రదాయానికి ప్రతీకగా కొనసాగింది. ఇప్పుడు అదే పచ్చబొట్టు ఫ్యాషన్‌గా రూపాంతరం చెంది అది నేటి యువతకు ఒక వ్యసనంగా సైతం మారిపోయింది అనే మాట సత్యదూరం కాదు. ముఖ్యంగా పూర్వం కలప బూడిదతో, నూనె, పసుపు కాల్చిన మసితో మూలికలను జోడించి పచ్చబొట్టు సిరాలను తయారుచేసేవారు.అయితే అవి మానవాళి ఆరోగ్యానికి ఏ మాత్రం హానిచేసేవి కావు.కానీ నేడు వేసే టాటూలలో రకరకాల ఫిగ్మెంట్స్‌తో తయారు అయిన కెమికల్ ఇంకును వాడుతున్నారు.పైగా ఏది ఎంత మోతాదులో వాడుతున్నారు అనే దానికి సరైన తూకం సైతం లేదు. అంతేకాకుండా ఇటీవల అమెరికా సైంటిస్టులు టాటూ ఇంక్స్ మీద పలు పరిశోధనలు చేసి వారు ఒక దిగ్భ్రాంతికరమైన,షాకింగ్ విషయాన్ని బయటపెట్టారు. అదేమంటే టాటూల కోసం ఉపయోగించే ఇంకుల్లో క్యాన్సర్ కారకం ఉందని చాలా స్పష్టంగా తెలియజేయడంతో నేటి సమాజంలో ఇది ఒక ఆందోళనకరమైన పరిణామంగా పరిణమించిది అనే మాటసత్యదూరం కాదు. అంతేకాదు స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ న్యూయార్క్‌కు చెందిన సైంటిస్ట్ స్వియార్క్ నేతృత్వంలో దాదాపు వంద రకాల టాటూ ఇంకులను పరీక్షి ంచారు.సైంటిస్టులతో పరీక్షి ంచిన 100 ఇంకుల్లో 23 ఇంకుల్లో అజో అనే సింథెటిక్ రంగుల ఉనికిని గుర్తించారు. సాధారణంగా అజో సింథెటిక్ రంగు లను ఆహార పదార్థాల,సౌందర్య ఉత్పత్తులు,దుస్తుల తయా రీలో ఉపయోగిస్తుంటారు.ఇందులో బ్యాక్టీరియా చేరిన,అధిక సూర్యరశ్మి తగిలినా క్యాన్సర్ కారకంగా మారి మానవాళి ప్రాణాలకు హాని తలపెడతాయని బల్లగుద్ది మరీ చెప్పారు. ఇంకా చెప్పుకుంటూపోతే ఈ టాటూ కల్చర్ వల్ల విచ్చలవిడిగా టాటూ వేయించుకున్న వారికి కొన్ని రకాల చర్మ వ్యాధులు, హెపటైటిస్ ఏ,హెపటైటిస్ బీ,హెచ్ఐవీ వంటి ప్రాణాంతకర వ్యాధులు సోకే ప్రమాదం సైతం ఉండటం ఎంతైనా భీతి గోల్పే,దిగ్భ్రాంతికరమైన విషయం.అందుకే ఇలా టాటూలు తమ శరీరంపై విచ్చలవిడిగా వేయించుకునే ఆలోచన వున్నవారు ఒక్క విషయాన్నీ ఎలాంటి పరిస్థితుల్లో మరువరాదు.అదేమంటే టాటూలు వేయించుకున్నవారుప్రభుత్వ ఉద్యోగులైనా పోలీస్ సర్వీస్ (ఐపీఎస్), ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్ ),ఇండియన్ ఫారిన్‌సర్వీస్ ( ఐఫ్ఎస్ ) వంటి ఉద్యోగాలు ఒంటిపైన పచ్చబొట్లు వుంటే ఎట్టి పరిస్థితుల్లో రావు కాకరావు. అంతేకాదు ఈ టాటూలు వేయించుకొన్నవారికి రక్తదానాలు సైతం చేసేందుకు కూడా అనుమతి ఉండదు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ కాస్తంత వివేకంతో, పరిణతితో ఆలోచించి వీలైనంతవరకు ఈ టాటూల సంస్కృతికి దూరంగా ఉంటే అది మన ఇంటికి, వంటికి ఎంతో మంచిది.ఏదిఏమైన ఇప్పటికైనా అర్థం పర్థం లేని ఓ ఫ్యాషన్ లా, ఓ వెలం వెర్రిలా టాటూ కల్చర్‌వైపు యమస్పీడుగా దౌడుతీస్తున్న నేటి యువత కాస్తంత స్పీడుతగ్గించి ఒక్కసారి దీనివల్ల కలిగే దుష్పరిణామాల గురించి ఆత్మావలోకనం చేసుకొని తమ శరీరాలపై టాటూలు వేయించుకోవాలనే విపరీత ధోరణికి వీలైనంత త్వరగా స్వస్తిచెప్పగలిగితే, అటు ఆరోగ్యరీత్యా,ఇటు వారి

# ప్రజావాక్కు



## కాళేశ్వరం ఆలయంలో సమస్యల తిష్ట

జయశంకర్ జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో భక్తులు గోదావరిలో పుణ్యస్నానం చేసి దేవాలయాన్ని సందర్శిస్తారు. గోదావరి మెట్ల నుండి నీరు వుండే ప్రదేశం వరకు అపరిశుభ్రంగావుంది.ఎక్కడచూసినాచెత్తప్లాస్టిక్ కవర్స్ బాటిల్స్ గుట్టలుగా పేరుకుపోయాయి. ఆలయ కమిటీ దేవాదాయ శాఖ సిబ్బంది వున్నా ప్లాస్టిక్ కవర్స్ తొలగించడంలో నిర్లక్ష్యంవహిస్తున్నారు. అలాగే అద్దె గదుల నిర్వాహకులు అద్దె ఎక్కువ వసూలు చేస్తూ భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. దుకాణాదారులు ఎక్కువ రేటుకు వస్తువులు విక్రయిస్తూ జేబులు గుల్ల చేస్తున్నారు. గుడి ముందు యాచకులు వందల మంది భిక్షాటన చేస్తూ డబ్బులు వారికి ఇచ్చే వరకు భక్తుల కాళ్లు మొక్కి బలవంతంగా డబ్బులు లాగుతున్నారు. ఇవ్వకపోతే పరుష పదజా లము తో దూషిస్తున్న ఘటనలు ఉన్నాయి.

*- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా*

## రోడ్లు మరమ్మతులు

ఇటీవల కురిసిన వర్షాలకు చాలా రహదారులు వరదలకు రోడ్లు చాలావరకు కొట్టుకుపోవడం, మట్టి కొట్టుకుపోవడం, రాళ్లుతెలడం ప్రయాణంకు చాలాఅంతరాయం జరుగుతుంది. వాహనాలు, బస్సులు,లారీలు, కార్లు, ఆటోలు, జీప్‌లు, స్కూటర్,సైకిల్, పాదచారులు.ప్రయాణానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. వాహనాలు నడిపించే డ్రైవర్లు నరక యాతన పడుతున్నారు.ప్రభుత్వంరోడ్లు భవనాలశాఖ, రెవిన్యూ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నష్టం అంచనా వేయించాలి. స్వచ్ఛంద సమూహాల సహకారంతో రోడ్లు మరమ్మతులు వెంటనేచేయించిప్రజలప్రయాణానికిసహకారం అందించాలి.

*- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా*

## కొత్త డ్యాములను నిర్మించాలి

భారత దేశంలో అతి పురాతన నదులు చెరువులు, కుంటలు, వాగుల చెక్ డ్యాములను పునరుద్ధరించి కొత్త డ్యాములను నిర్మించాలి. ఎప్పుడో బ్రిటీష్ వారి కాలంలో నిర్మించిన ఆనకట్టలు శిథిలావస్తకు చేరుకుంటున్నాయి. వర్షా కాలంలో ఈఆనకట్టలు తెగిపోవడంవల్ల ముంపు గ్రామాలు మునిగిపోవడం జరుగుతుంది. కావున ప్రభుత్వం తక్షణం పాత డ్యాంల స్థానంలో కొత్తవి నిర్మించాలి.

## బస్సుల్లో ప్రయాణం.. ఆలోచనీయ అంశం

ఇటీవలి కాలంలో రాత్రి ప్రయాణాలకు ఎక్కువ మంది ఏసీ స్లీపర్‌బస్సులను ఎంచుకుంటున్నారు. సౌకర్యవంతమైన బెడ్లు, శుభ్రమైన వాతావరణం, వేగవంతమైన ప్రయాణం వంటి అంశాలు వీటిని ప్రజాదరణ పొందేలా చేస్తున్నాయి. అయితే, సౌకర్యం ఉన్నంత మాత్రాన భద్రతా ప్రమాణాలు నిర్లక్ష్యం చేయబడితే ప్రమాదాలు తప్పవు. ఇటీవల కర్నూలు జిల్లాలో జరిగిన వోల్వోబస్సు ప్రమాదం భద్రతపరంగా ఎన్నో ప్రశ్నల ను లేవనెత్తింది. ఏసీ బస్సుల్లో పూర్తిగా మూసివేసిన కిటికీలు, సెంట్రల్ లాక్‌సిస్టమ్స్,తగిన ఎమర్జెన్సీ ఎగ్జిట్‌ల లేమి కారణంగా ప్రమాదం సంభవించినప్పుడు ప్రయాణికులు బయటపడటం కష్టమవుతోంది.ప్రతి బస్సులోఫైర్ ఎక్స్టింగ్విషర్‌లు,అత్యవసర ద్వారాలు, అలారం వ్యవస్థలు తప్పనిసరిగా ఉండాలి.

*-తిప్పర్తి శ్రీనివాస్,చొప్పదండి*

## ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

మొంథా తుఫాను కారణంగా రైతులు పండించిన పంట ఒక సారిగా నీట కొట్టుకు పోయింది. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కావునా రాష్ట్ర ప్రభుత్వం యాత్రంగం వెంటనే క్షేత్ర స్థాయిలో తిరిగి ప్రతి ఒక రైతుకు ఆర్థిక సాయం అందిస్తూ న్యాయం జరిగేలా ప్రభుత్వం చూడాలి. రైతులకు నోటి దగ్గరకు వచ్చిన ముద్ద నేలపాలు అయింది. రాష్ట్రంలో అన్ని వస్తువులకు బీమా ఉంటుంది. కానీ రైతులకు పండించిన పంటకు బీమా లేదు రైతులు ఆరుకాలం పండించిన పంట ప్రతిసారి ఆకాల వర్షాలతో వరదలో కొట్టుకుపోతుంది.అందుకే దీనికి శాశ్వత పరిష్కారం ఆలోచించాలి. రైతులు మార్కెట్‌కు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా వ్యవసాయ అధికారులు ఏర్పాట్లు చేయాలి. ప్రస్తుతం తడిసిన ధాన్యని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

*-మిద్దె సురేష్, నాగర్ కర్నూలు జిల్లా*

## విజయవంతమైన పరిపాలన అందించాలి

శ్రీలంక,బాంగ్లాదేశ్‌లలో నేపాల్‌లో జరిగేదంత జెన్ జీ యుగం. విద్యార్థులే నిర్ణయాత్మక శక్తిగా వ్యవహరిస్తున్న నేపథ్యాన్ని ఇవ్వాళ్ల చూస్తున్నాం. అయితే శ్రీలంక బాంగ్లాదేశ్ పరిణామాలు అస్సాం ను తలపించగా నేపాల్ పరిణామాలు మాత్రం ఒక ఆశ రేఖను చూపిస్తున్నాయి.నిజంగా ఇదిమంచి పరిణామమే. కొన్ని పదుల ఏండ్లుగా కుటుంబ పాలన దిశగా సాగుతున్న ఆయా దేశాల పాలన పద్ధతులను దిశ మారింది.

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పెట్టుబడిదారులు లాభాల కోసమా! ఉద్యోగ కల్పన కోసమా?



డాక్టర్ఎనుగొండ నాగరాజ నాయుడు

పెట్టుబడిదారీ వ్యవస్థ ఉద్యోగ కల్పనలో ఎంత నిబద్ధత కలిగి ఉన్నదో ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐని ప్రవేశపెట్టడమే తెలియజేస్తోంది.టెక్నాలజీ అనేది మనిషి శ్రమను తగ్గించడానికి దోహదం చేయాలి కానీ మనిషికి జీవనాధార అవకాశాలను దూరం చేయడానికి దారి తీయకూడదు. కానీ పెట్టుబడిదారీ వ్యవస్థలో అదే జరుగుతోంది. ఇదే సోషలిజంలోనైతే ఇటువంటి కొత్త టెక్నాలజీ ప్రవేశం వలన కార్మికులు ఉపాధి కోల్పోరు. అదే కొత్త టెక్నాలజీని పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రవేశపెట్టినప్పుడు కార్మికులు ఉపాధి అవకాశాలు తగ్గి నిరుద్యోగానికి దారితీస్తుంది. దీనివలన ఆర్థిక వ్యవస్థలోఆదాయ అసమానతలు పెరగడం, ఇది కొంతమంది పెట్టుబడిదారుల చేతుల్లోకి పోవడం అశేష ప్రజానీకం వినియోగస్థాయి పడిపోవడం, డిమాండ్ తగ్గిపోవడం, ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి దిగజారిపోతుంది. ఇటీవలనే అమెజాన్ కంపెనీలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ఏఐ వినియోగం వలన 14వేల ఉద్యోగాలు పోతున్నాయని తెలియజేసింది. ఇలా ఎప్పటికప్పుడు పెట్టుబడిదారులు ఉద్యోగ కల్పనపై దృష్టి పెట్టకుండా ఆదాయాలను పెంపొందించుకునే దిశగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ నిరుద్యోగాన్ని పెంచుతున్నాయి. ఇప్పటికే అమెజాన్ నుంచి మైక్రోసాఫ్ట్ కంపెనీ వరకు ఉద్యోగం కోల్పోయే వారి సంఖ్య 80000 వరకు ఉంటుందని ఒక అంచనా. ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ ప్రభావం వలన మొత్తం మీద 81 వేల 416 ఉద్యోగాలు పోతున్నాయని ఒకఅంచనా. ప్రపంచవ్యాప్తంగా మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజేస్లో ఆర్థిక అభివృద్ధి పరంగా మొత్తం పారిశ్రామిక రంగాన్ని ఇంజన్‌లాగా పని చేస్తున్నాయని ఆర్థికవేత్తలు గుర్తించారు. 145 కోట్ల మంది జనాభా గల మనదేశంలో పేదరికం పోవాలన్న ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదాయ సమాంతర తగ్గాలన్న సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలు ఎంఎస్ఎంఈ అభివృద్ధితోనే సాధ్యం. చైనాలో ఇంటింటికి ఒక కుటీర పరిశ్రమ ఉంటూ చైనా ఉత్పత్తులు ప్రపంచ వ్యాప్తంగా చెలామణి అవుతున్నాయి.అంటే అక్కడి ప్రభుత్వ పెద్దల నిబద్ధత ఉంది. అందుకే చైనా నేడు ప్రపంచ కర్మాగారంగా ఉంది. మనదేశంలో పాలకులు లాగా ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదని చైనా పాలకులు అనుకోవడం లేదు. చైనాలో స్థానికంగా పరిశ్రమలు స్థాపించి అభివృద్ధిపరిచిన అందువలన అక్కడి పేదరికం పోయింది. దీనిగానో ప్రజలకు రుణాల



రూపంలో పెట్టుబడులు సమకూర్చడం వారికి తగిన శిక్షణ ఇవ్వడం పరిశ్రమలకు కావాలసిన సాంకేతిక సామాగ్రిని అందించడం మార్కెట్లను చూపించడం ఇలాంటి పనుల్లో ప్రభుత్వం ఒక వైపు ప్రైవేట్ ఒక వైపు పారిశ్రామిక రంగం మరొకవైపు భాగస్వాములు అవుతున్నాయి.ప్రజల ఆదాయాలు పెరుగుతున్నాయి. అనేక పారిశ్రామిక యూనిట్లను ఎక్కడికక్కడ నెలకొల్పుతున్నారు. వీటి ఆధారంగా చైనాలో 1.3 కోట్ల మందికి గ్రామీణ ఉపాధి లభించింది. ఇళ్లలోనే పెట్టే చిన్నచిన్న వర్క్షాపులో ఉత్పత్తి యూనిట్లద్వారా ప్రజల ఆదాయాలు గణనీయంగా పెరిగాయి. దీనికి టూరిజంపర్యావరణ ఆర్థిక కార్యకలాపాలు తోడు చేయడం వలన ఈచిన్నతరహా పరిశ్రమలో మరింతగా పేదరిక నిర్మూలనకు ఉద్యోగ కల్పనకు తోడ్పడ్డాయి.మన దేశంలో ఎప్పటి నుంచో 1905 స్వదేశీ ఉద్యమం ద్వారా చేపట్టిన కుటీర పరిశ్రమల స్వదేశీ ఉత్పత్తులను అభివృద్ధి పరచుకునేందుకుఆనాడు స్వాతంత్ర్య సంగ్రామాన్నే నడిపించడం జరిగింది. నేడు మనదేశంలో 97 శాతం ఉద్యోగ కల్పన జరుగుతున్నది. భారీ పరిశ్రమల ద్వారా కేవలం 3 శాతం మాత్రమే ఉద్యోగిత ప్రజలకు లభిస్తున్నది. ఇవి ప్రస్తుతం దేశంలో 6.3 కోట్ల సంస్థలు ఎనిమిది వేలరకాల ఉత్పత్తులను చేస్తూ మన స్థూలజాతీయ ఉత్పత్తికి 30శాతం కల్పించనున్నది. దేశపారిశ్రామిక ఉత్పత్తిలో 33శాతంగా ఉంది. ఈ పరిశ్రమలన్నీ అసంఘటిత రంగంలో ఉన్నాయి. వీటిని సంఘటితపరచి ఆర్థికపరమైన సాంకేతికపరమైన తదితర సబ్సిడీలు కల్పిస్తే చిన్న తరహా పరిశ్రమలు ఉపాధి కల్పనలో ఆదాయాలు పెంపొందించడంలో దేశంలో ప్రధానమైన పాత్ర పోషిస్తాయి.అభివృద్ధి అంటే అందరివృద్ధి అంతేగాని కొందరి వృద్ధి మాత్రం కాదు అని గాంధీజీ అన్నారు.దేశ ఆదాయం ఎంత అనేది ముఖ్యంకాదు ప్రజలకు కనీస అవసరాలైనా తిండి,బట్ట విద్య, వైద్యం ఏ మేరకు పొందగలుగుతున్నారు అనేది ముఖ్యమన్నారు.ప్రభుత్వాల సేవకులుగా పనిచేయాలిగాని పెత్తందారులుగా ప్రజలపై ఆధిపత్యం చేయించకూడదు అన్నారు. ప్రజల కనీస అవసరాలు తీర్చేవిధంగా పాలన చేసేదే రాజ్యం. గాంధీజీ ప్రకారం పెట్టుబడిదారీ వ్యవస్థ నిరుద్యోగాన్ని నిర్మూలించలేదు.పరిపాలన విధానాలు చట్టాల ద్వారా అందరికీ క్షేమం అందించేదే రాజ్యం.నేటి ఆర్థిక విధానాలన్నీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో జరిగి ఉత్పత్తులు గణనీయంగా పెరిగినప్పటికీ మానవ శ్రేయస్సు పెంపొందించలేకపోవడం శోచనీయం. అందుకే ఆనాడు గాంధీజీ అన్నారు భారీ ఉత్పత్తులు కాదు ముఖ్యం భారీ సంఖ్యలో ప్రజలు ఉత్పత్తిలో పాల్గొనాలి. తద్వారా ఉపాధి ఆదాయంఉండి ప్రజలు సౌభాగ్యంతో ఉంటారు. పెట్టుబడిదారీ విధానం చిన్నచిన్న ఉత్పత్తిదారులను నిర్వీర్యం చేసి నిరుద్యోగం పెరిగేటట్టుగా చేస్తుందనిగాంధీజీ స్వాతంత్రోద్యమం కాలంలోనే అన్నారు. ఈరోజుటికి కూడా ఈచిన్నతరహా కుటీర పరిశ్రమలు రిజిస్టర్ కాబడినవి మన దేశంలో 5.93కోట్ల యూనిట్లు ఉన్నాయి.వీటిలో 25 కోట్ల మంది పనిచేస్తున్నారు.ఇవి చేసే ఉత్పత్తులలో మన విదేశీ వాణిజ్యంలో 45.73శాతంగా ఉన్నది.అయితే నేడు కష్టాల్లో ఉన్న ఎంఎస్ఎం ఈ యాజమాన్యాల ఇబ్బందులుప్రభుత్వం వినాలి.వాస్తవ పరిస్థితుల ఆధారంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి పాలసీలు రూపొందించాలి. అప్పుడే మన ప్రధాని కోరుకున్నట్లుగా నిజమైన ఆత్మనిర్భర్ భారత మేకిన్ ఇండియా పథకాలు విజయ్నవతమవుతాయి.

1-11Pg5.qxd:1-11Pg5.qxd 1/1/02 5:49 AM Page 1



# 3న కోర్టుకు రండి

## వీధికుక్కల కేసులో వివిధ రాష్ట్రాల సిఎస్‌లకు 'సుప్రీం' ఆదేశం

## మినహాయింపు కోరిన బీహార్ సిఎస్‌ను మందలించి ప్రత్యక్షంగా హాజరుకావాలన్న కోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 31:** వీధి కుక్కల కేసులో రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై శుక్రవారం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు తీర్పును గౌరవించడం లేదంటూ అసహనం వ్యక్తం చేసింది. ఈ కేసులో నవంబర్ 3న కోర్టు ముందు వర్చువల్‌గా హాజరయ్యేందుకు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు అనుమతి కోరగా నిరాకరించింది. అధికారులు కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా నిద్రపోతున్నారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా వారు అఫిడవిట్లు ఎందుకు దాఖలు చేయలేదో వ్యక్తిగతంగా వచ్చి వివరించాలి. కోర్టు సమయం ఇచ్చినా ఎలాంటి చర్యలు లేకపోవడం దురదృష్టకరం అని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా మందలించింది. తమ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయని వ్యక్తిగత హాజరుకు మినహాయింపు ఇవ్వాలని బీహార్ ప్రధాన కార్యదర్శి నుంచి వచ్చిన అభ్యర్థనను తోసిపుచ్చింది. రాష్ట్రంలో అంతా ఎన్నికల సంఘం చూసుకుంటుంది. మీరు చింతించకండి. కోర్టుకు రండి అని తేల్చి చెప్పింది. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్ పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వచ్చిన వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలకు షెల్టర్లకు తరలించాలిన ఆగస్టు 11న ఆదేశించింది. దానిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఆ నేపథ్యంలో జస్టిస్ విక్రమనాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజరియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఆ కేసును విచారించింది. ఆ సందర్భంగా రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంటూ ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించింది. ఈ క్రమంలోనే ఆ ఆదేశాల అమలుపై తీసుకుంటున్న చర్యలను తెలియచేసేలా అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అయితే తెలంగాణ, పశ్చిమబెంగాల్, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మాత్రమే వాటిని దాఖలు చేశాయి. అలాగే ఆగస్టులో ఇచ్చిన ఉత్తర్వుల తర్వాత కూడా వీధి కుక్కల దాడులు నమోదవుతుండటాన్ని గత విచారణలో తీవ్రంగా పరిగణించింది. ఆ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు వ్యక్తిగతంగా న్యాయస్థానం ముందు హాజరుకావాలని ఆదేశించింది. తాజాగా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరగా ఆ అభ్యర్థనను తోసిపుచ్చింది.

# వలసదారులపై అమెరికా అక్కసు

## భారత్‌ను నిందిస్తూ యాడ్




**వాషింగ్టన్, అక్టోబరు 31:** మాస్ డిపోర్టేషన్, అరెస్టులు, చట్టపరమైన ప్రవేశాలపై ఆంక్షలు.. ఇలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి వలసదారులపై విరుచుకుపడుతున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే హెచ్-1బి వీసాదారులను ఉద్దేశించి ట్రంప్ యంత్రాంగం అక్కసు వెళ్లగక్కింది. ఈ మేరకు లేబర్ డిపార్ట్‌మెంట్ ఎక్స్ వేదికగా ఒక యాడ్ విడియోను విడుదల చేసింది. ఆ వీసాను కంపెనీలు దుర్వినియోగం చేస్తున్నాయని, అమెరికన్ యువత స్థానంలో విదేశీ కార్మికులతో భర్తీ చేస్తున్నాయని నిందించింది. ఆ వీసాదారుల్లో అత్యధికులు భారతీయులే ఉన్నారని ఆక్షేపించింది.

'హెచ్-1బి వీసా దుర్వినియోగం కారణంగా విదేశీ కార్మికులతో ఉద్యోగాలు భర్తీ అవుతున్నాయి. యువ అమెరికన్ల అమెరికా డ్రీమ్ దొంగతనానికి గురవుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, లేబర్ విభాగం నాయకత్వంలో వీసాను దుర్వినియోగం చేస్తోన్న కంపెనీలను జవాబుదారీ చేస్తున్నాం. అమెరికా ప్రజల కోసం అమెరికా కలను తిరిగి స్వాధీనం చేసుకుంటున్నాం. కష్టపడి పనిచేస్తే.. అమెరికా కలను సాధించుకోవచ్చని మేం తరతరాలుగా చెప్తున్నాం. కానీ మా యువత విషయంలో అలా జరగడం లేదు' అని యాడ్‌లో ప్రస్తావించారు. హెచ్-1బిల్లో 72 శాతం భారతీయులకే వెళ్తున్నాయని ఒక గ్రాఫ్ రూపంలో వెల్లడించారు. ఈ వీసా విషయంలో ఏవైనా అవకతవకలు చోటుచేసుకుంటున్నాయా? అని గుర్తించేందుకు 'ప్రాజెక్టు ఫైర్‌వార్' పేరిట లేబర్ విభాగం ఆడిట్ నిర్వహిస్తోంది. ఈ సమయంలోనే ఈ యాడ్‌ను పోస్ట్ చేసింది. అమెరికన్ యువత స్థానంలో తక్కువ జీతాలకు పనిచేసే విదేశీ యువతతో భర్తీ చేయకుండా చూడటమే దీని ఉద్దేశం. వాచ్-1బి వీసా విషయంలో ట్రంప్ కఠినంగా వ్యవహరిస్తోన్న సంగతి తెలిసిందే. ఆ ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం సంచలనం సృష్టించింది 'హెచ్-1బి వీసా వ్యవస్థ మోసాలతో నిండి ఉంది. అది అమెరికన్ల వేతనాలను తగ్గించింది. కాబట్టి ట్రంప్ ఈ వ్యవస్థను మెరుగు పరచాలనుకుంటున్నారు' అని అమెరికా ప్రభుత్వం స్పందించిన సంగతి తెలిసిందే. అయితే ఆయన నిర్ణయాన్ని అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ కోర్టులో సవాల్ చేసిన సంగతి తెలిసిందే. ట్రంప్ నిర్ణయం కాంగ్రెస్ తీసుకొచ్చిన సంక్లిష్టమైన వీసా వ్యవస్థను దెబ్బతీస్తోందని ఆ గ్రూప్ ఆందోళన వ్యక్తం చేసింది. హెచ్-1బిపై ఆధారపడిన వ్యాపారులపై ఇది తీవ్ర ప్రభావం చూపుతోందని తన వ్యాజ్యంలో వాదించింది. ఇక పలు ఉద్యోగ సంఘాలు కూడా న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. అధ్యక్షుడు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలంటూ అమెరికా చట్టసభ సభ్యులు ఆయనకు లేఖ కూడా రాశారు. ట్రంప్ నిర్ణయం యుఎస్ కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నైపుణ్యం కలిగిన వలసదారులను కోల్పోవాల్సి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# పంజాబ్‌లో కేజ్రీవాల్‌కు ఏడంతస్తుల అద్దాల మేడ

## బిజెపి జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా



**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌పై మళ్లీ ఆరోపణలు వస్తున్నాయి. పంజాబ్ సిఎం భగవంత్ మాన్ తన కోటాలో.. కేజ్రీవాల్ కోసం అద్దాల మేడ నిర్మిస్తున్నట్లు బిజెపి ఆరోపించింది. 7-స్టార్ సదుపాయాలు ఆ మేడలో కల్పిస్తున్నట్లు పేర్కొన్నది. పంజాబ్‌లో కేజ్రీవాల్ ఎమ్మెల్యే కాదు, కనీసం ప్రభుత్వంలో లేరని బిజెపి పేర్కొన్నది. బిజెపి జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా దీనిపై ఆరోపణలు చేశారు. ఢిల్లీ ఎన్నికల్లో ఓడిన ఆమ్ ఆద్మీ నేతలు పంజాబ్‌లోని వివిధ బోర్డులు, కమిషన్‌లలో చోటు దక్కించుకున్నట్లు ఆరోపించారు. అద్దాల మేడ నిర్మాణం పట్ల కేజ్రీవాల్, ఆయన పార్టీ సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిజెపి చేస్తున్న ఆరోపణల పట్ల ఆప్ కానీ, పంజాబ్ ప్రభుత్వం కానీ ఎటువంటి వివరణ ఇవ్వలేదు. ఢిల్లీలో నిర్మించిన అద్దాలమేడ నుంచి కేజ్రీవాల్‌ను అక్కడ ప్రజలు తరిమేశారని, కానీ అద్దాలమేడ కాన్సెప్ట్ అనేది ఆయన మెదడు నుంచి పోలేదని, అద్దాలమేడ రెండో భాగం పంజాబ్‌లో జరుగుతున్నదని, ఆ రాష్ట్ర ప్రజలు పన్నులతో దాన్ని నిర్మిస్తున్నారని, అది కూడా సిఎం కోటాలో పనులు జరుగుతున్నాయన్నారు.

# నేతాజీ మరణం విమానప్రమాదం కాదు!

## ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

**చెన్నై, అక్టోబరు 31:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ మరణంపై భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అందరూ భావిస్తున్నట్లుగా నేతాజీ విమాన ప్రమాదంలో మరణించలేదని తాను గట్టిగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు. అయితే, తన నమ్మకాన్ని బలపరిచేందుకు తన వద్ద ఎలాంటి ఆధారాలు లేవని ఆయన స్పష్టం చేయడం గమనార్హం. తమిళనాడు పర్యటనలో ఉన్న ఉపరాష్ట్రపతి మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు, నేతాజీకి అత్యంత నమ్మకమైన అనుచరుడైన పసుపొన్ ముత్తురామలింగ దేవర్ చెప్పిన మాటల వల్లే తాను ఈ విషయాన్ని నమ్ముతున్నట్లు వివరించారు. నేతాజీ ఆ విమాన ప్రమాదంలో మరణించలేదు, నేను ఆయన్ను కలిశాను' అని దేవర్ నాతో చెప్పారు. అందుకే నేను నమ్ముతున్నాను" అని రాధాకృష్ణన్ పేర్కొన్నారు. దేవర్ ఎప్పుడూ అబద్ధం చెప్పలేదని, రాజకీయ ప్రస్థానంలోనూ ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించారన్నారు.



# యువతకు కోటి ఉద్యోగాల కల్పన

## - కోటి మంది లఖ్‌పతి దీదీలు - కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య - బీహార్ ఓటర్లపై ఎన్‌డిఎ హామీల వర్షం

## - 24 హామీలతో మేనిఫెస్టో విడుదల

**పాట్నా, అక్టోబరు 31:** ఎన్‌డిఎ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తే యువతకు కోటి ఉద్యోగాలు కల్పిస్తామంటూ 69 పేజీలతో కూడిన మేనిఫెస్టోను శుక్రవారంనాడిక్కడ విడుదల చేసింది. ఇందులో 24 హామీలను పొందుపరిచింది. ఈ మేనిఫెస్టోను 'సంకల్ప పత్ర'గా నామకరణం చేశారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, సిఎం నితీశ్ కుమార్, కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జితిన్‌రామ్ మాంజి తదితరుల చేతుల మీదుగా మేనిఫెస్టోను విడుదల చేశారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర యువతకు కోటికిపైగా ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చింది. వీటిలో ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ఇతరత్రా ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపింది. నైపుణ్యం ఆధారంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో స్కిల్స్ సెన్సస్‌ను నిర్వహిస్తామని పేర్కొంది. ప్రతి జిల్లాలో మెగా స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. గ్లోబల్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్‌గా బీహార్‌ను మారుస్తామని తెలిపింది. వలస కార్మికులను ఆకట్టుకునేలా రాష్ట్రంలో కోటి ఉద్యోగాల హామీతో పాటు కోటి మంది మహిళలను లక్షాధికారులను (లక్‌పతి దీదీస్) చేయడమే తమ లక్ష్యమని ప్రకటించింది. మహిళలు వ్యాపారాలు ప్రారంభించేందుకు రూ.2 లక్షల వరకు ఆర్థికసాయం చేస్తామని హామీ ఇచ్చింది. ప్రతి జిల్లాలో మెగా లెర్నింగ్ సెంటర్లతో బీహార్‌ను ప్రపంచ అభ్యాస కేంద్రంగా ఏర్పాటు చేస్తామని కూటమి ప్రభుత్వం తన మేనిఫెస్టోలో తెలిపింది. కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తారు. ఉన్నత విద్యను చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు నెలకు రూ.2వేల సాయాన్ని అందిస్తారు. రాష్ట్రంలో ప్రపంచ స్థాయి మెడిసిటీని నిర్మిస్తారు. ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీని నిర్మిస్తారు. ఈబీసీలకు రూ.10 లక్షల వరకు ఆర్థిక ప్రోత్సాహకాలు, గిగ్ వర్కర్లు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం, ప్రతి రైతుకు ఏడాదికి రూ.9 వేల పెట్టుబడి సాయం, బీహార్‌లో ఏడు ఎక్స్‌ప్రెస్‌వేలు, నాలుగు నగరాల్లో (పాట్నా, దర్భంగా, పూర్ణియా, భాగల్పూర్) అంతర్జాతీయ విమానాశ్రయాలు, మెట్రో రైలు సేవల ఏర్పాటు, 3,600 కి.మీ రైలు మార్గాలను ఆధునీకరించడం వంటి హామీలను మేనిఫెస్టోలో పొందుపరిచారు.

రాష్ట్ర ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తారు. పేదలకు 50 లక్షలకుపైగా పక్కా ఇళ్లను నిర్మిస్తారు. రాష్ట్ర ప్రజలకు రూ.5 లక్షల దాకా ఉచిత వైద్య చికిత్సల సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తారు.

# 'బంగ్లాను వీడటం నాకు తప్పనిసరి అవసరం'

## మాజీ ప్రధాని షేక్ హసీనా



**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తన ప్రవాసంపై తొలిసారిగా మౌనం వీడారు. తన ప్రాణాలను, తన చుట్టూ ఉన్నవారి భద్రతను కాపాడేందుకే దేశం విడిచి పెట్టాల్సి వచ్చిందని, అదొక 'తప్పనిసరి అవసరం'గా మారిందని ఆమె స్పష్టం చేశారు. తన పాలనను కూల్చివేసిన విద్యార్థుల నిరసనలను 'హింసాత్మక తిరుగుబాటు'గా అభివర్ణించిన ఆమె, భద్రతా బలగాలు కాల్పులు జరపాలని తాను ఆదేశించానన్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. బ్రిటిష్ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో హసీనా పలు కీలక విషయాలు వెల్లడించారు. "నేను అక్కడ ఉండి ఉంటే నా ప్రాణాలకే కాదు, నా చుట్టూ ఉన్నవారికి కూడా ప్రమాదం వాటిల్లేదని ఆమె పేర్కొన్నారు. గత ఏడాది ఆగస్టు 5న ఆమె దేశం విడిచి భారత్ కు వచ్చేసిన విషయం తెలిసిందే. బంగ్లాదేశ్‌లో తన అవామీ లీగ్ పార్టీపై నిషేధం ఉన్నప్పటికీ, దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే తన లక్ష్యమని ఆమె పునరుద్ఘాటించారు.

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు ఉద్యోగాల్లో కోటాను రద్దు చేయాలనే డిమాండ్‌తో మొదలైన విద్యార్థుల నిరసనలు, చివరికి తన ప్రభుత్వాన్ని కూల్చివేసే స్థాయికి చేరాయని హసీనా అన్నారు. ఈ నిరసనలను 'హింసాత్మక తిరుగుబాటు'గా పేర్కొన్న ఆమె, "నాయకురాలిగా నేను బాధ్యత తీసుకుంటాను. కానీ, భద్రతా బలగాలను కాల్పులు జరపమని ఆదేశించాననడం పూర్తిగా అబద్ధం" అని తేల్చిచెప్పారు. ఘర్షణల్లో మరణాలు సంభవించడానికి క్షేత్రస్థాయిలో భద్రతా దళాల్లో క్రమశిక్షణ లోపించడమే కారణమని ఆరోపించారు. మృతుల సంఖ్యను 1,400గా ప్రచారం చేయడాన్ని ఆమె తోసిపుచ్చారు.

అది కేవలం తనపై జరుగుతున్న ప్రచారంలో భాగమేనని, ఆ సంఖ్యను భారీగా పెంచి చెబుతున్నారని అన్నారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ ఐసిజె తనపై జరుపుతున్న విచారణను హసీనా 'బూటకపు విచారణ'గా కొట్టిపారేశారు.

"నన్ను రాజకీయంగా అంతం చేయడానికే, ఎన్నిక కాని ప్రభుత్వం నా రాజకీయ ప్రత్యర్థులతో ఈ బూటకపు కోర్టును నడుపుతోంది" అని ఆమె ఆరోపించారు. ఈ విచారణలో తనకు మరణశిక్ష విధించినా ఆశ్చర్యపోనని,

భయపడబోనని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన ప్రాసిక్యూటర్ తాజుల్ ఇస్లాం మాత్రం విద్యార్థుల నిరసనల సమయంలో జరిగిన హింసకు, మానవ హక్కుల ఉల్లంఘనకు షేక్ హసీనానే 'ప్రధాన సూత్రధారి' అని ఆరోపిస్తున్నారు.

ఈ ఇంటర్వ్యూలో హసీనా తన రాజకీయ పునరాగమనంపై గానీ, బంగ్లాదేశ్‌కు తిరిగి వచ్చే ప్రణాళికలపై గానీ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.

# షట్‌డౌన్‌తో ఆహార సంక్షోభం

## ఎమర్జెన్సీ ప్రకటించిన న్యూయార్క్



**వాషింగ్టన్, అక్టోబరు 31:** అమెరికాలో కొనసాగుతున్న ప్రభుత్వ షట్‌డౌన్ తీవ్ర ఆహార సంక్షోభానికి దారితీస్తోంది. ఫెడరల్ ప్రభుత్వం నుంచి అందే ఆహార సాయం నిలిచిపోనున్న నేపథ్యంలో న్యూయార్క్ రాష్ట్రం స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ ప్రకటించింది. ఈ మేరకు గవర్నర్ కేథీ హోచుల్ సంచలన ప్రకటన చేశారు. అత్యవసర ఆహార సహాయం కోసం రాష్ట్రం తరఫున 65 మిలియన్ డాలర్ల నిధులను విడుదల చేస్తున్నామని, దీని ద్వారా 4 కోట్ల మీల్స్ అందిస్తామని ఆమె మీడియా సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా అమెరికాలో అల్పాదాయ కుటుంబాలకు జీవనాధారమైన సప్లిమెంటల్ న్యూట్రిషన్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ లేదా ఫుడ్ స్టాంప్స్ ప్రయోజనాలు కోట్లాది మందికి అందకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. నిధుల కొరత కారణంగా నవంబర్ నెల ప్రయోజనాలను తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు నిలిపివేయాలని ఈ నెల ప్రారంభంలోనే అమెరికా వ్యవసాయ శాఖ రాష్ట్ర ఏజెన్సీలను ఆదేశించింది. రిపబ్లికన్ పార్టీ ఆధ్వర్యంలోని ఫెడరల్ ప్రభుత్వ షట్‌డౌన్ కొనసాగుతుండగా, ఈ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు చట్టబద్ధంగా ఆమోదించిన అత్యవసర నిధులను విడుదల చేయడానికి ట్రంప్ ప్రభుత్వం నిరాకరిస్తోందని గవర్నర్ హోచుల్ ఆరోపించారు. ఈ సంక్షోభం నేపథ్యంలో పలు రాష్ట్రాలు సొంతంగా చర్యలు తీసుకుంటున్నాయి. లూసియానా గవర్నర్ జెఫ్ లాండ్రీ గత వారం ఎమర్జెన్సీ ప్రకటించి, లబ్ధిదారులకు రాష్ట్ర నిధులను కేటాయించారు. వెర్మంట్ రాష్ట్రం కూడా నవంబర్ 15 వరకు ఫుడ్ స్టాంప్స్ కొనసాగించేందుకు నిధులను ఆమోదించింది. న్యూ మెక్సికో సైతం 30 మిలియన్ డాలర్ల అత్యవసర ఆహార సహాయాన్ని ప్రకటించింది. ఈ నేపథ్యంలో 25 రాష్ట్రాలకు చెందిన డెమోక్రటిక్ గవర్నర్లు, అటార్నీ జనరళ్లు ట్రంప్ ప్రభుత్వంపై మంగళవారం దావా వేశారు. అత్యవసర నిధులను వినియోగించే అధికారం తమకు లేదనడాన్ని వారు సవాలు చేశారు. ప్రజలకు ఆహార సాయం కొనసాగించేందుకు కాంగ్రెస్ ఆమోదించిన నిధులను వెంటనే విడుదల చేయాలని కోర్టును కోరారు. అమెరికాలో న్యూట్రిషన్ పథకం ద్వారా సుమారు 4.2 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారు.

# నేటి నుంచి 'భారత్ పర్వ్'



## దేశవ్యాప్తంగా ఘనంగా ఏక్తా దివస్

## సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ప్రధాని నివాళి


## ఏక్తానగర్‌లో ఘనంగా ప్రత్యేక కార్యక్రమాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** భారతదేశ ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గౌరవార్థం ఏటా అక్టోబర్ 31న నిర్వహించినట్లుగానే ఈసారి కూడా దేశవ్యాప్తంగా వాడవాడలా రాష్ట్రీయ ఏక్తా దివాస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం)ను ఘనంగా నిర్వహించారు. పటేల్ స్వస్థలం గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నిర్వహించిన ఏక్తా దివాస్ వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉక్కు మనిషికి ప్రధాని పుష్పాంజలితో నివాళి అర్పించారు. ఏక్తానగర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు దేశ ఐక్యత, సాంస్కృతిక వైవిధ్యం, దేశభక్తిని ప్రతిబింబించాయి. ఆహుతులను ఆకట్టుకున్నాయి. సర్దార్ పటేల్ 150వ జయంతిని జరుపుకుంటున్నందున ఈ వేడుక ప్రత్యేక ప్రాముఖ్యత ఏర్పడింది. సర్దార్ పటేల్ దార్శనికత మరియు సంకల్పం 565 రాచరిక రాష్ట్రాలను ఏకం చేసి, ఆధునిక భారత దేశాన్ని రూపొందించాయి. ఈ రోజు జాతీయ సమైక్యత, ఐక్యత మరియు సమగ్రతకు ఆయన జీవితకాల అంకితభావాన్ని గుర్తుచేస్తుంది. కేంద్ర సాయుధ పోలీసు దళాలు (సిఏపిఎఫ్‌లు), రాష్ట్ర పోలీసు యూనిట్లు, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి) బృందాలను ఒకచోట చేర్చే గ్రాండ్ పెరేడ్, సాంస్కృతిక ఉత్సవం నిర్వహించారు. ఈసారి వేడుకల్లో మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిచ్చారు. ప్రధానమంత్రికి అందించే గార్డ్ ఆఫ్ ఆనర్‌కు ఒక మహిళా అధికారి నాయకత్వం వహించారు. సిఐఎస్ఎఫ్, సిఆర్‌పిఎఫ్ నుండి మహిళా సిబ్బంది భారతీయ మహిళల బలం, విశ్వాసాన్ని ప్రతిబింబించే మార్షల్ ఆర్ట్స్, పోరాట ప్రదర్శనలను ప్రదర్శించారు.

**నవంబర్ 1 నుండి 15 వరకు భారత్ పర్వ్**

ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతిని పురస్కరించుకుని నవంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు 'భారత్ పర్వ్' పేరిట కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దేశమంతటా సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రాంతీయ వంటకాలను ప్రదర్శించే గొప్ప ఆహార ఉత్సవం.. జాతీయ సమైక్యతను జరుపుకునే ప్రదర్శనలు, కార్యకలాపాలు ఇందులో ఉండనున్నాయి. ఈ భారత్ పర్వ్ ఉత్సవాలు నవంబర్ 15న బిర్సా ముండా జయంతితో ముగియనున్నాయి. గిరిజన వీరుడు బిర్సా ముండా, భారతదేశ గిరిజన సమాజాల గొప్ప వారసత్వాన్ని సత్కరించనుంది.

# బీమా సొమ్ముకోసం కొడుకును హత్యచేసిన తల్లి



**లక్నో, అక్టోబరు 31:** బీమా డబ్బు కోసం ఒక మహిళ తన ప్రియుడితో కలిసి కుమారుడ్ని హత్య చేసింది. రోడ్డు ప్రమాదంలో మరణించినట్లుగా నమ్మించేందుకు ప్రయత్నించింది. దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ దేహత్‌లో ఈ సంఘటన జరిగింది. 23 ఏళ్ల ప్రదీప్ శర్మ తండ్రి కొన్ని నెలల కిందట మరణించాడు. ఆ తర్వాత మయాంక్ అలియాస్ ఇషు కటియార్‌తో అతడి తల్లికి వివాహేతర సంబంధం ఏర్పడింది. ప్రదీప్ దీనిని వ్యతిరేకించాడు. ఈ నేపథ్యంలో తల్లికి దూరంగా ఉంటూ విడిగా నివసిస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగం సంపాదించాడు. కాగా, తమ సంబంధాన్ని వ్యతిరేకించిన కుమారుడు ప్రదీప్ అడ్డు తొలగించుకునేందుకు ప్రియుడు మయాంక్‌తో కలిసి అతడి తల్లి ప్లాన్ వేసింది. మయాంక్ తన సోదరుడు రిషితో కలిసి ప్రదీప్ పేరు మీద పలు బీమా పాలసీలు కొనుగోలు చేశాడు. మరోవైపు దీపావళి సందర్భంగా ప్రదీప్ సొంతూరుకు తిరిగి వచ్చాడు. అక్టోబర్ 26న మయాంక్, రిషి కలిసి డిన్నర్ పేరుతో అతడ్ని కారులో తీసుకెళ్లారు. సుత్తితో తలపై పలుసార్లు కొట్టి హత్య చేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించినట్లుగా నమ్మించేందుకు ప్రయత్నించారు. బల్హారామో గ్రామం సమీపంలోని కాన్పూర్‌ఎటావా హైవేపై మృతదేహాన్ని పడేశారు. కాగా, ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు.

# సంక్షిప్తంగా..

## ఆరెస్సెస్‌ను నిషేధించాలి: మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, అక్టోబర్ 31:** దేశంలో ఎక్కువగా శాంతి భద్రతల సమస్యలు తలెత్తడానికి బిజెపి, ఆరెస్సెస్ కారణమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆరోపించారు. ఈ క్రమంలో ఆరెస్సెస్‌ను నిషేధించాలన్నది తన వ్యక్తిగత అభిప్రాయమన్నారు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా కాంగ్రెస్‌పై ప్రధాని మోడీ చేసిన విమర్శలను పటేల్‌చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ చీఫ్ ఉదహరించారు. ఉక్కు మనిషి సర్దార్ పటేల్, ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గొప్ప నేతలని ఖర్గే పేర్కొన్నారు. వారు దేశానికి ఎంతో సేవ చేశారని, దేశ ఐక్యతను కాపాడేందుకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. రాష్ట్రీయ స్వయంసేవకర్‌సంఘ్ నిషేధం వ్యాఖ్యలపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తు అది తన వ్యక్తిగత అభిప్రాయమన్నారు. మహాత్మాగాంధీ హత్యకు దారితీసిన వాతావరణానికి ఆరెస్సెస్ సృష్టించిందన్నారు.

## ఆయుర్వేద సిరప్ తాగి చిన్నారి మృతి

**భోపాల్, అక్టోబరు 31:** ఆయుర్వేద సిరప్ తాగి ఆరు నెలల చిన్నారి మరణించింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఆయుర్వేద సిరప్ అమ్మిన షాపును సీజ్ చేశారు. దర్యాప్తు కోసం కమిటీని ఏర్పాటు చేశారు. విషపూరిత దగ్గు మందు తాగి 24 మంది పిల్లలు మరణించిన మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆరు నెలల వయస్సున్న రోహి మినోటేకు వారం కిందట జర్వం, జలుబు వచ్చింది. ఆ పాప తల్లిదండ్రులు డాక్టర్‌కు చూపించలేదు. స్థానిక మెడికల్ స్టోర్‌లో ఆయుర్వేద దగ్గు సిరప్ కొనుగోలు చేశారు. ఆ చిన్నారికి ఆ మందు తాగించారు. నాలుగు రోజుల తర్వాత ఆ చిన్నారి ఆరోగ్యం క్షీణించింది. దీంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆ పాప మరణించింది. ఈ నేపథ్యంలో ఆయుర్వేద దగ్గు సిరప్, డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల తమ కుమార్తె చనిపోయినట్లు ఆ కుటుంబం ఆరోపించింది.

## భారత్‌కు చైనా ఎయిర్‌లైన్స్ విమానసర్వీసులు

**బీజింగ్,అక్టోబరు 31:** భారత్, చైనా మధ్య విమాన ప్రయాణాలు తిరిగి పుంజుకుంటున్నాయి. ప్రముఖ విమానయాన సంస్థ చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్, షాంఘైన్యూఢిల్లీ మధ్య డైరెక్ట్ విమానాల సంఖ్యను పెంచుతున్నట్లు శుక్రవారం ప్రకటించింది. భారత మార్కెట్ నుంచి బలమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. వారానికి మూడుగా ఉన్న సర్వీసులను 2026 జనవరి 2 నుంచి ఐదుకు పెంచనుంది. ఈ సంస్థవిమాన సర్వీసులు ఢిల్లీ నుంచి బయలుదేరే విమానం రాత్రి 7:55 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 4:10 గంటలకు షాంఘై చేరుకుంటుంది. షాంఘై నుంచి బయలుదేరే విమానం మధ్యాహ్నం 12:50 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 5:45 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) న్యూఢిల్లీలో ల్యాండ్ అవుతుంది.

## రోగాలు తెచ్చిపెడుతున్న ఢిల్లీ కాలుష్యం!



**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకీ క్షీణిస్తోంది. దీపావళి తర్వాత గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి చేరింది. ఢిల్లీఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి. ఈ వాయు కాలుష్యం రాజధాని ప్రాంత వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. విషపూరిత గాలి ప్రజారోగ్య సంక్షోభానికి దారి తీస్తోంది. గాలి కాలుష్యం కారణంగా ప్రతీ ఇంట్లో ఒకరు ఏదో ఒక అనారోగ్య సమస్యతో సతమతమవుతున్నారు. కమ్యూనిటీ ప్లాట్‌ఫామ్ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో అనేక శారీరక రుగ్మతల అంశాలు బయటపడ్డాయి. ఢిల్లీఎన్సీఆర్ ప్రాంతంలోని దాదాపు 75 శాతం కుటుంబాల్లోని ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు అనారోగ్యంతో ఉన్నారని తేలింది. ఢిల్లీ, గురుగ్రామ్, నోయిడా, ఫరీదాబాద్, ఘజియాబాద్ నుంచి దాదాపు 15వేల కంటే ఎక్కువ .

## బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్‌కు భద్రత పెంపు!



**ముంబయి, అక్టోబరు 31:** బాలీవుడ్ బిగ్‌బీ అమితాబ్ బచ్చన్‌కు భద్రత పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఖలిస్తానీ అనుకూల సంస్థ 'సిక్స్ ఫర్ జస్టిస్' (ఎస్ఎఫ్‌జె) నుంచి ఆయనకు బెదిరింపులు రావడంతో కేంద్ర ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఆయనకు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇటీవల అమితాబ్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'కౌన్ బనేగా కరోడ్‌పతి' (కెబిసి) షోకు పంజాబీ గాయకుడు, నటుడు దిల్జిత్ దోసాంజ్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన అమితాబ్ కాళ్లకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సంఘటనే తాజా వివాదానికి దారితీసింది. దిల్జిత్ చర్య

# విజయవాడ పశ్చిమ బైపాస్ రెడీ

**● వాహనాల రాకపోకలకు సిద్ధం చేస్తున్న అధికారులు ● విద్యుత్ హైటెన్షన్ వైర్ల అలైన్‌మెంట్ వివాదానికి హైకోర్టు తీర్పుతో స్పష్టత**



విజయవాడ, అక్టోబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ పశ్చిమ బైపాస్ (ప్యాకేజీ-3)లో కొన్ని నెలలుగా కొనసాగుతున్న విద్యుత్ హైటెన్షన్ వైర్ల అలైన్‌మెంట్ వివాదానికి హైకోర్టు తీర్పుతో స్పష్టత లభించింది. హైకోర్టు ఆదేశాలతో పశ్చిమ బైపాస్ రహదారి త్వరలో వాహనాల రాకపోకలకు సిద్ధమవుతున్నదని అధికార వర్గాలు వెల్లడించాయి. జక్కంపూడి, అంబాపురం ప్రాంతాల్లోని ఆరు టవర్ల విషయంలో పాత అలైన్‌మెంట్ ప్రకారమే టవర్లను ఉంచి, వాటి ఎత్తును పెంచాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పుతో రైతులు, ఎన్‌హెచ్‌ఏఐ మధ్య వివాదానికి తెరపడే అవకాశం కనిపిస్తోంది. చినఆవుటపల్లి నుంచి గొల్లపూడి వరకు ఉన్న పశ్చిమ బైపాస్ రహదారి ప్యాకేజీ-3లో జక్కంపూడి, అంబాపురం, నున్న పరిధిలో మొత్తం 8 విద్యుత్ టవర్లు ఉన్నాయి. ప్రస్తుతం ఇవి రోడ్డు ఉపరితలం నుంచి 9 మీటర్ల ఎత్తులో ఉన్నాయి. ఎన్‌హెచ్‌ఏఐ, ల్యాంకో పవర్ ప్రాజెక్ట్ సంస్థలు ఈ టవర్లను తొలగించి కొత్త అలైన్‌మెంట్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. అయితే, దీనికి వ్యతిరేకంగా జక్కంపూడి, అంబాపురంలోని 24 మంది రైతులు, నున్నలోని 8 మంది రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. పాత అలైన్‌మెంట్‌నే కొనసాగిస్తూ వైర్ల ఎత్తును పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పాత మార్గం ప్రకారమే టవర్ల ఎత్తును రోడ్డుపైనుంచి కనీసం 14 మీటర్లకు పెంచాలని స్పష్టమైన తీర్పు ఇచ్చారు. రైతులు తమ ఆవేదనను ప్రధాని కార్యాలయం, కేంద్ర రహదారుల శాఖ మంత్రికి కూడా తెలియజేశారు. వారి విన్నపాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, వ్యవసాయ భూములకు నష్టం కలగకుండా ప్రాజెక్ట్‌ను కొనసాగించేలా నిర్ణయం తీసుకుంది.

ప్రస్తుతం ప్యాకేజీ-3లో పనులు దాదాపు పూర్తి కావొచ్చే దశలో ఉన్నాయి. విద్యుత్ వైర్ల ఎత్తుపై తలెత్తిన వివాదం కారణంగా రహదారిని వాడుకలోకి తీసుకురాలేకపోయారు. నున్నలో కూడా ఇలాంటి పరిస్థితులు నెలకొన్నప్పటికీ, అక్కడ పెద్దగా అడ్డంకులు లేనందున అదే విధమైన తీర్పు వచ్చే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. రాబోయే పది రోజుల్లో నున్న టవర్ల విషయంలోనూ కోర్టు తీర్పు వెలువడే అవకాశం ఉంది. ఈ వివాదం పరిష్కారం అవగానే పశ్చిమ బైపాస్ రహదారి పూర్తిస్థాయిలో ప్రయాణానికి సిద్ధమవుతుందని అధికారులు తెలిపారు. విజయవాడ నగర రవాణాకు ఈ మార్గం కొత్త ఊపిరినిచ్చేలా మారనుంది.

### ప్రభుత్వ చొరవతోనే పరిష్కారం సాధ్యమైంది

పశ్చిమ బైపాస్ ప్రాజెక్టు ఆలస్యానికి కారణమైన ఈ టవర్ల వివాదం పరిష్కార దిశగా సాగడానికి కూటమి ప్రభుత్వం కీలక పాత్ర పోషించింది. ప్రజాప్రతినిధులు నిత్యం కేంద్రంలో, రైతులతో సంప్రదింపులు జరిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, కలెక్టర్ లక్ష్మీశ లతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ రైతులు, ఎన్‌హెచ్‌ఏఐ, పవర్ కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపి తగిన పరిష్కారం సూచించింది. ఎన్‌హెచ్‌ఏఐ కూడా సానుకూలంగా స్పందించడంతో, ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులు అన్నీ తొలగిపోయాయి. దీంతో ప్రస్తుతం పశ్చిమ బైపాస్ పూర్తి దిశగా అడుగులు పడుతున్నాయి.



పత్తి వరదుని ప్రాణ ప్రతిష్ఠలో ఆలయాధికారులు, పాలకమండలి

## ప్రసన్న వరదరాజస్వామికి ప్రాణప్రతిష్ఠ

శ్రీకాళహస్తి, అక్టోబరు 31 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో అత్తి కొయ్యతో ప్రసన్నవరదరాజస్వామిని విగ్రహాన్ని దారుశిల్పులు ఆనందాచ్చారి,జగన్ ఆచారిల సారథ్యంలో తయారు చేసారు. శాస్త్రోక్తంగా పూజలు, హోమాలు నిర్వహించిన మీదట మూడవ రోజు శుక్రవారం స్థానిక ఆచారాల మేరకు స్వామి వారికి ప్రాణప్రతిష్ట గావించారు. చిత్రపటం స్థానంలో అత్తి వరదుని ప్రతిష్టించి ప్రాణ ప్రతిష్ట జరిపి అభిషేకాలు పూజలు నిర్వహించారు. యాగశాలలో కలశోద్వాసన, పూర్ణాహుతి కార్యక్రమాలను ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్ దంపతులు, ఇఓ డి.బాపిరెడ్డి దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు పగడాల మురళి, విజయమ్మ, దండి రాఘవయ్య, ప్రత్యేక ఆహ్వానితులు చాగణం శైలజ, టిడిపి నేత కిట్టు, ఎఇఓ హేమామాలిని, చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దుర్గా ప్రసాద్, బిజెపి నాయకుడు గరికపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఇఓకు విరాళం అందిస్తున్న హైదరాబాదు వాసులు

## వాయులింగేశ్వరునికి బంగారు ఆభరణాల బహూకరణ

శ్రీకాళహస్తి, అక్టోబరు 31 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరునికి శుక్రవారం హైదరాబాదు వాసి జి.ఇందిరా వారి కుటుంబసభ్యులతో కలసి శివయ్యకు బంగారు ఆభరణాలు వితరణ ఇచ్చారు. 0.096 గ్రాముల బంగారు కాసుల హారం, 650 గ్రాముల వెండి బిందెను బహూకరించారు. ఈ విరాళాన్ని వారు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డికి అందించారు. వీటి విలువ సుమారు రూ.9.32 లక్షలు అని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి రశీదులను కూడా ఇఓకు అందించారు. ఈ కార్యక్రమాల్లో ఎఇఓ మోహన్ పాల్గొన్నారు. వారికి ఆలయంలోని స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనంతోపాటు వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు, స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

# కబ్జా చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నట్లు?

**● సునీతమ్మా.. నీ చుట్టూ కబ్జాదారులున్నారు ● 15 వేల కుటుంబాలను భయపెడుతున్నారు**

**● 15 రోజుల్లో పాపంపేట సంగతి తేల్చకపోతే చలో అమరావతి పిలుపునిస్తాం: సిపిఐ నేత రామకృష్ణ**



అనంతపురం, అక్టోబరు 31 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం శివారులోని పాపంపేటలో 15వేల కుటుంబాలను కబ్జాదారులు భయపెడుతుంటే ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఏమి చేస్తున్నారు? అంటూ సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ హెచ్చరిక చేశారు. సీఎం చంద్రబాబుకు ప్రజాస్వామ్య మీద నమ్మకం లేకపోతే పోలీస్ స్టేషన్లు అన్నింటిని ఎమ్మెల్యేల ఇండ్ల వద్ద పెట్టుకోవాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాపంపేట భూ వివాదంలో తనకు సంబంధం లేదని ఎమ్మెల్యే పరిటాల సునీత నిరూపించుకోవాలన్నారు. సునీత చుట్టూ కబ్జాదారులున్నారని, ఒక సోదరిగా చెబుతున్నాను జాగ్రత్త పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పాపంపేటలో అనంతపురం సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి అధ్యక్షతన పాపంపేట భూ బాధితులకు అండగా సిపిఐ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ పాపంపేటలో ఊరంతా కబ్జా చేసి వేల కుటుంబాలను భయపెట్టి కబ్జా చేస్తూ భూములు అన్ని మావేనంటూ భయపెడుతుంటే సిగ్గులేని అధికారులుగా కొనసాగుతుండడం ఇంతకంటే దుర్మార్గం ఏముందని సూటిగా ప్రశ్నించారు. 1964 డిసెంబర్ 26లో అప్పుటి ప్రభుత్వం సోత్రియం భూములపై ఒక ప్రకటన చేసిందని గుర్తు చేశారు. పాపంపేట భూముల్లో హక్కు మాకు ఉందంటూ కొందరు ముందుకు రావడంతో వారికి సర్వేయర్, విఆర్ఓ, ఆర్ఐలు తప్పుడు రికార్డులు సృష్టించి హైకోర్టులో అనుకూల తీర్పు వచ్చేలా చేస్తుంటే జిల్లా ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మీరు దుర్మార్గంగా వ్యవహరిస్తే బాధితులు తరపున సిపిఐ ఎర్ర జెండా అండగా వుంటుందని ఎవరూ భయపడవద్దని భరోసా ఇచ్చారు. ఒక సోదరిగా సలహా ఇస్తున్నానంటూ రామకృష్ణ సునీతమ్మను ఉద్దేశించి మీ ప్రమేయం లేకపోతే భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని అధికారులపై ఒత్తిడి తేవాలని సూచించారు. భూ బాధితుల అందరిని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ దగ్గరికి తీసుకుపోతామని 15 రోజులు సమయం ఇచ్చి న్యాయం జరిగేదాకా సిపిఐ అండగా ఉంటుందని హామి ఇచ్చారు. అవసమైతే చలో అమరావతి కార్యక్రమాన్ని పెట్టి ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్తామన్నారు. పాపంపేటలో దుర్మార్గం, పాపాలు జరుగుతుంటే కంప్యూటర్లో అన్ని చూస్తున్న చంద్రబాబుకు ఇక్కడి దుర్మార్గం కనబడలేదా అని ప్రశ్నించారు. కబ్జాదారులకు అండగా నిలిచిన అధికారులు అందరినీ సస్పెండ్ చేయాలి, ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించిన వారిని ఉద్యోగం నుంచి తొలగించాలని అంతేకాకుండా జైల్లో పెట్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్, సి. జఫర్, జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, జె. రాజారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.రామకృష్ణ, ఎన్. శ్రీరాములు, బి. కేశవరెడ్డి, టీ. నారాయణ స్వామి, పద్మావతి, బి.రమణ యం. రమేష్, సి. లింగమయ్య, రాజేష్, సంతోష్ కుమార్, రాప్తాడు మండల సహాయ కార్యదర్శి రామ కృష్ణ, నగర సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు, మండల కార్యదర్శులు నరేష్, బి. రామకృష్ణ, లోకసత్తా జిల్లా అధ్యక్షుడు అశోక్, గోపాలరెడ్డి, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షునిగా గుత్తా హరి

**ఏపీ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎంపిక**



అనంతపురం, అక్టోబరు 31 ప్రభాతవార్త బ్యూరో: అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ "శ్రీశ్రీ కళావేదిక" ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. ప్రముఖ సాహితీవేత్త, అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఆదేశాల మేరకు ఈ కమిటీని నియమించినట్లు జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీభూషణం వెల్లడించారు. అన్ని జిల్లాలకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వివరించారు. ఏపీ రాష్ట్ర అధ్యక్షునిగా ప్రముఖ కవి, సామాజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్ గుత్తా హరి సర్వోత్తమ నాయుడుకు రెండోసారి అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. జాతీయ ఉపాధ్యక్షునిగా కూడా ఆయన సేవలు కొనసాగిస్తారని స్పష్టం చేశారు. రాష్ట్ర గౌరవాధ్యక్షునిగా ప్రముఖ న్యాయవాది, సీనియర్ కవి నరహరి నారాయణ రెడ్డి (కర్నూలు), రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ప్రముఖ విద్యావేత్త, అనువాదకులు డా. పి. రమేష్ నారాయణ (అనంతపురము), రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా కవయిత్రి మలేకర్ నాగజ్యోతి (కర్నూలు)ని ఎంపికజేశారు. రాష్ట్ర గౌరవ సలహాదారుగా విద్యాసంస్థల అధినేత కామకోటి ప్రసాదరావు (మదనపల్లి), రాష్ట్ర క్రమశిక్షణా మండలి అధ్యక్షుడిగా ప్రముఖ విద్యావేత్త, రచయిత కొలచిన రామ జగన్నాథ్ (శ్రీకాకుళం), రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్‌గా ప్రముఖ న్యాయవాది, కవి మరువాడ భానోజీ (విశాఖపట్నం) నియమితుల య్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాయలసీమ ప్రాంతీయ అధ్యక్షుడిగా అరవ జయపాల్ (తిరుపతి), ఉత్తరాంధ్ర ప్రాంతీయ అధ్యక్షునిగా ప్రముఖ విద్యావేత్త, రచయిత డబ్బీరు గోవిందరావుకు అవకాశం దక్కింది. రాష్ట్ర సమన్వయకర్తగా సి.హెచ్. రవికుమార్ (కృష్ణా), రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా. కె.ఆర్.జి. శేషుకుమార్ (విజయవాడ)లకు చోటు కల్పించారు. రాష్ట్ర కార్యదర్శులుగా నల్లా నరసింహమూర్తి (కోనసీమ), బివివి సత్యనారాయణ (అమలాపురం), ఖిఅమ్మకవిఖి కొండేపూడి తాతబ్బాయి (కాకినాడ), ఎస్.వి.వి.ఎస్. ప్రసాద్ (పశ్చిమ గోదావరి), యనమదల సూర్యనారాయణ రాజు (విశాఖపట్నం), సుజయ్ కృష్ణ (ఏలూరు), గొట్టుముక్కల నాసరయ్య (ప్రకాశం), వివిస్ ప్రసాద్ (తణుకు), నూనె రమేష్ (అల్లూరి జిల్లా), రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులుగా బోగెల ఉమా మహేశ్వరరావు (శ్రీకాకుళం), జి.ఎల్.ఎన్. శాస్త్రి (అనకాపల్లి) నియమితులయ్యారు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా బైరపోగు బెన్నమ్మ (కర్నూలు), మహిళా కార్యదర్శులుగా శ్యామల శ్రీహరికోటి (ఏలూరు), సువర్ణ జోషి (కర్నూలు), కరణం విమల (చిత్తూరు), ఇళ్లిపిల్ల నాగపావని (విజయవాడ), ఏలూరు ధర్మవతి (భీమిలి)లను ఎంపిక చేశారు. రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యదర్శులుగా హరిత (పీలేరు), కోలకొండ వీర నాగేశ్వరయ్య(కర్నూలు)లను నియమించారు.



రైల్వే సిబ్బందిచే ఏక్తాదివాస్ ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా

## దేశ ఐక్యత, సమగ్రతలకు పునరంకితం అవుదాం

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 31 ప్రభాతవార్త: జాతీయ సమైక్యత, సమగ్రతలకు పటిష్ట పరిచే క్రమంలో ప్రతిఒక్కరూ దేశ ఐక్యతకు పునరంకితం అవుదామని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డిఆర్ఎం కార్యాలయంలో జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగా జరిగింది. స్థానిక డిఆర్ఎం కార్యాలయం నుంచి స్టేషన్ వరకు సమగ్రత ర్యాలీని నిర్వహించిన కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిపిఓ యం. బాలమురళీధర్ అధికారులు ప్రసాద్, కల్పన, రాజశేఖర్ నాయక్, శైలా సుధాకర్, మధుసూదనరావు, వెటరన్ అధికారులు రామాంజనేయులు, ఆయా విభాగాల అధికారులు, రైల్వేపాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లోకోషెడ్ సీనియర్ డిఇఇగా వీరయ్య

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 31 ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు విద్యుత్ లోకోషెడ్ తొలి సీనియర్ డిఇఇగా సి.వీరయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక విద్యుత్ విభాగంలో పనిచేసే అధికారులకు స్థానచలనం గావిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసిన విషయం పాఠకులకు విధితమే. దీంతో స్థానిక విద్యుత్ లోకో షెడ్ సీనియర్ డిఇఇగా వీరయ్య, టిఆర్ఎస్ఓ డిఇఇగా నాగేశ్వరరావులు తమ తమ కార్యాలయాల్లో బాధ్యతలు స్వీకరించారు.

## నేటి నుంచి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 31 ప్రభాతవార్త: రైల్వే పెన్షనర్లు తమ తమ లైవ్ సర్టిఫికెట్‌లను ఈనెలాఖరు లోగా తమ తమ ఖాతా గల బ్యాంకులలో గానీ లేదా డిజిటల్ రూపంలో గాని తమ లైవ్ సర్టిఫికెట్‌లను సమర్పించాలని దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ సిపిఓ, గుంతకల్లు సీనియర్ డిపిఓ యం. బాలమురళీధర్ తెలిపారు. పెన్షనర్లలో చైతన్యం, అవగాహన కల్పించేందుకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ప్రచార కార్యక్రమాలను నవంబర్ 01 నుంచి 30 నిర్వహిస్తున్నామన్నారు.

## పరిశోధనలను బలోపేతం చేయాలి



శ్రీకాళహస్తి, అక్టోబరు 31 ప్రభాతవార్త: ప్రజా విధాన విద్య, పరిశోధనలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వక్తలు పిలుపు నిచ్చారు. తిరుపతి ఐఐటిలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో రిటైర్డ్ ఐఏయస్ ఎం విజయానంద్‌తో పాటు రిటైర్డ్ ఐఏయస్‌లు ఆర్.సుబ్రమణ్యం, ఆర్ఎస్ జులానియా, శ్రీరాజీవ్ సదానందన్, జె.కుంటే, డాక్టర్ సి.చంద్రమౌళి హాజరయ్యారు. వర్క్‌షాప్‌లో పేదరికం, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యం, విద్య, నైపుణ్యంతో కూడిన ఉన్నత విద్య వంటి కీలకమైన పాలనా అంశాలను వివరించారు. విద్యార్థులు, ప్రతిభావంతమైన ప్రజా విధాన రూపకల్పనపై విలువైన దృక్పథాలను అందిస్తాయన్నారు. పబ్లిక్ పాలసీల విద్య పరిశోధన న్యాయవాదంలో దీర్ఘకాలిక ఒప్పందంపై సంతకం చేసారు. ఈ అవగాహన ఒప్పందంపై తిరుపతి ఐఐటి డైరెక్టర్ కె.సత్యనారాయణ, క్రిస్ కార్యదర్శి సిఇఓ ఆర్ సుబ్రమణ్యం రిటైర్డ్ ఐఏయస్ విజయానంద్ అధ్యాపక సభ్యులు మానవీయ శాస్త్ర నిపుణులు సంతకాల చేసారు. ఈ సహకారం పాఠ్యాంశాల అభివృద్ధి, బోధనా మద్దతు, నిపుణుల ప్రతిభ, సామాజిక డేటా సైన్స్ విధానాల ఆవిష్కరణలో ఉమ్మడి చొరవల ద్వారా విద్యా పరిశోధనా సంబంధాలను బలోపేతానికి తోడ్పడుతుందన్నారు.

## విధ్వంసం కోరుకునే మనస్తత్వం జగన్‌ది




గుంటూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మొంథా తుపాను నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకోవడం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం వలనే ప్రాణనష్టాన్ని తగ్గించగలిగామని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యంగా గుడిసెల్లో నివసించే వారిని వెంటనే గుర్తించి, పునరావాస శిబిరాలకు తరలించి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించినట్టు తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ సహకారంతో వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకురాగలిగామని వివరించారు. ఈ విజయం అంతా ప్రభుత్వ అప్రమత్తత, నిరంతర పర్యవేక్షణ వల్లే సాధ్యమైందని స్పష్టం చేశారు. ఇలాంటి ఆపద సమయంలో ప్రభుత్వానికి ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రతిపక్ష నేత జగన్‌మోహన్ రెడ్డి వ్యాఖ్యలు చాలా బాధ కలిగిస్తున్నాయని విమర్శించారు. జగన్ కేవలం రాజకీయ కోణంలోనే మాట్లాడుతున్నారని, ప్రభుత్వంపై బురద జల్లి రాజకీయ ప్రయోజనం పొందాలనే ఆలోచన తప్ప, ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవాలనే ఆలోచన లేదని విమర్శించారు.

## కుప్పం మెడికల్ కాలేజీలో విద్యార్థి ఆత్మహత్య

**మృతుడు కర్నూలు జిల్లా డోన్ వాసి**

కుప్పం, అక్టోబరు 31 ప్రభాతవార్త: కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో పి.జి. కోర్సు చదువుతున్న వైద్య విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గుడుపల్లె ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన మేరకు వివరాలిలా.. కర్నూలు జిల్లా డోన్ పట్టణంకు చెందిన హార్షవర్దన్ చౌదరి (25) స్థానిక పిఇఎస్ వైద్య కళాశాలలో పి.జి. (అనస్తీషియా) కోర్సు మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సహచర విద్యార్థులతో కూడా మాట్లాడేవాడు కాదన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం హార్షవర్దన్ ఎంతసేపటికీ తన గది నుంచి బయటకు రాకపోగా అనుమానం వచ్చి విద్యార్థులు, సిబ్బంది చూడగా హార్షవర్దన్ అపస్మారక స్థితిలో పడి ఉన్నాడన్నారు. హుటాహుటిన ఐసియుకు తరలించగా హార్షవర్దన్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారన్నారు. కాగా హార్షవర్ధన్ మత్తు మందును అధికంగా తీసుకున్నట్లు గుర్తించామన్నారు. మృతుడి తల్లిదండ్రులకు సమాచారం అందించి మృతదేహాన్ని పంచనామాకు తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, మంత్రులు, ఎమ్మెల్యే

# నేడు కదిరికి సిఎం చంద్రబాబు

**ఏర్పాట్లు పరిశీలించిన ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పెందుర్తి, మంత్రులు, ఎమ్మెల్యేలు**

కదిరి, అక్టోబరు 31 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నేడు (శనివారం) కదిరి నియోజకవర్గంలోని తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి గ్రామానికి వస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటన, భద్రత ఏర్పాట్లను శుక్రవారం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పరిశీలించారు. హెలీప్యాడ్ ప్రదేశం, భోజన వసతి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లు సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఎటువంటి లోపం లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలీసు అధికారులకు సూచనలు చేస్తూ ముఖ్యమంత్రి పర్యటన మార్గం, హెలీప్యాడ్, పెన్షన్ పంపిణీ చేసే లబ్దిదారుల కాలనీ, పార్కింగ్ ప్రాంతాల్లో సమగ్ర బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అనంతపురం డిఐజిని ఆదేశించారు. వాహనాల నియంత్రణ, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై పలు సూచనలు చేశారు. వీరితోపాటు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్‌బాబు, పార్టీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, జాయింట్ కలెక్టర్, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ కొమ్ము సంపత్‌కుమార్, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొనా న్నరు.

# గుప్త నిధులనుకొంటే సత్తురేకును చూపించారు

**ఉమ్మడి చిత్తూరు జిల్లా కోటూరులో ఘటన**

చౌడేపల్లి, అక్టోబరు 31 ప్రభాతవార్త: కొండను తవ్వి ఎలకను పట్టినంత పనైంది... అడవిలో గొర్రెకాపరులకు బంగారం దొరికిందన్న పుకార్లు చక్కర్లు కొట్టింది... చివరకు వారినుంచి సత్తురేకును చూసి అందరూ అవాక్కయ్యే పరిస్థితికి వచ్చింది... ఇంతటి దానికా ఇంత ప్రయాస పడ్డామనుకొన్నారు పెద్దమనుషులు, పోలీసులు... ఆలస్యంగా వెలుగు చూసిన సంఘటనా పూర్వాపరాల్లోకి వెళితే.. చౌడేపల్లి మండలంలోని పెద్దకొండామర్రి పంచాయతీ కోటూరుకు చెందిన నరసింహులు, చానుళ్ళా 3రోజుల క్రితం గొర్రెలను సమీపంలోని నరసింహుల స్వామి కొండ అడవిలోకి మేతకు తీసుకెళ్ళారు. అడవిలోని చీకలదడి ప్రాంతంలో గొర్రెలకు చెక్కను సేకరించే ప్రయత్నం చేయసాగారు. పొదల మాటున వారిద్దరికీ చిన్నపాటి మట్టికుండా కనిపించింది. వెంటనే దాన్ని తీసుకున్నారు. దాన్ని పరిశీలించి చూడగా ఒక సత్తురేకు కనిపించింది. ఆ రేకు బంగారం అనుకొని ఇద్దరు రహస్యంగా ఇంటికి తీసుకొచ్చారు. పంపకంలో తేడాలు రావడంతో ఇద్దరు గొడవ పడ్డారు. గొడవ ఆ నోట ఈ నోట పడి గొర్రెల కాపరులకు అడవిలో 5కిలోల బంగారం దొరికిందనీ, పంపకాల్లో తేడా వచ్చి విషయం బయటకు వచ్చిందని పుకార్లు షికారు చేసాయి. దీంతో వారికి దొరికింది బంగారం కాదనీ, సత్తురేకని మునస్వామి, చానుళ్ళా పెద్దమనుషుల వద్ద పంచాయతీ పెట్టారు. అడవిలో దొరికింది బంగారమే అన్న వాదన బలపడటం, లేకుంటే పెద్దమనుషులు ఎందుకు కలుగ చేసుకొంటారన్న అనుమానం అందరిలో కలిగింది. చివరకు కథ పోలీసుల చెంతకు చేరింది. ఇద్దరు వ్యక్తులను పిలిపించగా వారు తమకు అడవిలో దొరికింది సత్తు రేకేనని తెలపడంతో చేసేది లేక పోలీసులు వారిని ఇళ్ళకు పంపేశారు.

## పిఎసిఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**సిఎం చంద్రబాబుకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి లేఖ**



విజయవాడ, అక్టోబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు లేఖ రాశారు. రైతులకు రుణాలు, ఎరువులు అందిస్తూ, ధాన్యం కొనుగోలు, తదితర ముఖ్య సేవలు చేస్తున్న 7 వేల మంది పిఎసిఎస్ ఉద్యోగుల వేతనాలు తదితర సమస్యలు పరిష్కారం కాకుండా 6 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సిఎం చంద్రబాబు జోక్యం చేసుకుని వారి సమస్యలు పరిష్కరించాలని వి.శ్రీనివాసరావు కోరారు.

## బాలికపై వృద్ధుడి లైంగిక దాడి

**తిరుపతి జిల్లా గూడూరులో ఘటన**

గూడూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త: గూడూరు గవర్నమెంట్ హాస్పిటల్‌లో 8 ఏళ్ళ బాలికపై 50 ఏళ్ల వృద్ధుడు హత్యాచారయత్నం ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో మీడియాకు వివరాలు వెల్లడించారు. హాస్పిటల్‌లో ఓ వ్యక్తి చికిత్స పొందుతుండగా అతనికి అటెండెంట్‌గా ఉన్న కుమార్తె పై అదే వార్డులో మరో పేషంట్ అటెండర్‌గా ఉన్న జమీర్ అనే వృద్ధుడు అత్యాచారం యత్నానికి పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని వెల్లడించారు. నిందితుడుపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ మనోహర్ ఆచారి, డిఎస్పీ గీత కుమారి, సిఐ శేఖర్ బాబు, సిబ్బంది ఉన్నారు.

# అందరికీ కనెక్ట్ అయ్యే యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

## ఈవెంట్ లో హీరో, డైరెక్టర్ త్రినాధ్ కటారి



**త్రినాధ్ కటారి** హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో సంజీవని ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత బళ్లారి శంకర్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'ఇట్లు మీ ఎదవ'. సాహితీ అవంచ హీరోయిన్‌గా నటిస్తున్నారు. వెయేళ్ళు ధర్మంగా వర్ధిల్లు అనేది ట్యాగ్ లైన్. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్,సాంగ్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. యూత్ ఫుల్ ఫన్, బ్యూటీఫుల్ లవ్ స్టోరీ, ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ అదిరిపోయింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో, దర్శకుడు త్రినాధ్ కటారి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ప్రేక్షకులకు నమస్కారం. మేము ఒక మంచి సినిమా చేసాం. అందరూ కష్టపడ్డారు.నేను కష్టపడ్డాను. అందరు కూడా చాలా అద్భుతంగా సపోర్ట్ చేశారు. భరణి గోపరాజు రమణ దేవి ప్రసాద్‌వారిచ్చిన సపోర్టు ఎప్పటికీ మర్చిపోలేను. ఎవరు కూడా నేను కొత్త వాడినని చూడలేదు. ఎంతో అనుభవం ఉన్న వ్యక్తులానే నన్ను చూసుకున్నారు. డీవోపీ జగదీష్ సినిమాని అద్భుతంగా చూపించారు. ఈ సినిమాకి కథే హీరో. ఇందులో నేను ఎదవ అని ఒక క్యారెక్టర్ చేశాను. ఇది ఒక తండ్రి కొడుకులు కథ, తండ్రి కూతుర్ల కథ, ఒక అమ్మాయి అబ్బాయి కథ ఈ ముగ్గురు మధ్య ఉండే లవ్ స్టోరీ. నిర్మాత బళ్లారి శంకర్‌చాలా మంచి వ్యక్తి.పట్నాయక్‌కి ఈ కథ చెప్తున్నప్పుడే ఒక హిట్ సినిమాకి పనిచేయబోతున్నాం అని చెప్పారు. అది చాలాఆనందాన్నిచ్చింది. ఈ సినిమాలో అందరూ మంచి పాత్రలు చేశాం. 100 మిమ్మల్ని అందరిని ఎంటర్టైన్ చేస్తాం. మ్యూజిక్ డైరెక్టర్ ఆర్.పి పట్నాయక్ మాట్లాడుతూ,నాకు బాపు సినిమా చేసే అవకాశం లేకుండా పోయింది. ఈ సినిమా చేస్తే ఆ కోరిక తీరుతుందని ఫీలింగ్ వచ్చింది. త్రినాధ్ డెడికేటెడ్ గా ఫ్యాషనేట్‌గా ఈ సినిమాకి పనిచేశారు. ఈ సినిమాకి టైటిల్ సూచించింది కూడా నేనే. కథ విన్నప్పుడే హిట్ వైబ్ వచ్చింది. ఈ సినిమా చూసిన తర్వాత ఇంతకంటే మంచి టైటిల్ మరొకటి లేదనిపించింది. ఇది యూత్ అందరికీ తెగ నచ్చుతుంది. యూత్ వాళ్ళ పేరెంట్స్‌ని కూడా తీసుకెళ్లి చూపించే సినిమా అవుతుంది. సినిమా క్లైమాక్స్‌లో మీరు ఊహించని అద్భుతమైన కంటెంట్ ఉంటుంది. నటీనటులందరూ అద్భుతంగా చేశారు. ఈ సినిమాకి మ్యూజిక్ బ్యాక్గ్రౌండ్ స్కోర్ ఇవ్వడంలో చాలా ఎంజాయ్ చేశాను. టెక్నీషియన్స్ అందరూ చాలా అద్భుతమైన వర్క్ ఇచ్చారు. తప్పకుండా ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. రిషిమాట్లాడుతూ, సినిమా చూశాను. చాలా అద్భుతంగా ఉంది. ఆర్పి పట్నాయక్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. ఇది ఒక ఎక్స్పీరియన్స్ ఫిలిం మేకర్ చేసిన సినిమా లాగా ఉంటుంది. పెర్ఫార్మెన్స్ చాలా బాగుంటుంది. విజువల్స్ అద్భుతంగా వచ్చాయి. శ్రీధర్ చాలా మంచి వ్యక్తి. ఆయనకు మంచి జరగాలని కోరు కుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. ఫ్యామిలీ అంతా కూర్చుని చూసే సినిమా ఇది. డైరెక్టర్ తేజ మాట్లాడుతూ,ఈ సినిమాకి బోల్డంత డబ్బు రావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా నిర్మాత శంకర్ గురించి ఆడాలని కోరుకుంటున్నాను. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఆడియన్స్ అందరికీ నచ్చుతుందని కోరుకుంటున్నాను. త్రినాధ్ మంచి రైటరు మంచి పర్ఫార్మర్ ఈ సినిమాలో ఆయన స్క్రీన్ ప్రజెన్స్ అద్భుతంగా ఉంది. తప్పకుండా ఆయన మంచి ఆయన గొప్ప స్థాయికి వెళ్తారని నేను కోరుకుంటున్నాను.



# గ్లామర్‌తో కట్టి పడేస్తున్న రకుల్..

**రకుల్ ప్రీత్ సింగ్** తాజా ఇంస్టాగ్రామ్ ఫోటోలతో అభిమానులను ఆకర్షించింది.. కుర్రకారు మతి పోగొట్టే స్టన్నింగ్ ఫోజులతో ఉన్న తాజా ఫోటోలు నెట్టింట షేర్ చేసింది. అజయ్ దేవగన్ తో కలిసి రకుల్ ప్రీత్ సింగ్ దేదే ప్యార్ దే 2 మూవీ కోసం రెడీ అవుతోంది..ఈ మధ్యనే ఈ మూవీ "జూమ్ షరాబీ..అనే పాటను మూవీ మేకర్స్ విడుదల చేశారు. ప్రస్తుతం ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది.అయితే తాజాగా ఈ పాటను మరోసారి గుర్తు చేస్తూ రకుల్ ప్రీత్ సింగ్ తన సోషల్ మీడియా ఖాతాలో కొన్ని అద్భుతమైన ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోలలో తన స్టైలిష్ లుక్ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ హాట్ ఫోటోలతో పాటు రకుల్ ప్రీత్ సింగ్ . ఆయేషా పూచ్ రహి హై జూమ్ షరాబీ కైసా లగా?. అనే క్యాప్షన్ కూడా ఇచ్చింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ షేర్ చేసిన ఫోటోలతో పాటు ఆమె పెట్టిన యాష్ ట్యాగ్ కూడా నెట్టింట్లో ట్రెండింగ్ లో ఉంది.రకుల్ ప్రీత్ సింగ్ ఈ పోస్ట్ పెట్టిన కొద్ది క్షణాలకే చాలా మంది ఆమె అభిమానులు హార్ట్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు. ఓ నెటిజన్ ఏకంగా రకుల్ ప్రీత్ సింగ్ ఫోటోలకు నా హృదయ రాణి అని కామెంట్ పెట్టారు. ఆ ఫోటోల్లో రకుల్ ప్రీత్ సింగ్ ఉదయాన్నే బెడ్ మీద నుంచి లేచి ఎలా అయితే ఒళ్ళు విరుస్తారో అలాంటి హాట్ ఫోజులు పెట్టింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ ఫొటోస్ నెట్టింట వైరల్ గా మారడంతో పాటు ఆమె పెట్టిన పోస్ట్ కు సంబంధించిన పాట కూడా ఇంటర్నెట్ లో ట్రెండింగ్ లో ఉంది..

ఇక రకుల్ ప్రీత్ సింగ్ సినీ పర్సనల్ కెరీర్ విషయాలకు వస్తే.. ఈ ముద్దుగుమ్మ తెలుగులో కెరటం అనే మూవీ తో వచ్చినప్పటికీ ఈ సినిమా అంత పేరు తెచ్చిపెట్టలేదు. కానీ ఆ తర్వాత సందీప్ కిషన్‌తో చేసిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీ హిట్ కొట్టడంతో రకుల్ కి టాలీవుడ్ లో మంచి ఆఫర్స్ వచ్చాయి.అలా ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్, నాగార్జున, నాగ చైతన్య, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలతో నటించింది. ఈ హీరోయిన్ దక్షిణాదిలో చివరిగా గత ఏడాది భారతీయుడు 2 తో పాటు తమిళంలో అయలాన్ అనే మూవీలో కనిపించింది. ఈ సినిమానే కాకుండా రకుల్ ప్రీత్ సింగ్ చేతిలో మరో రెండు, మూడు హిందీ సినిమాలు కూడా ఉన్నాయి.అలా పతీ పత్ని ఔర్ ఓహ్ దో మూవీ తో పాటు ఇండియన్ 2 మూవీ సీక్వెల్ ఇండియన్ 3లో కూడా రకుల్ ప్రీత్ సింగ్ కీ రోల్ పోషిస్తున్నట్టు తెలుస్తోంది. అలాగే బాలీవుడ్ లో వస్తున్న రామాయణ మూవీలో సూర్పనఖ పాత్రలో కూడా రకుల్ నటిస్తోంది.

# 'నేను రెడీ' కోసం మిక్కీ జె మేయర్ మ్యూజిక్



**హావీష్,** త్రినాధ రావు నక్కిన, నిఖిల కోనేరు, హార్నిక్స్ ఇండియా

నువ్విలా, జీనియస్, రామ్ లీలా, సెవెన్ వంటి చిత్రాలతో ఆకట్టుకున్న యంగ్ హీరో హావీష్, సినిమా చూపిస్తా మామా, నేను లోకల్, ధమాకా, మజాకా వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన బ్లాక్ బస్టర్ మేకర్ త్రినాధ రావు నక్కినతో కలిసి కంప్లీట్ ఎంటర్‌టైనర్ 'నేను రెడీ' చేస్తున్నారు. హార్నిక్స్ ఇండియా బ్యానర్‌పై నిఖిల కోనేరు నిర్మిస్తున్న ఈ చిత్రంలో కావ్య థాపర్ కథానాయికగా నటిస్తోంది.

మెలోడీ స్పెషలిస్ట్ మిక్కీ జె మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. మాస్ డైరెక్టర్ త్రినాధ రావు నక్కిన, మెలోడీ కంపోజర్ మిక్కీ జె మేయర్ కలిసి పని చేయడంతో ఈ సినిమాలో మాస్, మెలోడియస్ ట్యూన్‌ల కలయికను ఆశించవచ్చు. ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే విడుదలైన నేను రెడీ అనే టైటిల్ మంచి రెస్పాన్స్ తో ఈ చిత్రంపై భారీ అంచనాలను నెలకొల్పింది.ఈ చిత్రానికి నిజార్ షఫీ సినిమాటోగ్రఫీన, ప్రవీణ్ పూడి ఎడిటింగ్ అందిస్తున్నారు. విక్రాంత్ శ్రీనివాస్ కథ, స్క్రీన్ ప్లే అందించారు.తారాగణం: హావీష్, కావ్య థాపర్, శ్రీలక్ష్మీ, గోపరాజు రమణ, హరితేజ, మహతి,రూపలక్ష్మి, జయవాణి,మాణిక్ రెడ్డి,బలగం, సత్యనారాయణ, రోహన్‌రాయ్, సాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం: త్రినాధరావు నక్కిన,నిర్మాత: నిఖిల కోనేరు,బ్యానర్: హార్నిక్స్ ఇండియా,నిజార్ షఫీ, సంగీతం: మిక్కీజెమేయర్, కథ, మాటలు: విక్రాంత్ శ్రీనివాస్ఎడిటర్: ప్రవీణ్ పూడి, యాక్షన్: రామకృష్ణ పిఆర్ఓ: వంశీశేఖర్

# 'అఖండ 2: తాండవం'


## బ్యాగ్రౌండ్ స్కోర్ కోసం సర్వేపల్లి సిస్టర్స్



**గాడ్ ఆఫ్ ది మాసెస్** నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం' ఇది వారి సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ అఖండకు సీక్వెల్. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలై 'అఖండ 2: తాండవం'ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. లేటెస్ట్‌గా వచ్చిన బ్లాస్టింగ్ రోర్ గ్లింప్స్ పాన్ ఇండియా వైడ్ గా సెన్సేషన్ క్రియేట్ చేసింది.ఈ సినిమా బ్యాగ్రౌండ్ స్కోర్ ని నెక్స్ట్ లెవల్‌లో సెన్సేషనల్ కంపోజర్ తమన్. సంస్కృత శ్లోకాలను అద్భుతంగా పఠించే నైపుణ్యం వున్న పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా సోదరులతో ఇప్పటికే గూస్‌బంప్స్ స్కోర్‌ని రికార్డ్ చేశారు. ఇప్పుడు సర్వేపల్లి సిస్టర్స్‌ని పరిచయం చేస్తున్నారు. సర్వేపల్లి సిస్టర్స్ 'అఖండ 2: తాండవం' కోసం తమ డివైన్ వోకల్స్ అందించారు. థమన్ అందిస్తున్న బ్యాక్‌గ్రౌండ్‌పవర్ ఫుల్ స్కోర్‌లో సర్వేపల్లి సిస్టర్స్ ఎనర్జిటిక్ వోకల్స్‌తో నెక్స్ట్ లెవల్ స్కోర్ లోడ్ అవుతోంది. ఈ చిత్రంలో సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. హార్షాలి మల్హోత్రా కీలక పాత్రలో కనిపించనున్నారు.

ఈ చిత్రానికి సి.రాంప్రసాద్, 'సంతోష్' సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, తమ్మిరాజు ఎడిటర్. ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.'అఖండ2: తాండవం' డిసెంబర్ 5,2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.నటీనటులు: గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, ఆది పినిశెట్టి, హార్షాలి మల్హోత్రా.సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను,నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంట,బ్యానర్: 14 రీల్స్ ప్లస్,సమర్పణ: ఎం తేజస్విని నందమూరి, సంగీతం: థమన్ ఎస్,డిఓపి: ది రాంప్రసాద్, సంతోష్.. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కోటి పరుచూరి,ఆర్ట్: ఏఎస్ ప్రకాష్,ఎడిటర్: తమ్మిరాజు, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్ పిఆర్ఓ: వంశీశేఖర్,మార్కెటింగ్: ఫస్ట్ షో.

# 'కాంత' నుంచి రాప్ ఆంథమ్ రేంజ్ ఆఫ్ కాంత రిలీజ్



**వెర్సటైల్ స్టార్** దుల్కర్ సల్మాన్ బైలింగ్వల్ పీరియాడికల్ డ్రామా 'కాంత' నవంబర్ 14న రిలీజ్ కానుంది. 1950మద్రాస్, సినిమా గోల్డెన్ ఏజ్ బ్యాక్ డ్రాప్ రూపొందుతున్న ఈ చిత్రానికి సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. కాంత అద్భుతమైన ప్రేమకథతో పాటు మూవీ వరల్డ్ కి ట్రిబ్యూట్. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా.. సముద్రఖని కీలక పాత్రలో నటిస్తున్నారు. చిత్రాన్ని దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి సంయుక్తగా నిర్మిస్తున్నారు.టీజర్, సాంగ్స్‌తో ఇంపాక్ట్ క్రియేట్ చేసిన తర్వాత, మేకర్స్ ఇప్పుడు రాప్ ఆంథమ్ ..రేజ్ ఆఫ్ కాంత" రిలీజ్ చేశారు.ఝాను చాంతర్ స్వరపరిచిన ఈసాంగ్ అదిరిపోయింది. వింటేజ్ ఎలిమెంట్స్‌ను ఆధునిక రాప్ బీట్స్, పవర్‌ఫుల్ గిటార్ సౌండ్స్‌తో మేళవిస్తూ రూపొందించిన ఈ ట్రాక్ 'కాంత' సినిమా నుండి ఎలాంటి ఎనర్జీ, ఇంటెన్సిటీని ఆశించవచ్చో చెప్పేస్తోంది.ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ డానీ సాంచెజ్ లోపెజ్, ఆర్ట్ డైరెక్షన్‌ను థా. రామలింగం. అదనపు స్క్రీన్‌ప్లేను తమిళ్ ప్రభ ఇచ్చారు. లెవెలిన్ ఆంథోనీ గోన్సాల్వెస్ ఎడిటర్.తారాగణం: దుల్కర్ సల్మాన్, సముద్రఖని, భాగ్యశ్రీ బోర్సే. సాంకేతిక సిబ్బంది:దర్శకత్వం: సెల్వమణి సెల్వరాజ్: బ్యానర్లు: స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్,నిర్మాతలు: రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్‌వర్గీస్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సాయికృష్ణ గద్వాల్, సుజయ్ జేమ్స్‌లైన్ ప్రొడ్యూసర్ శ్రవణ్ పాలపర్తి,డాని శాంచెజ్ లోపెజ్ఆర్ట్ డైరెక్టర్ : తా.రామలింగం,అదనపు స్క్రీన్ ప్లే తమిళ్ ప్రభ,సంగీతం : ఝును చంతర్,ఎడిటర్ లెవెల్లిన్ ఆంథోనీ గోన్సాల్వేస్ కాస్ట్యూమ్ డిజైనింగ్: పూజిత తాడికొండ, అర్చనరావు, హర్మాన్ కౌర్,పిఆర్ఓ: వంశీశేఖర్ .,

# 'ఏంటో అంతా సరికొత్తగా' ఫస్ట్ లుక్ విడుదల




**ప్రేమకథా** చిత్రాల శ్రేణిలో ఏంటో అంతా సరికొత్తగా సినిమా ఫస్ట్ లుక్‌ను డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ లాంఛనంగా విడుదల చేశారు. యువతను,కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని రాము ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాము.ఎం నిర్మించారు.

రాజ్ బోను దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శ్రీరామ్ నిమ్మల, హర్షిత ప్రధాన జంటగా నటించారు.

ఈ చిత్రం గ్రామీణ వాతావరణంలో అల్లిన అందమైన ప్రేమ కథాంశంతో తెరకెక్కింది. టైటిల్‌కు అనుగుణంగానే, ఈ సినిమా నేపథ్యం విభిన్నంగా ఉంటుందనిచిత్రబృందంవెల్లడించింది.

ముఖ్యంగా, ఇందులో కథానాయకుడు, అతని స్నేహితులు టోల్ గేట్ వద్ద పనిచేసే పాత్రల్లో కనిపిస్తారు. పల్లెటూరి ప్రశాంతత, టోల్ గేట్ వద్ద చోటుచేసుకునే సంఘటనలను కలగలిపి ఈ ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌ను తీర్చిదిద్దారు.

చూడగానే ఆకట్టుకునేలా ఉన్న ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా కూల్‌గా, ఆహ్లాదకరంగా కనిపిస్తోంది. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే విధంగా రూపొందిన 'ఏంటో అంతా సరికొత్తగా'చిత్రం త్వరలోనే మిగిలిన నిర్మాణానంతర కార్యక్రమాలను పూర్తి చేసుకుని, తమ విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

# 'ది గర్ల్ ఫ్రెండ్' నుంచి 'కురిసే వాన..' లిరికల్ సాంగ్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న నవంబర్ 7న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న మూవీ ది గర్ల్ ఫ్రెండ్ నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది.

ఈ రోజు ఈ సినిమా నుంచి 'కురిసే వాన..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పాటకు రాకేందు మౌళి సాహిత్యాన్ని అందించగా కపిల్ కపిలన్ పాడారు. హేషమ్ అబ్దుల్ వాహబ్ ఛాట్ బస్టర్ ట్యూన్ కంపోజ్ చేశారు. 'కురిసే వాన..' పాట ఎలా ఉందో చూస్తే కురిసే వాన తడిపేయాలన్న భూమే ఏదో, సరదా పడుతూ పురి విప్పేస్తున్న నెమలే ఏదో, ఓ నీలి మేఘం, పెంచింది వేగం, ఆ జాబిలమ్మ చెంత చేరి వంతపాడి, కమ్మితే మైకం, 'లాయి లాయి లాయిలే..' అంటూ వినగానే ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. మెమొరబుల్ లవ్ సాంగ్‌గా 'కురిసే వాన..' లవర్స్ తో పాటు మ్యూజిక్ లవర్స్ కు గుర్తుండిపోనుంది.

నటీనటులు: రశ్మిక మందన్న, దీక్షిత్ శెట్టి, రావు రమేష్, రాహుల్ రవీంద్రన్, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ : కృష్ణన్ వసంత్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్,కాస్ట్యూమ్స్, శ్రావ్యవర్మ ప్రొడక్షన్ డిజైన్ ఎస్ రామకృష్ణ, మోనిక నిగోత్రి పీఆర్ఓ జి.ఎస్.కే మీడియా,వంశీ కాక మార్కెటింగ్: ఫస్ట్ షో,సమర్పణ: అల్లు అరవింద్, బ్యానర్స్: గీతాఆర్ట్స్,ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్,నిర్మాతలు : ధీరజ్ మొగిలినేని విద్య కొప్పినీడి,రచన, దర్శకత్వం : రాహుల్ రవీంద్రన్.

# యూవి క్రియేషన్స్ 'బైకర్' ఫస్ట్ గ్లింప్స్



**చార్మింగ్** స్టార్ శర్వా తన అప్ కమింగ్ మూవీ 'బైకర్' లో మోటార్‌సైకిల్ రేసర్‌గా ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో యువిక్రియేషన్స్ ఈసినిమాని నిర్మించింది. ఈ చిత్రం పూర్తయ్యే దశకు చేరుకుంది. ఫస్ట్‌లుక్, టైటిల్‌తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది.ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌ల్యాప్‌గ్లింప్స్ రేపటి నుంచే థియేటర్లలో ప్రత్యేకంగా ప్రదర్శించ బడనుంది. ఇదే రోజు విడుదల అవుతున్న బాహుబలి:దిఎపిక్,మాస్ జాతర సినిమాలకు అటాచ్‌గా ఈ గ్లింప్స్ చూపించబోతున్నారు.ప్రేక్షకులకుఇది డిజిటల్ విడుదలకు ముందే ఒక థియేట్రికల్ ట్రీట్‌గా నిలుస్తుంది.

గ్లింప్స్ డిజిటల్‌గా నవంబర్ 1న సాయంత్రం 4:05 గంటలకు విడుదల కానుంది.ఈ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్‌లో రెడ్ అండ్ వైట్ కలర్ కాంబినేషన్ దుస్తుల్లో శర్వా కనిపించడం స్టైలిష్‌గా, కాన్ఫిడెంట్‌గా ఉంది. అతని పొడవాటి కర్లీ హెయిర్, సన్‌గ్లాసెస్ రెబెల్లియస్ టచ్ ఇచ్చాయి. ఇటీవల వైరల్ అయిన షర్ట్‌లెస్ ఫోటోలతో శర్వా చేసిన అద్భుతమైన ఫిజికల్ ట్రాన్స్‌ఫార్మేషన్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది.1990, 2000 బ్యాక్ డ్రాప్ లో సాగే 'బైకర్' రేసింగ్ యాక్షన్‌తో పాటు ఎమోషనల్, మల్టీ జనరేషనల్ ఫ్యామిలీ డ్రామా. స్పీడ్, అంబిషన్, హార్ట్‌ఫెల్ట్ రిలేషన్‌షిప్స్‌తో మూడు జనరేషన్స్ ఒకే రేసింగ్ కలతో,కుటుంబబంధాలతోసాగే అద్భుతమైన కథ.ఈచిత్రంలో మాళవికనాయర్‌హీరోయిన్‌గా నటిస్తుండగా,బ్రహ్మాజీ,అతుల్‌కులకర్ణి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకి సినిమాటోగ్రఫీ జె. యువరాజ్, మ్యూజిక్ జిబ్రాన్, అనిల్‌కుమార్ పిఎడిటర్. రాజీవన్ ప్రొడక్షన్ డిజైనర్. ఎ పన్నీర్ సెల్వం ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు, ఎన్ సందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.నటీనటులు: చార్మింగ్ స్టార్‌శర్వా, మాళవికనాయర్, బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి.

1-11pg10exW.qxd:1-11pg10exW.qxd 1/1/02 6:29 AM Page 1



# మహిళల వరల్డ్ కప్.. భారత్, సౌతాఫ్రికా ఫైట్




## 2న తుది సమరం

**న్యూఢిల్లీ:** ఐసిసి ఉమెన్స్ వరల్డ్ కప్-2025 చివరి దశకు చేరుకుంది. మొత్తం 30 రోజుల పాటు ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు, కొన్ని షాకింగ్ ఫలితాల తర్వాత ఫైనలిస్ట్‌లు ఎవరనేది తేలింది. నవంబర్ 2న నవీ ముంబైలో జరగనున్న ఫైనల్‌లో భారత్, సౌతాఫ్రికామధ్య టైటిల్‌కోసంతుది సమరం జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాపై టీమిండియా చారిత్రక, ప్రపంచ రికార్డు విజయం సాధించడంతో ఈ ఫైనల్ ఖరారైంది. దీంతో 25 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత మహిళా క్రికెట్‌కు ఒక కొత్త ఛాంపియన్ లభించడం ఖాయమైంది. వరల్డ్ కప్ సెప్టెంబర్ 30న గౌహతిలో భారత్, శ్రీలంక మ్యాచ్‌తో ప్రారంభమైంది. అక్టోబర్ 30న డీవై పాటిల్ స్టేడియంలో టోర్నమెంట్ రెండో సెమీ ఫైనల్ జరిగింది. ఈమ్యాచ్‌లో ఆస్ట్రేలియా మొదట బ్యాటింగ్ చేసి 338 పరుగుల భారీ స్కోరు సాధించింది. అయితే జెమిమా రోడ్రిగ్జ్ రికార్డు సెంచరీ, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్అద్భుత ఇన్నింగ్స్ సహాయంతో టీమిండియా 5వికెట్ల తేడాతో ఈ మ్యాచ్ గెలిచి ఫైనల్‌లో స్థానం సంపాదించింది. అలాగే సౌతాఫ్రికా మొదటి సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను ఓడించింది. ఇక టీమిండియా వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకోవడం ఇది మూడోసారి. ఇంతకు ముందు 2017లో చివరిసారి ఫైనల్‌ఆడింది. అయితే మొట్ట మొదట 2005లో భారతజట్టు వరల్డ్ కప్ గెలుచుకునే అవకాశం దగ్గర వరకు వచ్చింది. గత రెండు ఫైనల్స్‌లోనూ భారత జట్టు ఓటమిని ఎదుర్కొంది. 2005లో ఆస్ట్రేలియా చేతిలో, 2017లో విజయం అంచున ఇంగ్లాండ్ చేతిలో ఓడిపోయింది. కాగా, సౌతాఫ్రికా తొలిసారిగా వరల్డ్‌కప్ ఫైనల్‌కు చేరుకుంది. అంతకుముందు, 2017, 2022లో రెండు సార్లు ఇంగ్లాండ్ చేతిలోఓడిపోయింది. కానీ ఈసారి లారా వోల్వార్ట్ కెప్టెన్సీలో ఆఫ్రికా జట్టు దూసుకొచ్చింది. మరోపక్క మహిళా క్రికెట్‌కు కొత్త ఛాంపియన్ లభించబోతోంది. సరిగ్గా 25 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మహిళా వరల్డ్ కప్ ఫైనల్‌లో కొత్త ఛాంపియన్‌ను నిర్ణయించనున్నారు. ఇంతకు ముందు 2000లో ఇలా జరిగింది. అప్పుడు న్యూజిలాండ్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాను ఓడించి తొలిసారిగా, ఏకైకసారి టైటిల్‌ను గెలుచుకుంది. అంతకు ముందు, ఆతర్వాత కూడా కేవలం ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మాత్రమే అన్ని టైటిళ్లను గెలుచుకున్నాయి. ఈ విధంగా ప్రపంచ క్రికెట్‌కు నాల్గవ ఛాంపియన్ జట్టు లభించనుంది.




### హైలో ఓపెన్-2025లో

# కిరణ్ సంచలనం

## క్వార్టర్ ఫైనల్స్‌కు లక్ష్య, రక్షిత, ఆయుష్

**న్యూఢిల్లీ:** హైలో ఓపెన్-2025లో భారత క్రీడాకారుడు కిరణ్ జార్జ్ ప్రపంచ 13వ ర్యాంక్ పోపోవ్‌ని ఓడించి సంచలనంసృష్టించాడు. అలాగే లక్ష్యసేన్, రక్షిత, ఆయుష్ శెట్టి క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించారు. హైలో ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో 25 యేళ్ల కిరణ్ జార్జ్ అద్భుతమైన పునరాగమనం చేసి పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో చోటు దక్కించుకున్నాడు. 69 నిమిషాల పాటు జరిగిన ఈ హోరాహోరీ పోరులో ప్రపంచ 38వ ర్యాంకర్ కిరణ్ 18-21, 21-18, 21-19 తేడాతో విజయం సాధించాడు. ఒడిశా ఓపెన్ (2022), ఇండోనేషియా మాస్టర్స్ (2023) లను కైవసం చేసుకుని రెండుసార్లు సూపర్ 100 విజేత అయిన కిరణ్ తదుపరి ఇండోనేషియాకు చెందిన జోనాటన్ క్రిస్టీ లేదా చైనీస్ తైపీకి చెందిన చి యు జెన్‌తో తలపడతాడు. ఇక లక్ష్యసేన్, రక్షిత రమేష్ కూడా అద్భుతమైన విజయాలతో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. 2021 ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత లక్ష్య, ఎస్. సుబ్రమణియన్‌ను 21-14, 21-11 తేడాతో ఓడించగా, రక్షిత 58 నిమిషాల ఆల్ ఇండియన్ పోటీలో 19-21, 21-8,21-13 తేడాతో శ్రీయాన్షి వాలిశెట్టిని ఓడించింది. లక్ష్య తదుపరి మ్యాచ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన నాల్గవ సీడ్ అలెక్స్ లానియర్‌తో తలపడనుండగా, రక్షిత డెన్మార్క్‌కు చెందిన లైన్ క్రిస్టోఫర్‌సెన్‌తో తలపడనుంది. అలాగే ఆయుష్ శెట్టి 21-11, 21-11 తేడాతో సింగపూర్‌కు చెందిన మాజీ ప్రపంచ ఛాంపియన్ లోహ్ కీన్ యూను ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు.





### డబ్ల్యూటిఏ చెన్నై ఓపెన్-2025

# ముగిసిన భారత్ పోరు

## సహజ, శ్రీవల్లి ఔట్

**న్యూఢిల్లీ:** డబ్ల్యూటిఎ చెన్నై ఓపెన్-2025లో భారత యువ టెన్నిస్ స్టార్లు సహజ, శ్రీవల్లి నిష్క్రమణతో భారత సింగిల్స్ ప్రచారం ముగిసింది. యమలపల్లి సహజ మరియు భమిడిపాటి శ్రీవల్లి ఇద్దరూ ప్రీక్వార్టర్ ఫైనల్స్ రెండవ రౌండ్‌లో వరుస సెట్లలో ఓడిపోయారు. సహజను క్రొయేషియాకు చెందిన ప్రపంచ 78వ ర్యాంకర్ డోనా వెకిక్ 2-6, 2-6 తేడాతో ఓడించింది. అదే సమయంలో, శ్రీవల్లిని ఆస్ట్రేలియాకు చెందిన 7వ సీడ్ కింబర్లీ బిరెల్ 5-7, 6-7 చేతిలో చిత్తుగా ఓడిపోయింది. శ్రీవల్లి తొలి సెట్‌లో 1-5 వద్ద రెండు బ్రేక్‌లు డౌన్ తర్వాత అద్భుతమైన పునరాగమనం చేసి, బిరెల్‌పై వరుస బ్రేక్‌లు గెలుచుకోవడం ద్వారా స్కోరును 5-5తో సమం చేసింది. కానీ తర్వాత బిరెల్ 11వ గేమ్‌లో మరో బ్రేక్ సాధించి, తొలి సెట్‌ను 7-5తో ముగించింది. రెండవ సెట్‌లో ఇద్దరు ఆటగాళ్లకు చెరో నాలుగు బ్రేక్‌లు వచ్చాయి. దీని ఫలితంగా 6-6 సెట్ తో టై అయింది. విజేతను నిర్ణయించడానికి టైబ్రేక్ వచ్చింది. ఇందులో అనుభవజ్ఞుడైన ఆస్ట్రేలియన్ శ్రీవల్లిని 6-2 తేడాతో ఓడించింది. దీంతో మూడేళ్లలో భారత్ యొక్క మొదటి ఇబ్ల్యూటిఎ ఈవెంట్ అయిన 2025 చెన్నై ఓపెన్ సింగిల్స్ విభాగంలో భారత్ యొక్క ప్రచారం కూడా ముగిసింది. మరోవైపు, సహజ మరో నిరాశను ఎదుర్కొంది. ఆమె జర్మనీకి చెందిన కరోలిన్ వెర్నర్‌తో కలిసి తన డబుల్స్ మ్యాచ్‌ను 6-3, 3-6, 7-10తో మూడు సెట్లలో ఓడిపోయింది.

### రెండో టీ20లో..

# టీమిండియా ఘోర ఓటమి

## ఆస్ట్రేలియా ఘనవిజయం




**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనలో టీ20 సిరీస్‌ను కూడా టీమ్‌ఇండియా ఓటమితో ఆరంభించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా శుక్రవారం అడిలైడ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత్ నిర్దేశించిన 126 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఆసీస్ ఆరు వికెట్లు కోల్పోయి 13.2 ఓవర్లలోనే ఛేదించింది. స్వల్ప లక్ష్య ఛేదనను ఆసీస్ ఘనంగా ఆరంభించి 4 ఓవర్లకే 49 స్కోర్ చేయగా, ఐదో ఓవర్లో వరుణ్ ట్రావిస్ హెడ్‌ను పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత మిచెల్ మార్ష్ జోరందుకున్నాడు. కుల్దీప్ వేసిన ఓవర్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 20 పరుగులు బాదాడు. అదే ఓవర్ ఆఖరి బంతికి క్యాచ్ ఔట్ అయ్యాడు. టిమ్ డేవిడ్ (1)ను కూడా వరుణ్ పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత జోష్ ఇంగ్లిష్‌ను (20 రన్స్) కుల్దీప్ ఔట్ చేశాడు. 13వ ఓవర్లో ఆసీస్ విజయానికి 5 పరుగులు అవసరం కాగా, తొలి 3 బంతులకు 3 పరుగులు వచ్చాయి. 4, 5 బంతులకు బుమ్రా వరుసగా 2 వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ 18.4 ఓవర్లలోనే 125 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఒకవైపు టపటపా వికెట్లు పడుతున్నా మరోవైపు ఓపెనర్ అభిషేక్ శర్మ (23 బంతుల్లో 68) బౌండరీలతో స్కోర్‌ను పెంచాడు. అతడితోపాటు హర్షిత్ రాణా (33 బంతుల్లో 35) రాణించాడు. 125 రన్స్‌లో ఈ ఇద్దరివే 103 ఉన్నాయి. మిగిలిన తొమ్మిది మంది సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. శుభ్‌మన్ గిల్ (5), సంజు శాంసన్ (2), సూర్యకుమార్ యాదవ్ (1), తిలక్ వర్మ (0), అక్షర్ పటేల్ (7), శివమ్ దూబె (4), కుల్దీప్ యాదవ్ (0), జస్ప్రీత్ బుమ్రా (0) ఎవరూ ఆకట్టుకోలేదు. ముగ్గురు బ్యాటర్లు పరుగుల ఖాతా తెరవకముందే డకౌట్ అయ్యారు. దీంతో 125 పరుగులకే భారత్ ఇన్నింగ్స్ ముగిసింది.

### పారిస్ ఓపెన్ ఎటిపి మాస్టర్స్-1000 సిరీస్

# భారత్ డబుల్స్ స్టార్ యూకీ ఓటమి



**న్యూఢిల్లీ:** పారిస్ ఓపెన్ ఎటిపి మాస్టర్స్-1000 సిరీస్ టోర్న మెంట్‌లో భారత్ డబుల్స్ టెన్నిస్ నంబర్ వన్ యూకీ బాంబ్రీ కథ ముగి సింది. పురుషుల డబుల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్లో యూకీ బాంబ్రీ (భారత్)- అడమ్ పావ్లాసెక్ (చెక్ రిపబ్లిక్) ద్వయం 4-6, 7-6 (7/5), 7-10తో సూపర్ టైబ్రేక్‌లో రెండో సీడ్ జూలి యన్ క్యాష్-లాయిడ్ గ్లాస్‌పూల్ (బ్రిటన్) జోడీ చేతిలో ఓడిపోయింది. 1 గంటా 42 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో యూకీ-పావ్లాసెక్ మూడు ఏస్‌లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేశారు. తొలి సర్వీస్‌లో 49 పాయింట్లకు గాను 36 పాయింట్లు, రెండో సర్వీస్‌లో 27 పాయింట్లకు గాను 14 పాయింట్లు సాధించారు. తమ సర్వీస్‌ను రెండు సార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను ఒకసారి బ్రేక్ చేశాడరు. ప్రీక్వార్టర్ ఫైనల్లో ఓడిన యూకీ-పావ్లాసెక్‌లకు 26,275 యూరోలు (రూ.26 లక్షల 94 వేలు) ప్రైజ్ మనీతో పాటు, 90 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

వాణిజ్యం

# మోస్తరు నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

## వారాంతంలో సెన్సెక్స్, నిఫ్టీల్లో అనిశ్చితి




**ముంబయి, అక్టోబరు 31:** గ్లోబల్ అనిశ్చితులు, ట్రేడ్ వార్, ట్రంప్ సుంకాలు వంటి వాటితో దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో ఒకమోస్తరు నష్టాలతో ముగిసాయి. శుక్రవారం బిఎస్ఇ సెన్సెక్స్ 237.17 పాయింట్లు క్షీణించి 83,938.71 పాయింట్ల వద్ద ట్రేడింగ్‌ముగిస్తే నిఫ్టీ 50 సూచీ 73.05 పాయిం ట్లు క్షీణించి 25,722.10 పాయిం ట్లవద్దట్రే డింగ్ నిలిపి వేసింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.96శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్ సూచీ కూడా .0.67శాతం మేర పెరిగినట్లు తేలింది. వివిధ సూచీల పరంగా ప్రైవేటు బ్యాంకుల్లో కోటక్ మహీంద్ర 3.79 శాతం క్షీణించింది. నికరలాభాలు తగ్గడమే ఇం దుకుకారణం. 3343.72 కోట్లనుంచి 3253 కోట్లకు పడిపోయింది. కోఫోర్ట్ 1.50 శాతంపెరిగింది. కంపెనీ లాభాలు మద్దతు పలికాయి. వరుణ్‌బేవరేజెస్ 1.89శాతం పెరిగి లాభాలు 18.5శాతం వృద్ధిని నమో దుచేసాయి. టాటాక్యాపిటల్ ఒకటిశాతం పెరిగింది. సూరాజ్ ఎస్టేట్ డెవలపర్స్ 5.49శాతం ర్యాలీ తీసాయి. నికరలాభాలు నాలుగు శాతం పెరిగి 33.1 కోట్లకు చేరింది. శ్రీసిమెంట్ 1.29శాతం క్షీణించింది. అదే దారిలో వేదాంత కూడా నడిచింది. 0.42శాతం షేరు విలువలు దిగజారాయి. ఇక గ్లోబల్ మార్కెట్లప రంగా యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు తన రెపోరేట్‌ను రెండుశాం గానే ఉంచింది. దక్షిణ కొరియా మూడో త్రైమాసిక జిడిపి గణాంకాలు 1.7శాతంపెరిగి అక్కడి మార్కెట్లకు ఊతం ఇచ్చాయి. జపాన్ సెంట్రల్ బ్యాంకు కూడా తన రెపోరేట్లను 0.5శాతంవద్దనే స్థిరంగా కొనసాగించింది. అమెరికా ఫెడ్ రిజర్వు బుధవారం బెంచ్ మార్కు ఫెడ్ రిజర్వురేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 3.75శాతానికి చేర్చిన సంగతి తెలిసిందే. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 88.69వద్ద నిలిచింది. ఇక నిఫ్టీలో ప్రభుత్వరంగ బ్యాంకులసూచీ 1.56శాతం పెరిగింది. యూనియన్ బ్యాంకు 4.46శాతం, కెనరా బ్యాంకు 3.09శాతం, పంజాబ్‌నేషనల్ బ్యాంకు 2.33 శాతం చొప్పున పెరిగాయి. గడచిన ఏడాది కాలంగా నిఫ్టీ ప్రభుత్వ బ్యాంకుల సూచీ 22శాతం వరకూ పెరిగింది. అదే నిఫ్టీ 50సూచీ 6.27శాతంమాత్రమే పెరి గింది. ఇక నిఫ్టీలో మీడియా సూచీ 1.32శాతం, మెటల్‌సూచీ 1.09శాతం చొప్పున పెరిగాయి.

# రూ.10వేల కోట్లు సాయం చేయండి

**ముంబయి, అక్టోబరు 31:** అహ్మదాబాద్ ఎయి రిండియా విమాన ప్రమాదం తర్వాత ఎయి రిండియాకు అనేక షాకులు తగులుతు నష్టాలు చవిచూస్తోంది. వీటినుంచి బయటపడేందుకు రూ.10వేల కోట్లు ఆర్థిక సాయం అందించాలని టాటాసన్స్,సింగపూర్ ఎయిర్‌లైన్స్‌లను ఎయిరిండియా కోరినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎయిరిండియాలో టాటాగ్రూప్‌నకు 74.9శాతం వాటా ఉంది. మిగిలిన వాటా సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కే ఉంది. విమాన భద్రత, ఇంజినీరింగ్, నిర్వహణ వ్యవస్థలను సరిచేయడంతోపాటు సేవలను మెరుగు పరుచుకునేందుకు ఈనిధులు కావాలని అభ్య ర్థించినట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రతిపా దన చర్చలరూపంలోనే ఉంది.సింగపూర్ ఎయిర్‌లైన్స్ మాత్రం ఎయిరిండియా పునర్ వ్యవస్థీకరణకు టాటాగ్రూప్‌తో కలిసి పనిచే స్తామని ప్రకటించిందన్న వార్తలు వెలువడ్డాయి.

# ఫోర్డ్ ప్లాంట్‌లో 'పవర్‌ట్రైన్స్' ఉత్పత్తి

## రూ.3250 కోట్ల పెట్టుబడితో 2029కల్లా తయారీ షురూ




**చెన్నై, అక్టోబరు 31:**అమెరికా ఆటోమొబైల్‌కంపెనీ ఫోర్డ్ తన చెన్నై ప్లాంట్‌లో పవర్‌ట్రైన్స్ ఉత్పత్తికోసం రూ.3250 కోట్లు పెట్టుబడులు పెడుతున్నట్లు తేలింది. కంపెనీ ఇందుకోసం తన మరైమలైనగర్ ఫ్యాక్టరీని వినియోగిస్తోంది. నగరశివార్లలో ఉన్న ఎగుమతుల హబ్‌లో ఈ ప్లాంట్ ఉంది. 2.35 లక్షలయూనిట్లు సామర్థ్యంతో ఏర్పాటుచేస్తోంది. 2029 నుంచి ఉత్పత్తిని ప్రారంభించాలన్న లక్ష్యం నిర్దేశించుకుంది. తమిళనాడు ప్రభుత్వంతో కంపెనీ ప్రతినిధులు గత ఏడాది సెప్టెంబరులోనే ఒక అవగాహన ఒప్పందంపై సంతకాలుచేసారు. సీనియర్ కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్‌ను కలిసారు. ప్రస్తుత యంత్రసామగ్రిని ఎగుమతులకు వీలైన ఇంజిన్లను తయారీకి అనుగుణంగా మారుస్తుందని తెలుస్తోంది. తమిళనాడు ప్రభుత్వం తమకు అన్నివిధాలా సహకరిస్తోందని కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. తమ భవిష్యత్తు ఉత్పత్తులు మరింత వృద్ధిని సాధించేదిశగా తమిళనాడు ప్రభుత్వ సహకారం ఉందని వారు హర్షం ప్రకటించారు. చెన్నై ప్లాంట్‌లో తయారయ్యే ఇంజిన్లు ఎగుమతి మార్కెట్లకు నిర్దేశించినవేనని, దేశీయ అవసరాలకు సైతం ఉపయోగపడేవిధంగా ఉంటాయని కంపెనీ చెపుతోంది. ఈప్లాంట్ కార్యకలాపాలు ప్రారంభిస్తే చెన్నైలో ఆటోమొబైల్‌హబ్‌గా రూపొందే అవకాశం ఉందని, నిపుణులైన వర్కర్లు, ఇన్వెస్టర్లకకు సానుకూల వాతావరణం ఉంటుందని అందువల్లనే తమిళనాడు పారిశ్రామిక హబ్‌గా మారేందుకు ఎంతో అవకాశం ఉందని పరిశ్రమల మంత్రి టిఆర్‌బి రాజా అన్నారు. చెన్నై పోర్టుకు 50 కిలోమీటర్ల దూరంలోను, ఎన్నూరు పోర్టుకు 74 కిలోమీటర్ల దూరంలో మరైమలైనగర్ ఫ్యాక్టరీ ఉంది. అందుకోసమే ఫోర్డ్ ఈ యూనిట్‌ను ఎంచుకుంది. అలాగే బెంగళూరుకు కూడా రోడ్డుమార్గంలో కూడా పోవచ్చు. ఫోర్ట్ కంపెనీ భారత్‌లో పదిలక్షలమందికిపైగా కస్టమర్లు ఉన్నారు. సర్వీస్, ఆఫ్టర్ మార్కెట్ పార్టులు, వారంటీ సపోర్టు వంటివి అందిస్తోంది. ఇపుడున్న పెట్టుబడితో 600మందికి ఉపాధి కల్పిస్తుందని, తమిళనాడు యూనిట్‌లో సుమారు 12 వేల మందిని నియమించుకున్నట్లు అంచనా.

### ఎసిసి నికరలాభం


## రూ. 119.26 కోట్లు

**చెన్నై, అక్టోబరు 31:** చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న సిమెంట్ తయారీ కంపెనీ ఎసిసి తన రెండోత్రైమాసికంలో ఐదు రెట్లు నికరలాభం ఆర్జించింది. 1119.26 కోట్లు వచ్చిందని కంపెనీ స్టాక్ ఎక్ఛేంజిలకు నివేదిక ఇచ్చింది. కంపెనీ సమిష్టిగా నికరలాభం గత ఏడాది ఇదే త్రైమాసికంలో కేవలం 199.7 కోట్లుమాత్రమే రాగా ఈ ఏడాది ఐదురెట్లు అధికంగా లాభాలు ఆర్జించింది. రాబడులపరంగా చూస్తే గత ఏడాది 4542.23 కోట్లు వస్తే ఈ ఏడాది 5896.16కోట్లు ఆర్జించింది. ఇక ఈ త్రైమాసికంలో మొత్తం వ్యయాలు చూస్తే గత ఏడాదికంటే పెరిగాయి. గత ఏడాది 4473.67 కోట్లు రూపాయలుకాగా ఈ ఏడాది రూ.5393.42 కోట్లుగా వెల్లడించారు. ఇక సిమెంట్ ఇతర అనుబంధ సేవలరంగంలో రాబడులు 5519.18 కోట్లువరకూ రాబట్టింది.

# జీఎస్టీ తొలగింపుతో పెరుగుతున్న ఆరోగ్యబీమా పాలసీలు

**ముంబయి, అక్టోబరు 31:** ఆరోగ్య బీమా పథకాలపై కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీని తొలగించడంతో ప్రజల్లో హెల్త్ ఇన్సూరెన్స్ పట్ల ఆసక్తి గణనీయంగా పెరిగింది. ఫలితంగా, కొత్తగా ఆరోగ్య బీమా పాలసీలు తీసుకునే వారి సంఖ్య ఏకంగా 38 శాతం మేర వృద్ధి చెందినట్లు ప్రముఖ ఆన్‌లైన్ ఇన్సూరెన్స్ సంస్థ పాలసీ బజార్ తన వెల్లడించింది. జీఎస్టీ ఎత్తివేత సామాన్యులకు ఊరటనివ్వడమే కాకుండా, బీమా ప్రాముఖ్యతను కూడా పెంచిందని తెలిపింది. పాలసీలు తీసుకునే వారి సంఖ్య పెరగడంతో పాటు, వారు ఎంచుకునే బీమా కవరేజీ మొత్తం కూడా భారీగా పెరిగింది. గతంలో సగటున రూ.13 లక్షల కవరేజీతో పాలసీలు తీసుకునేవారు, ఇప్పుడు దానిని రూ.18 లక్షలకు పెంచుకున్నారు. కొత్తగా బీమా తీసుకుంటున్న వారిలో దాదాపు 45 శాతం మంది రూ.15 లక్షల నుంచి రూ.25 లక్షల మధ్య కవరేజీ ఉన్న పాలసీలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. మరో 24 శాతం మంది రూ.10లేదా 15 లక్షల కవరేజీని, 18 శాతం మంది రూ.10 లక్షల లోపు కవరేజీని ఎంచుకుంటున్నారు. ఇప్పటికే ఆరోగ్య బీమా కలిగిన వారు కూడా జీఎస్టీ తొలగింపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.తమ పాత పాలసీలకు అదనపు సదుపాయాలను జోడించుకుంటూ కవరేజీని పెంచుకుంటున్నారు.

ముఖ్యంగా, 61ఏళ్లు పైబడిన వృద్ధుల్లో అధికకవరేజీ ఉన్న పాలసీలపై ఆసక్తి 11.5శాతం పెరిగింది. కేవలం నగరాల్లోనే కాకుం డా, చిన్నపట్టణాల్లోనూ ఆరోగ్య బీమాపై అవగాహన, ఆసక్తి పెరుగుతున్నాయని పాలసీ బజార్ నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా ఆరోగ్య బీమాకు ఆదరణ పెరగడానికి కేంద్రం తీసుకున్న జీఎస్టీ మినహాయింపు నిర్ణయమే ప్రధాన కారణమని నివేదిక తేల్చిచెప్పింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



# ఈఎన్‌సి ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ వైస్ అడ్మిరల్ గా సంజయ్ భల్లా

**విశాఖపట్నం, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

ఈఎన్‌సి ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఈఎంసిలో జరిగిన జరిగిన సెరిమోనియల్ పరేడ్‌లో తూర్పు నావికాదళ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్‌గా బాధ్యతలు స్వీకరణ అనంతరం, వీఏడీఎం రాజేష్ పెంధార్కర్ పదవీ విరమణ చేశారు. వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా సెరిమోనియల్ గార్డ్‌ను కమాండ్ యొక్క వివిధ నౌకలు స్థాపనలు ప్రాతినిధ్యం వహిస్తున్న నావల్ డీఎస్సీ సిబ్బంది ప్లాటూన్‌లతో సమీక్షించారు. ఈ వేడుకకు షిప్‌లు, జలాంతర్గాములు అన్ని ఫ్లాగ్ ఆఫీసర్లు కమాండింగ్ అధికారులు హాజరయ్యారు. ఆయన 01 జనవరి 1989న భారత నావికాదళంలో నియమితులయ్యారు. 36సంవత్సరాల అనుభవంలో, ఆయన అనేక కమాండ్ 10వ పేజీలో

# ఐక్యత కోసం జీవితాన్ని అంకితం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్

**నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి -ఘనంగా రన్ ఫర్ యూనిటీ**


10లో

# ఆకర్షణీయంగా 'మహా' విశాఖ

**సి.ఐ.ఐ భాగస్వామి సదస్సు పనుల పురోగతిని పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్**

**విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

విశాఖ వేదికగా జరుగనున్న సి.ఐ.ఐ భాగస్వామి సదస్సుకు చేపడుతున్న అభివృద్ధి, సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన నవంబర్ నెలలో జరిగే పార్ట్నర్‌షిప్ సమ్మిట్ కొరకు చేపడుతున్న నగర సుందరీకరణ పనులను జీవీఎంసీ అధికారులు, ఏపీఐసీసీ, ఆంధ్ర ప్రదేశ్ అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ ప్రతినిధులతో కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ చేశారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్లో పార్ట్నర్‌షిప్ సమ్మిట్‌కు వచ్చే అతిధులు, ప్రతినిధులకు ఏర్పాటు చేస్తున్న వాహనాల పార్కింగ్, విఐపి రూముల వద్ద తాగునీరు, టాయిలెట్లు ఏ విధంగా ఏర్పాటు చేయాలన్న దానిపైన, టాయిలెట్లకు చేపట్టవలసిన పరిశుభ్రత చర్యలు, అందుకు కావలసిన నీరు ఏ విధంగా ఏర్పాటు చేయాలన్న దానిపై అధికారులకు సూచనలు



## భాగస్వామ్య సదస్సు విజయవంతమయ్యేలా

# భారీ ఏర్పాట్లు



**నవంబర్ 14, 15వ తేదీల్లో జరగనున్న సదస్సు ఏర్పాట్లపై కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సమీక్ష -ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి మూడు వేల మంది హాజరవుతారని వెల్లడి**

**విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనలో భాగంగా నవంబర్ 14, 15వ తేదీల్లో విశాఖపట్టణం వేదికగా జరిగే ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సు విజయవంతమయ్యేలా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన ఈ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి మూడు వేల మంది అతిథులు విచ్చేస్తున్నారని, అంబాసిడర్లు, కాన్సులేటర్లు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, రాజకీయ, వ్యాపార రంగ ప్రముఖులు అందులో ఉంటారని పేర్కొన్నారు. కావున అధికారులంతా సమన్వయం వహించి, అంకితభావంతో పని చేయాలని, ఇప్పటి నుంచే పనిలో నిమగ్నమవ్వాలని నిర్దేశించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో సదస్సు జరుగుతుందని, ఇప్పటి నుంచే అధికారులు వేదిక వద్దకు వెళ్లి చేయాల్సిన పనులపై అవగాహన పెంచుకోవాలని, సీఐఐ అధికారులతో సమ్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులతో కలిసి శుక్రవారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో సన్నాహక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన ఆయన అంశాలపై దిశానిర్దేశం చేశారు.

**అతిథులు హ్యాపీగా ఫీల్ అవ్వాలి.. ఓ మధురానుభూతిగా నిలవాలి**

దేశ, విదేశాల నుంచి వచ్చే అతిథులు హ్యాపీగా ఫీల్ అవ్వాలని, ఆ దిశగా ప్రోటోకాల్ వ్యవహారాలు ఉండాలని సమావేశంలో భాగంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఎయిర్ పోర్టు, రైల్వే స్టేషన్‌ల వద్ద ప్రత్యేక హెల్ప్ డెస్కులు పెట్టాలని, వచ్చే అతిథులకు కళాకారుల ద్వారా సంప్రదాయ రీతిలో స్వాగతం పలికాలన్నారు. స్థానిక సంప్రదాయాలను పరిచయం చేసేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలన్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులు ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకొని చర్యలు చేపట్టాలని, వచ్చిన అతిథులకు 10వ పేజీలో



# పోలీస్ అమరవీరులకు జోహార్

**పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల వలనే అందరం హాయిగా నిద్రపోగలుగుతున్నాం -విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి -బీచ్ రోడ్‌లో పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ "కొవ్వొత్తుల ర్యాలీ**



10లో

## మహిళా లెక్చరర్ల వేధింపులు..

# డిగ్రీ విద్యార్థి బలవన్మరణం..!

**సమతా కాలేజ్ ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన - లెక్చరర్ల సస్పెన్షన్, విచారిస్తున్న పోలీసులు**

**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**

చదువుల ఒత్తిళ్లు..కళాశాలల్లో ఎదురవుతున్న సమస్యల నేపథ్యంలో విద్యార్థుల ఆత్మహత్యలు ఇటీవల పెరిగిపోతున్నాయి. విశాఖ నగరంలోని ఇదే తరహాలో మరో ఘటన వెలుగు చూసింది. ఎంవీపీలోని సమతా కళాశాల విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం సృష్టిస్తుంది. డిగ్రీ విద్యార్థి అనుమానస్పద స్థితిలో ఉరివేసుకుని మృతి చెందడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విద్యార్థి మృతికి ఇద్దరు మహిళా లెక్చరర్ల లైంగిక వేధింపులే కారణమని విద్యార్థులు 10వ పేజీలో



# నేటి నుంచి 15 వరకు జన జాతీయ గౌరవ దివాస్ మహోత్సవాలు

**గిరిజనులకు ఆహ్వానం .. పాడేరు ఐటిడిఏకి పురస్కారం : పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ**


10లో

# అద్భుతం... మాయా ప్రపంచం

**బీచ్ రోడ్‌లో మాయా వరల్డ్‌ను ప్రారంభించిన విఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్**


10లో

# నిత్యావసర వస్తువులను అందించిన వంశీకృష్ణ


10లో

# శారదా నదికి గండి..

**ద్విచక్ర వాహనంపై సుమారు రెండు కిలోమీటర్లు వెళ్లిన హెూం మంత్రి అనిత ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..**





# మితిమీరిన మొబైల్ వీక్షణం గుండెకు పోటు



**విశాఖపట్నం, అక్టోబర్31,ప్రభాతవార్త**

మొబైల్ వీక్షణం మితిమీరడం, నిద్రలేమి, మత్తుపదార్థాల వినియోగం, తీవ్ర వత్తిడులకు గురికావడం వంటివి యువతలో గుండెపోటుకు దారితీసే అవకాశం ఉందని గీతం ఆసుపత్రి (జిమ్సర్) న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయభాస్కర రావు తెలిపారు. ప్రపంచ స్ట్రోక్ దినం 10వ పేజీలో



# 7న 4వ జోన్‌లో బహిరంగ వేలం నిర్వహణ

## 4వ జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు

విశాఖపట్నం అక్టోబర్ 31 ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 4వ జోన్‌లో పలు వాణిజ్య సముదాయాల దుకాణాలకు, ఒక కళ్యాణ మండపం, ఒక మార్కెట్, జీవీఎంసీ మెయిన్ ఆఫీ కాంటీన్ నకు నవంబరు 07న తేది ఉ.గం.11లకు బహిరంగ వేలం పాట నిర్వహిం చడం జరుగునని 4వ జోన్ జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు బుధవారం తెలిపారు. జివిఎంసి 4వ జోన్ (సూర్యబాగ్) పరిధిలో గల డైక్స్ ట్యాంక్ వాణిజ్య సము దాయం, జగదాంబ జంక్షన్ వద్ద వాణిజ్య సముదాయము, పాత బస్ స్టాండ్ దుకాణాములు, పద్మనగర్ వాణిజ్య సముదాయము, సూర్యబాగ్ వాణిజ్య సముదాయం, టి.ఎస్.ఆర్ కాంప్లెక్స్ వాణిజ్య సముదాయం, అంగడిదిబ్బ వాణిజ్య సముదాయం, జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని కాంటీన్, రెల్లివీధిలోని అంబేద్కర్ కళ్యాణ మండపం, రెల్లివీధి రోడ్ సైడ్ ఫిష్ మార్కెట్లును 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు 7న ఉదయం 11గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు.

# జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 22 వినతులు



## జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు

విశాఖపట్నం అక్టోబర్- 31 ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ లో 22 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సిపిలు, డీసీపీలు, ఏసీపీలతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చీఫ్ సిటీ ప్లానరు మాట్లా డుతూ జీవీఎంసీలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పిజిఆర్ ఎస్ కార్యక్రమంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకం గా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# 36వ వార్డులో జామియా మసీదును సందర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

## మసీదు నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే -ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మసీదు నిర్మాణానికి ఇచ్చిన మాట ప్రకారం పూర్తి చేయిస్తా..



విశాఖపట్నం అక్టోబర్- 31 ప్రభాతవార్త

జామియా మసీద్ పునర్నిర్మాణానికి పూర్తి సహాయ సహకా రాలు అందిస్తానని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పష్టం చేశారు. శుక్రవారం మసీదు సందర్శించిన ఎమ్మెల్యేకు మసీదు పెద్దలు, యువత ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్ప టికీ ఇచ్చిన హామీ ప్రకారం మసీదు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలియజేశారు. నిర్మాణా నికి సహాయ సహకారాలు అందించిన వక్ బోర్డు వారికి మరియు మసీదు కమిటీకి ధన్యవాదాలు తెలియ జేశారు. తాను మాటమీద నిలబడే మనిషినీ అని, ఇచ్చిన హామీని నెరవేర్చడం తన బాధ్యతగా స్వీకరిస్తారని మరొకసారి తెలియజేశారు. విశాలమైన ప్రాంతంలో సుందరమైన మసీదు నిర్మాణం చేపట్టడం జరిగింది అని అన్నారు. అనంతరం మసీదు కమిటీ రెన్యువల్ కాపీని అందజేశారు. చివరిగా గ్యారీ షరీఫ్‌లో పాల్గొని విందు స్వీకరిం చారు. వక్ బోర్డ్ మొయినుద్దీన్, మసీద్ అధ్యక్షులు అక్బర్ బాషా, పెద్దలు షరీఫ్, రహమతుల్లా, షకీల్, సలీం, స్థానిక వార్డు కార్పొరేటర్ మాసిపోగుమేరీ జాన్స్ రాజు, నియోజవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు జీకే, జనసేన యువజన విభాగం నేత శివ గణేష్, పాల్గొన్నారు.

# అమరులకు కొవ్వొత్తులతో నివాళి..



పాడేరు, అక్టోబర్- 31 ప్రభాతవార్త

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకుని పాడేరులో శు క్రవారం రాత్రి డిఎస్పీ సహాబాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో పాడేరు సిఐ దీనబందు పర్యవేక్షణలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి అమరులకు నివాళులు అర్పించారు.

# టిపిఎస్ విజయ్ కుమార్ సేవలు ఎనలేనివి...

## పదవి విరమణ టౌన్ ప్లానింగ్‌కు తీరని లోటే..పదవి విరమణ సభలో పలువురు అభిప్రాయం



విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

టౌన్ ప్లానింగ్ విభాగంలో గాడి విజయ్ కుమార్ అంటే తెలియని వారే ఉండదు. జీవీఎంసీలో టీపిఎస్‌గా వివిధ జోన్లలో పనిచేస్తూ సమర్థవంతమైన విధులు నిర్వహించి టౌన్ ప్లానింగ్ విభాగంలో ఎనలేని సేవలు చేసిన విజయ్ కుమార్ పదవి విరమణ సందర్భంగా శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆవిభాగం చీఫ్ సిటీ ప్లానర్ ఏ ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగింది. 1987లో అప్పటి వీఎంసీగా ఉన్న విశాఖపట్నంలో ట్రేసర్‌గా విధుల్లో చేరిన విజయ్ కుమార్ అంచెలంచెలుగా పదోన్నతులు పొందుతూ ప్రస్తుతం టీపీఎస్‌గా పదవీ విరమణ చేశారు. సాలూరు, బొబ్బిలి, పార్వతీపురం, పిఠాపురం, కాకినాడ, శ్రీకాకుళం వంటి కార్పొరేషన్ ల్లో పనిచేశారు. సిసిపి ప్రభాకర్ మాట్లాడుతూ విజయ్ కుమార్ ఏ జోన్‌లో పనిచేసిన సమర్థవంతంగాపై అధికారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనిచేసేవారని, ఆయన పదవి విరమణతో ఆ జోన్ లో విజయకుమార్ ని లోటు తీవ్రంగా కనిపిస్తుందన్నారు. సిటీ ప్లానర్ వి.మీనా కుమారి మాట్లాడుతూ విజయ్ కుమార్ అంకిత భావంతో క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ విధులు సమర్థవంతంగా నిర్వహించారని, రోడ్లు విస్తరణతో పాటు ఎలాంటి ఆక్రమణలు తొలగింపులు జరిగిన విజయ్ కుమార్ అందర్నీ ఒప్పించి సమర్థవంతంగా నిర్వహించా చాలని తెలియజేశారు. జర్నలిస్టులు గంట్ల శ్రీనుబాబు, పి రామకృష్ణ విజయ్ కుమార్ సేవలు మరువలేవని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అందరూ విజయ్ కుమార్‌ను ఘనంగా పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ ఉన్న డ్రైవర్ వెంకట్రావు చెన్నారావు, వైసిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, రిటైర్డ్ కమిషనర్ చెల్లారావుతో పాటు టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ను కలిసిన గంటా రవితేజ



## భీమిలి అభివృద్ధికి సహకరిస్తానన్న పవర్ స్టార్

భీమిలి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుమారుడు, యువ నాయకుడు గంటా రవితేజ కుటుంబ సమేతంగా శుక్రవారం మంగళగిరిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. భీమిలిలో జరుగు తున్న అభివృద్ధి కార్యక్రమాలు.. కొత్తగా వస్తున్న ప్రాజెక్టుల గురించి పవన్ కళ్యాణ్‌కు రవితేజ వివరించారు. భీమిలి అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. రవితేజ చేపడుతున్న స్వచ్ఛంద సేవ కార్యక్రమాల ను అభినందించి, భవిష్యత్తులో మరింత విస్తృతం చేయాలని సూచించారు. రవితేజ సతీమణి, నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ శరణి, కుమారుడు ఆర్యన్ వెంట ఉన్నారు.

# వాకర్స్ మహోద్యమ చైతన్య స్ఫూర్తి ప్రధాత ఆళ్వార్ దాస్!

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



వాకర్స్ మహోద్యమ చైతన్య స్ఫూర్తి ప్రధాత స్వర్గీయ సుంకరి ఆళ్వార్ దాస్ అని వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షులు, డా.ఎస్.పి రవీంద్ర పేర్కొన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్, అనుబంధ వాకర్స్ క్లబ్స్, నగరంలోని ఆళ్వార్ దాస్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం ఎంవిపి కాలనీ నగరంలోని రోడ్ల కూడలిలోని , బుజులిం క్యాంపస్‌లో స్వర్గీయ ఆళ్వార్ దాస్ 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.రవీంద్ర మాట్లాడుతూ" నడవండి - నడిపించండి" అనే నినాదంతో 1986 సం.లో ఆళ్వార్ దాస్ స్థాపించిన వాకర్స్ ఇంటర్నేషనల్ నేడు దేశ విదేశాలలో"1600 శాఖలతో రెండులక్షల 25వేలమందికి పైగా వాకర్స్ సభ్యులతో విస్తరించిందని, వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను వాకర్స్ నిర్వహించడం జరుగుతుంద న్నారు. అలాగే 1978 సం.లో నాటి విద్యాశాఖ మంత్రి తానే స్వయంగా మూడు విద్యా సంస్థలను స్థాపించారని, నేడు 32 విద్యా సంస్థల వేలాది విద్యార్థులకు మార్గదర్శక మౌతున్నాయని రవీంద్ర పేర్కొన్నారు. ఈ వేడుకలల ఆళ్వార్ దాస్ విద్యాసంస్థల అధినేతలు డా. విజయ రవీంద్ర డా. రాజేంద్ర, డా.విజయ రాజేంద్ర, కె.అరుణ్ కుమార్, కె.విద్యాసాగర్, రాహుల్, దివ్యశ్రీ, సూర్యతేజ, దీపికరాణి,కళ్యాణ్, వాకర్స్ ఇంటర్నేషనల్ ట్రస్టీ ఎ హెచ్ ఎవ్ వెంకటరావు, ఆదార్య బాలమోహన్ దాస్, ప్రొఫెసర్ కృష్ణ మోహన్ తదితరులు పాల్గొని నగరంలోని పలు ఆళ్వార్ దాస్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.

# 20 మంది రౌడీషీటర్లకు తహసీల్దార్ ఆఫీస్‌లో బైండోవర్ : ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు

ఆరిలోవ, అక్టోబర్ 31, ప్రభాతవార్త



ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 20 మంది రౌడీ షీటర్లను శు క్రవారం తహసీల్దార్ ఆఫీస్ లో బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సీఐ హెచ్. మల్లేశ్వరరావు మాట్లాడుతూ.. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలు మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 20 మంది రౌడీ షీటర్లను శాంతి భద్రతల దృష్ట్యా ఎమ్మార్వో ఆఫీసులో బైండ్ ఓవర్ చేయించినట్టు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో రౌడీ షీటర్లు ఎవరైనా పాల్గొంటే పీడీ యాక్ట్ నమోదు చేసి, అవసరమైతే ఫిట్ ఎన్డీపీఎస్ యాక్ట్ ను నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. హద్దు మీరి ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలతో పాటు రెండు లక్షలు జరిమానాతో కూడిన బైండోవర్ ప్రాయించినట్లు సీ ఐ తెలిపారు.

# ఈఎన్‌సి ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్..

9వ పేజీ తరువాయి ..

స్టాఫ్ నియామకాలను నిర్వహించారు, అవి ఫ్లోట్, ఆఫ్‌షోర్. కమ్యూనికేషన్ ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్‌లో తన స్పెషలైజేషన్ కోర్సు పూర్తి చేసిన తర్వాత, ఆయన అనేక ఫ్రంట్‌లైన్ యుద్ధనౌకలలో స్పెషలిస్ట్‌గా పనిచేశారు. ఆయనకు సముద్రంలో సవాలుతో కూడిన కమాండ్‌ను నిర్వహించే అధికారం అవకాశం లభించింది, వాటిలో ఐఎన్ఎస్ నిషాంక్, ఐఎన్ఎస్ తారాగిరి, ఐఎన్ఎస్ బియాస్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఈస్టర్న్ ఫ్లీట్ నియామకం కూడా లభించింది. తన పదవీకాలంలో, ఆయన ప్రతిష్ఠాత్మక ప్రెసిడెంట్స్ ఫ్లీట్ రివ్యూ, భారత నావికా దళం ప్రధాన బహుళజాతి వ్యాయామం మిలాన్ 22 యొక్క సముద్ర దశకు టాక్టికల్ కమాండ్‌లో ఆఫీసర్‌గా ఉన్నారు. ఈ వ్యాయామం స్నేహపూర్వక విదేశీ దేశాల నుండి అపూర్వమైన భాగస్వామ్యాన్ని చూసింది. ఆయన నావికా ప్రధాన కార్యాలయంలో పశ్చిమ నావికా కమాండ్‌లో చీఫ్ ఆఫ్ స్టాఫ్, డైరెక్టర్ ఎండీసీసీ విదేశాలలో దౌత్యపరమైన నియామకం వంటి ముఖ్యమైన సిబ్బంది నియామకాలను నిర్వహించారు.

# పోలీస్ అమరవీరులకు జోహార్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో బీచ్ రోడ్ లో శుక్రవారం సాయంత్రం పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ విశాఖ సిటీ పోలీసులు "కొవ్వొత్తుల ర్యాలీ"ని నిర్వహించారు. పాండురంగాపురం నుండి పోలీసు మెస్ వద్ద ఉన్న అమరవీరుల స్మృతి స్థూపం వరకూ నిర్వహించిన ఈ కొవ్వొత్తుల ర్యాలీలో పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ వారికి సంఘీభావం తెలుపుతూ నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్మృతి స్థూపం వద్ద సిపి శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ ఈ రోజు సర్దార్ వల్లభాయ్ పటేల్ పుట్టినరోజు, జాతీయ సమైక్యతా దినోత్సవం అదే విధంగా పోలీసు అమర వీరుల వారోత్సవాలు ముగింపు దినం, ప్రతీ సంవత్సరం దేశావ్యాప్తముగా పోలీసులు, పారా మిలిటరీ వారు దేశం కోసం ప్రాణ త్యాగం చేస్తారు, ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21న అమరవీరుల దినోత్సవం జరుపుకుని, అక్టోబర్ 31 వరకూ వారిని స్మరించు కుంటూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తాం, వారి ప్రాణ త్యాగల వలనే మనందరం రాత్రులు హాయిగా నిద్రపోగాలుగుతున్నాం, దేగేవ్ దేర్.. టుడే ఫర్ అవర్ టుమారో అని మరిచిపోవద్దు, అటువంటి త్యాగం చేసిన అమరవీరుల కుటుంబ సభ్యులకు మనం ఎల్లవేళలా అండగా ఉండాలని, వాళ్ళు చేసిన త్యాగం మనకు ఎంతో స్ఫూర్తిదాయకం, మనం కూడా ఈ రోజు మన దేశం కోసం, మన రాష్ట్రం కోసం, మన నగరం కోసం ఎంత త్యాగం చేయడానికైనా సిద్ధముగా ఉండాలి, రాబోయే రోజుల్లో కూడా విశాఖ పోలీసు ఇలాగే మనస్సాక్షిగా, నిజాయితీగా పనిచేస్తారని, మన రాష్ట్ర పోలీసుకు, దేశ వ్యాప్త పోలీసులకుఇలాగే మంచి పేరు తీసుకు వస్తారని ఆశిస్తూ, నగర పోలీసు కమిషనర్‌గా మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని, మీకూ మీ కుటుంబ సభ్యులకు ఎటువంటి ఇబ్బంది ఉన్నా అండగా ఉంటానని, మీ వెల్ఫేర్ ఎల్లవేళలా తోడుంటానని, మరోసారి పగలు రాత్రి కృషి చేస్తూ విశాఖ నగర పోలీసులందరికి నా అభినందనలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు ఉన్నతాధికారులుతో పాటుగా, ఏ.డి.సి.పిలు, ఏ.సి.పిలు, సీ.ఐలు, ఎస్.ఐలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా లెక్చరర్ల వేధింపులు..

9వ పేజీ తరువాయి ..

ఆరోపిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఎంవీపీ కాలనీకి చెందిన కోన సాయితేజ (21) ఎంవీపీ కాలనీలో గల సమతా కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. శుక్రవారం ఉదయం తన ఇంట్లో విగతజీవిగా సాయితేజ కనిపించడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాకయ్యారు. సాయితేజ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లుగా కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో సమాచారం అందుకున్న ఎంవీపీ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు. అయితే సాయితేజ మరణ వార్త విన్న తోటి స్నేహితులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. సంఘటన తెలిసిన వెంటనే కాలేజీ వద్దకు పరుగులు తీసిన విద్యార్థులు, సాయి తేజను ఇద్దరు మహిళా లెక్చరర్లు లైంగికంగా వేధించారని, వారి వేధింపులు తట్టుకోలేక మనస్థాపానికి గురై సూసైడ్ చేసుకున్నాడంటూ కాలేజీ వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. గత కొన్ని రోజుల నుంచి సాయి తేజకు లెక్చలర్ల నుండి వేధింపులు మొదలయ్యాయని, అవి ఈ మధ్య మరింత పెరిగాయని ఆరోపించారు. అందుచేతనే సాయి తేజ ఈ నిర్ణయం తీసుకున్నాడని, ఈ అన్యాయానికి పాల్పడిన లెక్చరర్లపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళనతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఎంవీపీ పోలీసులు రంగంలోకి దిగి వారిని శాంతింపజేసే ప్రయత్నం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వారికి తెలిపారు. ఇదిలా ఉండగా మహిళా లెక్చరర్లు ఇద్దరిని కళాశాల యాజమాన్యం సస్పెండ్ చేసింది. సాయి తేజ ఫోన్లో మహిళ లెక్చరర్లు వాట్సాప్‌లో అతనితో చాటింగ్ చేసిన సంభాషణలను పోలీసులు ప్రస్తుతం పరిశీలిస్తున్నారు. ఎంవిపి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# నేటి నుంచి 15 వరకు

పాడేరు,అక్టోబర్31,ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జన జాతీయ గౌరవ దివాస్ మహోత్సవాలు నవంబర్ 1 వ తేదీ నుండి 15 తేదీ వరకు నిర్వహించనున్నామనీ కావున గిరిజను లందరూ ఈ కార్యక్రమంలో పాల్గొవాలని ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ పేర్కొన్నారు. శుక్రవారం ఐటిడిఏ పిఓ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ బిర్స ముండా జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జన జాతీయ గౌరవ దివాస్ మహోత్సవాలు నవంబర్ 1 వ తేదీ నుండి 15 తేదీ వరకు నిర్వహించనున్నామనీ కావున గిరిజను లందరూ ఈ కార్యక్రమంలో పాల్గొవాలని పీఓ పిలుపు నిచ్చారు. ఈ జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం ఐటీడీఏ నుంచి కాఫీ హౌస్ వరకు కార్నివాల్ జరుగుతుందని ఈ కార్నివాల్‌లో గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభంభించేలా వివిధ రకాలు గిరిజన సంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించడం జరుగుతుందని పీఓ శ్రీ పూజ పేర్కొన్నారు. అనంతరం కాఫీ హౌస్ నందు మొక్కలు నాటే కార్యక్రమం బిర్సా ముండా చిత్రపటానికి, గిరిజన స్వతంత్ర సమరయోధులకు పూలమాలతో నివాళులు అర్పిస్తామని ఆమె తెలిపారు. స్వాతంత్ర గిరిజన సమరయోధులు, సాంఘిక సమస్యలపై పోరాడే గిరిజన సంఘసంస్కర్తలు ఎవరైతే గుర్తించకుండా వెనకబడి ఉన్నారో వారందరినీ పురస్కరించుకొని భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా ఈ జన జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమం నిర్వహించ నున్నామన్నారు. ట్రైబల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌తో కలిసి గిరిజనుల సాంస్కృతిక కళలు వేషధారణ, జ్ఞానాన్ని డాక్యుమెంటరీ చేస్తున్నామని పీఓ అన్నారు. గిరిజనులు వివిధ రంగాలలో నైపుణ్యం కలిగినటువంటి వాళ్లు ముందుకొచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వాములై వారి కళను ముందుకు తీసుకుని వెళ్లే విధంగా ప్రోత్సహించడం జరుగుతుం దని పీఓ స్పష్టం చేశారు. గిరిజనులు ఎవరైతే సాంప్రదాయ వైద్య పద్ధతులు తెలిసి ఉన్నారో వాళ్లందరికీ ఆధునిక వైద్య పద్ధతులు కూడా నేర్పించి ఆపద కాలంలో ప్రాథమిక చికిత్స చేసే విధంగా వర్క్ షాపులు ఇస్తామని ఆమె తెలిపారు. ఆది కర్మయోగి అభియాన్ ద్వారా గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి వ్యక్తులకు నాయకత్వ లక్షణం పెంపొందించి గ్రామానికి ఏవైతే మౌలిక వసతులు, కెరియర్ బిల్డింగ్ నిర్మించుకునే విధంగా విలేజి యాక్షన్ ప్లాన్ తయారు చేశామన్నారు. ఈ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి అల్లూరి జిల్లా ఐటీడీఏ పాడేరుకి ఆది కర్మయోగి పురస్కారం అందజేశారని పీఓ శ్రీ పూజ వెల్లడించారు. ఈ యాక్షన్ ప్లాన్ ద్వారా రాబోయే ఐదేళ్లలో గిరిజన గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని పీఓ అన్నారు.అలాగే మొంథ తుఫాన్ నేపథ్యంలో పంటనష్టంపై పూర్తి స్థాయిలో నివేదిక అనంతరం వెల్లడించారు నున్నామని పీఓ శ్రీ పూజ తెలిపారు.ఈ సమావేశంలో ఐటిడిఏ ఎపీఓ వెంకటేశ్వర్లు, ఏఓ హేమలత పాల్గొన్నారు.

# మితిమీరిన మొబైల్ వీక్షణం గుండెకు పోటు



సందర్భంగా గురువారం 30న గీతం ఆసుపత్రిలో నిర్వహించిన ప్రత్యేక వైద్యశిభిరంలో ఆయన మాట్లాడుతూ 45 సంవత్సరాల లోపు వయస్సు గలవారిలో గుండెపోటు వంటివి రావడానికి ప్రధాన కారణం ఆరోగ్యపు అలవాట్లేనని అలాగే క్రమశిక్షణలేని జీవన విధానం అన్ని సమస్యలకు కారణం అని ఆయన తెలిపారు. సాధారణంగా అధికరక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, పొగత్రాగడం, ఊబకాయం వంటివి గుండెపోటుకు దారితీస్తాయని అయితే ఇటీవలి సంవత్సరాలలో మారుతున్న జీవనశ్కెలి కారణంగా తక్కువ వయస్సు గల వారిలో సహితం గుండెపోటు లక్షణాలు బహిర్గతం అవుతున్నాయన్నారు. గీతం ఆసుపత్రిలో ఏటా 500 మంది రోగులను తాము పరీక్షిస్తున్నట్లు ఆయన వెల్లడిరచారు. ఆసుపత్రిలో అధునాతన వైద్య పరికరాలతో చికిత్స అందించి సురక్షితంగా రోగులను తిరిగి ఇళ్ళకు పంపుతున్నామన్నారు. బరువు కోల్పోవడం, దృష్టిలోపాలు, చేతులలో బలహీనత, సరిగా మాట్లాడలేక పోవడం వంటి లక్షణాలు ఉన్నప్పుడు సమీపంలోని వైద్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. గుండెపోటు సంభవించినప్పుడు మొదటి 4.5 గంటల సమయం విలువైనదని, సకాలంలో చికిత్స ప్రారంభిస్తే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చున న్నారు. కాగా ఈ వైద్యశిభిరానికి స్థానిక ఎండాడ, సాగర్‌నగర్, రుషికొండ పరిసర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున స్థానికులు హాజరయ్యారు. ప్రపంచ స్ట్రోక్ దినం సందర్భంగా జిమ్‌సర్ ఆసుపత్రిలో వైద్య విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. జిమ్‌సర్ వైద్య కళాశాల డీన్ డా.ఎస్.పి.రావు, డా.వి.దీప్తి, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆకర్షణీయంగా 'మహా' విశాఖ

చేశారు. అనంతరం ఎయిర్పోర్ట్ నుండి తాటి చెట్లపాలెం, మద్దిలపాలెం, వాల్తేరు, బీచ్ రోడ్డు, నోవోటల్ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి చేస్తున్న సుందరీకరణ పనులను అధికారులతో కలిసి జాయింట్ పరిశీలన చేశారు. ఎయిర్పోర్ట్ వద్ద ఉన్న సెంటర్ మీడియన్, సర్వీస్ రోడ్డు లో ఉన్న ఖాళీలలో నూతన మొక్కలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. కర్బ్ వాల్ పెయింటింగ్, వాల్ పెయింటింగ్, సెంటర్ మీడియన్ లలో పెయింటింగ్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నోవోటల్ వద్ద అభివృద్ధి చేస్తున్న పార్కును పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం ఈ పరిశీలనలో భాగంగా హొటల్ సీ పెరల్ వద్ద ఉన్న ఒక న్యూడిల్స్ షాపు వద్ద వ్యర్థాలు అస్తవ్యస్తంగా అపరిశుభ్రతతో కూడి ఉన్నందున గమనించిన కమిషనర్ ఆయా దుకాణదారుడికి 5 వేల రూపాయలను అపరాధ రుసుమును విధించాలని, అపరాధ రుసుము చెల్లించిన అనంతరం ఇకపై ఎక్కువైపై కూడా పరిశుభ్రత పాటించనట్లయితే అక్కడ నుంచి తొలగించాలని ప్రణాళిక అధికారులకు, జోన్ల కమిషనర్ మల్లయ్య నాయుడును, సహాయక వైద్యాధికారి, శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు .

# భాగస్వామ్య సదస్సు విజయవంతమయ్యేలా..

9వ పేజీ తరువాయి ..

ఈ సదస్సు ఓ మధురానుభూతిగా నిలవాలని పేర్కొన్నారు. వారు వచ్చి వెళ్లే వరకు గౌరవంగా చూసుకోవాలని, కార్యక్రమ షెడ్యూల్ ఇతర వివరాలను వారికి ముందుగానే లైజన్ అధికారుల ద్వారా అందజేయాలని సూచించారు. ఎక్కడా సమన్వయ లోపం, అసౌకర్యం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. నగర సుందరీకరణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పచ్చని మొక్కలను నాటాలని, రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, కార్యక్రమ నిర్వహణ, షెడ్యూల్, ఇతర వివరాలతో కూడిన హోర్డింగ్ లు పెట్టాలని, అతిథులకు కాఫీ టేబుల్ బుక్స్, టూరిస్ట్ మ్యాన్యువల్ బుక్స్ అందజేయాలని సూచించారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియ, డెలిగేట్స్ కిట్ల అందజేత, పాసుల జారీ సజావుగా సాగాలి..

ఏసదస్సు రెండు రోజుల పాటు జరగనున్న నేపథ్యంలో వచ్చిన అతిథులు, పర్యాటక ప్రాంతాలను, స్థానిక ఆలయాలను సందర్శించే అవకాశం ఉందని, కావున నగర సుందరీకరణ, పర్యాటక ప్రాంతాలు, ఆలయాల వద్ద ఆతిథ్య కార్యక్రమాలకు పక్కా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ సజావుగా సాగేలా సాంకేతికతను వినియోగించాలని, డెలిగేట్ కిట్స్, పాసుల జారీ, ప్రధాన సదస్సు, అనుబంధ సదస్సులు, బ్రేక్ అవుట్ సెషన్ల నిర్వహణ విషయంలో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు.

## రాకపోకలు, పార్కింగు వసతిపై ప్రత్యేక దృష్టి సారించాలి..

ఏఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానం పైభాగంలో పీఎం, సీఎం, ఉప రాష్ట్రపతి నేరుగా ల్యాండ్ అయ్యేలా హెలీప్యాడ్‌లు సిద్ధం చేయాలని, అక్కడ నుంచి ప్రధాన వేదిక వద్దకు చేరుకునే మార్గాలను వేయాలని, ఇతర ఏర్పాట్లు ముందస్తుగా చేసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఉంటుందని, అక్కడ నుంచే సహాయ, సహకారాలు అందుతాయని అధికారులకు చెప్పారు.

# ఐక్యత కోసం జీవితాన్ని అంకితం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త


కులమత భాషలు ఎన్ని ఉన్నా దేశ ఐక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ తన జీవితాన్ని అంకితం చేశారని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి అన్నారు. నగరంలోని వుడా చిల్డ్రన్ ఎరీనా కూడలి నుండి సర్క్యూట్ హౌస్ వద్ద గల పటేల్ జంక్షన్ వరకూ శుక్రవారం ఉదయం ఐక్యత ర్యాలీ (రన్ ఫర్ యూనిటీ) నిర్వహించారు. పోలీసు అధికారులు సిబ్బంది తో కలిసి ఆయన పాల్గొని అందరిలో ఐక్యత స్ఫూర్తి నింపారు.పటేల్ జంక్షన్ వద్ద ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి సీపీ పూల మాల వేసి నివాళు లర్పించారు. సిపి మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ పుట్టినరోజు అక్టోబర్ 31 రాష్ట్రీయ ఏక్తాదివాస్‌గా మనం ఘనంగా జరుపుకుంటున్నాం అన్నారు. మన దేశంలో ప్రతిచోట ఏక్తాదివాస్ ఐక్యతకు గుర్తుగా జరుపుకుంటున్నాం అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని విశాఖపట్నం సిటీ పోలీస్ కూడా మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తున్నాను అని తెలిపారు. అనంతరం నగర సిపి డా.శంఖబ్రత బాగ్చి నగర పోలీసు అధికారులు, సిబ్బందితో దేశ ఐక్యతకు, అంతర్గత భద్రతకు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేయించారు.

# శారదా నదికి గండి..

ఎలమంచిలి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

వరద ఉధృతికి కారణంగా నాంపల్లి మండలం శారదా నది పరివాహక గ్రామాలు నీటి మునగడంతో, గండి పడిన చోటను పరిశీలించడానికి రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ద్విచక్ర వాహనంపై సుమారు రెండు కిలోమీటర్లు ప్రయాణించి గండి పడిన చోట పరిశీలించారు. గండిని పూడ్చేందుకు ఇసుక ఇసుక బస్తాలతో అధికారులు అత్యవసర మరమ్మతు పనులు చేపట్టారు.

# అద్భుతం... మాయా ప్రపంచం



విశాఖపట్నం అక్టోబర్ 31 ప్రభాతవార్త

విశాఖ సాగర తీరంలో టియు 142 ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన మాయా వరల్డ్‌ను విఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ప్రారంభిం చారు. శుక్రవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాయా వరల్డ్‌ను సందర్శించిన తదుపరి ఆయన మాట్లాడుతూ ఈ మాయా వరల్డ్ దేశంలోనే మొదటిసారిగా విశాఖలో ఏర్పాటు చేయటం అభినదనీయమని పేర్కొన్నారు. విఎంఆర్‌డిఎ ప్రాంగణంలో మాయా వరల్డ్ నగర వాసులతో పాటు పర్యాటకులను మరింత ఆకట్టుకునేలా ఉందని తెలిపారు. ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన "ఇమాజిన్ రూమ్స్" తరహాలో రూపొందించిన ఈ మ్యూజియం, కళ్లకు కనువిందు చేసే లైటింగ్, అద్దాల ప్రతిబింబాలతో అద్భుత అనుభూతిని కలిగిస్తోందనీ తెలిపారు. జాయింట్ కమిషనర్ కె రమేశ్, ఈఈ దుర్గా ప్రసాద్, డిఈ మూర్తి, మాయా వరల్డ్ నిర్వాహకులు కెప్టెన్ ఎంఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువులను అందించిన వంశీకృష్ణ

విశాఖపట్నం అక్టోబర్ 31 ప్రభాతవార్త

తుఫాన్ ప్రభావంతో పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు నిత్యావసర వస్తువులను, తక్షణ ఆర్థిక సహాయం కింద నగదును దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ టర్నెల్ చౌల్ట్రీ వద్ద గల ఎమ్మార్వో కార్యాలయంలో అందజేశారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తుఫాను ప్రభావం అధికంగా లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నేతల సమన్వయంతో తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని తెలియజేశారు. తుఫాను ప్రభావానికి గురైన మత్స్యకారులకు 50 కేజీల బియ్యంతో పాటు ఆరు రకాల ఆరు రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలిపారు. స్థానిక ఎమ్మార్వో లచ్చన్న పాత్రుడు, కూటమి నేతలు శివప్రసాద్ రెడ్డి, మాసిపోక రాజు, జికే, శివ గణేష్, రాజేశ్వరి, రాజు, కుమార్, యజ్ఞశ్రీ ప్రభుత్వ అధికారులు ఏఎస్ఓ శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పోలీసుల అమరవీరుల సంస్కరణ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని విశాఖ నగరంలోని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా త్రీటౌన్ సీఐ పైడయ్య పలు పాఠశాల విద్యార్థులకు స్టేషన్లోని పలు విభాగాలు, నిర్వహణ, ప్రతి విభాగాన్ని విద్యార్థులకు చూపిస్తూ వాటి పని తీరును వివరించారు. ఈ మేరకు లాకప్ గదులు, నేరాలు గురించి వివరించారు. కేసు నమోదు, ఎఫ్ఎస్ఐఆర్, కంప్యూటర్ విభాగం, సెట్, ఆయుధాల పని తీరుపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన నంబర్లు, సోషల్ మీడియా, సైబర్ నేరాలు, పోక్సో చట్టాలు గురించి వివరించారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అపోలో వైద్యులకు అరుదైన గౌరవం

ఆరిలోవ, అక్టోబర్ 31, ప్రభాతవార్త

విశాఖపట్నం హెల్త్ సిటీ లో గల అపోలో హాస్పిటల్స్ సీనియర్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ క్యాథ్ ల్యాబ్ డైరెక్టర్ డాక్టర్. డి కె బారువ, సీనియర్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డా.ఎన్‌కె.పాణిగ్రాహి ఇటీవల ముగిసి ట్రాన్స్‌కాథెటర్‌కార్డియోవాస్కులర్ థెరప్యూటిక్స్ 2025లో అంతర్జాతీయ అధ్యాపకులుగా ఆహ్వానించడంతో వారికి అరుదైన గౌరవం దక్కింది. వృద్ధ రోగులను చేర్చడం వల్ల కాల్షియం నిక్షేపాలతో కూడిన సంక్లిష్ట కరోనరీ ఆర్టరీ వ్యాధి రోజువారీ ఆచరణలో పెరుగుతోంది. సంక్లిష్ట కరోనరీ ఆర్టరీ వ్యాధి చికిత్సలో అపారమైన అనుభవం ఉన్న డాక్టర్. డికె బారువ ఈ రంగంలో మార్గదర్శక రచనలు, ప్రచురణలతో, ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ యొక్క ఈ గ్లోబల్ ఫోరమ్‌లో "అల్ట్రా-హై-ప్రెజర్ బెలూన్ చికిత్సలో యుటిలిటీ ఆఫ్ అల్ట్రా-హై-ప్రెజర్ బెలూన్" అనే వారి అనుభవాన్ని, అధ్యయన ఫలితాన్ని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ ప్రాంతంలో డి సి బిలో డాక్టర్. డి కె బారువకు అత్యున్నత అనుభవం ఉందని చెప్పాలి. ఆయన స్పెషల్ ప్యానెలిస్ట్‌గా వివిధ సంక్లిష్ట కరోనరీ మరియు వాల్యులర్ ఇంటర్వెన్షన్‌లలో పాల్గొన్నారు. సంక్లిష్ట కరోనరీ ఆర్టరీ వ్యాధికి చర్మాంతర్గత చికిత్సలో తన నైపుణ్యం, అనుభవాలను పంచుకున్నారు. , ఇలాంటి సంక్లిష్టమైన ప్రొసీజర్ కోసం అక్కడ డాక్టర్. ఎన్ కె పాణిగ్రాహి మాట్లాడి అనుభవాలను పంచుకున్నారు.

# ఉద్యోగ విరమణ ఉపాధ్యాయుడకు ఘన సన్మానం

ఆనందపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త:

ఆనందపురం జిల్లాపరిషత ఉన్నంత పాఠశాల ఉపాధ్యాయుడు ఉద్యోగ విరమణ చేయగా శుక్రవారం ఘనంగా సన్మానించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కూర్మాన ప్రేమానందరావు ఉద్యోగ విరమణ చేయగా హెచ్ ఎం కె.కామేశ్వర రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ పూర్వపు ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ ముఖ్య అయనము సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృత్తి పట్ల నిబద్ధతతో పని చేసిన ప్రేమానంద రావు విద్యార్థులు, తల్లి దండ్రుల ఆదరాభిమానాలు చూర గొన్నారని చెప్పారు. తోటి ఉపాధ్యాయులతో స్నేహపూర్వకంగా ఉండి కష్ట సుఖాల్లో పాలుపంచుకునే వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా పూర్వ అధ్యక్షుడు బి.వెంకట పతిరాజు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వరుణుడు కన్నెర్ర..మార్కెట్ విలవిల...



ఆనందపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రా మార్కెట్ గా పేరెన్నిక గల ఆనందపురం మండలంలోని వేములవలస మహాత్మా గాంధీ డైలీ పువ్వులు, కూరగాయల మార్కెట్ ప్రస్తుత పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది. వారం రోజుల తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు రైతన్నలు, ఆశీలు కాంట్రాక్టర్లు తీవ్రంగా నష్టపోయారు. రైతులు పండించిన పువ్వులు, కాయగూరలను మార్కెట్ కు తెచ్చి క్రయ విక్రయాలు చేసుకునే వారు. దీంతో కాంట్రాక్టర్ కు ఆదాయం వచ్చేది. అయితే వారం రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు పంటలకు తీవ్ర నష్టం జరిగింది. దీంతో మార్కెట్ కు సరుకు రాని పరిస్థితి నెలకొంది. దీనివలన మార్కెట్లో క్రయవిక్రయాలు జరగకపోవడం తో మార్కెట్ ఆశీలు పాడుకున్నవారు కోలుకోలేని దెబ్బతింటున్నారు. పంచాయితీకి లక్షల్లో పాట సొమ్ము చెల్లించవలసి ఉండగా వర్షం ధాటికి మార్కెట్ మొత్తం కుదేలైంది. దీంతో ఆదాయం గణనీయంగా పడిపోవడంతో పాట సొమ్ము ఎలా చెల్లించాలంటూ లబో దిబోమంటున్నారు. సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. మరలా రైతు మార్కెట్లోకి సరుకులు తేవాలంటే సుమారు 50 నుండి 60 రోజులు సమయం పడుతుందని అంతవరకూ కాంట్రాక్టర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అంటున్నారు. స్థానికంగా సరుకులు లభ్యత లేకపోవడంతో బయట నుంచి దిగుమతి చేసుకోవడం వలన ధరలు విపరీతంగా పెరగడంతో వినియోగదారులు ఇక్కట్లు పడుతున్నారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, ఇబ్బందులు దృష్ట్యా ప్రభుత్వం, అధికారులు సమస్యలను పరిష్కరించాలని మార్కెట్ కాంట్రాక్టర్ పతివాడ పుష్పలత కోరుతున్నారు.

## వాహన తనిఖీల అపరాధ రుసుము చెల్లింపులు ఇలా చేయండి:డీటీసీ

మాధవధార, అక్టోబర్ 31, ప్రభాతవార్త



రవాణా శాఖ మరియు పోలీసు డిపార్టుమెంట్ వాహన తనిఖీలలో భాగంగా నమోదైన కేసులుల్లో విధించిన ఫైన్లను చెల్లించాలని ఉప రవాణా కమీషనర్ ఆర్.సి.హెచ్.శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. తనిఖీలలో భాగంగా రాసిన కేసులను (హెచ్ టి టి పి ఎస్ :/ఈ చలాన్.పరివాహన్.జిఓవి. ఇన్) సైట్ ద్వారా చెల్లించాలన్నారు. రవాణా, రవాణేతర వాహనములు త్రైమాసపు పన్నులు, ఇతర సేవాలకై (వాహన్.పరివాహన్.జిఓవి.ఇన్) ద్వారా చెల్లించవచ్చున్నారు.ప్రజలు గమనించాలన్నారు.

## ఘనంగా దుర్గానగర్ శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి 16వ వార్షికోత్సవం



గాజువాక,అక్టోబర్ 31,ప్రభాతవార్త

గాజువాక 71వ వార్డు శ్రీదుర్గా గిరిపై కొలువై వున్న శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయం 16వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల అప్పలసూరి ఆధ్వర్యంలో శుక్రవారం ఘణంగా పూజలు హెూమాలు నిర్వహించారు. అనంతరం 7000 మందికి భారీ అన్నదానం చేసారు. బిజెపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్, గాజువాక ఇంచార్జ్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు,గాజువాక లా అండ్ ఆర్డర్ సీఐ పార్థసారథి తదితరులు దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాజువాక ప్రాంతంలో ఉన్న ఆలయాల్లో కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారుగా ఈ దేవాలయంకి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. అందుకే గత పదహారేళ్లుగా ఆలయం అభివృద్ధి చెందిందని అన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల అప్పలసూరి మాట్లాడుతూ త్వరలో 35 అడుగుల భారీ దుర్గాదేవి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి, ఆరోగ్య వనంగా , కేబుల్ రోప్ వే , లిఫ్టు వంటి సౌకర్యాలతో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అతిథులను ఘణంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పటేలు కలలుగన్న భారతం ఐక్యతతోనే సాధ్యం

గాజువాక,అక్టోబర్ 31,ప్రభాతవార్త



భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ కలలుగన్న భారతావని ఐక్యతా భావన తోటే సాధ్యమని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ, జయంతి సమావేశాన్ని ఉద్దేశించి ఆమె ప్రసంగిస్తూ- భారతదేశపు మొట్టమొదటి ఉప ప్రధానిగా, హెూం మంత్రిగా ఆయన చూపిన నాయకత్వం గర్వించదగినదని అన్నారు. 562 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, అఖండ భారతావనిని సృష్టించడంలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయ దేవి మాట్లాడుతూ- క్రమశిక్షణలో, నాయకత్వంలో, కార్యశీలతలో సర్దార్ వల్లభాయ్ పటేల్ యువతకు ఆదర్శమని అన్నారు. అనంతరం జాతి నిర్మాణం లో సర్దార్ పటేల్ పాత్ర పై వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. అంతా ఏకతా ప్రతిజ్ఞను చేశారు. కార్యక్రమ నిర్వహకులను, జాతీయ సేవా పథక వాలంటీర్లను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అభినందించారు.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ సిబ్బంది వాక్‌థాన్

మాధవధార,అక్టోబర్ 31(కలం పోరాటం న్యూస్)



విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా విశాఖలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ సిబ్బంది శుక్రవారం వాక్‌థాన్ నిర్వహించారు.కార్యక్రమాన్ని సర్కిల్ హెడ్ ఆనంద్ కుమార్,డిప్యూటీ సర్కిల్ హెడ్ మనోజ్ సేథ్,ఎంసీసీ హెడ్ ప్రదీప్ జంబాల ప్రారంభించారు. విశాఖ రామకృష్ణ బీచ్ నుంచి వాక్‌థాన్ చేస్తూ బ్యాంకింగ్ కార్యకలాపాలపై అవగాహనా కల్పించారు.బ్యాంక్ సిబ్బంది ఉత్సాహంగా అవినీతి రహిత సమాజ నిర్మాణం పట్ల అవగాహన కల్పించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ఉద్దేశాన్ని వివరిస్తూ,ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

## షిప్ యార్డ్ సివిల్ మెంటైనెన్స్ విభాగం కార్మికుడు ఆంజనేయులుకు ఘన సత్కారం

గాజువాక,అక్టోబర్ 31,ప్రభాతవార్త



షిప్ యార్డ్ కాలనీ పంపు హౌస్ లో విధులు నిర్వహించిన ఆంజనేయులు శుక్రవారం పదవి విరమణ చేసిన సందర్భంగా ఆయనను సంస్థ సీనియర్ మేనేజర్ పి అనిల్ కుమార్, డిప్యూటీ మేనేజర్ ఎస్ అనిల్ కుమార్ యాదవ్ కాలనీ హౌస్ వద్ద జరిగిన సన్మాన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంపు హౌస్, కాలనీ ఎలక్ట్రికల్, కాలనీ సివిల్ మెయింటెనెన్స్ కార్మికులు సుమన్, మురళి, కమల్ నాయుడు, రెడ్డి, ఫరీద్, రామకృష్ణ, టి ఎన్ టి యు సి నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

విశాఖపట్నం, అక్టోబర్ 31,ప్రభాతవార్త



దేశ సమైక్యత వాదికి ఘన నివాళులు. రూపాకుల రవికుమార్, కన్వీనర్, భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం, ఆంధ్రప్రదేశ్, శ్రీ గాయత్రీ వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్, ప్రకృతి చికిత్స ఆలయము మహారాణిపేట సంయుక్త నిర్వహణలో, ప్రకృతి చికిత్సాలయం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఎస్.లక్ష్మీనారాయణ, రూపాకుల రవికుమార్, ముందుగా పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ సమరయోధుడు, కృషీవలుడు, కార్యనిర్వహకుడు, ఉక్కుమనిషి, ధైర్యశాలి పటేల్ అని అన్నారు. పటేల్-1875 అక్టోబర్ 31 తేదీన గుజరాత్ లోని నా డియాద్ గ్రామంలో జన్మించారని, పట్టుదలతో ఇంగ్లాండ్ వెళ్లి బారిస్టర్ గా పట్టా పుచ్చుకున్నారని గాంధీజీ ప్రసంగాలకు ఆకర్షితుడై భరతమాత దాస్య సంకెలాల విముక్తికై జాతీయ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారని, అన్నారు. భారత రాజ్యాంగ రచనలో ప్రముఖ భూమిక వహించారని, ప్రాథమిక హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్గా వ్యవహరించారని అన్నారు. హైదరాబాద్, జు నాగడ్ సంస్థానాలను, దేశ విలీనంలో చేయుటలో ప్రముఖ పాత్ర వహించారు అని అన్నారు. రూపాకుల రవికుమార్ ప్రసంగిస్తూ కేంద్ర మంత్రిమండలిలో ఉప ప్రధానిగా, హెూం మంత్రిగా సేవలందించారని ,దేశ సమైక్యత కోసం 414 సంస్థానాలను కలిపారని అన్నారు.. నేడు దేశ ఐక్యత దినోత్సవము అధికార పూర్వకముగా జరుపుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ శ్రీలక్ష్మి, ఎస్ మహేష్, ఎస్ చాతుర్య, ఎం తేజ, గేదెల రమణ, మరగడ గౌరీ రెడ్డి, వెంకటేష్ మొదలగువారు పాల్గొని పటేల్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.

## 5న మన్యుసూక్త హెూమం



విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

స్థానిక మెయిన్ రోడ్‌లో గల శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో కార్తీక పౌర్ణమినాడు ఉదయం 9గంటలకు మాన్యుసూక్త హెూమం జరుగును.. కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథరావు తెలిపారు. రుసుము 516 ప్రతి నెల పౌర్ణమి తిది నాడు మన్యుసుక్త హెూమం జరుగును. సదరు హెూమం ఫలితం .. నరగోషా, శత్రుగోషా,ఋణబాధ, గ్రహదోషా నివారణ మరియు కార్యసిద్ధి కలుగును

## మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన గుడివాడ లతీష్



గాజువాక,అక్టోబర్ 31,ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డులో రాష్ట్రవైకాపా సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ శుక్రవారం జీవీఎంసీ అధికారులతో కలిసి వార్డులోని మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా లతీష్ స్థానిక ప్రజలతో మాట్లాడి, ఇటీవల తుఫాన్ కారణంగా ఏర్పడిన నీటి నిల్వలు, విద్యుత్ స్తంభాలు దెబ్బతినడం, మురుగు కాలువలు మూసుకుపోవడం, చెట్లు కూలిపోవడం వంటి సమస్యలను స్వయంగా పరిశీలించారు. తక్షణ చర్యల కోసం ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులను ఆదేశించారు. ప్రజల అసౌకర్యం తగ్గించేందుకు జీవీఎంసీ అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల భద్రత, పరిశుభ్రత సౌకర్యమే మా ప్రాధాన్యత. ప్రతి సమస్యను వేగంగా పరిష్కరించడానికి జీవీఎంసీ అధికారులు కృషి చేస్తున్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు త్వరగా పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. అలాగే, ప్రజా సేవలో నిరంతరం శ్రమిస్తున్న జీవీఎంసీ సిబ్బందిని అభినందించారు.

## దేశ ఐక్యతకు పునాది వేసిన మహెూన్నత వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ : పెందుర్తి సీఐ సతీష్ కుమార్

### ఆయన సేవా స్ఫూర్తి - దేశ ఐక్యతకు నాంది" అనే నినాదంతో రన్ ఫర్ యూనిటీ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఆయన సేవా స్ఫూర్తి - దేశ ఐక్యతకు నాంది" అనే నినాదంతో పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్, సుమారు 50 మంది పోలీస్ సిబ్బందితో పాటు 50 మంది విశాఖ డిఫెన్స్ కాలేజీ విద్యార్థులతో కలిసి, "రాష్ట్రీయ ఏకతా దివస్ - 2025" (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా శుక్రవారం ఉదయం రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ రన్ పెందుర్తి చిన్నముషవాడ జంక్షన్ నుండి పెందుర్తి జంక్షన్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ "సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారత స్వతంత్రం తర్వాత దేశంలోని 562 సంస్థానాలను ఏకం చేసి, దేశ ఐక్యతకు పునాది వేశారు. ఆయన కృషితోనే నేటి అఖండ భారత దేశం ఏర్పడింది. దేశ రక్షణ, ఐక్యత కోసం తీసుకున్న ఆయన దృఢ నిర్ణయాల కారణంగా 'ఉక్కు మనిషి'గా ఆయనకు గౌరవం లభించిందన్నారు. ఆయన జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకోవడం ప్రతి భారతీయునికి గర్వకారణం" అని అన్నారు. తరువాత ఇన్స్పెక్టర్ కె.వి సతీష్ కుమార్ తన సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, దేశ ఐక్యతకు ప్రతిజ్ఞ చేశారు. ఆ తరువాత గుర్తుగా పోలీస్ స్టేషన్ పరిధిలో మొక్కలు నాటారు.

## ద్వారకా పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన సీపీ శంఖబ్రత బాగ్చి



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ద్వారకా పోలీసు స్టేషన్ (లా అండ్ ఆర్డర్)ను నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఆకస్మికంగా సందర్శించి, ఇన్ స్పెక్షన్ చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ మొత్తం పరిశీలిం చిన సిపి స్టేషన్ ఫైళ్లను, కేసుల ఫైళ్లను నిశితంగా పరిశీలించి, అన్ని రిజిస్టర్లు అప్డేటెడ్‌గా ఉన్నవీ, లేనిదీ పరిశీలించారు. ఫిర్యాదు దారులతో మాట్లాడి సమస్యలు స్టేషన్ నందు పరిష్కరిస్తున్న తీరు తెలుసు కున్నారు, స్టేషన్ పరిసరాలు మొత్తం పరిశీలించిన సీపీ స్టేషన్ ఆవరణ మొత్తం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ ఆదేశించారు.

## పోలీస్ శాఖలో సుధీర్ఘ సేవలందించడం ఎంతో గొప్ప విషయం

### విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి -ఉద్యోగ విరమణ చేసిన సిబ్బందికి సత్కారం

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త




పోలీస్ శాఖలో సుధీర్ఘ సేవలందించడం ఎంతో గొప్ప విషయమని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. నగర పోలీసు శాఖ నందు విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ చేసిన సిబ్బందిని ఆయన సత్కరించారు. ఆయన మాట్లాడుతూ శేష జీవితాన్ని కుటుంబంతో ఆనందంగా గడపాలని పదవి విరమణ పొందిన సిబ్బందికి సూచించారు. పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, వారి కుటుంబ సభ్యులు, పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో సత్కరించి వీడ్కోలు తెలిపారు. పదవి విరమణ పొందిన వారిలో ఎ.ఆర్.ఎస్.ఐ బి. సత్యన్నారాయణ, ఎ.ఎస్.ఐ వై.సూర్యారావు, ఎ.ఆర్. హెచ్.సి జి.వి.ఎన్ శర్మ,హెచ్.సి కే.సంజీవరెడ్డి, హెూం గార్డ్ టి.శ్రీధర్ కుమార్‌లు ఉన్నారు.

## పల్లెగెడ్డలో గల్లంతైన బాలిక ధనుశ్రీ మృతి



పద్మనాభం, అక్టోబరు 31, ప్రభాతవార్త

మండలంలో తునిపాలెం గ్రామం వద్ద పల్లెగెడ్డలో గురువారం గల్లంతైన ఇదే గ్రామానికి చెందిన కాళ్ల దనుశ్రీ శుక్రవారం అదే గెడ్డలో మృతిచెందినట్లు సి.ఐ. సి.హెచ్ శ్రీధర్ చెప్పారు. గల్లంతైన ప్రదేశం నుండి సుమారు కిలో మీటరు దూరంలో దనుశ్రీ శవమై తేలిందని ఆయన అన్నారు. తహా శీల్దారు కె.ఆనందరావు ఆధ్వర్యంలో పల్లెగడ్డవద్దనే దనుశ్రీ మృతదేహానికి వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. దనుశ్రీ మృతదేహం వద్ద తల్లిదండ్రులు పెట్టిన కన్నీరు అందరినీ కలచవేసింది.

## పద్మనాభంలో ఘనంగా రన్ ఫర్ యూనిటీని నిర్వహించిన పోలీసులు

పద్మనాభం, అక్టోబరు 31,ప్రభాతవార్త




భారత రత్న సర్దార్ వల్లబాయి పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం పద్మనాభం సిఐసి హచ్ శ్రీధర్ ఆధ్వర్యంలో పద్మనాభం పోలీసులు, విద్యార్థులు, యువకులు రన్‌ఫర్ యూనిటీని ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషను నుండి ప్రారంభమైన ఈ రన్ యూనిటీ వెంగమాంబ క్వారీ వరకు నిర్వహించారు. సి.ఐ. మాట్లాడుతూ దేశ సమైక్యతను, సమానత్వంను కాపాడటంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ముఖ్య పాత్ర వహించారని ఆయన అన్నారు. సమైక్యతను నేటి యువతలో పెంపొందించడంలో ఎంతో అవసరమని అన్నారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ కి ఘనంగా నివాళ్లు అర్పించారు.

## సంఘ సంస్కర్త సర్దార్ వల్లభాయ్ పటేల్

ఆనందపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త:

సమాజంలో సంస్కరణలు తీసుకు రావడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తీవ్ర కృషి చేశారని ఐటీబిపి బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ శ్రీనివాస రెడ్డిచెప్పారు. మండలంలోని పందలపాకలో ఉన్న బెటాలియన్ వద్ద శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమాండెంట్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రతీ పౌరుడు కి వల్లభాయ్ పటేల్ అంటే స్వాతంత్ర్య సమరయోధుడు గానే తెలుసునని కానీ ఆయన స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశం లో విలీనం చేయడానికి గట్టిగా కృషిచేసి సఫలీకృతుడయ్యారని దాని వలన అందరికి మంచి జరిగిందని చెప్పారు. దేశానికి ఉప ప్రదానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన అయన అందరిచే ఉక్కు మనిషిగా కొనియాడ బడ్డారని చెప్పారు. వేడుకల్లో బాగంగా బెటిలియన్ జవాన్లు, జగన్నాధపురం ప్రజలు చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంక శ్రీను, ఎంపీటిసి సభ్యుడు వి.అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## బి జె పి కార్యాలయంలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



పద్మనాభం ,అక్టోబరు 31, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో ఉన్న బి జె పి కార్యాలయంలో శుక్రవారం మండల బిజెపి ఇనచార్జి ఆర్ రవికుమార్, మండల బిజెపి అధ్యక్షురాలు తమటపు నాగమణి ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పటేల్ ఉక్కుమనిషి, కృషీవలుడు, కార్యనిర్వాహుకుడు, ధైర్యశాలి అని వారు అన్నారు. ప్రాదమిక హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ గా వ్యవహరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పాడ అప్పారావు, వెంకటరావు, గౌరిరెడ్డి, సోమేశ్వరరావు,కృష్ణారావు, పాల్గొన్నారు.

## పెందుర్తి పోలీసుల మానవతా దృక్పథం

### వృద్ధురాలికి సకాలంలో సహాయం అందించి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చిన వైనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పెందుర్తి పోలీసులు మరోసారి మానవతా దృక్పధాన్ని ప్రదర్శించారు. మానసిక గందరగోళంలో ఉన్న ఓ వృద్ధురాలికి సకాలంలో సహాయం అందించి ఆమెను కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు.. వివరాల్లోకెళితే శుక్రవారం మధ్యాహ్నం సుమారు 1 గంటల సమయంలో, సుమారు 70 ఏళ్ల వృద్ధురాలు ఇంటి చిరునామా మర్చిపోయి, పెందుర్తి అల్వార్ దాస్ కాలేజీ వద్ద ఒంటరిగా ఉన్నట్లు పెందుర్తి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందింది.దీంతో వెంటనే స్పందించిన పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి.సతీష్ కుమార్ వెంటనే బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ గోవింద్‌ని ఆ ప్రదేశానికి పంపించారు. గోవింద్ సంఘటన స్థలానికి చేరుకుని, వృద్ధురాలు వయస్సు కారణంగా మానసిక గందరగోళంలో ఉన్నారని గుర్తించారు. ఆమెను శాంతింపజేసి, సంరక్షణ కల్పించి, పేరు, చిరునామా వివరాలు తెలుసుకున్నారు. విచారణలో ఆమె పేరు సూరిశెట్టి సత్యవతి, నివాసం గోపాలపట్నం అని తెలిసింది. తదనంతరం, ఆమె కుటుంబ సభ్యులతో సంప్రదించి, వారు వచ్చే వరకు అక్కడే ఉండి ఆమెకు భద్రత కల్పించారు. కుటుంబ సభ్యులు వచ్చిన తర్వాత సురక్షితంగా వారికే అప్పగించారు.పెందుర్తి పోలీసులు ప్రజల పట్ల చూపిన తక్షణ స్పందన, కరుణాభావం, సేవాభావం స్థానిక ప్రజలను ఆకట్టుకుంది. వృద్ధురాలికి సకాలంలో సహాయం అందించి ఆమె కుటుంబానికి చేర్చిన పెందుర్తి పోలీసుల మానవతా దృక్పథం చుట్టుపక్కల ప్రజలందరి ప్రశంసలను అందుకుంది. ప్రజల భద్రత, సేవా భావం పట్ల నిరంతరం కట్టుబడి ఉన్న పెందుర్తి పోలీసులు ఈ విధంగా తమ కర్తవ్యనిష్ఠను మరోసారి నిరూపించారు.

## గంభీరంలో బోగస్ మత్యకారులు..!

### దర్జాగా ప్రభుత్వ పరిహారాలు స్వీకరణ

ఆనందపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాలు, పరిహారాలు పొందడానికి కొంతమంది మత్స్యకార సామాజిక అవతారం ఎత్తారు. దర్జాగా ప్రభుత్వ రాయితీలు పొందుతున్నారు. గత కొంతకాలంగా ఈ వ్యవహారం నడుస్తున్నా సర్పంచ్ చొరవతో శుక్రవారం బయట పడింది. ఆనందపురం మండలంలోని గంభీరంలో ఈ వ్యవహారం వెలుగు చూసింది. ప్రభుత్వం కుల వృత్తి ప్రాతిపదికన కొన్ని కార్యక్రమాలు అమలు జరుపుతుండడంతో గంభీరంలో శెట్టిబలిజతో పాటు మరోకొన్ని సామాజిక వర్గాలకు చెందిన తొమ్మిది మంది మత్స్య కారులుగా నమోదు చేసుకున్నారు. గత కొంత కాలంగా వారు రాయితీలను పొందుతున్నారు. ఇటీవల చేపలవేట నిషేధం సమయం లో ప్రభుత్వం అందించిన రూ.15 వేలు ఆర్థిక సాయం కూడా పొందారు. తాజాగా తుఫాన్ సందర్భంగా మత్స్యకారులకు నిత్యావసర సరుకులను అందించడానికి ప్రభుత్వం జాబితాలను సచివాలయలకు పంపించింది. ఈ మేరకు గంభీరం సచివాలయానికి వచ్చిన జాబితాను స్థానిక సర్పంచ్ వానపల్లి లక్ష్మి పరిశీలించగా బోగస్ పేర్లు బయట పడ్డాయి. ఈ మేరకు ఆమె అధికారులకు ఫిర్యాదు చేయగా పరిశీలిస్తున్నారు.

## దేశ సమైక్యతకు సమగ్రతకు స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిది




### -సౌత్ ఏసీపీ వై శ్రీనివాసరావు

గాజువాక,అక్టోబర్ 31,ప్రభాతవార్త

దేశ సమైక్యతకు సమగ్రతకు స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిది అని సౌత్ సబ్ డివిజన్ ఏసీపీ వై.శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని, రాష్ట్రీయ ఎక్తా దివాస్ కు కేంద్రం పిలుపునిచ్చిన సందర్భంగా ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ చేసిన సేవలకు గుర్తుగా స్టీల్ ప్లాంట్ తెలుగు తల్లి విగ్రహం వద్ద రన్ ఫర్ యూనిటీ ని సబ్ డివిజన్ పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏసీపీ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం పటేల్ చేసిన సేవలను కొనియాడారు. భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యత కోసం పాటు పడిన మహనీయుడు అని అన్నారు. భారత మొట్టమొదటి ఉప ప్రధాని, హెూం మంత్రిగా ఆయన నిర్వర్తించిన కర్తవ్యం ప్రశంసనీయం అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సౌత్ సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

గాజువాక,అక్టోబర్ 31,ప్రభాతవార్త




భారతరత్,ఉక్కుమనిషి,భారత ఉపప్రధాని స్వర్గీయ సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మల్కాపురం పోలీస్ స్టేషన్‌లో సిఐ గొలగాని అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రన్ ఫర్ యూనిటీ లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. దేశం ఐక్యత కోసం ఆయన చేసిన కృషినికొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు, హెచ్ సి లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీ.ఎం.పాలెం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పోలీసు సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నార్త్ సబ్ డివిజన్ పరిధిలో గల పీఎంపాలెం పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఎం పాలెం సీఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ పోలీసు ఆయుధాలు, పరికరాలు, సాంకేతిక పరికరాల గురించి వివరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల వివిధ స్కూల్స్ నుండి సుమారు 150 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పీ.ఎం.పాలెం ఎస్సై సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్ట్ దుకాణంపై దాడి

### - 154 మద్యం సీసాలు స్వాధీనం



( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త) అనధికార మద్యం విక్రయాలపై పీ.ఎం.పాలెం పోలీసులు కొరడ ఝులిపించారు. కొమ్మాది జంక్షన్‌లోని బైరవ వైన్ షాప్ పక్కన ఉన్న పాన్ షాప్ ఎదురుగా బెల్ట్ షాప్ నడుపుతున్నట్టు సమాచారం అందుకున్న పీఎంపాలెం సీఐ బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎస్సై ఎన్.సునీత సిబ్బందితో కలిసి శుక్రవారం దాడి చేశారు. ఈ మేరకు బెల్టు దుకాణం నిర్వాహకుడు సియ్యాద్రి సంతోష్ కుమార్(37) ను అదుపులోనికి తీసుకున్నారు. అతని వద్ద నుండి 154 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసు కున్నారు. కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు నిమిత్తం, బాటిల్స్ అమ్ముతున్న సియ్యాద్రి సంతోష్ కుమార్‌ని న్యాయస్థానంలో హాజరు పరిచారు.

## ఆరిలోవ పోలీస్ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిట్"

ఆరిలోవ, అక్టోబర్ 31, ప్రభాతవార్త




ఆరిలోవ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం "రేన్ ఫర్ యూనిట్" రాష్ట్రీయ ఏక్తా దివాస్ 2025 జాతీయ ఐక్యత దినోత్సవం, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆరిలోవ పోలీస్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిట్ కార్యక్రమం నిర్వ హించారు. జోడిగుడ్లపాలెం బీచ్ నుండి ప్రధాని జంక్షన్ వరకు పోలీసులు రన్ ఫర్ యూనిట్ అనే థీమ్‌తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ద్వారక ఏసిపి అన్నెపు నరసింహమూర్తి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన సేవ స్మృతితో దేశ ఐక్యతకు నాంది పలుకుతూ ఈరోజు విద్యార్థులే రేపటి దేశ పౌరులని నేటి యువత దేశానికి వెన్న ముకని కొనియాడారు. ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు, శాంతి భద్రతల ఎస్ఐలు వై. కృష్ణ, సి.హెచ్. రాందాస్, పిడి బి శంకర్ యాదవ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

Main tab page 12_Main tab page 12.qxd 10/31/2025 10:26 PM Page 1






## దేశ ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పాలి

- ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం
- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు,అక్టోబర్31, ప్రభాతవార్త**

భారతదేశం పౌరుల యొక్క ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పాలని, అదే ఏక్తా రన్ ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. సర్దార్ వల్లభ భాయి పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం రాష్ట్రీయ ఏక్తా రన్ కార్యక్రమం పోలీసు శాఖల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ తోకలిసి రాష్ట్రీయ ఏక్తా రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి హోం శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ అని కొనియాడారు. నేడు ఆయన 149వ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జయంతి వేడుకలను నిర్వహించు కుంటున్నామని అన్నారు. ఏకీకృత భారతదేశాన్ని రూపొందించే పనికి నాయకత్వం వహించాడని కొనియాడారు. దాదాపు 565 స్వయం పాలక రాచరిక






రాష్ట్రాలను 1947 భారత స్వాతంత్ర్య చట్టం ద్వారా విలీనం చేసేందుకు ఒప్పించిన ఘనత ఆయనదని అన్నారు. జునాఘడ్, హైదరాబాద్, కాశ్మీర్ వంటి రాష్ట్రాలను కూడా ఆపరేషన్ పోలో పేరిట భారతదేశంలో విలీనం చేసిన మహనీయుడు పటేల్ అని వివరించారు. స్వతంత్ర దేశంలో జాతీయ సమైక్యత పట్ల అతని గల నిబద్ధత,స్ఫూర్తికి భారతదేశపు ఉక్కు మనిషి అనే పేరు తెచ్చిపెట్టిందని కలెక్టర్ గుర్తుచేశారు. అటువంటి మహనీయుని కృషి, దీక్ష, పట్టుదలను స్మరించుకుంటూ ఆయన జయంతిని ఏక్తా దివస్‌గా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని అన్నారు. దేశ సమగ్రతను, ఐక్యతను, భద్రతను మేమంతా పాటుపడుతామని పునరుద్ఘాటించడానికే రన్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఏడాది కాకుండా ప్రతి రోజు ఈ విధమైన కార్యక్రమాలు చేస్తూ మనదేశం గొప్పతనాన్ని, ఐక్యతను యావత్ ప్రపంచానికి చాటిచెప్పాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సాహిత్, డిఎస్పి ఎస్.కె. షహబాజ్ అహ్మద్ వివిధ శాఖల అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి భక్తులకు ఆలయంలో అన్నసమారాధన

**పాడేరు,అక్టోబర్31, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్యాప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మ వారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్,పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆలయ మరియు విజయనగరం వాస్తవ్యులు పి.జనని వారి ఆర్థిక సహాయంతో అన్న సమారాధన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి రొబ్బా ఉషారాణి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు ఆలయ కమిటీ సభ్యులు రామకృష్ణ, లకే రత్నబయి కొణతాల సతీష్, కిల్లు చంద్రమోహన్ కుమార్, పలాసి రమణమ్మ తమర్బ ఈశ్వరరావు,తమర్బ యమన కుమార్, నాయుడు ,కిల్లు వరలక్ష్మి,జంపరంగి సత్తిబాబు,గిడ్డి లక్ష్మమ్మ, దిలీప్ కుమార్ ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్ ఏ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బలుసు పాపారావు మృతి సీపీఐ పార్టీకి తీరని లోటు

**ఎటపాక, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



సమాజ స్థాపన కోసం, తాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కష్టపడుతూ తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన బలుసు పాపారావు మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని సీపీఐ నాయకులూ పేర్కొన్నారు. ఎటపాక మండలం సీతాపురం గ్రామానికి చెందిన బలుసు పాపారావు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. ఆయన మృతదేహంపై సీపీఐ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రావుల పల్లి రవి కుమార్, కల్లూరి వెంకటేశ్వర్లు, చింతూరు సీపీఐ డివిజన్ కార్యదర్శి గుజ్జా మోహన్ రావు సహాయ కార్యదర్శి వాసం రాము, ఎంపీటీసీ కంటే రాజు, మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, వరద బ్రహ్మం, లంబూ శ్రీను, సున్నం శ్రీను, సవలం శ్రీరాములు మృతదేహంపై రెడ్ క్లాత్, సీపీఐ జెండా కప్పి నివాళులర్పించారు.

## ఇక్కడ కొండచరియలు విరిగి పడతాయి జాగ్రత్త సుమీ..!

- వాహన చోదకులనుద్దేశించి పోలీస్ ఫ్లెక్సీలు

**కొయ్యూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త**




ఈ ప్రదేశంలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉంది, వాహన చోదకులు జాగ్రత్తవహించాలి సుమీ.. అంటూ మండలంలోని డౌనూరు, చింతపల్లి మధ్య ఘాట్ రోడ్ లో కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు నేతృత్వంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పోలీసులు ఏర్పాటు చేసిన ఈ ఫ్లెక్సీలను చూసి ఈ మార్గం గుండా ప్రయాణించే వాహన చోదకులు నిర్దేశించిన ప్రదేశాల వద్ద ఆగకుండా జాగ్రత్త పడుతున్నారు. పోలీసులు వినూత్నంగా ఏర్పాటు చేసిన ఈ ఫ్లెక్సీల పట్ల వాహన చోదకులు హర్షం వ్యక్తం చేస్తూనే, పోలీసుల విధి నిర్వహణ, సేవాభావ తీరుపై అభినందిస్తున్నారు.

## మండల సమస్యలు పీఓ దృష్టికి...

**ఎటపాక, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముమ్వా శ్రీనివాస్ ఐటిడిపిఓను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి, దుశాలువా కప్పి సన్మానం చేసి భద్రాచల శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ప్రసాదాలను అందించారు. అనంతరం మండలం లో నెలకొని ఉన్న గ్రామీణ రహదారులు, మంచి సమస్య అలాగే అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, రాజు పేట గ్రామం నుంచి కన్నాయి గూడెం గ్రామం వరకు గుంతల మాయం గా మారిన ప్రధాన రహదారి వంటి పలు సమస్యలను పి ఓ దృష్టి కి తీసుకెళ్లారు. పి.ఓ స్పందిస్తూ సమస్యల పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు అని అన్నారు. పీ. ఓ ను కలిసిన వారి లో మాజీ జెడ్పి టీసి గోడేటి రవి కుమార్,ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు పోసుపులేటి రాంబాబు ్ర ఉన్నారు.

## సంగోడిశివాలయంలో శ్రావణ్‌కుమార్ ప్రత్యేక పూజలు

**పాడేరు,అక్టోబర్31, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పాడేరు మండలం మినుములు పంచాయతీ సంగోడి గ్రామంలో ఉన్న స్పటిక శివాలయాన్ని జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ శివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రతి ఒక్కరూ దైవభక్తి అలవర్చుకోవాలని దేవుడి సన్నిధికి రావడం ద్వారా మనస్సాంతి దొరుకుతుందని హాయిగా ఉండగలమని ప్రతి ఒక్కరితో ప్రేమ అభిమానులతో మెలగవచ్చని అన్నారు. ఈ సందర్భంగా ఓం శాంతి ప్రతినిధులు చైర్మన్ శ్రావణ్ కుమార్ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, టిడిపి నాయకులు గడుతుల మురళి, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తుపాన్ వల్ల ఐదు తాటాకు యిల్లు నష్టం

- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్

**రాజవొమ్మంగి, అక్టోబరు 31, ప్రభాతవార్త**



తుపాన్ వల్ల ఐదు గ్రామాల్లో ఐదు తాటాకు ఇళ్ల నష్టం జరిగినట్లు మండల అధికారుల బృందం పరిశీలనలో శుక్రవారం గుర్తించినట్లు మండల స్పెషల్ ఆఫీసర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ ప్రభాతవార్తకు తెలిపారు. రాజవొమ్మంగి, అనంతగిరి, మొల్లిమెట్ల, జడ్డంగి, బోర్నగూడెం గ్రామాల్లో దెబ్బతిన్న ఇళ్ల యజమానుల వివరాలను నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ వారికి నివేదికను పంపుతామన్నారు. పంట నష్టం ఎక్కడ నిభందనలు ప్రకారం జరుగలేదన్నారు. రహదారుల పరిస్థితి ఇంజనీరింగ్ అధికారులు నివేదికను ఇవ్వాల్సి ఉందన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్, యం. పి. డి. ఓ ఎల్. యాదగిరేశ్వరరావు, తహసీల్దారు ఏ. సత్యనారాయణ,. గృహ నిర్మాణ శాఖ ఏ ఇ శ్రీకాంత్, వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, వీఆర్వోలు నాగేశ్వరరావు, నానాజీ, ద్రాక్షయనీరావు, సూర్యాకాంతం, పంచాయితీ కార్యదర్శులు నాగేశ్వరరావు, వరప్రసాద్, సంధ్యారాణి, రవికుమార్, సన్నీ వరహాలు పాల్గొన్నారు.

## ఎస్సై సాధిక్ ఆద్వర్యంలో నేషనల్ యూనిటి డే కార్యక్రమం

**మోతుగూడెం, ప్రభాతవార్త**



భారత దేశ మొదటి ఉప ప్రధాన మంత్రి మరియు మాజీ హోంమంత్రి శ్రీ సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం నాడు జాతీయ ఐక్యత దినోత్సవం (నేషనల్ యూనిటి డే) ను పురస్కరించుకొని మోతుగూడెం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ సాధిక్ ఆధ్వర్యంలో సీఆర్పిఎఫ్ సిబ్బంది ఫారెస్ట్ సిబ్బంది గ్రామంలోని యువత డిఏవి స్కూల్ సిబ్బంది మరియు పోలీసుసిబ్బంది"యూనిటీ రన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ యూనిటీ రన్ కార్యక్రమం పోలీసు సిబ్బందితో కలిసి జాతీయ ఐక్యత ప్రమాణ స్వీకారం నిర్వహించి మోతుగూడెం పోలీస్ స్టేషన్ నుంచి జెన్కో గ్యారేజ్ వరకు తిరిగి పోలీస్‌స్టేషన్ వరకు ఐక్యత ర్యాలీ నిర్వహించారు.

## చీఫ్ ఇంజనీర్ రాజరావు ఆధ్వర్యంలో విజిలెన్స్ అవెర్నెస్

**మోతుగూడెం, ప్రభాతవార్త**



ఏపి జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ మోతుగూడెం లో చీఫ్ ఇంజనీర్ రాజారావు ఆద్వర్యంలో విజిలెన్స్ అవెర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విజిలెన్స్ అవేర్నెస్ వీక్ లో భాగంగా సెక్యూరిటీ అండ్ విజిలెన్స్ సిబ్బంది ఆధ్వర్యంలో డిఏవి పబ్లిక్ స్కూల్ నందు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బహుమతి ప్రధాన కార్యక్రమమును (ఎల్.యం.సి చైర్మన్) చీఫ్ ఇంజనీర్ కే.వి.రాజారావు ఎస్ ఈ చిన.కామేశ్వరరావు డిఈ బాలకృష్ణ చేతులమీదుగా విద్యార్థులకు బహుమతులు అందించారు. సెక్యూరిటీ ఇన్చార్జ్ టేకి ప్రసాద్ బాబు సెక్యూరిటీ సిబ్బంది మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతాభావాన్ని చాటిచెప్పిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

- జాతీయ సమైక్యతా పాడేరు ర్యాలీలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మట్టా ప్రసాద్

**పాడేరు,అక్టోబర్31 ప్రభాతవార్త**



నేడు ఎవరి కారణంగా భారత దేశమంతా సమైక్యంగా ఉందో, స్వేచ్ఛతో ముందుకు వెళుతున్నామో అందుకు కారణమైన వ్యక్తి మనదేశ తొలి హోమ్ మినిస్టర్‌గా పనిచేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్అని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్ అన్నారు. శుక్రవారం అల్లూరి జిల్లా అధ్యక్షరాలు మతం శాంతకుమారి ఆధ్వర్యంలో పాడేరులో సర్దార్ వల్లబ్ బాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా ర్యాలీ ని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు ఆడారి ఆనంద్ కుమార్,రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ ప్రారంభించారు, దేశంలో ఉన్న 560 సంస్థానాలను కలిపి భారతదేశం అంతా ఒకటిగా చేసిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150 వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయనను స్మరిస్తూ శాంతి సర్వీస్ పెట్రోల్ బంకు నుంచి డా,,బి ఆర్ అంబెద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ఎవరి కారణంగా భారతదేశమంతా సమైక్యంగా ఉందో, స్వేచ్ఛతో ముందుకు వెళుతున్నామో అందుకు కారణమైన వ్యక్తి మనదేశ తొలి హోమ్ మినిస్టర్ గా పనిచేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్.అని అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు పాంగి రాజారావు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్,ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణా రావు, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు,బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కె వెంకట రమణ, సత్యవతి,జిల్లా కార్యదర్శి చినతల్లి, బీజేపీ మాజీ నేతలు ఎస్ వేమన బాబు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులను అన్నివిధాలుగా ఆదుకుంటాం: ప్రాజెక్ట్ అధికారి రంప

**చోడవరం, అక్టోబర్ 31: ప్రభాతవార్త**



ఏజెన్సీలో మొంథా తుపాను వలన దెబ్బతిన్న ఇండ్లను, పంటలను సర్వే చేసి నివేదిక సమర్పించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంకాలం రంపచోడ వరం మండలం గోపవరం, అదేవిధంగా దేవీ పట్టణ మండలంలోని పజ్జులాబాద్, ఇందుకూరుపేట గ్రామాలలో తుపాను వలన దెబ్బతిన్న ఇండ్లను అదేవిధంగా పంటలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో తుపాను వలన దెబ్బతిన్న ఇండ్లను, వివిధ రకాలైన పంటలు దెబ్బతిన్న వాటిని సర్వే చేసి నివేదికలు సమర్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. తుఫాను హెచ్చరికలతో ఎక్కడికక్కడ ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రాజెక్టు అధికారి వారి వెంట తహసిల్దార్లు పి. బాలాజీ, కె.సత్యనారాయణ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్మోహన్రావు, ఎంపీడీవో సాల్మన్ రాజ్, మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి భారతీయ పౌరుడు దేశభక్తిని కలిగిఉండాలి: సిఐ గోపాలకృష్ణ

**చింతూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త**



ప్రతి భారతీయ పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలని చింతూరు సి ఐ గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం రాష్ట్రీయ ఎక్త దివస్, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా చింతూరులో 2కే రన్ నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థులచే మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి మాట్లాడుతూ దేశాన్ని ఏకంగా చేసిన ఉక్కుమనీషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు. సామాజిక సామరస్యం, జాతీయ భద్రత కాపాడుకోవడంలో ఆయన చేసిన పాత్రను వివరించారు. యువత ఐక్యత, సమగ్రత ప్రజాసేవ ల ప్రేరణను పటేల్ జీవితం నుండి పొందాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేశ ఐక్యత గూర్చి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్సై పి రమేష్, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్. పి దివాకర్, ఏ ఎస్ ఐ దొర, పోలీస్ స్టేషన్ సిబ్బంది, సీఆర్పీఎఫ్, ఏఎన్ఎస్ పార్టీ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## కొయ్యూరులో పోలీస్ ఏక్తా దివాస్ యూనిట్ రన్

**కొయ్యూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త**

శుక్రవారం ఉదయం ఏక్తా దివాస్ సంధర్భంగా కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొయ్యూరు ఎస్ఐ పి. కిషోర్ వర్మ, మంప ఎస్సై కె. శంకరరావు, ఏ.పి. ఎస్.పి. ఆఫీసర్స్, పోలీస్ సిబ్బంది అలాగే కాకరపాడు ఏ.పి.టి. డబ్ల్యూ జూనియర్ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు తో కలసి కొయ్యూరు పోలీస్ స్టేషన్ నుండి గుడ్లపల్లి జంక్షన్ వరకు యూనిట్ రన్ నిర్వహించడమైంది. భారత ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా నిర్వహించే ఈ జాతీయ ఐక్యత దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.

## దివంగత మాజీ ఎమ్మెల్యే కుమారుడికి కారుణ్య నియామకం

**పాడేరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



2018 సెప్టెంబర్ 28న నక్సల్స్ కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన అరకు మాజీ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, అరకు మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ కుటుంబాలను చంద్రబాబు పరామర్శిస్తూ సర్వేశ్వర రావు, సోమ కుటుంబానికి ప్రభుత్వ పరంగా న్యాయం చేస్తానని ఇద్దరి కుటుంబాల్లో ఒక్కొక్కరికీ ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. సర్వేశ్వరరావు కుమారుడు సందీప్ కు గ్రూప్ 1 అధికారిగా సిఎం చంద్రబాబు నియమించగా ఆతర్వాత ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం రావడంతో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో సోమ కుటుంబానికి న్యాయం జరగలేదు. అయితే సోమ కుమారుడు అబ్రహం కు అప్పట్లో ఎస్టీ కమిషన్ మెంబర్‌గా సర్వేశ్వర రావు కుమారుడు శ్రావణ్ కుమార్‌కు రాష్ట్ర గిరిజన మంత్రిగా పదవి ఇచ్చి న్యాయం చేసారు. హామీ ప్రకారం స్వర్గీయ సోమ రెండవ కుమారుడు సివేరి సురేష్ కుమార్‌కు కారుణ్య నియామకం కింద ఉద్యోగం (గ్రూప్ 2)ఇవ్వాలని నిర్ణయించారు. దాని ప్రకారం ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సివేరి సురేష్ కుమార్‌ను డిప్యూటీ తహసీల్దార్, జోన్‌। (రెవెన్యూ) గా నియమిస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేసింది.

## రాత్రి వేళల్లో డ్రోన్లుతో సర్వే చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- ఆదివాసీ గిరిజన సంఘం, హైడ్రో ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ

**అరకులోయ, అక్టోబర్ 31, ప్రభాతవార్త**




అల్లూరి సీతారామరాజు జిల్లాలో అరకువేలి, అనంతగిరి, హుకుంపేట మండలపరిధిలోని లోతేరు, వేంగడ, మజ్జివలస, పట్టాం ఏరియా లో రాత్రి వేళల్లో డ్రోన్లు ను ఎందుకు ఎగురవేస్తున్నారని, ఆదివాసీలను భయాందోళనకు గురిచేస్తున్న డ్రోన్ల ఎగురవేతపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆదివాసీ గిరిజన సంఘం ప్రశ్నిస్తుంది. తక్షణమే జిల్లా కలెక్టర్, ఎస్పీ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఈ మేరకు ఆదివాసీ గిరిజన సంఘం, హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ అల్లూరి జిల్లా, అరకులోయ మండలం తోడంబువలస,లండిగూడ అనంతగిరి మండలం వేంగడ, మెట్టపాడు, గోమంగిపాడు దాళిమ్మపుట్టు కొత్తవలస వాలసి, హుకుంపేట మండలం మజ్జివలస ,కుసుమవలస, పట్టాం పంచాయితీ పరిసర ప్రాంతాల్లో గత బుధ, గురువా రాల్లో రాత్రి పూట డ్రోన్లు ఎగురుతున్నాయని, ఈ విషయం పాడేరు డీఎస్పీకి ఆధారాలతో పిర్యాదు చేశామన్నారు. మా అడవులు, భూములు, పంటపొలాలు, కాఫీ మిరియాల తోటలు జోలికొస్తే తరిమికొడతామని, హైడ్రో ప్రాజెక్ట్ నిర్మాణం కోసం జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తున్నారని, ఆదివాసులకు జలసమాధి చేసే ప్రయత్నం జిల్లా అధికార యంత్రాంగం మానుకోవాలని, ఆదివాసీల పక్షాన నిలబడాలని అన్నారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి జి బుజ్జిబాబు, నాయకులు రాము, కిల్లో బుజ్జిబాబు హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ బస్కి కన్వీనర్ బురిడీ దశరథ్, జిల్లా కో కన్వీనర్ జగన్నాథం, మగ్గన్న పాల్గొన్నారు.

## జడ్డంగిలో పోలీసులు ఏక్ తా దివస్

**రాజవొమ్మంగి, అక్టోబరు 31, ప్రభాతవార్త**



పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం జడ్డంగి గ్రామంలో ఏడు గంటలకు సి.ఐ గౌరీశంకర్, ఎస్. ఐ చినబాబు ఆధ్వర్యంలో ఏక్ తాదివస్ లో రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సి. ఐ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల స్మరణలో భాగంగా వ్యాసరచన, చిత్రలేఖనం, ఓపెన్ హౌస్ వివిధ కార్యక్రమాలను చేసామని అన్నారు. పోలీసులు చేసే సేవలు ప్రజలకు తెలియాలనే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని సి. ఐ అన్నారు. అనంతరం ఏ. పి. ఎస్. పి. క్యాంపును సి. ఐ చూసారు. వంటశాలను పరిశీలించారు. సమస్య ఉంటే తెలుపాలన్నారు. ఈకార్యక్రమంలో సి. ఐ. గౌరీశంకర్, ఎస్. ఐ చినబాబు, అడిషినల్ ఎస్. ఐ విజయ్ కుమార్, మహిళా ఏ. ఎస్. ఐ లత, హెచ్. సి లు సుబ్బారావు, గోవిందరాజులు, కానిస్టేబుల్స్ ప్రసాద్ రెడ్డి, దేవుడు, అన్నపూర్ణ, లింగేశ్వరి, ఏ. పి. ఎస్. పి. సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జిల్లా యంత్రాంగం ఘన నివాళి

**పాడేరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా అల్లూరి జిల్లా పాడేరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఏర్పాటు జయంతి కార్యక్రమానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించిన జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్, కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, సహాయ కలెక్టర్ సాహిత్, పాడేరు రెవెన్యూ డివిజనల్ లోకేశ్వరరావు, సహాయ ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వరరావు, జిల్లావ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నందా, డిఆర్డిఏ పిడి మురళి వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

## రాజవొమ్మంగిలో పోలీసులు రన్ ఫర్ యూనిటీ ర్యాలీ

**రాజవొమ్మంగి, అక్టోబరు 31, ప్రభాతవార్త**






రాజవొమ్మంగి లో శుక్రవారం రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్. ఐ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం సిద్ధించిన తరువాత, స్వదేశీ సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించిన, భారత ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి, భారతదేశ ఐక్యత, సమగ్రతలకు ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ,జాతీయ ఐక్యతా దినోత్సవంను ప్రతి సంవత్సరం అక్టోబరు 31 వ తేదీన జరుపుకోవాలని భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందన్నారు. సర్దార్ పటేల్ ఉక్కు మనిషి స్ఫూర్తిగా ఈదినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశాల్లో భారతదేశానికి స్వతంత్రం సిద్ధించి అతి తక్కువ కాలంలో ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో సమానముగా ఉండడానికి కారణం స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ నుండి బడదనాంపల్లి వరకూ ర్యాలీ నిర్వహించారు. తదుపరి అల్లూరి జంక్షన్ వద్ద మానవహారాన్ని చేశారు. ఈకార్యక్రమంలో ఏ. ఎస్. ఐ సత్యనారాయణ, హెచ్. సి రంగ, కానిస్టేబుల్స్ చంద్రశేఖర్, చిన్నాలు దొర, ఏ. ఆర్ పోలీసులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు

## మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం

**కొయ్యూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త**



భారత ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జరుపబడే జాతీయ ఐక్యత దినోత్సవ కార్యక్రమం మర్రిపాలెం మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.సుధ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సర్దార్ పటేల్ భారతదేశ ఐక్యతకు చేసిన కృషి, నాయకత్వం, దేశభక్తి గురించి వివరించారు. ఆయన దేశ నిర్మాణంలో చేసిన సేవలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. పొలిటికల్ సైన్స్ లెక్చరర్ ఎస్. వెంకట రమణ మాట్లాడుతూ సర్దార్ పటేల్ స్వాతంత్ర్య పోరాటంలో చేసిన త్యాగం, దేశాన్ని ఐక్యంగా ఉంచడానికి చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. ఆయన దేశ ఐక్యతను కాపాడే దిశగా ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమం చివరలో విద్యార్థులు జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేసి, భారత ఐక్యతకు తమ అంకితభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 10/31/2025 10:25 PM Page 1



# రైతులను అన్ని విధాల ఆదుకుంటాం..

- రాజాల సమీపంలో గండిపడ్డ ప్రాంతాన్ని పరిశీలించిన హోం మంత్రి అనిత
- కొప్పుకొండపాలెం వైలోవ పల తుఫాను ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి

ఎలమంచిలి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

నియోజకవర్గం రాంబిల్లి మండలం రజాల వద్ద శారదా నది గండిపడడంతో వేలాదిగా ఎకరాలు రొయ్యల చెరువులు నేత మునిగాయి. శుక్రవారం హోం మంత్రి అనిత, ఎంపీ సీఎం రమేష్,ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, కలెక్టర్ విజయకృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత రైతులతో మాట్లాడి వివరాలను తెలుసు కున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్ని విధాల సహకరిస్తుందని అన్నారు. పంట నష్టం పై అధికారులు నివేదికల సిద్ధం చేస్తున్నారని అన్నారు. వ్యవసాయానికి ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని



అన్నారు. తుఫాను కారణంగా ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా ముందస్తుగా అంది చర్యలు తీసుకున్నామని అపార అనుభవం గల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందర్నీ ముందుగానే సమన్వయం చేసుకుంటూ తుఫాను వల్ల ప్రాణ నష్టం జరగకుండా చూశారని అన్నారు. గండి పడిన ప్రాంతాన్ని ఇసుక బస్తాలతో పూడ్చే కార్యక్రమాన్ని కూడా చేపట్టామని అన్నారు. తుపాను కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని, కరెంటు స్తంభాలు నేలకొరిగిన వెనువెంటనే స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ ఎక్కడ అంతరాయం లేకుండా చేయగలిగామని ఇంత చేసాము అంటే దీనికి ప్రధానంగా ఎన్డీఆర్ఎఫ్, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, ప్రధాన కారణమని వీరికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు, గొర్లె నానాజీ, కరణం రవికుమార్, దిన్ బాబు, ప్రభుత్వ అధికారులు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పాల్గొన్నారు.




## పాత భవనాలను తొలగించండి..ఎంపీడీవోకు కాలనీవాసులు వినతి.!

నక్కపల్లి, ప్రభాతవార్త



శిధిలావస్థకు చేరిన నక్కపల్లి రెల్లి కాలనీ కి ఆనుకొని ఉన్న హాస్టల్ భవనాలను తక్షణమే తొలగించాలని కోరుతూ కాలనీవాసులు ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. నక్కపల్లి కాలనీ చెందిన పలువురు పెద్దలు ఎంపీడీవో సీతారామరాజును కలసి పాడుబడిపోయిన హాస్టల్ భవనాలు తొలగించకపోవడం వల్ల విష సర్పాలు చేరడంతో పాటు అక్కడే ఉన్న అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలు భయాందోళనకు గురవుతున్నారని ,తక్షణమే తొలగించాలని కోరారు. పాడుబడిన భవనం తొలగించకపోవడం వలన చిన్న పిల్లలు ఆ భవనం పక్కకు ఆట కోసం వెళ్లడం చేస్తున్నారని, ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అనే భయంతో ఉన్నామని, తక్షణమే భవనాల తొలగించాలని ఆ వినతి పత్రంలో కోరారు. స్పందించిన ఎంపీడీవో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి తొలగించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నిత్యవసర సరుకులు అందరికీ పంపిణీ చేయండి: తాసిల్దారుకు వినతి.!

నక్కపల్లి, ప్రభాతవార్త



తుఫాను ప్రభావంతో నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకే కాకుండా గీత కార్మికులతో పాటు ఆ గ్రామంలో ఉన్న అన్ని వర్గాల వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని కోరుతూ శుక్రవారం మండలంలోని అమలాపురం గ్రామానికి చెందిన పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైఎస్సార్ వీసం రామకృష్ణ నాయకత్వంలో తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తికి వినతిపత్రం అందజేశారు. అమలాపురంలో మత్స్యకార కుటుంబాలకే కాకుండా గీత కార్మికులు, ఇతర కుటుంబాల వారికి కూడా అందజేయాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఆ గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరకాసుల గోవిందు, మాజీ ఎంపిటిసి లోవ రాజు,కే శ్రీను తదితరులు ఉన్నారు.

## అనకాపల్లి తొలి పుస్తక మహోత్సవ ప్రారంభం

అనకాపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త



అనకాపల్లిలో మొట్టమొదటి పుస్తక మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఈ మహోత్సవాన్ని కోరుకొండ బుచ్చి రాజు రిబ్బన్ కత్తిరించి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి జిల్లా ట్రెజరీ అధికారిణి వీఎల్ సుభాషిణి, యుటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, జేవీవీ జిల్లా అధ్యక్షుడు వర్మ, అనకాపల్లి బుక్ ఫెయిర్ కన్వీనర్ ఉమ మహేశ్వరరావు, యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి జిఎస్ ప్రకాష్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు త్రిమూర్తులు రెడ్డి, సాహితీ మిత్రుల సంఘం తరఫున కె అప్పలరాజు, రంగబాబు, పద్యకవితా సదస్సు తరఫున మాధవి సనార కవి, ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ పుస్తక మహోత్సవం ఎనిమిది రోజుల పాటు అక్టోబర్ 31 నుంచి నవంబర్ 7 వరకు ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఇందులో 100 కి పైగా ప్రచురణకర్తలు (పబ్లిషర్లు), లక్షకుపైగా పుస్తకాలు ప్రదర్శనకున్నాయని తెలిపారు. పుస్తక ప్రదర్శనలతో పాటు, పాఠశాల మరియు కళాశాల విద్యార్థుల కోసం ప్రతిరోజూ వివిధ పోటీలు, సాహిత్య చర్చలు నిర్వహించబడతాయని తెలిపారు.

## సాదిరెడ్డి శ్రీను కుటుంబం పరామర్శించిన వైకాపా రాష్ట్ర నేత "వీసం"

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని రేబాక సర్పంచ్ సాదిరెడ్డి శ్రీనివాసరావు ఆరోగ్య పరిస్థితి బాగోలేని కారణంగా పార్టీ వర్గాల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ శుక్రవారం ఉదయం ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు చందనాడ గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు సూరకాసుల చినబాబు కుటుంబాన్ని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు పరామర్శించిన వారిలో మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, చందనాడ ఎంపీటీసీ గంట తిరుపతిరావు, సర్పంచ్ తల్లా భార్గవ్, సీతంపాలెం ఎంపీటీసీ గొర్ల గోవిందు తోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

## మండల వ్యాప్తంగా పశు వైద్య శిబిరాలు

గొలుగొండ అక్టోబర్ 31,ప్రభాతవార్త



మొంథా తుఫాను ప్రభావంతో ముంపు బారిన పడిన పశువులకు మండల వ్యాప్తంగా పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని పశువైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మండలంలో రైతు సేవా కేంద్రాల్లోని పశువైద్య సహాయకులు ప్రతి ఊరిలో పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటుచేసి ఏర్పాటు చేసి ఏర్పాటు చేసి తగిన చికిత్సలు అందిస్తారని అన్నారు. మండలంలోని పశు వైద్యులు 1962 సంచార పశు వైద్యశాల సహాయంతో గుండుపాల, చీడిగుమ్మల ,పాకలపాడు గ్రామాలల్లో అనారోగ్యం బారిన పడిన పశువులకు చికిత్స చేయడం జరిగిదన్నారు. . పశు వైద్యులు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పశువులను తేమ ఉన్న ప్రదేశంలో కట్టకుండా ఎండ తగిలేలా ప్రదేశాల్లో కట్టమని, ,నీళ్ల నిలవ ఉండడం వలన పశువులు దోమలు మరియు ఇతర కీటకాల బారిన పడే అవకాశం ఉందన్నారు. తగిన ప్రదే శాలు ఎక్కడా నీరు నిలవ ఉండకుండా చూసుకోమని ,కీటకాలు దరిచేరకుండా బ్లీచింగ్ పౌడర్ పాకల చుట్టూ చల్లుకోవలన్నారు. పశువులకు పరిశుభ్రమైన నీటిని నిత్యం అందుబాటులో ఉంచమని సూచిం చారు.. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యులు డాక్టర్. దుర్గాప్రసాద్, డాక్టర్.సురేష్, డాక్టర్ శిరీష సంచార పశు వైద్యురాలు డాక్టర్. హరిత, పశు ఆరోగ్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీలో ఆదాయ వనరులపై సమీక్ష

గొలుగొండ అక్టోబర్ 31, ప్రభాతవార్త



ఏ.ఎల్.పురం మేజర్ పంచాయితీలో ఆదాయ వనరుల సమకూర్పు పై పంచాయతీ కార్యదర్శి తో కలిసి సర్పంచ్ లోచల సుజాత సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా పంచాయతీలో ఖాళీగా ఉన్న ప్రాంతాలను సందర్శించి తగిన విధంగా పంచాయతీకి ఆదాయం వచ్చేలా మలుచుకోలేందుకు ప్రతిపాదన అంశాలపై మాట్లాడారు., మండల పరిషత్ లో అక్టోబర్ నెల 17,18 తేదీలలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నిర్వహించిన గ్రామ పంచాయితీల ఆర్థిక బలోపేతం కై స్వయంగా నిధులు సమకూర్చుకోవడం పై రెండు రోజుల శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగినది. ఇందుకు కొనసాగింపుగా గ్రామ సర్పంచ్ లోచల సుజాత,కార్యదర్శి కె.శ్రీనివాసరావు, విలేజ్ రెవెన్యూ అధికారి ఏ.రాజు,సచివాలయ సర్వేయర్,పంచాయితీ సిబ్బందితో కలిసి గ్రామ పంచాయతీ ఆధీనంలో గల బందులు దొడ్డి, పంచాయతీ కార్యాలయ ఆవరణములో ఉన్న స్థలాలను పరిశీలించారు. దుకాణ సముదాయాలు నిర్మాణానికి అందుకు తగిన సాధ్యమైన అంశాలపై చర్చించారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడడమే కూటమి లక్ష్యం

- తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన హోం మంత్రి అనిత

నక్కపల్లి(ఎస్.రాయవరం) అక్టోబరు 31, ప్రభాతవార్త



ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. జిల్లాలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో హోం మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం ఉదయం పర్యటించారు. వరద ప్రభావంతో ముంపుకు గురైన ప్రాంతాలతో పాటు మత్స్యకారుల కుటుంబాలను కలిసిన ఆమె వరద భాదితులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ మేరకు పాయకరావుపేట నియోజకవర్గం యస్. రాయవరం మండలం బంగారమ్మపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్ళి, ప్రజల యోగక్షేమాలు మంత్రి అడిగి తెలుసుకున్నారు. తుఫాను బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన నిత్యవసర వస్తువులు పంపిణీ చేసారు. బంగారమ్మపాలెం గ్రామంలో బొంది మసేనమ్మ, వడిపిల రాజమ్మ పూరిళ్ళు ఐదు సంవత్సరాల క్రితం సముద్ర ప్రమాదంలో భర్త మృతిచెందిన మైలిపల్లి సత్తియ్యమ్మ పరిస్థితి చూసి చలించిపోయిన మంత్రి అనిత సొంత నిధులతో ఆర్థిక సహాయం అందజేసారు. బొంది మసేనమ్మ, వడిపిల రాజమ్మ, మైలిపల్లి సత్తియ్యమ్మలకు తక్షణమే పక్కా గృహాలు మంజూరు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఎన్.ఎ.ఒ.బి. ప్రహరి గోడ వలన ఇబ్బంది పడుతున్నామని



గ్రామస్తులు తెలుపగా తక్షణమే ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్య పరిష్కరించాలని అధికారులను హోం మంత్రి ఆదేశించారు. ఈ సంధర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తుఫాన్ నేపథ్యంలో ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని సిద్దంచేయడంతో ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించగలిగినట్లు తెలిపారు. 15 రోజుల్లో బంగారమ్మపాలెం గ్రామంలో రోడ్డు వేయడం జరుగుతుందని, మత్స్యకార గ్రామాల్లో మత్స్యకారులతో పాటు ఇతర కులాల వారికి కూడా తుఫాను ప్రభుత్వ సహాయం అందిస్తామని తెలిపారు. గ్రామంలో సోలార్ ఫ్యానల్ ద్వారా చేపలు ఎండబెట్టుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని, డ్వాక్రా మహిళలతో ఫైలట్ ప్రాజెక్ట్ గా సోలార్ ఫ్యానల్ ద్వారా చేపల ఎండబెట్టే ప్రక్రియకు శ్రీకారం చుడతామని తెలిపారు. తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న ఇళ్ళకు తక్షణమే పక్కా గృహాలు మంజూరుకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరుగుతుందన్నారు. బంగారమ్మపాలెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం ఆధ్వర్యంలో ప్రజలు ఆమె దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ఆమెతోపాటు పాయకరావుపేట టిడిపి నియోజకవర్గ కొప్పిశెట్టి వెంకటేష్, పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ, వంగలపూడి గోవిందు, నల్లల వెంకటరాజు, ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, బొందు దేవుడు, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, కోన అప్పలరాజు, గ్రామానికి చెందిన మత్స్యకార నాయకులు ఉన్నారు.

## 48వ రోజుకు చేరిన బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేక ఉద్యమం.!

నక్కపల్లి, ప్రభాతవార్త



బల్క్ పార్క్ వ్యతిరేకంగా రాజయ్యపేటలో మత్స్యకారులు చేపట్టిన శాంతియుత ఆందోళన శుక్రవారం నాటికి 48వ రోజుకి చేరుకుంది. తుఫాను పరిస్థితులు ఉన్నప్పటికీ ఉద్యమస్ఫూర్తితో ముందుకు కొనసాగుతున్నారు. బల్క్ డ్రగ్స్ పార్క్ వద్దంటూ దీక్ష శిబిరంలో నినాదాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ సముద్రం మత్స్యకారులకు ప్రాణమని అలాంటి ప్రాణమైన సముద్రాన్ని కలుషితం చేసే దానికి ఇలాంటి బల్క్ డ్రగ్స్ పార్కు ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, ఇలాంటి ఫ్యాక్టరీల వలన పూర్తిగా మత్స్యకారుల మనుగడ కనుమరుగవుతుందని, దీనివలన రాష్ట్రవ్యాప్తంగా మత్స్య సంపద నాశనం అవుతుందని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ తోపాటు పలువురు మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, చందనాడ ఎంపీటీసీ గంట తిరుపతిరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు గొర్ల గోవిందు, పిక్కి స్వామి ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి.బాబ్జి, మత్యకార నాయకులు గోశల సోము, తాతీలు, సూరిబాబు, జి.స్వామి, కాశి, నానాజీ, కోదండ, రమణ పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

ఎలమంచిలి, అక్టోబర్ 31,ప్రభాతవార్త



పట్టణంలోని ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ పతాకాన్ని జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గని శెట్టి ఏసుదాసు ఎగురువేశారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ 1920లో దేశంలోనే ప్రథమ కార్మిక సంఘముగా ఏఐటియుసి ఏర్పడిందని దేశంలోనే కార్మిక, ఉద్యోగ ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించి సమస్యలు పరిష్కరించడంలో కీలకపాత్ర వహించిందని, 106 సంవత్సరాలు అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఏఐటియుసి జండాలను కార్మిక ఉద్యోగులు ఎగరవేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై నూకరాజు, సిహెచ్ వెంకటరమణ, డి మహేష్, జె వెంకటరమణ, ఎం నాగరాజు పాల్గొన్నారు.

## నక్కపల్లి పట్నంలో నగర సంకీర్తన.!

నక్కపల్లి,ప్రభాతవార్త



నక్కపల్లి సత్య సాయిబాబా భజన మండలి ఆధ్వర్యంలో సత్యసాయిబాబా 100వ పుట్టినరోజు సందర్భంగా స్వామి వారి ఆశీస్సులతో 77వ రోజు శుక్రవారం నగర సంకీర్తన, సాయి గాయత్రి, అష్టోత్తర, శతనామావళి పూజ మంగళ హారతి కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు ముందుగా పట్టణంలోని నగర సంకీర్తన నిర్వహించారు. మన నక్కపల్లి కొత్త తాళ్ళ రాజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాబా భక్తులు హాజరయ్యారు.

## వేంపాడులో శానిటేషన్ పనులు పరిశీలన.!

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో దెందుకూరి సీతారామ రాజు జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్తను ఏ విధంగా చెత్త సంపద కేంద్రానికి తరలించాలి అనేది తెలియజేశారు. కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించిన ఆయన అభినందించారు. ప్రజలకు పూర్తిస్థాయిలో ఎక్కడా చెత్త వేయకుండా చెత్త సంపద కేంద్రానికి తరలించే విధంగా అవగాహన కల్పించాలని ఎంపీటీసీ కుంచె మధు సూచించారు. చెత్త సంపద కేంద్రాలను పరిశీలించారు. సర్పంచ్ కుమారుడు ఏడిద సూర్యనారాయణ ,డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు,నాయకులు పల్లా రాంబాబు ఉన్నారు.

## గండిపడిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎంపీ రమేష్ ఎమ్మెల్యే సుందరపు

ఎలమంచిలి, అక్టోబర్ 31, ప్రభాతవార్త



వరద నీటి ఉధృత కారణంగా ఎలమంచిలి నియోజకవర్గంలో ప్రవహిస్తున్న మేజర్ శారద ,మైనర్ శారద గట్లు గండ్లు కొట్టి కొన్ని గ్రామాల నీట మునగగా, వరి పంటలు నీట మునిగి రైతులకు అపర నష్టం వాటిల్లింది. ఈ గండ్లకు శుక్రవారం అధికారులు గోన సంచల్లో ఇసుకను గండ్లను పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పనులను ఎంపీ రమేష్, ఎమ్మెల్యే విజయ్ కుమార్ స్కూటీ మీద తిరిగి స్వయంగా పరిశీలించారు. గండిపడిన ప్రదేశాన్ని ఎంపీ సీఎం రమేష్ కు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ చూపించి గండి పడటం వలన సుమారు ఎన్నో ఎకరాలు వరి పంట చేపల చెరువులో నీట మునిగాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులను అండగా ఉంటుందని, అధికారులు పంట నష్టం ఎంతవరకు ఉందో నివేదికన తయారు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, వసంతవాడ దినబాబు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## నీటి మునిగిన రొయ్యల చెరువులు

ఎలమంచిలి, అక్టోబర్ 31 ప్రభాతవార్త



తుఫాన్ ప్రభావంతో ప్రవహించిన మేజర్ శారదా నది వై లోవ గ్రామం దగ్గరలో భారీ గండి కొట్టడంతో అక్కడే ఉన్న సుమారు 350 ఎకరాల్లో చేపల చెరువులు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ నష్టం సుమారుగా 40 కోట్లు ఉంటుందని వరద నీట మునిగి రొయ్యల చెరువుల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. సుమారు 350 ఎకరాల్లో చెరువులు నీటి ముంపుకు గురయ్యాయి. నష్టం సుమారుగా 40 కోట్లు ఉంటుందని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి వెంకట రవి తేజ తెలిపారు.

## శారదా నదికి గండి.. ద్విచక్ర వాహనంపై వెళ్ళి పరిశీలించిన మంత్రి, ఎమ్మెల్యే

ఎలమంచిలి,అక్టోబర్ 31, ప్రభాతవార్త



వరద ఉధృతికి కారణంగా నాంపల్లి మండలం శారదా నది పరివాహక గ్రామాలు నీటి మునగడంతో, గండి పడిన చోటను పరిశీలించడానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ద్విచక్ర వాహనంపై సుమారు రెండు కిలోమీటర్లు ప్రయాణించి గండి పడిన చోట పరిశీలించారు. ఈ సందర్భంగా గండిని పూడ్చేందుకు ఇసుక ఇసుక బస్తాలతో అధికారులు అత్యవసర మరమ్మతు పనులు చేపట్టారు

## దాతల సహకారం అభినందనీయం

మాకవరపాలెం, అక్టోబర్ 31 ప్రభాతవార్త



తుఫాన్ వంటి విపత్కర పరిస్థితులలో నష్టపోయిన వారికి సహాయం అందించడం అభినందనీయమని తహశీల్దార్ బి. వెంకటరమణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని రామన్నపాలెం గ్రామంలో మిద్దె ఇల్లు కూలిపోయి వడ్డాది లోవ కుటుంబం నిరాశరులైనారు. ఈకుటుంబ పరిస్థితికి తన వంతు సహకారం అందించాలని అదే గ్రామానికి చెందిన టిడిపి గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి అడిగర్ల శ్రీనివాసరావు రూ, 2 వేలు విలువచేసే నిత్యవసర సరుకులను సమకూర్చారు. తహసిల్దార్ వెంకటరమణ చేతుల మీదుగా లోవ కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ విపత్తుల పరిస్థితులలో కష్టాల్లో ఉన్న కుటుంబాలను ఆదుకునేందుకు దాతల ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తుఫాను బాధితుల కుటుంబానికి తన వంతు సహకారం అందించిన అడిగర్ల శ్రీనివాసరావును తహసీల్దార్ అభినందించారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ చక్రపాణి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఏకా రాములు, చుక్కా ఎర్రి నాయుడు, చింతల తాతబాబు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆ.. గ్రామానికి నిలిచిపోయిన రాకపోకలు..

నక్కపల్లి, ప్రభాతవార్త



తుఫాను కారణంగా మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఆ గ్రామాలకు పూర్తిగా రాకపోకల నిలిచిపోయి ఆ గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నారు. మండలంలోని పెద్ద బోధిగలం గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న రైల్వే బ్రిడ్జి కిందన వర్షపు నీరు నాలుగడుగులు మేరకు నిలిచిపోవడంతో నక్కపల్లి పెద్ద బోధిగలం గ్రామాల మధ్యన రాకపోకలు నిలిచిపోయాయి ఎవరికి ఏ అవసరం వచ్చినా రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న నక్కపల్లి కి వచ్చి వెళుతుంటారు. అటువంటిది రైల్వే బ్రిడ్జి కిందన రాకపోకలు లేకపోవడంతో ఎస్. రాయవరం మండలం పెట్టుగొల్ల పల్లి మీదుగా చిన్న గుమ్ములూరుకు చేరుకొని అడ్డు రోడ్డు నుంచి నక్కపల్లి రాకపోకలు కొనసాగించే పరిస్థితి నెలకొంది.! రైల్వే అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించకపోవడం కారణంగా ప్రతిసారి ఇటువంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆ గ్రామ సర్పంచ్ మున్నిషా బేగం ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రైల్వే అధికారులు స్పందించి భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు ఎదురు కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో తెలియజేయనున్నామని ఆమె తెలిపారు. మండలంలోని ముకుంద రాజు పేట నుంచి రమణయ్య పేటకు వెళ్లే రహదారి మార్గం పక్కకు ఒరిగిపోవడంతో ఆ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిఎసిఎస్ అధ్యక్షులు దార్ల కృష్ణ అధికారులకు తెలియజేశారు.

## తుఫాను బాధితులకు రేషన్ పంపిణీ

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని పెద్ద తీనార్ల శివారు దొండవాక గ్రామాల్లో తుఫాను బాధిత మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలు మేరకు మండల పరిషత్ ప్రత్యేక అధికారి విజయ ,తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ల చేతుల మీదుగా రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు 50 కేజీలు బియ్యము, ఒక కేజీ బంగాళదుంప, ఒక కేజీ ఉల్లిపాయలు, ఒక కేజీ పప్పు, ఒక కేజీ పంచదార అందజేశారు. గ్రామ ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, జిల్లా మత్స్యకార నాయకులు గోసల చిన్న తాతారావు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, దేవుడు, టిడిపి మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

### బాధితులకు రేషన్ పంపిణీ



మండలంలోని రాజయ్యపేట గ్రామాల్లో తుఫాను బాధిత మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలు మేరకు మండల పరిషత్ ప్రత్యేక అధికారి విజయ ,తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి జడ్పిటిసి గోసల కాసులమ్మ ల చేతుల మీదుగా రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు 50 కేజీలు బియ్యము, ఒక కేజీ బంగాళదుంప, ఒక కేజీ ఉల్లిపాయలు, ఒక కేజీ పప్పు, ఒక కేజీ పంచదార అందజేశారు.

Main tab page 8_Main tab page 8.qxd 10/31/2025 10:26 PM Page 1



## నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**చోడవరం, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



చోడవరంలో శుక్రవారం వరద బాధితులకు ఎమ్మెల్యే కే ఎస్ ఎం ఎస్ రాజు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. చోడవరం రెండో రేషన్ డిపో వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం ఆరు రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఆయన త్వరలో బాధితులకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం కూడా అందుతాదని. మొత్తం మండలంలో తొమ్మిది రేషన్ డిపోలు ద్వారా 160 మంది బాధితులకు ఈ సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో తుఫాన్ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పెద్దగా నష్టం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఆఫీసర్ రామారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, సి ఎస్ డి టి భాస్కరరావు, వీఆర్వో వెంకటలక్ష్మి, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, అనకాపల్లి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు కందర్ప రమణామూర్తి, టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్న, బాలి బోయిన దేవుడు, ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు, గూనురు బుజ్జి, పనస రెడ్డి, పార్ధు, గోవాడ కనకమహాలక్ష్మి, వార్డు మెంబర్ టి శ్రీనివాస్, టిడిపి యువసేన సకురు కోటేశ్వరరావు, అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నార

## నేడు సంతాన గణపతి దేవాలయం ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిజ్ఞ

**చోడవరం, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సిద్ధి బుద్ధి సమేత శ్రీ సంతాన గణపతి ఆలయ ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. గ్రామంలో చిన్న రామాలయం దగ్గరలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 2022 లో పది లక్షల రూపాయలు మంజూరవగా, గ్రామ ప్రజలు సహకారంతో పూర్తి చేసుకున్న ఈ దేవాలయం ప్రతిష్ట తో పాటు శిఖరావిష్కరణ కూడా వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలతో, పూజలతో నిర్వహించనున్నట్లు శ్రీ బాల గణపతి ఆలయ అభివృద్ధి సంఘం తెలిపింది. కాబట్టి ప్రతీ ఒక్కరూ ఈ పూజలలో, హోమాలలో పాల్గొని ఆది దేవుడు వినాయకుని సందర్శించి స్వామి వారి అన్న సమారాధన స్వీకరించి ఆశీర్వాదములు పొందాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం

**చోడవరం, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో "జాతీయ ఐక్యత దినోత్సవం" ప్రతిజ్ఞ కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. భారతదేశ తొలి ఉప ప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జన్మదినం అక్టోబర్ 31న పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర ఎన్ఎస్ఎస్ వారి ఆదేశాల మేరకు కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఐవివి సత్యవతి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రత్న భారతి, బిచ్చమ్మ విద్యార్థులు ,అధ్యాపకులు చేత "జాతీయ ఐక్యత దినోత్సవ "ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## శ్రీనివాసరావు కుటుంబానికి సరుకులు అందించిన సద్భావ టీం

**చోడవరం, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



మామిడి కొమ్మల కోసం చెట్టు ఎక్కి కాలుజారి పడిపోయి ఆరు మాసాలుగా కదలలేని పరిస్థితిలో ఉన్న బొత్స శ్రీనివాసరావు కుటుంబాన్ని శుక్రవారం సిడివిఎం కమ్యూనిటీ సద్భావ టీం సభ్యులు పరామర్శించి నిత్యవసర సరుకులు అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఈయన అస్వస్థతకు గురయ్యాడని తెలుసుకున్న సద్భావ టీం సభ్యులు గీత లక్ష్మి, కుమారి, పిఎస్ఎన్ మూర్తి తదితరులు శుక్రవారం చోడవరంలో గల వారి ఇంటికి వెళ్లి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. నెల రోజుల క్రితం చెట్టు మీద నుంచి పడిపోయిన తర్వాత మెడ వద్ద నరాల చిట్లిపోయాయని కేజీహెచ్ లో చికిత్స పొందడం జరిగిందన్నారు. అయితే ఫిజియోథెరపీ అవసరమని చెప్పినప్పటికీ ఒక నెల రోజులు మాత్రమే చేయించుకున్నామని ఆర్థిక పరిస్థితులు మూలంగా తదుపరి చేయించుకోలేదని అతని భార్య లక్ష్మి తెలిపారు. తమ పిల్లలు చదువుకుంటున్నారని, తాను కూడా స్కూల్ కి వెళ్ళలేకపోతున్నానని ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ఒక వారం పాటు సరిపడే బియ్యం, కిరాణా సరుకులను అందించారు. ఆ వ్యక్తికి ఫిజియోథెరపీ అత్యంత అవసరమని వైద్యులు సూచించారనీ, ఈ విషయాన్ని జననీ ఫిజియోథెరపీ క్లినిక్‌తో చర్చించామన్నారు. గతంలో వారు అదే క్లినిక్‌లో చికిత్స పొందినట్లు వారు తెలిపారు. పేషెంట్ మళ్లీ పూర్తిగా సాధారణ స్థితికి రావడం కొద్దిగా కష్టమేనని, అయితే మరో రెండు నెలల పాటు చికిత్స కొనసాగిస్తే కొంత మెరుగుదల కనిపించవచ్చని తెలిపారన్నారు. మసాజ్ థెరపీ కూడా అవసరం కావొచ్చని సూచించారు. ప్రస్తుతం పేషెంట్ ఫిజియో థెరపీ సమయంలో తీవ్రమైన నొప్పిని అనుభవిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు మంచి మెరుగుదల కనిపిం చిందని తెలిపారు. అయితే ఫిజియోథెరపీ విషయం ఆలోచన చేస్తున్నామని సద్భావ టీం సభ్యులు తెలిపారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి

**నర్సీపట్నం,అక్టోబర్ 31,ప్రభాతవార్త**



నర్సీపట్నం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ 41వ వర్ధంతి కార్యక్రమంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావుపేటలోని ఇందిరాగాంధీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మీసాల సుబ్బన్నపూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నంగిన రమణ, సిద్దా, ముత్యాల శివ, తలారి శివ, శేషు, చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం డిగ్రీ కళాశాలలో రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలు

**నర్సీపట్నం,అక్టోబర్ 31,ప్రభాతవార్త**



నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సేవా సంస్థ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రాజు మాట్లాడుతూ సర్దార్ పటేల్ రాజసంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన తీరును కొనియాడారు. స్వాతంత్ర్యోద్యమంలో ఆయన కృషిని, గాంధీ మార్గం పట్ల ఆయనకున్న మక్కువను గుర్తు చేసుకున్నారు. అలాగే విద్యార్థులు పటేల్ గారి ఆశయాలను ఆదర్శాలను ముందుకు తీసుకువెళ్లడంలో భాగంగా ప్రతిజ్ఞ కూడా చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ధర్మారావు, ఐక్యూఏసీ కన్వీనర్ రాజేంద్రప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కే.చక్రవర్తి, ఎం. కొండలరావు, ఫిజిక్స్ లెక్చరర్ డాక్టర్ బి.త్రినాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో సఖీ సురక్ష హెల్త్ క్యాంపు ఏర్పాటు

**నర్సీపట్నం,అక్టోబర్ 31,ప్రభాతవార్త**



నర్సీపట్నం పురపాలక సంఘంలో మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సఖీ సురక్ష హెల్త్ క్యాంపు విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి స్వయం సహాయక బృందాల(ఎస్‌హెచ్‌జి) సభ్యుల నుంచి విశేష స్పందన లభించింది. నర్సీపట్నం పాత మున్సిపల్ కార్యాలయం, పెదబొడ్డేపల్లి మున్సిపల్ కార్యాలయాల్లో ఈ వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో మొత్తం 685 మంది ఎస్‌హెచ్‌జి సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, 24వ వార్డు కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ మహిళల ఆరోగ్య భద్రత కోసం ఇటువంటి శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని, ఎస్‌హెచ్‌జి సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సఖీ సురక్ష డాక్టర్ రాజ్యలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ జ్యోతి, మెప్మా డిఎంఎం నుండి ఏఓ ఆశాలత, ఇతర కౌన్సిలర్లు, సఖీ సురక్ష సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం

**రాజవొమ్మంగి, అక్టోబరు 31, ప్రభాతవార్త**



పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యల పరిష్కారం అవుతాయని సిఐటియు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ అన్నారు. శుక్రవారం స్థానిక బిల్డింగ్ వర్కర్స్ సమావేశ మందిరంలో సిఐటియు మండల సమావేశం రామరాజు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్లకు తలొగ్గి కార్మికుల ఎనిమిది గంటల పని స్థానంలో 10 గంటలుగా మార్పు చేసి కార్మికుల హక్కులను హరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సి ఐ టి యు ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, సి. ఐ. టి. యు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నిర్మల, పి. రామరాజు, రాంబాబు,కె వెంకటలక్ష్మి, టి శ్రీను ,ఎస్ వీరబాబు, దుర్గ, బుజ్జి, అప్పారావు, ఎం శ్రీను, రాజేశ్వరీ, అమ్మిరాజు, కుమారి, టి రాంబాబు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఐక్యతతో కలిసి ఉండాలి డీఎస్పీ: సాయి ప్రశాంత్

**రంపచోడవరం, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



భారతదేశ మొదటి ప్రధానమంత్రి మరియు మాజీ హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా డిఎస్పి సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవం ను పరిష్కరించుకుని 2 రన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం రంపచోడవరం అంబేద్కర్ సెంటర్ నుండి పందిరిమామిడి జంక్షన్ వరకు నిర్వహించబడగా రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ స్వయంగా పాల్గొని ప్రజలకు ఐక్యత, ఏకతా భావాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. సన్యాసినాయుడు, రంపచోడవరం ఎస్సై. వెంకట్రావు, ఏ.ఎస్.ఐ భూషణం పోలీస్ సిబ్బంది రంపచోడవరం విద్యార్థులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

### - జనసేన పార్టీ అధికార ప్రతినిధి బొంకుల దివ్యలత

**పాడేరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



జీ.మాడుగుల మండలం, బీరం పంచాయతీ, అగం పాడు గ్రామంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి బొంకుల దివ్యలత పర్యటించారు. మొంథా తుఫాను కారణంగా పంట నష్టపోయిన పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని దివ్యాలత భరోసా ఇచ్చారు. రైతులు ఎవరూ అధైర్య పడవద్దని, తడిచిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సొంత భూమి రైతులకు, మరియు ఇళ్లు ధ్వంసం అయిన ప్రజలకు నష్టపరిహారం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో పంట నష్టపోయిన రైతులు, బి. అప్పలమ్మ, వరాలమ్మ, రోష్ని, భువనేశ్వరి, కొండమ్మ, కూటమి శ్రేణులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం వంతెన నిర్మాణ పనులు మొదలు పెట్టించండి

**వి.ఆర్.పురం,అక్టోబర్ 31,ప్రభాతవార్త**



మండల పరిధిలోని అన్నవరం వాగుపై నిర్మించాల్సి ఉన్న వంతెన నిర్మాణ పనులను త్వరగా మొదలు పెట్టించాలని, స్థానిక జడ్.పి.టి.సి వాళ్ళ.రంగారెడ్డి, చింతూరు ఐటిడిఎ పిఒ శుభం.నక్వాల్ ను కోరారు. శుక్రవారం జడ్.పి.టి.సి రంగారెడ్డి, శ్రీరామగిరి దేవస్థానం ఛైర్మెన్ పెందుర్తి.సుదర్శన్ రావు (సుధ) లు చింతూరు ఐటిడిఎ కార్యాలయంలో పిఒ ను కలిసి వినతి పత్రం అందించారు. వాగుపై కనీస తాత్కాలిక చప్టా సైతం లేకపోవటంతో, ప్రతీ రోజు సుమారు 40 గ్రామాల ప్రజలు, విద్యా,వైద్యం,వ్యవసాయ పనులు అన్నింటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పిఒ వివరించారు.

## నేడు పాడేరు అయ్యప్ప స్వామి ఆలయం వద్ద భారీ ఎత్తున సన్నిధానం,పడి పూజా మహోత్సవం

**పాడేరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



ఈ నెల 1 వ తేదీ(శనివారం) పాడేరు శ్రీ పూర్ణ పుష్కల శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయం ప్రాంగణంలో భారీ ఎత్తున సన్నిధానం పూజామహోత్సవం, అయ్యప్ప స్వామి పడి పూజా మహోత్సవం కార్యక్రమం బైస్ త వైభవంగా పాడేరులో ఎన్నడూ జరగని విధంగా నిర్వహించనున్నామని ఆయ్యప్ప స్వామి ఆలయ ధర్మ కర్త కొట్టగుల్లి సుబ్బారావు పేర్కొన్నారు. సన్నిధానం పూజామహోత్సవానికి అయ్యప్ప స్వాముల నుఆకర్షించే విధంగా శబరిమలై లో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం నమూనా మాదిరిగా 18 మెట్లతో భారీ అయ్యప్ప స్వామీ సన్నీ దానం ఆలయం సెట్ ను రూపొందించినట్టు ధర్మకర్త సుబ్బారావు వెల్లదించారు.కావునా ఏజెన్సీ వ్యాప్తంగా ఉన్న అయ్యప్ప స్వాములు,అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి శ్రీ ఆయ్యప్ప స్వామి వారి పడిపూజ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పూజా కార్యక్రమం అనంతరం అయ్యప్పలు,భక్తులకు సద్ది ఏర్పాటు చేయడం జరిగిందని సుబ్బారావు తెలియ జేశారు. ఆయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవానికి బూరెడ్డీ చిట్టిబాబు, బూరెడ్డీ నాగేశ్వరరావు బూరెడ్డీ కొండబాబు, బూరెడ్డీ రాము నాయుడు,అయ్యప్ప స్వామి గురు స్వాములు ఆహ్వానితులన్నారు.

## దాడికి పాల్పడిన వారిని తక్షణమే శిక్షించాలి

### - నియోజకవర్గ దళిత సంఘాల సమైక్య నిరసన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రాజయ్యపేట గ్రామంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తుఫాన్ సహాయక చర్యల్లో ఉన్న గ్రామ కార్యదర్శి కాకరసత్యం తో పాటు సచివాలయ ఉద్యోగులపై అమానుషంగా వ్యవహరించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ,తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ పాయకరావుపేట నియోజకవర్గం దళిత సంఘాల సమైక్య శుక్రవారం నిరసన తెలిపారు. నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ ,అల్లూరి సీతారామరాజు విగ్రహాల వద్ద ఈ దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న దళిత ఉద్యోగులకు భద్రత కల్పించాలని , ఉద్యోగులకు న్యాయం చేయాలని ,దళిత రక్షణ చట్టం అమలు చేయాలని, ఒక వ్యక్తిపై కాదని దళిత సమాజం మొత్తం పై జరిగిన దాడిని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, వేంపాడు ఎంపిటిసి, న్యాయవాది కుంచె మధు, నియోజకవర్గ అధ్యక్షులు గోరింట ఆశ తదితరులు మాట్లాడుతూ తక్షణమే విధుల్లో ఉన్న కార్యదర్శి సత్యంతో పాటు సచివాలయ ఉద్యోగులు వికాస్ ,మహిళా పోలీస్, వెల్ఫేర్ అసిస్టెంట్ లపై అమానుషంగా వ్యవహరించిన వారిని శిక్షించాలని, లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తక్షణమే అరెస్ట్ చేయాలని కోరుతూ సిఐ మురళికి వినతి పత్రం అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కొలుకొండబాబు,బొడపాటి శ్రీను,పిట్టా కృపానందం,యాదగిరి నవీన్,కాండ్రకోట చిన్ని,కుంచే ప్రసాద్,పొలినేటి రాజు,కాకర జగన్నాధం,రమణ,లోవరాజు,విష్ణు, ముత్యాలు,ఏడిద రాజు, చిన్న రాజు,పి.సముయేలు,రాజు,రమేష్,రామ లక్ష్మణ్,దానయ్య,సత్యరావు, శ్రీనివాసరావుపాల్గొన్నారు.

## గంజాయి కేసులో నిందితుడికి పదేళ్లు జైలు శిక్ష

**అనంతగిరి: అక్టోబర్ 31 ప్రభాతవార్త**

గంజాయి కేసులో ఏ2 నిందితుడికి పదేళ్ల జైలు శిక్షను విదిస్తూ తీర్పు వెల్లువడిందని, అనంతగిరి ఎస్సై శ్రీనివాసరావు శుక్రవారం వివరాలను వెల్లడించారు. 2021 సంవత్సరంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అరకు వైపు నుంచి వచ్చిన లారీని ఆపి, తనిఖీ చేయగా 620 కిలోల గంజాయి బయటపడింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, అటుటా గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ రాజు పారిపోయేందుకు ప్రయత్నించగా అప్పటి ఎస్ఐ కే. రాము, సిబ్బంది పట్టుకొని అదుపులోకి తీసుకోని, కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. శుక్రవారం చోడవరం 9వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎమ్. హరి నారాయణ సంచనల తీర్పును వెల్లడించారు. కేసులోని ఏ2 నిందితుడుగా ఉన్న రాజు కు పదేళ్ల జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో ఏడాది పాటు సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పు నిచ్చారు.

## మత్తు పదార్థాలపై అవగాహనకార్యక్రమం

**పాడేరు,అక్టోబర్31, ప్రభాతవార్త**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని శుక్రవారం ఈగిల్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం మత్తు పదార్థాల దుర్వినియోగ,అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈగిల్ క్లబ్ ఇన్‌ఛార్జి శ్రీ శివశంకర్ నాయక్ ,క్లబ్ కోఆర్డినేటర్ డా. డి. గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. చిట్టబ్బాయి అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థుల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన పెంచడం ఎంత ముఖ్యమో వివరించారు. యువత ఆరోగ్యకరమైన, క్రమశిక్షణతో కూడిన జీవితం గడపాలని పిలుపునిచ్చారు. ఈగిల్ క్లబ్ ఇన్‌ఛార్జి, శివశంకర్ నాయక్ విద్యార్థులు మత్తు రహిత సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలన్నారు.డా. టి.ఎస్.ఎన్. రాజు మానసిక వైద్య నిపుణులు, ప్రభుత్వ వైద్య కళాశాల, పడేరు నుండి విచ్చేసి, మత్తు పదార్థాల వ్యసనం వల్ల కలిగే మానసిక మరియు సామాజిక ప్రభావాలు, నివారణా చర్యలు మరియు పునరావాస మార్గాలపై విశదంగా మాట్లాడారు. కార్యక్రమం లో బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

**చింతూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త**



ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని చింతూరు ఐ టీ డి ఏ లో ఘనంగా నిర్వహించారు. చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం లోక్వాల్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. దేశ సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని ఈ సందర్భంగా వక్తలు వివరించారు. ఏక్త దివాస్ పేరుతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఏ పి ఓ, ఏ ఓ రాజకుమార్, ఎస్ డి సి లో, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఐ.టి.డి.ఏ. పి ఓ

**రంపచోడవరం, అక్టోబర్ 31. ప్రభాతవార్త**



నవంబర్ 3 నుండి 5 వరకు జరుగు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఉత్సవాలు పక్కాగా ఏర్పాటు చేయాలని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మారేడుమిల్లి గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రాంగణంలో ఉద్భావ్ కల్చరల్ అండ్ లెటరరి ఫెస్ట్, కళా ఉత్సవ్ 2025 ఏర్పాట్లను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ నవంబర్ 3 నుండి 5 వరకు మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉద్భవ్, కల్చరల్ అండ్ లెటరరి ఫెస్ట్ కళా ఉత్సవం 2025 కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు హాజరవుతారని ఆయన తెలిపారు. విద్యార్థులతో కల్చరల్ ఆక్టివిటీస్ గిరిజన గ్రూప్ డాన్స్ లు, గ్రూప్ సాంగ్స్, గిరిజన తెగల వాయిద్యాలు తదితరవి విద్యార్థులు ప్రదర్శిస్తారని ఆయన తెలిపారు. ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్, అడిషనల్ డియం హెచ్ఓ పి. సరిత,ఎంపీడీవోలు ఎం.బాపన్న దొర,కుమార్, యంఇఒ ముత్యాలరావు, తహ సిల్దార్ బాలాజీ, ఆర్ ఐ ఏసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## తుఫానుకు బాధిత రైతులను ఆదుకోవాలి: పాతున లక్ష్మణరావు

**గూడెం కొత్త వీధి అక్టోబర్ 31, ప్రభాతవార్త**



మండలంలోని మొంథా తుఫాను కారణంగా వరి పంటలు నష్టపోయిన వారికి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నష్టపరిహారం అందించాలని వైసిపి మండల కార్యదర్శి, సోషల్ మీడియా అధ్యక్షులు పాతును లక్ష్మణ్ డిమాండ్ చేశారు.తుఫాను కారణంగా వరి పొలాలు,ఇల్లులు కోల్పోయి లబ్ధిదారులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టి కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా రింతాడ,పెదవలస పంచాయతీ పరిధి గ్రామాల్లో వరి పొలాలు, ఇల్లులు కోల్పోయిన లబ్ధిదారులు, రైతులను నష్టపరిహారం అందేలా అధికారులు చర్యలు చేపట్టి ఆదుకోవాలని ఎన్డీఏ కూటమి నాయకులు దృష్టి సారించి నష్టపరిహారం చేరేలా నాయకుల కృషి చేయాలని ఆయన అన్నారు.

## జడ్డంగిలో సువార్త దండయాత్ర కార్యక్రమం

**రాజవొమ్మంగి, అక్టోబరు 31, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామంలో శుక్రవారం దైవజనులు విలియం రాజు ఆధ్వర్యంలో సువార్త దండయాత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విలియంరాజు మాట్లాడుతూ యేసుక్రీస్తు సర్వలోక రక్షకుడని అన్నారు. క్రీస్తు ఆరాధన గీతాలతో ర్యాలీ మూడు రోడ్ల జంక్షన్, సంతమార్కెట్ వీధి, చైతన్యనగర్ వరకూ సాగింది. ఈకార్యక్రమంలో విలియం రాజు, దావీదు, విక్టర్, విజయ్ కుమార్, జోషప్, నవీన్ కుమార్, బాబూరావు, 50 మంది పాస్టర్స్ పాల్గొన్నారు.

## కొత్తూరులో తుపాన్ బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**అనంతగిరి.అక్టోబర్ 31 ప్రభాతవార్త**



మొన్థా తుఫాన్ కారణంగా నష్టపోయిన నిర్వాసితులకు ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా నిలుస్తుందని, తహసీల్దార్ వీరభద్రచారి తెలిపారు. మండలంలోని కొత్తూరు పంచాయితీ కేంద్రంలోని నిర్వాసితులకు స్థానిక సర్పంచ్ సీతయ్య, ఉప సర్పంచ్ నరేంద్ర తొ కలిసి నిత్యావసరాల సరుకులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వీరభద్రచారి మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నష్టపోయిన బాధితులకు సంబధించి, పరిహారం కోసం ఉన్నతాధికారులకు నివేదికను పంపించామని తెలిపారు. నిర్వాసితులకు ప్రభుత్వం పంపిణీలో భాగంగా 25 కేజీల బియ్యం, 1 కేజీ ఉల్లిపాయలు, 1 కేజీ పంచదార, 1 కేజీ బంగాళదుంపలు, కేజీ నూనె, కుటుంబానికి రూ.వెయ్యి రూపాయలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జగ్గయ్యమ్మ, విఆర్వో అనిల్, పెసా కమిటీ అధ్యక్షుడు శెట్టి వెంకటరావు, టీడీపీ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దుబారి కృష్ణ దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ డెయిరీ ఛైర్మన్ అడారి ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసిన జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు


**పాడేరు,అక్టోబర్31, ప్రభాతవార్త**



శుక్రవారం పాడేరులో పర్యటించిన విశాఖ డెయిరీ ఛైర్మన్ అడారి ఆనంద్ ను పాడేరు డెయిరీ యజమాని,గిరిజన సహకార సంస్థ(జిసి సి) డైరెక్టర్ బొర్రా నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి అడారి ఆనంద్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## భారత ఉక్కు మనిషి" సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

**గూడెం కొత్త వీధి,అక్టోబర్ 31 (ప్రభాతవార్త)**



గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో శుక్రవారం సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో పోలీసు శాఖ సమన్వయంతో నిర్వహించాయి. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల మరియు జిటిడబ్ల్యూఏ బాలికల పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఎస్సై సురేష్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత తొలి హోం శాఖ మంత్రి మరియు ఉప ప్రధానిగా పనిచేసిన "ఉక్కు మనిషి" సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలను స్మరించారు. పాఠశాల విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం లో పోలీసు సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరులకు జోహార్లు.. కొవొత్తుల ర్యాలీ

**రాజవొమ్మంగి, అక్టోబరు 31, ప్రభాతవార్త**

విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు జోహార్లు అంటూ నినాదాలతో శుక్రవారం రాత్రి ఏడు గంటలకు జడ్డంగి ఎస్. ఐ చినబాబు ఆధ్వర్యంలో కొవొత్తులతో ర్యాలీ, మూడు రోడ్ల కూడలి వద్ద మానవహారాన్ని నిర్వహించి నివాళులను అర్పించారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ చినబాబు, అడిషినల్ ఎస్. ఐ విజయ్ కుమార్, హెచ్. సి గోవిందరాజులు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి,ఏ. పి. ఎస్. పి సిబ్బంది, స్థానిక యువకులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల ప్రైవేటు కరణ వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ



మెరకముడిదాం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలంలో చినబంటుపల్లి,సింగవరం బొడందర వలస, లంకపేట గ్రామాల్లో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణలో భాగంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు వైసీపీ శ్రేణులు సంతకాల సేకరణ చేపట్టారు. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట్ల విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ, మాజీ పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆదేశాలతో ఈ సంతకాల సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు తాడ్డి వేణుగోపాల రావు, పప్పల కృష్ణమూర్తి, చిన బంటుపల్లి వైఎస్ఆర్ నాయకులు పల్లి కృష్ణమూర్తి నాయుడు,పల్లి సత్య నారాయణ, లెంక త్రినాధ తదితరులు పాల్గొన్నారు.

## సిరిదేవి పురంలో పారిశుధ్యం పనులు



మెరకముడిదాం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలంలో సిరిదేవిపురములో గ్రామంలో సర్పంచ్ దేవర అప్పలనాయుడు ఆధ్వర్యంలో కాలువ పూడికతీతతో పాటు, కాలువల్లో బ్లీచింగ్ జల్లారు. తుఫాన్ అనంతరము శుక్రవారం గ్రామంలో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ఈ పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కంది రమణ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## బోరు బావుల్లో క్లోరినేషన్

మెరకముడిదాం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

శుక్రవారం మండలంలో చిన్న బంటుపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో ఉన్న బోర్ బావుల్లో క్లోరినేషన్ చేపట్టారు. పాఠశాల ఆవరణలో ఉన్న బోరు బావుల్లో క్లోరినేషన్ చేయడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికల సిద్ధం అవ్వండి : ఎమ్మెల్యే జగదీశ్వరి



కురుపాం, అక్టోబర్31ప్రభాతవార్త.

నియోజకవర్గంలో కూటమి నాయకులు అంతా రాబోయే స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం గుమ్మలక్ష్మీ పురం మండలం కేదారిపురం గ్రామంలో ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి స్థానిక ఎన్నికల సమర శంఖారావాన్ని పూరించారు. ఆమె మాట్లాడుతు రాబోయే రోజుల్లో జరగబోయే స్థానిక ఎన్నికల కోసం మండల స్థాయి క్యాడర్ మొత్తం సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మండలంలోని ప్రతి పంచాయతీ కేంద్రంలో మన కూటమి అభ్యర్థులు గెలిచే విధంగా నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చెయ్యాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి, రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, బిజెపి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కద్రక అప్పలస్వామి, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణ్ రావు, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గిరిజనులకు సరుకులు పంపిణీ..



శృంగవరపుకోట,అక్టోబర్31,ప్రభాతవార్త

ఎస్.కోట మేజర్ పంచాయతీ పరిధిలో కొండ ప్రాంతంలో ఉన్న గుడిలోవ గిరిజన గ్రామంలో తుఫాన్ బాధితులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. డీసీసీ వైస్ చైర్మన్ గడి బంగారు నాయుడు సమక్షంలో సుమారు 40కుటుంభాలకు సరుకులు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈశ్వరరావు,జిల్లా పార్టీ కార్యదర్శి నానాజీ,జిల్లా ఎస్టీ సెల్ కన్వీనర్ చీమల అచ్చిబాబు,తదితరులు పాల్గొన్నారు.స

## 84కుటుంబాలకు నగదు పంపిణీ :తహశీల్దార్ శ్రీనువాసరావు



శృంగవరపుకోట,అక్టోబర్31,ప్రభాతవార్త

మండలంలోని ఆరు గ్రామాలకు సంబంధించి తుఫాన్ బాధితులకు మూడువేల రూపాయల నగదును పంపిణీ చేశామని తహశీల్దార్ శ్రీనువాసరావు శుక్రవారం తెలిపారు. మూల బొడ్డవర, ముషిడిపల్లి, కిల్తంపాలెం, సంతగౌరమ్మపేట తదితర గ్రామాలకు సంబంధించి 84కుటుంబాలకు లక్షా 82వేల రూపాయలు ప్రభుత్వం తరుపునుంచి మూడువేల రూపాయలు నగదును పంపిణీ చేశామని తహశీల్దార్ తెలిపారు. పలువురు టీడీపీ నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలో చేరిన 63 కుటుంబం



బొబ్బిలి అక్టోబర్ 31 ప్రభాతవార్త

మండలంలో కోమటిపల్లి గ్రామానికి చెందిన చెందిన 63 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో టిడిపిలో చేరారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులు టిడిపి పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వైసీపీలో ఉండి నేడు ఎమ్మెల్యే ఆర్విఎస్ కేకే రంగారావు సమక్షంలో పార్టీ కండువా కప్పి చేర్చుకున్నారు. ఆవాల తిరుపతిరావు 10 కుటుంబాలు పెద అప్పలనాయుడు కి చెందిన 53 కుటుంబాలు గ్రామస్తుల పెద్దల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు పార్టీలో చేరిన కార్యకర్తలకు నావల్ల ఏ సహాయం కోరిన మీ ముందు ఉంటానని ఆయన భరోసా కల్పించారు

## ఉద్యోగం ఇవ్వకుండానే రిటైర్మెంట్ చేసేశారు.. నిర్వాసితులు ఆరోపణలు



శృంగవరపుకోట,అక్టోబర్31, ప్రభాతవార్త

పరిశ్రమ పెట్టలేదు ఉద్యోగం ఇవ్వలేదు కానీ ఆధార్ కార్డు ఆధారంగా రిటైర్మెంట్ చేయడం ఎంతవరకు సమంజసమని జిందాల్ నిర్వాహకులు ఆరోపించారు. జిందాల్ సంస్థకు వ్యతిరేకంగా మండలంలోని బొడ్డవరలో నిర్వహిస్తున్న నిర్వాసితుల నిరసన,రిలేనిరాహారదీక్షల కార్యక్రమం శుక్రవారం వారంతో 133వ రోజుకు చేరుకుంది. నిర్వాసితులు తరుపున జిల్లా రైతు సంఘం నాయకులు చల్లా జగన్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం నిర్వాసితులకు ప్రభుత్వం అండగా నిలవాలని అయినా జిందాల్ సంస్థకు వత్తాసు పలకడం సరికాదన్నారు. భూములు ఇచ్చి 18ఏళ్ళు దాటినా జిందాల్ సంస్థ నిర్వాసితులకు ఎటువంటి న్యాయం చేయలేదన్నారు. పరిశ్రమ ఏర్పాటు చేయలేనపుడు రైతులకు తిరిగి భూములు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేవరకు రైతుల తరుపున పోరాటం సాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున భూనిర్వాసితులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యరక్షణ కోసం సఖీసురక్ష : మంత్రి సంధ్యారాణి



సాలూరు అక్టోబర్ 30 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం పట్టణ, గ్రామీణ,గిరిజన ప్రాంతాల మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం “సఖి సురక్ష హెల్త్ స్క్రీనింగ్ టెస్ట్” ప్రోగ్రాం చేపట్టిందని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. అందులో భాగంగా శక్రవారం శివాలయం రోడ్డుపక్కన ఉన్న సీతారామ కళ్యాణ మండపంలో మహిళల హెల్త్ చెకప్ కార్యక్రమం నిర్వ హించారు.దీనికి విశిష్ట అతిథిగా హాజరైన సంధ్యారాణి చేతుల మీదుగా ప్రారంభించారు.ఆమె మాట్లాడుతు ప్రతి కుటుంబం బాగుండాలి అంటే మహిళలు ఆరోగ్యం ఎంతో కీలకమన్నారు. అందుకే వారికి సమగ్ర వైద్య సేవలు అందించేందుకు సఖీ సురక్ష ప్రోగ్రాం ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. అలాగే ఇందులో డాక్టర్స్ పర్య వేక్షణలో మహిళలకు అన్నిరకాల టెస్ట్ లు నిర్వహించబడతాయని క్లారిటీ ఇచ్చారు. అంతేకాకుండా ప్రతీ మహిళ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మంత్రి సంధ్యారాణి కోరారు.టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది చిట్టి, కిలారి రవి,కొనిసి వరలక్ష్మి,అక్కేన రాధ, వైద్యులు, సిబ్బంది,మెప్మా సిబ్బంది ఇంకా మహిళలు పాల్గొన్నారు.

## మండల తెలుగుదేశం పార్టీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే బేబీ నాయన

రామభద్రపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త



రామభద్రపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు వసంతల సన్యాసినాయుడు, మాది రెడ్డి సన్యాసి నాయుడు, నాగిరెడ్డి జయమ్మ, తూములగోపాలకృష్ణలను అనారోగ్యం దృశ్యశుక్రవారం ఎమ్మెల్యే బేబీ నా యన పరామర్శించారు. ఆరోగ్యం బాగుండాలని, వయసుకు తగ్గట్టు గా ఆహారం తీసుకోవాలని సలహాలు సూచనలు ఇచ్చారు. అలాగే పలు వీధుల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ పరామర్శలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి చింతల రామకృష్ణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరణంభాస్కరరావు, వార్డ్ మెంబర్ చింతల కృష్ణ, తూము ల దాలయ్య, నీటి సంఘం చైర్మన్ పూడి రామినాయుడు, నల్ల భాస్కర్ రావు, మజ్జిరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఆరోగ్యం కాపాడు కోవాలి : ఎంపిడివో రత్నం



రామభద్రపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఎంపీడీవో రత్నం ముచ్చర్లవలస మెడికల్ క్యాంపును విజిట్ చేయడం జరిగినది. అదేవిధంగా డిశ్చార్జ్ అయిన వారితో మాట్లాడుతూ డిశ్చార్జ్ అయిన మూడు రోజులు తర్వాత కూడా సాఫ్ట్‌ఫుడ్స్ మాత్రమే తీసుకోవాలని డైజేషన్ తొందరగా అవుతుందని మెడికల్ వాళ్ల ద్వారా ప్రతి ఇంటికి క్యాంపెనింగ్ చేయడం జరిగినది. ఈ క్యాంపును అరికాతోట పిహెచ్‌సి వైద్యాధికారిని డా.అపర్ణ సారద్యం వహించారు.

## దశాబ్దాల డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం : ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం, అక్టోబర్31, ప్రభాతవార్త:



ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపించానని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద వ్యర్థాన్ని రీసైక్లింగ్ చేసే యూనిట్లను ఆయన శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తను సంపదగా మార్చే ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు . తరుణ్ ఏజెన్సీ చెత్తను రీసైక్లింగ్ చేసే చర్యలు చేపట్టిందని అన్నారు. లిటీ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంవిజిఆర్ కళాశాలలో ముగిసిన సదస్సు



విజయనగరం, అక్టోబర్ 31, ప్రభాతవార్త ప్రతినిధి

ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్, డేటా ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా మాన్యుఫాక్చరింగ్ రంగంలో కృత్రిమ మేధస్సు (ఏఐ ) అంశంపై నిర్వహించిన సదస్సు విజయవంతంగా ముగిసింది. ఏఐ తాజా పరిణామాలపై పాల్గొనేవారికి సమగ్ర అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుని ఈ సదస్సు నునిర్వహించారు. ఈ ప్రోగ్రామ్ లో 300 మందికి పైగా ఫ్యాకల్టీ సభ్యులు, పరిశోధకులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు మరియు పరిశ్రమ నిపుణులు సక్రియంగా పాల్గొన్నారు. విద్యాసంస్థల జ్ఞానం, పారిశ్రామిక అభ్యాసాల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు రూపొందించిన వివిధ సెషన్లలో వారు పాల్గొన్నారు. డీప్ లెర్నింగ్, అడిటివ్ మాన్యుఫాక్చరింగ్, సూపర్‌క్రిటికల్ బాయిలర్లు మరియు మాన్యుఫాక్చరింగ్ ఇండస్ట్రీస్‌లో ఏఐ అనువర్తనాలు వంటి ముఖ్య అంశాలపై పాల్గొనేవారు విలువైన అంతర్దృష్టులను పొందారు. అమెరికా లోని కెన్ వ్యూలో స్టాఫ్ ఇంజనీర్ పోతూర్రు సునీల్ కుమార్, మాన్యుఫాక్చరింగ్ ఇండస్ట్రీస్‌లో ఏఐ పెరుగుతున్న పాత్రను పరిష్కరించడంలో అంతర్విభాగ సహకారం ప్రాముఖ్యతను వివరించారు. సదస్సు నిర్వాహకులను అభినందిం చారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైఎంసి శేఖర్ నిర్వహణ బృందం సామూహిక ప్రయత్నాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఏఐలో, ముఖ్యంగా మాన్యుఫాక్చరింగ్‌లో దాని అనువర్తనాలలో పరిశోధన, విద్యను అభివృద్ధి చేయడంలో విద్యాసంస్థలు పరిశ్రమల మధ్య సహకారాలను ప్రోత్సహించారు. ఎఫ్‌డిపి కోఆర్డినేటర్లు డాక్టర్ బి. శ్రీనివాస్ డా. రవికుమార్, అలాగే, కో–కోఆర్డినేటర్లు డాక్టర్ పి శ్రీనివాసరావు, రాజేష్, డాక్టర్ జి ప్రమోద్ కుమార్, సంతోష్ కుమార్, టి గోవిందరావు పాల్గొన్నారు.

## తుఫానుకు నేలకొరిగిన వరి పంట రైతులను ఆదుకోవాలి. : కోటికి పెంట సర్పంచ్ ఇజ్జాడ

పాచిపెంట, అక్టోబర్ 31, ప్రభాతవార్త



తుఫాన్ కారణంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో కోటికి పెంట, పంచాయతీ కోటికి పెంట, గోగాడవలస గరేళ్ల వలస గ్రామాల్లో సుమారుగా 30 ఎకరాల్లో వరి పంట నేలమట్టమవడంతో రైతుల లబోదిబో అంటున్నారు. శుక్రవారం స్థానిక సర్పంచ్ అప్పలనాయుడు పంట పొలాలను పరిశీలించి రైతులకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తుఫాన్ బాధితులకు పంట నష్టపరహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అరుగాలం శ్రమించి చేతికి వచ్చిన వరి పంట నేలపాలవడంతో రైతులు మదుపులకు చేసిన అప్పులు తీర్చలేక పోతున్నామని కోటికి పెంట రాము, కొత్తకోట ఏరుకులు ఆవేదన వ్యక్తం చేశారు.

## రక్తదానంతో ప్రాణదాతలు కావాలి.. డిఎస్పి రాఘవులు



చీపురుపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త

రక్తదానం చేసి ప్రతి ఒక్క యువకుడు ప్రాణదాతలు కావాలని చీపురుపల్లి డి.ఎస్.పి ఎస్ రాఘవులు పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా చీపురుపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రక్తదానం చేయడం వలన ఇతరుల ప్రాణాలకు భరోసా కల్పిస్తూ వారి ఆరోగ్యానికి కూడా మెరుగుపరచుకోగలరని ఆయన సూచించారు. ఎన్ వి ఎన్ బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో సుమారు 60 మంది విద్యార్థులు పోలీసులు ఉత్తంగా రక్తదానాన్ని చేశారు. ఈ కార్యక్రమం లో చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు, సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్ లు దామోదరరావు, లోకేశ్వరావు, నారాయణరావు, లోకేష్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి.. 15 మంది రక్తదానం



గజపతినగరం, అక్టోబర్ 31,ప్రభాతవార్త

దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 41వ వర్ధంతి స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలిత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 15 మంది రక్త దాతలు రక్తదానం చేశారు. రక్తదాతల నుంచి వైద్యులు రక్తపూతలను సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, భారత దేశంలో మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ అన్నారు. తన సమర్థవంతపాలనతో ప్రపంచాన్ని భారతదేశపు వైపు చూసే విధంగా పాలించిన ఏకైక మహిళ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అన్నారు. ఆమె చూపిన మార్గంలో కాంగ్రెస్ శ్రేణులు నడుచుకుంటూ పార్టీకి గత వైభవం తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ




పాచిపెంట, అక్టోబర్ 31,ప్రభాతవార్త

తుఫాన్ కారణంగా వరద బాధితులకి పాంచాలిలో నాలుగు కుటుంబాలకు ఎనిమిది మందికి కేసలి రెండు కుటుంబాలు ఏడుగురుకి నిత్యావసర సరుకులతో పాటు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున మండల తహసిల్దార్ రవి వరద బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు తుపాను బాధితులకు కుటుంబంలో ముగ్గురు లేదా నలుగుర ఉన్న3000 రూపాయలు రూపాయలు చొప్పున ఒక్కరు ఉంటే 1000 రూపాయలు ఇద్దరు ఉంటే రెండు వేలు చొప్పున వరద బాధితులకు అందజేసినట్లు తెలిపారు. అలాగే మండల టిడిపి అధ్యక్షులు జి యుగంధర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు తుఫాన్ బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉన్న ఉన్నారని అదేవిధంగా పంటలు కోల్పోయిన రైతులు కు ఆర్థికంగా ఆదుకొంటారని అన్నారు. ఈయన వెంట సి ఎస్ డి టి హేమలత రెవిన్యూ ఇన్స్పెక్టర్ డి రమణ పాల్గొన్నారు.

## అన్నదాత కన్నీరు...!

### నేలకొరిగిన వరి చేను పంట-నీట మునిగి,


### కుళ్ళిపోతున్న ధాన్యం గింజలు -రైతాంగాన్ని ఆదుకోవడం ఎప్పుడో..?



గరుగుబిల్లి , అక్టోబర్ 31, ప్రభాతవార్త

మొంథా తుఫాన్ మూలంగా వ్యవసాయ రంగం కోలుకోలేని స్థితికి వెళ్ళింది. చేతికి పంట అంది వచ్చే చివరి దశలో ఈదురు గాలులతో కూడిన వర్షం రైతుల నడ్డి విరిసింది. ఎకరా వరి పంట సాగుకు సుమారు 20,30 వేల రూపాయలు ఖర్చవుతుంది. పంట ఎటువంటి ప్రకృతి విపత్తులు, తెగుళ్ళు, రోగాలు లేకుండా పుష్కలంగా, సమృద్ధిగా పండితే ఎకరానికి అన్నదాతకు మిగిలేది పదివేలు మాత్రమే. ఇటువంటి వ్యవసాయ రంగా న్ని ఆధారంగా చేసుకొని ఈ ప్రాంతంలో వేలాది ఎకరాల మేర ప్రతి ఏడాది ఖరీఫ్ లో వరి సాగు జరుగుతుంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ చివరిలో వచ్చిన తుఫాన్ వ్యవసాయ రంగాన్ని, అటు రైతులను అప్పుల వైపు నెట్టింది. వందలాది ఎకరాల వరి పంట తుఫాను మూలంగా వీచిన ఈదురు గాలుల ప్రభావంతో నేలకొరిగాయి. మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు అంచనాల ప్రకారం 19 ఎకరాల్లో వరి సాగు జరిగింది. ఇందులో 70 శాతం వరకు పంట చివరి దశలో ఉంది. ఈ పరిస్థితుల్లో వరి చేను ధాన్యం ఎన్నులు చెమ్మడము, పాలు తాగడం వంటి ప్రక్రియ జరుగుతాయి. ఈ ప్రక్రియలో నారుమళ్ళకు నీటి తేమశాతం (బురద) ఉంటే చాలు. గాని అకాల వర్షాలు మూలంగా వరి పొలాల్లో పెద్ద సంఖ్యలో నీరు నిల్వ ఉండిపోవడము, గాలులకు వరి ధాన్యం నేల వాడడం బాధాకరం. జరిగిన నష్టం పై ప్రభుత్వ యంత్రాంగం కాలయాపన చేయకుండా రైతన్నకు భరోసా కల్పిస్తూ తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రక్రియ త్వరగా చేపడితే కనీసం లాభాలు రాకపోయినా పెట్టిన పెట్టుబడులైన వస్తాయని అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలి..





పార్వతీపురం,అక్టోబర్ 31, ప్రభాతవార్త :

జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ యస్.వి.మాధవ్ రెడ్డి అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలతో పాటు జిల్లాలో సంతలు జరిగే ప్రదేశాలు, షాపులు వద్ద మత్తు పదార్థాల విక్రయించే వారి వివరాలు అందజేసేలా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎస్.హెచ్.జీలను సమన్వయం చేసుకొని ప్రతీ గ్రామంలో, శివారు ప్రాంతాల్లోని గ్రామ ప్రజలను చైతన్యపరచాలని తెలిపారు. ఎన్.జి.ఓలు నిర్వహించే కార్యక్రమ వివరాలను తమకు అందజేయాలని కోరారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యస్.వి.మాధవ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాల కట్టడికి చేపడుతున్న కట్టుదిట్టమైన చర్యలను కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్లు, డీఎస్పీ, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా రవాణా అధికారి, జిల్లా ప్రజా రవాణా అధికారి, ఇతర జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం

25 Glorious years

వార్త

## దేసూరిగెడ్డ అభివృద్ధికి 8లక్షలతో ప్రతిపాదనలు

### ఇరిగేషన్ డిఈఈ ఉదయభాస్కర్ వెల్లడి -సర్పంచ్ బొంతాడ మహేష్ తో కలిసి పరిశీలించిన డీఈఈ-గత కొన్నేళ్లుగా రైతులు పంట నష్టంకు గురవుతున్నారు : సర్పంచ్ మహేష్

గరుగుబిల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త:



రావుపల్లి దేసూరి గెడ్డలో పూడికలు తొలగించేందుకు ఎనిమిది లక్షల రూపాయలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని పార్వతీపురం ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయభాస్కర్ తెలిపా రు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో దే సూరి గడ్డను గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్)తో కలిసి గురువారం పరిశీలించారు. ఈపరిశీలనలో కుసిరెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొంథ బాధితుల కోసం బంగాళదుంపలు, ఉల్లిపాయలు వితరణ

విజయనగరం, అక్టోబర్ 31, ప్రభాతవార్త ప్రతినిధి



ప్రభుత్వ ఆదేశాల మేరకు మొంత తుఫాను బాధితుల కోసం విజయనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ తరపున 300 కిలోల బంగాళాదుంపలు, ఉల్లిపాయలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రోతు వెంకట నరసింగరావు చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి బి. భారతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## ప్రజా సమస్యలపై పోరాటమే వైసీపీ లక్ష్యం



చీపురుపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పైన పోరాటం చేయడమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం వల్లి రెడ్డి శ్రీనివాస నాయుడు మీసాల వరహాల నాయుడు, బెల్లాన వంశీ అన్నారు. శుక్రవారం నాడు మెంతా తుఫాన్ కారణంగా పట్టణంలో లోతట్టు ప్రాంతాలలో అవస్థలకు గురైన బాధితులను వారు పరామర్శించారు. వారు ఇబ్బందులను గుర్తించి వైసిపి నాయకులు ఆ ప్రాంతాన్ని సందర్శించి బాధితులకు భరోసా ఇచ్చారు. స్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, ఎంపీటీసీ ప్రతినిధి ముల్లు పైడ్రాజు, సీనియర్ నాయకులు కర్రోతు రమణ, కంద్యాన వసంత్, సుంకరి శ్రీహరి, ప్రభాత్ కుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ జూనియర్ అసిస్టెంట్ రామ్మోహన్ రవు, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

## ఈవోపీఆర్డిగా జనార్దన్ రావు



గజపతినగరం అక్టోబర్ 31,ప్రభాతవార్త

గజపతినగరం మండల పరిషత్ ఈవోపిఆర్డిగా పి.జనార్దన్‌రావుకు పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్.ఎ.సి) అప్పగించారు. ఈ మేరకు ఉన్నత అధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జనార్దన్ రావు ప్రస్తుతం గజపతినగరం మేజర్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా పనిచేస్తున్నారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## 4న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

గరివిడి అక్టోబర్,31 ప్రభాతవార్త

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నవంబర్ 4న స్థానిక గోదావరి దేవి సరాఫ్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక మండల బాద్యులు ఏ.సత్య శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 1 న జరగాల్సిన టెస్ట్ తుఫాన్ కారణంగా నవంబర్ 4కి వాయిదా వేశామని ఆయన పేర్కొన్నారు. పరీక్షలకి హాజరయ్యే విద్యార్థులు పరీక్ష మార్పు తేదీని గమనించి 4న పరీక్షల్లో పాల్గొనాలని ఆయన సూచించారు.

## సాలూరు మండల జనరల్ బాడీ మీటింగ్‌లో రభస ...!

### నాకు చెపితే మంత్రికి చెప్పినట్టే ఏంఎంసి చైర్మన్ ముఖి



సాలూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త :

సాలూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గొల్లపల్లి పార్వతి నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో రసాభస చోటుచేసుకుంది. అంతేకాకుండా రాజకీయ పార్టీల రంగు పులుముకుంది. వైసీపీ వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్ అలాగే టీడీపీ ఏంఎంసి చైర్మన్ ముఖీ సూర్యనారాయణ మధ్య వాదోపు వాదాల వరకు వెళ్ళింది. పెదపదం పంచాయతీలో కనీసం ప్రోటోకాల్ పాటించకుండా ప్రజా ప్రతినిధులను పిలవకుండా వైసీపీలో ఉన్నాం కాబట్టి టీడీపీ నాయుకులకు సపోర్ట్ చేస్తూ ఇష్టారాజ్యాంగ గ్రామసభలు నిర్వహించడం తీర్మానాలు చేయడం గోరమని దీనికి కర్మ కర్త క్రియ ఏపీఓ రామకృష్ణ అని వైస్ ఎంపీపీ తీవ్ర ఆరోపణలు చేసారు.ఈ విషయంపై కొద్దిసేపు విమర్శలు ప్రతి విమర్శలు జరిగిన తర్వాత ఏఎంసీ చైర్మన్ ముఖి స్పందించారు.అలా టీడీపీ వారిని విమర్శించడం తగదని మాకు అన్ని పంచాయతీలు అభివృద్ధే ముఖ్యమని ఏదైనా సమస్య ఉంటే మాకు చెబితే మినిస్టర్ సంధ్యారాణికి చెప్పినట్టేనని గట్టిగా క్లారిటీ ఇచ్చారు. ఇదిఇలాఉంటే తోనాం వైస్సార్ కాలనీలో ఇంటిపైనుండి కరెంట్ వైర్లు వెళ్తున్న, ఇంకా తుండ ఖరాసువలస, సంపంగిపాడు,జిగిరం గ్రామాలో విధ్యుత్ స్తంబాలు ఓరిగిన కరెంట్ ఏఈ కాకామ్మ కబుర్లు చెబుతూ పట్టించుకోవడం లేదని ఆ గ్రామాల సర్పంచులు పలు ఆరోపణలు చేశారు. వ్యవసాయ నీటిపారుదల శాఖ అధికారులపై కూడా పలు విమర్శలు వినపడ్డాయి.దీంతో సంబందిత అధికారులు త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడంతో జనరల్ బాడీ మీటింగ్ ఎంపీడీవో పార్వతి మామ అని ముగించారు. మండల ప్రజా ప్రతినిధులు అధికారులు ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

## యువత వ్యాపారవేత్తలుగా మారాలి : ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

నెల్లిమర్ల, అక్టోబర్ 31, ప్రభాతవార్త



యువత వ్యాపారవేత్తలుగా మారి మరికొంతమందికి ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పిలుపునిచ్చారు. నెల్లిమర్ల పట్టణంలోని వేణుగోపాలపురం కాలనీలో సారిపల్లి జగదీశ్వరి, శంకరరావు ఏర్పాటు చేసిన తులసి వాటర్ ప్లాంట్‌ని శుక్రవారం ఎమ్మెల్యే మాధవి ప్రారంభించారు. జనసేన నాయకులు అవనాపు విక్రమ్, చైర్ పర్సన్ బంగారు సరోజిని, కూటమి పార్టీల సీనియర్ నాయకులు సువ్వాడ రవి శేఖర్, చనమల్లు వెంకట రమణ, లెంక అప్పలనాయుడు, జనా సంధ్యారాణి, యడ్ల గోవిందరావు, పతివాడ గోవిందరావు,రవ్వా నాని, అంబళ్ల అప్పలనాయుడు, కరుమజ్జి గోవిందరావు, ఎంఎం నాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పావలా పనికి ముప్పావలా ప్రచారం....!!!

### కూటమి పాలనపై చిన్న శ్రీను ఆక్షేపణ





విజయనగరం, అక్టోబర్ 31,ప్రభాతవార్త ప్రతినిధి

కూటమి పాలన ప్రచారానికి, ఆర్భాటానికే పరిమితమైందని జిల్లా పరిషత్ చైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావు ( చిన్న శ్రీను )విమర్శించారు. కూటమి ప్రభుత్వం చేసిన పావలా పనికి ముప్పావలా ప్రచారం చేసుకుంటోందని ఎద్దేవా చేశారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి పాలకులు, వారి ఆధ్వర్యంలో మసలుతున్న అధికారుల తీరుని దుయ్యబట్టారు. ప్రస్తుత తుపాను నేపథ్యంలో అధికారులు, పాలకులు చెబుతున్న దానికీ చేస్తున్న దానికి పొంతనే లేదని చిన్న శ్రీను విమర్శించారు. పంట పొలాల నష్టం గురించి అధికారుల భాష తేడాగా ఉందని ఆరోపించారు. నష్టం ఎంత అనేది ఇంకా అంచనా వేస్తున్నామని, అధికారులు చెప్పడం, దీనిపై కూటమికి చెందిన మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం దారుడమని చిన్న శ్రీను విమర్శించారు. రైతుల పంట పొలాల బీమా గురించి కూటమి మర్చిపోయిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం, స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రోటోకాల్ పాటించక పోవడం అనేది వారి విజ్ఞత కే వదిలేస్తున్నాను అని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## దేశ నిర్మాణానికి, సమైక్యతకు నిదర్శనం సర్దార్ వల్లభాయ్ పటేల్ : మంత్రి కొండపల్లి

విజయనగరం అక్టోబర్ 31 (ప్రభాత వార్త ప్రతినిధి



ప్రపంచంలో ఎక్కడా లేని స్వేచ్ఛా వాతావరణం భారతదేశంలో ఉందంటే అది సర్దార్ వల్లభాయ్ పటేల్ వల్లనే అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక దేశ సమైక్యతకు ఎంతో పాటుపడి ఎన్నో విషయాల్లో కఠినమైన నిర్ణయాలతో సమగ్ర భారతావనిని నిర్మించిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ఆ మహా నాయకుడి 150వ జయంతిని పురస్కరించుకుని ఆయన గొప్పతనాన్ని యువతకు, భవిష్యత్ తరాల కు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో సమైక్యతా ర్యాలీను నిర్వహిస్తున్నా మని తెలిపారు. విజయనగరం శాసన సభ్యురాలు అదితి గజపతి రాజు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్, హైదరాబాద్, జునాఘడ్ సంస్థానాలను తన రాజనీతితో చాకచక్యంగా భారతావని లో విలీనం చేసిన మహనీయుడు పటేల్ అని ప్రశంసించారు. ఎంత వ్యతిరేకత వచ్చినా భారత దేశంలో ఒకే పరిపాలనా వ్యవస్థ ఉండాలని సంకల్పించి ఇండియన్ అడ్మినిస్ట్రేషన్ సర్వీసెస్ కు రూపకల్పన చేసిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికలో సత్తా చాటిన ఐతం విద్యార్థి

### -33.3 లక్షల వార్షిక వేతన ప్యాకేజీ!




టెక్కలి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:
టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ విద్యార్థి తమ ప్రతిభతో మరోసారి కీర్తిపతాకాన్ని ఎగురవేశారు. దిగ్గజ ఐటీ సంస్థ సర్వీస్‌నౌ నిర్వహించిన తాజా ప్రాంగణ నియామకాల్లో, కంప్యూటర్ సైన్స్ అండ్ డేటా సైన్స్ విభాగా నికి చెందిన విద్యార్థి ఎం.ఎ.వి.కె. రాఘవన్ ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థి ప్రారంభ వార్షిక వేతనం రూ.15.6 లక్షలు కాగా, అదనంగా రూ.17.74 లక్షల విలువైన షేర్లు పొందారు. అలాగే, చివరి సెమిస్టరులో రూ.60,000 వేతనంతో కూడిన ఆరు నెలల ఇంటర్న్‌షిప్ అవకాశం కూడా లభించింది. ఈ మూడు భాగాల సమ్మేళనంగా రాఘవన్ మొత్తం రూ.33.3 లక్షల వేతన అవకాశాన్ని పొందారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. డైరెక్టర్ మాట్లాడుతూ, సర్వీస్‌నౌ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థకు ఐతం విద్యార్థి ఎంపిక కావడం, కళాశాల విద్యా ప్రమాణాలు, శిక్షణా విధానాలు, అధ్యాపకుల అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ విజయం విద్యార్థుల కృషి, సాంకేతిక నైపుణ్యం, వ్యక్తిత్వాభివృద్ధి శిక్షణల ఫలితమని, ఇది విద్యార్థుల కెరీర్‌లో బలమైన మొదటి అడుగుగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థుల ఎంపికలలో భాగంగా సంబంధిత విభాగాలకు చెందిన బోధన మరియు బోధనేతర సిబ్బంది సమిష్టి కృషి చేసినందుకు యాజమాన్యం వారిని అభినందించింది. ఇలాంటి ప్రతిష్ఠాత్మక సంస్థలకు విద్యార్థులు ఎంపిక కావడం ఐతం ప్లేస్‌మెంట్ చరిత్రలో మరో మైలురాయిగా నిలుస్తుందని ప్రశంసించారు. ఎంపికైన విద్యార్థి రాఘవన్ మాట్లాడుతూ,"ప్రస్తుత పరిస్థితుల్లో కళాశాల ప్రతిష్ఠాత్మక సంస్థలతో ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం, విద్యార్థులను సమయాత్తం చేయడం వంటి విషయాల్లో ఐతం యాజమాన్యం చేస్తున్న కృషి అప్రతిమం. ప్రతి సంవత్సరం ప్రముఖ ఐటీ సంస్థల్లో ఐతం విద్యార్థులు నియామకాలు పొందడం విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేస్తోందని, ఈ ఏడాది హ్యుందాయ్, హెచ్సీఎల్, ట్రైసోల్, గ్లోబల్ గ్లోలాజిక్స్, టెసాల్వ్ సెమీకండక్టర్, పాల్‌టెక్ యూనిస్టింగ్, టెక్ ఎన్‌డీ మ్యాట్రిక్స్, ఇన్ఫోసిస్ వంటి ప్రముఖ సంస్థల్లో విద్యార్థులు ఇప్పటికే నియామకాలు పొందారని పేర్కొన్నారు. ఈ అత్యున్నత వేతన ప్యాకేజీతో కూడిన తాజా నియామకం ఈ విజయ పరంపరలో మరో గర్వకారణమైన మైలురాయిగా నిలిచిందని కళాశాల యాజమాన్యం ఆనందాన్ని వ్యక్తం చేసింది.

## రాధాకృష్ణ సన్నిధానంలో కన్నె పూజలు



కంచిలి, అక్టోబర్ 31 ప్రభాతవార్త
స్థానిక రాధాకృష్ణ మందిరంలో ఉన్న అయ్యప్ప స్వాముల సన్నిధానంలో కార్తీక శుద్ధ దశమి రోజు కన్నె పూజలు మహోత్సవం దుర్యోధన గురు స్వామి ఆధ్వర్యంలో కిరణ్ స్వామి పూజ నిర్వహించారు. కన్నెపూజ మహోత్సవంలో భాగంగా స్థానిక రాధాకృష్ణ ఆలయంలో సన్నిధానం, స్టేట్ బ్యాంకు పైన సన్నిధానం, పాతాళేశ్వరుని సన్నిధానంలో గల కన్నెస్వాములకు వేద మంత్రోచ్చారణలతో కన్నెపూజ నిర్వహించారు. కన్నెపూజ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ సన్నిధానం గురుస్వామి రాజు స్వామి, ఈశ్వర్ గురుస్వామి, తాతయ్య గురుస్వామి, దాలయ్య గురుస్వాములు పాల్గొన్నారు.

## నేతన్నకు నిత్యవసరాల పంపిణీ



రాజాం, అక్టోబర్ 31 ప్రభాతవార్త
రాజాంలో రేషన్ డిపోల ద్వారా మొంథా తుపాన్ కారణంగా మగ్గం గుంతల్లో నీరు చేరిన చేనేత కుటుంబాలకు బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి 50 కేజీల రైస్, 1కేజీ పంచదార, 1కేజీ ఉల్లిపాయలు, 1కేజీ బంగాళదుంపలు, 1 లీటర్ ఆయిల్, 1 కేజీ కందిపప్పు పంపిణీ చేసినట్లు సిఎస్‌డిటి అనంత కుమార్ తెలిపారు. రాజాంలో మొత్తం 236 చేనేత కుటుంబాలకు పంపిణీ జరిగినట్లు పేర్కొన్నారు.

## పాఠశాల ప్రహారీగోడ ప్రారంభం



సంతకవిటి, అక్టోబర్ 31 ప్రభాతవార్త
సంతకవిటి మండలం ముకుందపురం గ్రామంలో శుక్రవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చుట్టూ ప్రహారీ గోడ మరియు గ్రిల్స్ నిర్మాణం కీర్తిశేషులు కురిటి తమ్మయ్య జ్ఞాపకార్థం అతని కుమారులు జగన్నాథం మరియు శ్రీనివాసరావు సీపీఓ విశాఖపట్నం వారి సహకారంతో పి4 భాగస్వామ్యంతో(సుమారు లక్ష 60వేల రూపాయలు) ఆనందాశ్రమం పీఠాధిపతి శ్రీనివాసానంద సరస్వతిచే ప్రారంభించారు. కార్యక్రమంలో సంతకవిటి మండలం ఎంఈఓ శాంతి కుమారి, గ్రామ సర్పంచ్ రెడ్డి స్వామి, మాజీ సర్పంచ్ గడే పోలినాయుడు, కురిటి వెంకటేశ్వర్లు మరియు ముకుందపురం గ్రామ సభ్యులు రాజాం నియోజకవర్గ విజన్ యూనిట్ యంగ్ ప్రొఫెషనల్ మరియు గ్రామ సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు గడే అప్పలనాయుడు, దోల కృష్ణారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు పాల్గొని విజయవంతం చేశారు.

## వడ్డీతాండ్రలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం



సంతబొమ్మాళి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :
మండలంలోని వడ్డీతాండ్ర గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ అట్టాడ తిరుపతిరావు ఆధ్వర్యంలో కార్యదర్శి రామ్ కుమార్ పరిశుధ్య కార్మికులతో మురికి కాలువలు, రహదారులు శుభ్రం చేయించారు. అలాగే కాలువల్లో పేరుకుపోయిన పూడికలు తొలగించి బ్లీచింగ్ చల్లించారు. ఈ పారిశుధ్య కార్యక్రమాన్ని డెప్యూటీ ఎంపీడీఓ దుంపల శ్రీనివాసరావు వడ్డీతాండ్ర వెళ్లి పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా వీధులలో, కాలువల్లో చెత్త వేయరాదని కార్యదర్శి గ్రామస్తులకు సూచించారు.

## లాడ గ్రామంలో కోరన్న, మంగన్న వర్ధంతి



సీతంపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :
కొండాడ పంచాయతీ లాడ గ్రామంలో కామ్రేడ్ ఎస్.కోరన్న, మంగన్న వర్ధంతిని మన్యం జిల్లా సిపిఐ కార్యదర్శి కూరంగి. మన్మధరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల భూహక్కుల కోసం ఆనాడు కోరన్న మంగన్న పోరాట ఫలితమే ఈనాడు గిరిజనులకు పోడు భూములకు హక్కు కల్పించారని స్పష్టం చేశారు. కోరన్న మంగన్న హాస్య సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఐ కార్యకర్తలు ఆదివాసీలు పాల్గొన్నారు.

## చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



కోటబొమ్మాళి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:
మండలం పెద్దబమ్మిడి పంచాయతీ నిమ్మాడ కాలనీకి చెందిన బలివాడ మోహన్ (45) నిమ్మాడ తిలారు రోడ్డులోని గ్రానైట్ కంపెనీకి సమీపంలోని తోటలో చెట్టుకు ఉరి వేసికొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే మృతుడుకి వివాహం జరిగింది. భార్య హేమలత, కుమార్తెలు ఉన్నారు. మృతుడు గత ఐదేళ్ళ క్రితం చిన్నబమ్మిడి జంక్షన్‌లో వేబ్రిడ్జిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు, ఇతని భార్య పెద్ద బమ్మిడి గ్రామంలో చిన్న కిరాణా షాపును నడిపేది. వ్యాపారం సరిగా లేక తన చెల్లెలు శ్రీకాకుళం కుటుంబంతో వచ్చేయమనగా రెండు ఏళ్ళ క్రితం కుటుంబంతో వెళ్ళిపోయారు. శ్రీకాకుళం కొత్తరోడ్డు దగ్గర కిరాణా షాపు నడుపుతున్నారు. మృతుడు గత కొంత కాలంగా మనసిక రుగ్మతతో బాదపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇదివరలో ఒక సారి ఇంట్లోనే ఉరివేసుకొనే ప్రయత్నం చేయగా ఇంట్లో వారు గమనించి వారించటం జరిగింది. గురువారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో నిమ్మాడ జంక్షన్ వద్ద తన అన్న తిరుపతి ఇంటికి వచ్చాడని, వారి కిరాణా షాపులోనే కాసేపు పడుకొని భోజనం చేయమనగా చేయకుండా వదినకు డబ్బులు అడిగాడని, అనంతరం తాడు కావాలని అడుగగా అమె లేదని చెప్పగా అక్కడ నుంచి జలుమూరు మండలం కొండకామేశ్వరి పేట తన చెల్లెలు కరకవలస జ్యోతి దగ్గరికి వెళతానని చెప్పి వెళ్ళిపోయాడని అమె వివరించింది. అ తరువాత ఎక్కడకు వెళ్ళిపోయాడని ఎవ్వరు అడడకపోగా, మృతుడు చెట్టుకు ఉరివేసుకొని ఉన్న విషయం గ్రానైట్ సిబ్బంది చూసి స్థానిక పోలీసులుకు, మృతుడు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు భార్య హేమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి.సత్యన్నారాయణ తెలిపారు.

## ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్టకు శంకుస్థాపన చేసిన భానోజీనాయుడు



రణస్థలం, అక్టోబర్ 31, ప్రభాతవార్త :
రణస్థలం పంచాయతీలోని చిన్న లంకపేట గ్రామంలో అభయాంజనేయస్వామి విగ్రహ ఆలయ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ ఆలయ ప్రతిష్ట కార్యక్రమం ఉమ్మడి జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షులు, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీనాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రణస్థలం ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ, హరి, ఆలయ కమిటీ సిబ్బంది, అధిక సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన పంట పొలాలు... ఆందోళనలో బొబ్బిలి పేట రైతులు



ఆమదాలవలస, అక్టోబర్ 31 (ప్రభాతవార్త)
తుఫాన్ ప్రభావంతో వీచిన గాలులకు వరిపంట నేల కొరిగింది. దీంతో రైతులు ఈసురో మంటున్నారు. చేతికి అందుతుందన్న పంట నేలకొరకడంతో దెబ్బతింటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో దాదాపుగా 5 హెక్టర్లలో వరి సాగు చేస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు అనుకూలించడంతో రైతులు ముందుగానే వరి సాగుకు సిద్ధమయ్యారు. మునుపెన్నడూ లేని విధంగా ఈ ఏడాది జూన్ రెండో వారం నుండే రైతులు వరి విత్తనాలు జల్లే పనిలో పడ్డారు. మండలంలో 30 పంచాయితీల్లో అన్ని గ్రామాల్లో వరిచేలు నేలకు ఒరిగినప్పటికీ 17 గ్రామాల్లో ప్రభావం ఎక్కువగా ఉన్నట్టు అధికారులు లెక్కల కడుతున్నారు. తుఫాన్ ప్రభావంతో గాలులతో వీచిన వర్షపు జల్లులకు పంటలు నేలకొరిగాయి. మొంథా తుఫాన్ ప్రభావంతో ఎక్కువగా బొబ్బిలిపేట గ్రామంలో ఉన్న రైతులకు ఎక్కువ నష్టం జరిగింది. వరిచేను నేలకు ఒరగడంతో పంటలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట ముదిరిన తర్వాత నేలకొరిగినా అంత ప్రభావం ఉండదని ఈ దశలో నేలకు ఒరిగితే గింజలు వచ్చే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. నదుల్లో నీరు తక్కువగా ఉండటంతో పంట కాలువల్లో నీరు కిందకు తొందరగా వెళ్లేందుకు అవకాశం ఏర్పడింది. మండలంలో దాదాపుగా 15 వందల ఎకరాలు నేలకు ఒరిగిపోగా, దాదాపుగా 9 వందల ఎకరాలు పంట నీట మునిగినట్టు ప్రాథమిక అంచనాగా తెలుస్తుంది. అందులో ఒక్క బొబ్బిలి పేట గ్రామంలో 350 ఎకరాలు పైగా నష్టం జరిగినట్లు ఆ గ్రామ సర్పంచ్ గోండు రమణమూర్తి శుక్రవారం తెలిపారు. చేతికి అంది వచ్చిన వ్యవసాయ పంటను కళ్ళు ఎదిటే సర్వనాశనం అయిపోయిందని, రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ రమణమూర్తి కోరారు. అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలన చేస్తే తప్ప పంటలు ఏ మేర నీట మునిగాయన్నది తెలిసే పరిస్థితి కానరాదు. ఇప్పటికైనా జిల్లా వ్యవసాయ అధికారులు పూర్తి స్థాయి నివేదిక తయారు చేసి రైతులను ఆదుకోవాలని పరిసర ప్రాంత రైతులు ముక్తకంఠంతో కోరుచున్నారు.

## ఒట్టిగెడ్డ వంతెనపై జంగిల్‌ని తొలగించిన పంచాయతీ



వీరఘట్టం, అక్టోబర్ 31 ప్రభాతవార్త :
మండల కేంద్రం వీరఘట్టంలోని ఒట్టిగెడ్డ వంతెనపై పేరుకుపోయిన మట్టి దిబ్బలతో పాటు జంగిల్‌ను శుక్రవారం పంచాయతీ సిబ్బంది తొలగించారు. ఈ వంతెనపై ఎప్పటినుండో చెత్తా చెదారంతో పేరుకుపోయిన మట్టి దిబ్బల వలన ఇటు ప్రజలు అటు వాహన చోదకులు నానా ఇబ్బందులు పడవలసిన పరిస్థితులు దాపురించాయి. అంతేకాకుండా వంతెనపై ఎదురెదురుగా వచ్చిన వాహనాలు తప్పించుకునే పరిస్థితులు లేకపోవడంతో వాహన యజమానులు నానా తిప్పలు పడవలసిన పరిస్థితులు ఉండేవి. అలాగే వర్షం కురిస్తే వంతెనకి ఇరువైపులా ఉన్న రంధ్రాలు మట్టి దిబ్బలతో కప్పబడిపోవడంతో ఆ నీరు వంతెనపై నిలవడంతో వంతెన పైభాగం చాలా వరకు మరమ్మతులకు గురైంది. అయితే ప్రజలు, పత్రికలు పలుమార్లు ఘోషించినప్పటికీ ఆర్ అండ్ బి అధికారులకు చీమ కుట్టినట్లయినా లేకపోవడంతో ప్రజలు పలు విమర్శలు గుప్పించారు. ఆర్ అండ్ బి శాఖ చేయవలసిన పనులను స్థానిక పంచాయతీ చేపట్టడంతో ఇంతకీ ఆర్ అండ్ బి శాఖ ఉందా అంటూ ప్రజలు ప్రశ్నల వర్షం గుప్పిస్తున్నారు. ఈ వంతెనపై ఉన్న జంగిల్‌ను క్లియర్ చేయడంతో ప్రజలు పంచాయతీ సిబ్బందికి ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## వన్య ప్రాణుల సంరక్షణ పేరుతో మనుషులు పోయినా ఫర్వాలేదా?



ఇచ్ఛాపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త
వన్యప్రాణుల సంరక్షణ పేరుతో మనుషులకు ప్రమాదం జరుగుతున్నా, ప్రాణనష్టం జరుగుతున్నా బాధ్యత లేదా అంటూ 8వ వార్డు కౌన్సిలర్ పల్లంటి మధుమూర్తి మున్సిపల్ అధికారులను నిలదీశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఇటీవల కోతులు ప్రజలపై దాడులు చేస్తున్నాయని అటవీ శాఖ అనుమతులు పేరుతో కోతులను పట్టుకోవడం లేదని ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ ఎన్.రమేష్ మాట్లాడుతూ జిల్లా ఫారెస్ట్ అధికారికి లేఖ రాసామని, రాష్ట్ర కమిటీ ఆదేశాలు వస్తే గాని కోతులు పట్టేందుకు అనుమతులు ఇవ్వరని చెప్పారు. చిన్నపిల్లలపై ఇటీవల వరుస దాడులు జరుగుతున్నాయని చెప్పడంతో మరోసారి లేఖ రాస్తామని చెప్పారు. హౌసింగ్ అధికారులు నిర్లక్ష్యం వల్ల గతంలో ఎల్.మ్యాక్స్ వద్ద మంజూరైన ఇందిరమ్మ కాలనీ లబ్ధిదారులకు మరోసారి ఇళ్ల మంజూరు కావడం లేదని అక్కడ పట్టాలను రద్దు చేసి అనువైన ప్రదేశంలో స్థలాలివ్వాలని కోరారు. విద్యుత్ మీటర్లుకు వేరే వారి ఆధార్‌కార్డ్ సీడింగ్ వల్ల కరెంట్ మీటర్ లేని వారికి కూడా బిల్లు కారణంగా పథకాలు కోల్పోతున్నారని చెప్పారు. ఎలక్ట్రికల్ ఏఈ గోవిందరావు మాట్లాడుతూ సరైన పత్రాలతో ఆధారాలు చూపిస్తే ఆధార్ సీడింగ్‌ను మారుస్తామని చెప్పారు. బెల్లుపడ కాలనీలో కళ్యాణమండపం నుంచి రేకుల కాలనీ వరకు స్థలాలు ఆక్రమణలకు గురౌతున్నాయని అక్కడ ఆక్రమణదారుల వల్ల వరదనీరు ఇళ్లలోకి వస్తోందని 23వ వార్డు కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్ చెప్పారు. గడచిన ఐదేళ్ల కాలంలో తన సొంత నిధులతో వార్డులో కల్వర్టు పైకప్పులు వేశామని ఇప్పటికైనా కల్వర్టుల పైకప్పులు వేయాలని చెప్పారు. వీధి స్తంభాలు వేయాలని కోరారు. కొత్త స్తంభాలు వేసేటప్పుడు కౌన్సిలర్లుకు కనీస సమాచారం ఇవ్వడం లేదని 1వ వార్డు కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ ఏఈని ప్రశ్నించారు. వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది కనీస సమాచారం ఇవ్వడం లేదని అన్నారు. తుఫాన్ సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. వీధిలైట్లు వేయాలని కోరారు. వేకువజాము అవ్వకముందే వీధిలైట్లు ఆర్పివేయడంతో కార్తీకమాసంలో ఆలయాలకు వెళ్లే భక్తులు శీతాకాలంలో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చిదంబరేశ్వర ఆలయానికి వెళ్లే మార్గంలో రోడ్లపైకి కాలువ నీరు ప్రవహిస్తుందని చెప్పారు. రైల్వే స్థలం కావడంతో పనులు చేయలేకపోతున్నామని శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రకుమార్ చెప్పారు. పాత జాతీయ రహదారిపై గోతులు కప్పాలని, ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేదని వైస్‌చైర్మన్లు ఉలాల భారతిదివ్య, లాభాల స్వర్ణమణిలు చెప్పారు. రోడ్డు గోతుల వల్ల నడుం నొప్పులు, వెన్నుపూస నొప్పులు వస్తున్నాయని అన్నారు. ఆర్‌అండ్‌బి అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని ఏఈ రవికిరణ్ అన్నారు. రోడ్లపై ఆవులు సంచరిస్తున్నాయని వీటిని కట్టడి చేయాలని వైస్‌చైర్‌పర్సన్ భారతిదివ్య ఫిర్యాదు చేశారు. వీధిలైట్లు కాంతి తక్కువగా ఉండడంతో వెలిగించినా ఫలితం లేదని చెప్పారు.

## ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం



రాజాం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:
ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక జీఎంఆర్ ఐటి ఎన్ఎస్ఎస్ మరియు ఎన్‌సిసి యూనిట్‌ల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 2 కిలోమీటర్ల ఐక్యతా పరుగును (2కె రన్ ఫర్ యూనిటీ) నిర్వహించారు. భిన్నత్వంలో ఏకత్వం స్ఫూర్తిని పెంచడం ముఖ్య ఉద్దేశంతో నిర్వహించిన ఈ పరుగులో భారీ సంఖ్యలో విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న అసోసియేట్ డీన్‌లు డాక్టర్ ఎం.వి.నాగేశ్వరరావు, డాక్టర్ వి.రాంబాబు మాట్లాడుతూ సర్దార్ పటేల్ గొప్ప దేశభక్తుడని, దార్శనిక నాయకుడని కొనియాడారు. ఆయన తన అచంచల సంకల్పం, అజేయమైన ధైర్యం, నైపుణ్యం కలిగిన నాయకత్వంతో దేశాన్ని ఏకం చేసే చరిత్రాత్మక పనిని సాధించారని చెప్పారు. ఆయన అంకితభావం, దేశానికి సేవ చేయడం మనందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నవారందరు ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేశారు. జీఎంఆర్ఐటి నుంచి నిర్వహించిన ఐక్యత పరుగు కేర్ ఆసుపత్రి, పాలకొండ రోడ్డు మీదుగా సాగింది. ఈ సందర్భంగా పాలకొండ రోడ్డులో ఏర్పాటు చేసిన భారీ మానవహారం ప్రజలను ఆకట్టుకుంది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కేవీఎస్ ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ డా బీహెచ్ అరుణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొత్త సాయి ప్రశాంత్ కుమార్, గట్టి పాపారావు, పెంకి చైతన్య కుమార్, ఎన్‌సిసి సిబ్బంది సత్తిబాబు, ఉగాది, అధ్యాపకులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సిసి క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

రాజాం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:




దేశ స్వాతంత్ర పోరాటంలో కార్మిక వర్గాన్ని చైతన్యం చేసి అగ్ర భాగాన నిలబడి బ్రిటిష్ వారిని తరిమి కొట్టడంలో కీలక పోరాట భూమిక పోషించిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని, ఏఐటియుసి 1920 అక్టోబర్ 31న ఏర్పడిందని ఇప్పుడు 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటుదని శుక్రవారం పాత బస్టాండ్ ఆవరణంలో మోటార్స్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలలో భాగంగా బ్రిటిష్ కాలంలో కార్మికుల చేత రోజుకు సుమారు 15 గంటలు పని చేయించుకుని వారి శ్రమను దోచుకున్న బ్రిటిష్ వారి విధానాలను అవలంబిస్తూ కార్మికుల శ్రమని కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడానికి తీసుకున్న నిర్ణయానికి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వత్తాసు పలకడం కార్మిక వర్గం మోసగించడమేనని దౌర్భాగ్యమని అన్నారు. ఎనిమిది గంటల పని దినాలనే కొనసాగించాలని లేని యెడల ఏఐటీయూసీ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కనకరాజు, తౌడు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## మొంథా తుఫాన్‌తో సంతబొమ్మాళి రహదారి ఛిద్రం

### చెరువును తలపిస్తున్న రహదారి...రహదారి పొడవునా గోతులే



సంతబొమ్మాళి, అక్టోబర్ 31 ప్రభాతవార్త
మొంథా తుఫాన్‌తో సంతబొమ్మాళి రహదారి ఛిద్రమైంది. వర్షానికి రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి చెరువును తలపిస్తుంది. సంతబొమ్మాళి గ్రామ సచివాలయం నుంచి లక్ష్మీపురం అడ్డు రోడ్డు వరకు పాదచారులు కూడా నడవలేని దుస్థితిలో రహదారి మారింది. నిత్యం పోర్టు కోసం గ్రావెల్ పదుల సంఖ్యలో భారీ టిప్పర్లు ఈ రహదారి వెంబడి తిరగడం వల్ల రోడ్డు ఆనవాళ్లు లేకుండా పెద్ద పెద్ద గుంతలు పడి వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. తహసీల్దార్ కార్యాలయం ప్రహరీ గేటు వద్ద రోడ్డు పైన కొండ వరద ప్రవహించడంతో పెద్ద పెద్ద గుంతలు పడి నడవడానికి ఇబ్బందిగా మారింది. కస్తూరిబా పాఠశాల కూడలి లక్ష్మీపురం అడ్డురోడ్డు వద్ద రోడ్డు పైన ఏర్పడిన గుంతలలో నీరు చేరి చెరువులను తలపిస్తుంది. చిన్న కానాల వద్ద పడిన గోతులు వాహనదారులకు ఇబ్బందిగా మారాయి. ఈ గోతులు నిండా నీరు ఉండడంతో ద్విచక్ర వాహనదారుడు గమనించక గురువారం సాయంత్రం ప్రమాదానికి గురయ్యాడు. ఇక సంతబొమ్మాళి కాలింగవీధి జంక్షన్ నుంచి పాలేశ్వర స్వామి ఆలయం వరకు రహదారి వెంబడి ఏర్పడిన గోతులు పాదాచారులకు సైతం దడ పుట్టిస్తున్నాయి. గత పాలకులు నిర్లక్ష్యం పోర్టు కోసం తిరిగే భారీ వాహనాలు వల్ల సంతబొమ్మాళి రహదారి పూర్తిగా ద్వంసమైందని చెప్పాలి.అడుగు కో గుంట పడిందంటే ఈ రోడ్డు పరిస్థితి ఎంత దారుణంగా తయారైందో అర్థం చేసుకోవచ్చు. ఎటు చూసిన గోతులుతో నిండి పోయి పాదచారులు సైతం నడవడం కష్టంగా మారింది. ఇక వాహనదారులు పరిస్థితి అయితే నిత్యం ఫీట్లు చేయక తప్పడం లేదు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి రోడ్డుపై ఏర్పడిన పెద్ద పెద్ద గోతులు కప్పి వాహన చోదకులకు, పాదచారులకు ఇబ్బంది లేకుండా చూడాలని సంతబొమ్మాళి గ్రామస్తులు, ఆటో, ద్విచక్ర వాహనదారులు కోరుతున్నారు.

## తోటాడ సర్పంచ్‌గా శ్రీనివాసరావు నియామకం



ఆమదాలవలస, అక్టోబర్ 31 (ప్రభాతవార్త)
తోటాడ సర్పంచ్‌గా బెండి శ్రీనివాసరావును నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య ఉత్తర్వులు శుక్రవారం జారీ చేశారు. తోటాడ సర్పంచ్‌గా కొనసాగిన మెట్ట శారద ఇటీవల ఉపాధ్యాయురాలుగా ఎంపికై సంతబొమ్మాళి మండలంలో బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఉద్యోగం రావడంతో సర్పంచ్ పదవికి మెట్ట శారద రాజీనామా చేశారు. ఆమె రాజీనామాతో పదవి ఖాళీ అయింది. దీంతో ఉప సర్పంచ్‌గా కొనసాగుతున్న బెండి శ్రీనివాసరావును సర్పంచ్‌గా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. పంచాయతీ రాజ్ చట్టం 1994 సెక్షన్ 26(1) ప్రకారం ఈ నియామకం అధికారులు చేపట్టారు. దీంతో మండల అభివృద్ధి అధికారి రోణంకి వెంకటరావు, పంచాయతీ విస్తరణాధికారి అన్నెపు గోపాలరావు ఉత్తర్వులు అందించారు. ఉత్తర్వులు అందుకున్న శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన స్థానిక ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి, మండల అభివృద్ధి అధికారి, పంచాయతీ విస్తరణ అధికారికి కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్‌కు, శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో సర్పంచ్‌గా బాధ్యతలను అప్పగించారని గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, గ్రామస్తులు సహకారం అందించాలని ఆయన కోరారు. శ్రీనివాసరావు నియామకం పట్ల టిడిపి నాయకులు బుడుమూరు సీతారాం, నీటి సంఘం అధ్యక్షుడు హనుమంతు బాలకృష్ణ, తాండ్ర హరి, బి.రామ్మోహన్‌రావు, మాజీ సర్పంచ్ కూన అమ్మాజీ, వార్డు మెంబర్స్ తదితరులు తెలిపారు.

## గ్రామాలను సుందరంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్



సరుబుజ్జిలి, అక్టోబర్ 31 ప్రభాతవార్త
మండలంలో మతలబుపేట గ్రామపంచాయతీలో గ్రామాభివృద్ధి దిశగా మరో ముందడుగు వేస్తూ, కోటి 30 లక్షల రూపాయల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలను ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ "గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని, మతలబుపేట గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పూర్తవడంతో గ్రామ ప్రజలకు ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ఇబ్బందులు తొలగిపోయాయని ప్రతి ఇంటికీ సులభమైన రవాణా సౌకర్యం, శుభ్రమైన వాతావరణం కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామంలోని ప్రజలు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేస్తూ, తమ గ్రామ అభివృద్ధికి తీసుకున్న ఈ చర్యలపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివాల సూర్యం, జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు, మండల అధ్యక్షులు అంబాల రాంబాబు, మండల కూటమి ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, సర్పంచ్, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వీరఘట్టాన్ని కప్పేసిన పొగ మంచు



వీరఘట్టం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:
వీరఘట్టాన్ని పొగ మంచుతో కప్పేసిన వైనం శుక్రవారం చోటు చేసుకుంది. ఉదయం నుండి దట్టమైన పొగ మంచు కురవడంతో ఇటు వాహన చోదకులు అటు పాదచారులు నానా ఇబ్బందులు పడవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కూడా కనిపించకపోవడంతో వాహన యజమానులు పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు దాపురించాయి. అంతేకాకుండా త్రోవ కనిపించకపోవడంతో రహదారులపై కుక్కల గుంపు ఎక్కువగా ఉండటంతో అవి ఎప్పుడు వచ్చి కరుస్తాయోనన్న భయంతో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. ఇటీవల కాలంలో ఈ కుక్కల బెడద రోజురోజుకు ఎక్కువైంది. దీంతోపాటు మంచు కురవడంతో మార్నింగ్ వాకింగ్ వెళ్లిన వారంతా కూడా కాస్త ఇబ్బందులు పడవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త
భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శాంతినికేతన్ స్కూల్‌లో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి, పటేల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మేనేజర్ కెసిపూరి, ఉపాధ్యాయులు శంకర్, శ్రీధర్, పద్మజ, శాంతి, రాజ్యలక్ష్మి, మీన, ప్రమీల, రవి, పార్వతి, జిహారిక, మోహన్‌ప్రియా తదితరులు పాల్గొన్నారు. రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లెక్చరర్లు దుర్యోధన, శివకుమార్, సీతమ్మ, లోకేష్, బృందావన్, దేవరాజు, రాధ, ప్రాజెక్ట్ ఆఫీసర్ సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా యూత్ ఆఫీసర్ దీప్తి డైరెక్టర్ నుంచి అంగీర్ బెహరా సర్టిఫికేట్‌ను అందుకున్నారు.

## విదేశాల్లో ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తులాహ్వానం

సీతంపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త:
ఖాత్తర్, జర్మనీ దేశాలలో ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మన్యం జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ మేనేజర్ సాయి శ్రీనివాసరావు, సీతంపేట వైటిసి మేనేజర్ వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెల్డింగ్, సూపర్వైజర్, పైప్ పిట్టర్ పెయింటింగ్ వంటి రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఐటిఐ డిప్లొమా చేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. పది సంవత్సరాలు ఈ రంగాల్లో అనుభవం కలిగి ఉండి 45 సంవత్సరాలలోపు అభ్యర్థులు దరఖాస్తులు పెట్టుకోవాలన్నారు. దీనికి సంబంధించి ఈ నెల 6 తేదీలోపు సీతంపేట వైటీసీలో సంప్రదించాలని కోరారు.